ANDHRA STATE LEGISLATIVE ASSEMBLY

OFFICIAL REPORT

WEDNESDAY, the 24th MARCH 1954

VOLUME VI—No. 4

PRINTED BY
THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1955

PRICE, 6 *annas*

CONTENTS.

		Pages
I	Questions and Answers	169-193
II	Motion *re*: expunging certain portions of the proceedings of the Assembly .	194
III	Adjournment Motion *re*: stoning at passengers in Railway Train between Cumbum and Markapur	194-203
IV	Constitution of Public Accounts Committee .	203-210
V	Motion under Rule 22 of the Madras Assembly Rules regarding the revision in the order of Demands for Grants (Budget for 1954-55) . . .	210
VI	Demand No. I—Land Revenue	211-260
VII	Demand No. XXIII—Labour including Factories .	261-292
VIII	Demand No. XXII—Harijan Uplift	293-297

ANDHRA LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 24th March 1954.

The Assembly met in the Assembly Chamber, Kurnool, at Nine of the clock. Mr. SPEAKER (THE HON. SRI N. VENKATRAMAIYA) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS.

SRI K. GOVINDA RAO:—"అధ్యక్షా, ఈవేళ questions లో నిన్న నా question ఒకటి postpone అయినది రాలేదు. నేను వ్రాసి పంపించాను కూడా."

MR. SPEAKER:—"చూస్తాను; రేపటికైనా వచ్చేట్లా చూస్తాను. There is Rule 35 in our Assembly Rules which says: 'All starred questions which are not reached within the time available and all unstarred questions, with the answers thereto shall be included in the printed proceedings of the Assembly.' In spite of that, I have been allowing certain questions which have not been reached, to be carried to the next day and to be put. But if this is made a rule, we will be ignoring the Rule 35."

SRI K. GOVINDA RAO:—"సామాన్యంగా postpone అయిన questions తమదృష్టికి తీసుకువస్తే మరునాడు తీసుకుంటారని నా వుద్దేశము అది కాదంటే సరే."

SRI M. KUNE RAO:—"గత వారంలో నా ప్రశ్న వచ్చినప్పుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు లేరు, ఆయన వచ్చినతరువాత తిరిగి తీసుకుంటామని తమరు చెప్పారు. మేము నోటీసుకూడా ఇచ్చాము. అది తిరిగి వచ్చేట్లా చూడాలి."

MR. SPEAKER:—"Please come to me when I am in my chambers and I shall look into that."

SRI C. SUBBARAYUDU:—"Question కు 5 నిముషాలు allot చేస్తే బాగుంటుంది అని నా మనవి. అట్లా అయితే ఏ చిక్కులువుండవు."

MR. SPEAKER:—"చిక్కులు ఎలాగూ తప్పవు."

Legislation giving Protection to Tenants.

*367 Q.—SRI P. SYAMASUNDARA RAO: Will the Hon. the Minister for Land Revenue be pleased to State—

[24th March 1954

(*a*) whether the Government propose to introduce Legislation giving protection to tenants against eviction by landlords;

(*b*) if so, when the Legislation may be expected to be introduced; and

(*c*) whether the Government propose to give relief to those who are evicted or are now being evicted in anticipation of such legislation?

The Hon. SRI. K. KOTI REDDI:—

Clauses (*a*), (*b*) *and* (*c*).—The Government propose to appoint a Committee to enquire into the problems of land tenure and the question whether it will be necessary for Government to undertake legislation in order to afford protection to the tenants will be considered after the proposed Committee has submitted its recommendations.

THE HON. SRI K. KOTI REDDI:—" ఈ విషయంలో ఒక కమిటీని ఏర్పాటుచేసేదానికి తీర్మానించారు. ఈ కమిటీ సిఫార్సులను చేసినతరువాత కౌలుదార్లకు ఎటువంటి protection ఇవ్వాలి అనేది ప్రభుత్వం విచారణ చేస్తుంది. అయితే, ఈ కమిటీవారి రిపోర్టు రాకమునుపే ఈనాందారీ గ్రామాల్లో వుండే tenants విషయమై protection ఇచ్చి, అది retrospective effect తో Legislation తీసుకువస్తాము."

SRI G. LATCHANNA:—"'ప్రస్తుతము అనేకమంది రైతులు సమూహ పద్ధతిలో భూములనుంచి తొలగింపబడుడం గత ఏడాది నుంచే ప్రారంభం అయినది. ఈ శాసనసభ ముగించేలోపుగా అటువంటివారి విషయంలో భూములు నిలబడడానికి చర్యతీసుకుంటారా ?"

THE HON. SRI K. KOTI REDDI:—" Retrospective effect తో legislation తీసుకువస్తామని చెప్పాము. ఈలోపుగా తొలగించేవాళ్ళ విషయం కూడా ఆలోచిస్తాము."

SRI VAVILALA GOPALAKRISHNAIAH :—" ప్రభుత్వంవారు proposals చేస్తున్నాము అనిఅంటున్నారు. మనం ఇప్పుడు శాసనసభలో కూర్చొనివున్నాము. మీరు తెచ్చేబిల్లు త్వరగా తెస్తే అర్థం అవుతుంది. తరువాత ఏ ordinance గా నైనా తీసుకరావలసివస్తుంది. మీరు ఏమైనా బిల్లు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా ? తెస్తే ఎప్పుడుతెస్తారు?"

THE HON. SRI K. KOTI REDDI:—"ఇప్పుడు తీసుకువచ్చే బిల్లు ఈనాందారీ రైతుల హక్కుల protection విషయం అని చెప్పాను. దానిని retrospective effect తో తీసుకు వస్తాము అని

24th March 1954]

కూడా చెప్పాను. మిగతా రైతుల విషయంలో Land Reforms Committee వారి report వచ్చినతరువాత చర్య తీసుకుంటాము వీలువుంటె ఈ సమావేశంలోనే బిల్లు తీసుకువస్తాము. లేకపోయినా 1, 2 మాసాల్లో తిరిగి సమావేశమవుతాము. అవసరమైతే ordinance కూడా చేయవచ్చును. ఇబ్బంది ఏమీ వుండదనుకుంటాను."

SRI C. V. K. RAO.—"ప్రభుత్వం వేసే కమిటీ; శాసనసభ్యులతో వేసే కమిటీగా వుంటుందా? లేకపోతే ఎటువంటి సభ్యులతో కమిటీని నియమిస్తారు? వారికి terms of reference ఏమిటి ?"

THE HON. SRI K. KOTI REDDI—:"కమిటీలో భూసమస్యలను గురించి తెలిసిన experts ను అయిదుగురితో ఏర్పాటుచేయాలి అనే ఆలోచన వున్నది. శాసనసభ్యులను చేర్చాలి అనే అభిప్రాయంలేదు."

SRI C. PULLA REDDI:—"ఇప్పటికి ఆరునెలలుగాకమిటీని వేస్తామని చెబుతున్నారు. ఏతేదీలోగా కమిటీనివేస్తారు? ఎన్నిరోజులులోపుగా వారు రిపోర్టుఇస్తారు? దానిమీద గవర్నమెంటు ఎప్పటిలోగా చర్యతీసుకుంటారు?"

THE HON. SRI K. KOTI REDDI:—"కమిటీ వేసిన తరువాత విచారణ చేస్తారు. రిపోర్టుఇవ్వడానికి 4, 5 నెలలకు తక్కువపట్టదు, Personnel గురించి ఆలోచన చేస్తున్నాం. ఒకరిద్దరు మేము అనుకున్నవాళ్ళు available గా లేరు. బహుశా, ఒకనెలలోపుగా కమిటీ ఏర్పాటు చేస్తాము."

SRI K. GOVINDA RAO:-"కోర్టుల్లో రైతులమీద అనేక కేసులు, డిక్రీలు పెండింగుగావున్నాయి. అందుచేత ఈలోపుగా stay orders ఇవ్వడానికి చర్య తీసుకుంటారా?"

THE HON. SRI K. KOTI REDDI:—"ఈ విషయంలో Legal department వారిని అడిగాం. stay orders ఇవ్వడానికి అవకాశం వుంటే, ఆ విషయంలో ఉత్తరువులు చేస్తాము."

SRI P. SYAMASUNDARA RAO :—"ఈ కౌలుదారీ రక్షణ చట్టం ఎప్పుడువస్తుందో తెలియదు. ప్రకృతిసిద్ధంగా వచ్చే వరదలు, గాలివానల వల్ల పంటలుపోయినా కౌలువిషయమై నోట్లు వ్రాయించుకొనడం, కేసులు పెట్టడం జరుగుతూవుంది. అలాంటివారికి న్యాయం కలుగనట్లు బిల్లులో యేమైనా రక్షణ కల్పిస్తారా ?"

THE HON. SRI K. KOTI REDDI:—"ఇనాందారీ tenants ను గురించి చట్టములో స్పెషలు ప్రావిజన్సు గురించి, మినిమము, మాక్సిమము Holding ల గురించి, మిగిలిన విషయాల గురించి కమిటీ ఆలోచిస్తుంది.

"Tenants ప్రొటెక్షన్ గురించి ఈ బిల్లు చెయ్యకూడదని మా అభిప్రాయం."

[24th March 1954

Transfers of Managers of Municipalities and Secretaries of District Boards.

*374. Q—SRI G. SIVASANKARA REDDI:—"Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) whether there are proposals before the Government to effect transfers of Managers of Municipalities and Secretaries of District Boards within the State at least once in 3 years ; and

(b) if so, whether the concerned Municipalities and District Boards will be consulted?

THE HON. SRI P. THIMMA REDDI :—"(a) The question of transferring Managers of Municipalities is under consideration of Government. So far as District Boards, Secretaries are concerned, the answer is in the negative.

(b) Before effecting transfers, the District Boards and Municipalities will be consulted."

" మూడు సంవత్సరముల తరువాత మేనేజర్లను, కమిషనర్లను, ట్రాన్సుపరు చెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తరువాత ఈ మ్యునిసిపాలిటీల మేనేజర్లు, కమిషనర్లు, జిల్లాబోర్డు సెక్రెటరీల విషయం ఆయా జిల్లాబోర్డులను, మ్యునిసిపాలిటీలను సంప్రతించి ట్రాన్సుఫర్లు జరుపలసివుంటుంది."

SRI C. SUBBARAYUDU:—"ఈ మేనేజర్లను, సెక్రెటరీలనే కాకుండా మ్యునిసిపాలిటీలలోను, జిల్లాబోర్డులలోను వున్నవారిని స్థానిక సంస్థలలోని వారినికూడా అందరిని ఒక రీజియనుగా చేసి ట్రాన్సుఫర్లు చేస్తారా?"

THE HON. SRI P. THIMMA REDDI:—"ఏవిధముగా వారిని ట్రాన్సఫరు చేస్తే బాగుంటుందో ఆలోచిస్తున్నాము. మీ సలహాలు కూడా తీసికుంటాము."

SRI G. SIVASANKARA REDDI:—"ఈ మేనేజర్లు, సెక్రెటరీలు ఒకేచోట చాలాకాలముగా వుంటూయున్నారు. వారు ఎలక్షన్లలోను local politics లోనుజోక్యము కలుగ జేసుకుంటున్నారు. కావున చాల మ్యునిసిపాలిటీలు వారిమీద వ్యతిరేక తీర్మానములు చెయ్యడానికి, సాహసించలేక పోతున్నారు. కాబట్టి కనీసము 3 సంవత్సరములకొక పర్యాయము వారిని మున్సిపాలిటీలు డిస్ట్రిక్టు బోర్డులతో సంప్రతించే ప్రసక్తే లేక ట్రాన్సుఫర్ చేయ ప్రయత్నిస్తారా ?"

24th March 1954]

THE HON. SRI P. THIMMA REDDI :—" ఇప్పుడు వున్నటు వంటి పరిస్థితులలో సంప్రతించి ట్రాన్సుఫర్లు చెయ్యవలసిన అవ సరంవున్నది. కాని వారు రాజకీయాలలో పాల్గొంటున్నారంటే ప్రభు త్వం తప్పకుండా చర్యతీసుకుంటుంది."

SRI R. SIDDANNA GOWD :—"ఒకేచోట స్థానికసంస్థలలో వుండ డమువల్ల పరిపాలనా అసమర్థతకు అవినీతికి అవకాశము కలుగుతూవుంది. కాబట్టి మ్యునిసిపాలిటీలను లోకలు బోర్డులను సంప్రతించకుండా ట్రాన్సు ఫరు చెయ్యడం అందుకు తగినచర్య తీసుకోవాలి."

THE HON. SRI P. THIMMA REDDI :—"వారిని సమర్థులుగా చేసేదానికి అనేకమైన ప్రయత్నములను చెయ్యాలి. సమయం వచ్చి నప్పుడు అవసరమైన చర్య తీసుకొనవచ్చును."

SRI R. SIDDANNA GOWD :—"అవినీతిని గురించి కాదండి, నేను చెప్పినది.

THE HON. SRI P. THIMMA REDDI :—" అవినీతి ఎక్కడ పడితే అక్కడ వుంది."

SRI P. KOTAYYA :—"మిగతా వుద్యోగస్తులను ట్రాన్సుపరు చెయ్యడానికి ఆలోచిస్తామన్నారు. ప్రభుత్వానికి ఏమి అధికారంవుంది?"

THE HON. SRI P. THIMMA REDDI :—"అధికారం వుంది కనుకనే ఆలోచిస్తున్నాము అని అన్నాను."

SRI G. LATCHANNA :—" స్థానికసంస్థల మేనేజర్లమీద, కమీష నర్ల మీద అవిశ్వాస తీర్మానము వచ్చినప్పుడు ఈ మూడు సంవత్సరముల గడువుప్రసక్తిలేకుండా వారిని వెంటనే ట్రాన్సుఫరు చేస్తారా?"

THE HON. SRI P. THIMMA REDDI :—మ్యునిసిపాలిటీలలో విశ్వాస అవిశ్వాస తీర్మానములు, వుదయం సాయంత్రం జరుగుతునే వుంటున్నాయి. కాని వాటి న్యాయాన్యాయాలను పరిశీలించ వలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంటుంది."

SRI S. VENKATA RAO :—"మ్యునిసి పాలిటీలలో విశ్వాస అవి శ్వాస తీర్మానాలు వుదయం సాయంత్రం వస్తూవుంటాయన్నారు, వుదాహర ణలు ఇస్తారా?"

THE HON. SRI P. THIMMA REDDI :—"వుదాహరణకు చాలా వున్నవి. చుట్టుప్రక్కలచూస్తే కనిపించుతాయి."

SRI P. PUNDARIKAKSHACHARYULU :—" మ్యునిసి పలు కమిషనర్లను జిల్లాబోర్డు సెక్రెటరీలను ప్రభుత్వం అప్పాయింటు చేస్తుం దన్నారు. సర్వీసు కమిషను సలహాలు తీసుకుంటున్నారా? వారు ఏ కేడరుకు చెందినవారు?""

[24th March 1954

THE HON. SRI P. THIMMA REDDI:—"ఇది ఈ ప్రశ్నకు సంబంధించిన వుపప్రశ్న కాదని సభ్యులకు తెలుపుచున్నాను."

SRI C. V. K. RAO:—"మంత్రిగారు మ్యునిసిపాలిటీల మీద అవిశ్వాసం ప్రకటించినట్లు కనబడుతుంది. మీరు లోకలు బోర్డుల మంత్రిగావుండి ఈ అభిప్రాయం వెల్లడించడం సబబేనా ?"

THE HON. SRI P. THIMMA REDDI:—గౌరవనీయులైన సభ్యులు మ్యునిసిపలు చేర్మెనుగా వున్నారన్నది తెలిసిన విషయమే! ఏ విధముగా మ్యునిసిపాలిటీలలో అవిశ్వాస తీర్మానములు జరుగుచున్నది గౌరవనీయులైన సభ్యులకు తెలిసిన విషయమే!

Mal-administration in the Harijan Hostels in West Godavari district.

*376 Q.—SRI P. SYAMASUNDARA RAO: Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether any complaints have been received by the Government about the mal-administration in the Harijan hostels in West Godavari district and if so, regarding which of the hostels; and

(b) the action the Government intend to take thereon?

THE HON. SRI D. SANJIVAYYA:—(a) The following are the hostels—

(1) Depressed Class Students Hostel, Viravasaram (Narasapur taluk).

(2) Harijan Boys Hostel, Ganapavaram (Tadepalligudem taluk).

(3) Bapuji Memorial Harijan Boys and Harijan Girls Hostel, Chintalapudi.

(4) P.E.S. Harijan Hostel, Elurupadu (Bhimavaram taluk).

(5) Basic Harijan Boys Hostel, Pentapadu (Tadepalligudem taluk).

(b) Regarding the first two hostels steps have been taken to reconstitute the Managing Committee and as regards the third, enquiry has been ordered to be made by a Gazetted Officer of the Revenue Department. With regard to the last two hostels final reports are awaited from the Collector.

24th March 1954]

ప్రశ్నలలో మొదటి భాగానికి జవాబు :- ఈ క్రింది హరిజన విద్యార్థి, విద్యార్థినుల వసతి గృహములకు సంబంధించిన కొన్ని కంప్లైంటులువచ్చినవి.

(1) డిప్రెస్డు క్లాసు విద్యార్థుల హాస్టలు, వీరవాసరం (నర్సాపురం తాలూకా).

(2) హరిజన విద్యార్థుల హాస్టలు, గనపవరం (తాడేపల్లిగూడెం తాలూకా).

(3) బాపూజీ మెమోరియల్ హరిజన బాల, బాలికల హాస్టలు, చింతలపూడి.

(4) పి. యి. యస్. హరిజన హాస్టలు, యేలూరుపాడు (భీమవరం తాలూకా).

(5) బేసిక్ హరిజన బాలుర హాస్టలు, పెంటపాడు (తాడేపల్లిగూడెం తాలూకా).

(*b*) ఈ మొదటి రెండు హాస్టలులలోను మానేజిమెంటు కమిటీని reconstitute చెయ్యడమే కాకుండా మేనేజర్లనుకూడా కొత్తవారిని వేశాము.

మూడవదాని విషయమై రెవిన్యూ డివిజనులు ఆఫీసరును వేసి ప్రత్యేకంగా ఇంక్వైరీ చెయ్యడానికి ఏర్పాటు జరిగింది.

చివరి రెండు హాస్టళ్ల విషయాలలో కలక్టరువద్దనుండి రిపోర్టులురాలేదు."

* SRI P. SYAMASUNDARA RAO :—"ఇంచు మించు అన్ని హాస్టల్సు ఇలాగే వున్నవని ప్రభుత్వం కూడా అంగీకరించింది. కమిటీలువెయ్యవలెనని సూచనలుకూడా జరిగినవి గాని ప్రభుత్వం ఏమీ చర్య తీసుకున్నట్టు లేదు. శాసన సభ్యులనుకూడా ఆకమిటీలలో వేస్తారా? ఈహాస్టల్సును సమిష్టిగా నడపడానికి హాస్టలు విద్యార్థులయొక్క తల్లితండ్రులు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటులు, శాసన సభ్యులు కల కమీటీలు ఏర్పాటు చెయ్యరాదా? మద్రాసు రాష్ట్రములో ఈ సూచనలు వచ్చినవి."

THE HON. SRI D. SANJIVAYYA :—"మద్రాసు రాష్ట్రములో వచ్చిన సూచనల విషయంనాకు తెలియదు. ఇంతవరకు నాకు ఎట్టి సూచనలురాలేదు."

SRI V. SRIKRISHNA :—"మద్రాసులోవుండగా ప్రశ్నల సందర్భంలోనూ, చర్చల సందర్భంలోనూ హరిజనహాస్టల్సు mismanagement విషయంలో కొన్ని సూచనలు చేశాం. హాస్టల్సులో మిస్ మేనేజుమెంటు జరిగినప్పుడు యిచ్చేడబ్బు సరాసరి Students కు ఇచ్చి నట్లైతే సౌలభ్యంగా వుంటుందేమో ఆలోచిస్తారా ?"

THE HON. SRI D. SANJIVAYYA :—"దీనిలో నాకు నమ్మకం లేదు. 11 సంవత్సరముల పిల్లలు 1st పారం చదివేవారు, 16 సంవత్సరముల వారు S. S. L. C. విద్యార్థులు, వీరు హాస్టల్సు మానేజిమెంటు చెస్తారంటే నాకు నమ్మకం లేదు."

[24th March 1954

SRI PILLALAMARRI VENKATESWARLU:--"Students అందరిని వెయ్యాలనికాదు. Students ప్రతినిధులను వెయ్యడంగురించి ఆలో చిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—"ఎంతవరకు వీలు వుంటుందో ఆలోచిస్తాము."

SRI CHANDRA RAMALINGAIAH:—"శ్రీకృష్ణగారువేసిన ప్రశ్నను మంత్రిగారు తప్పుగ అర్థంచేసుకున్నారు అని అనుకొంటాను. పిల్లలకు అప్పగించితే వాళ్లే manage చేసుకుంటారని కాదు. ఒక్కొక్క పిల్లవాడికి యిచ్చే రూ 15 ఎవరివివారికే యిస్తే అవి ఎవరికి వారు వుపయోగించు కొని చదువుకుంటారు. అలా యిస్తారా అని అడుగుతున్నాను. అలా యిస్తే యీ హాస్టళ్లలో mismanagement అనే సమస్యవుండదు."

THE HON. D. SANJIVAYYA:—"Individual గ ఇస్తే pool చేసుకొని మానేజ్ చేస్తారు. ఇప్పుడుస్కూలు, కాలేజి స్టూడెంట్సుకు scholarships ఇచ్చినట్లు ఇవ్వమని అడుగుతున్నారు. అది వీలుపడదు. కారణం, విద్యార్థులు వయస్సులో చాల చిన్నవారుగ వుంటారు. తరువాత అందరు ఒక చోటచేరివుండినట్లయితే ఒక విధమైన atmosphere of discipline వుంటుంది. అందువల్ల అంగీకరించము."

SRI CHALLA SUBBARAYUDU:— "ప్రస్తుతం హరిజన వసతిగృహాల విషయంలో ప్రభుత్వ విధానం ఏమిటో శెలవిస్తారా?"

THE HON. SRI D. SANJIVAYYA:—" ఇంతకు ముందు printed pamphlets పంచిపెట్టాము. దానిలో చాలారూల్సులోవున్నవి."

SRI R. SIDDANNA GOWD :—"ఈ హరిజన హాస్టల్సును, R.D.O. లు, తహసీలుదార్లు మూడు నెలలకు ఒక సారి తనిఖీచేసి రిపోర్టులు పంపేటట్లు చేస్తారా ?"

THE HON. S. I D. SANJIVAYYA:—"ఇపుడు హరిజన్ welfare ఆఫీసర్లు వున్నారు. వారు తహసీలుదారు cadre వారు. రెవిన్యూ వుద్యోగస్తులే కాదు. ఇతర జిల్లా అఫీసర్లు కూడా ఆయా గ్రామాలకు వెళ్లినపుడు హరిజన హాస్టల్సును విజిటుచేసి inspection చేయమని వుత్తరువులు ఇచ్చాము."

SRI P. GUNNAYYA:—" అధ్యక్షా, ప్రభుత్వంవారు హరిజనుల విద్యకోసము, బిల్డింగులు కట్టించి డబ్బు ఖర్చుపెట్టి చదువు చెప్పిస్తున్నారు. ఆడ, మగ పిల్లలకు చెప్పిస్తున్నారు. అయితే ఇది చదువుకొన్నంత వరకేనా ఈ సహాయం? చదువుకొన్న వారు చాలామంది హరిజనులు వుద్యోగాలు లేకుండా వున్నారు. అలాంటివారికి ప్రభుత్వం వుద్యోగాలు ఇచ్చే ఏర్పాటులు ఏమైన చేస్తుందా?"

24th March 1954]

THE HON. SRI D. SANJIVAYYA:—"చదువు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకోసమే కాకుండా, దానిని ఉపయోగించి జీవనోపాది సంపాదించుటకుకూడా ప్రయత్నించాలి. హరిజనులకు ప్రత్యేకంగా కేటాయించిన వుద్యోగాలు కొన్ని వున్నాయి. అనుకున్నన్ని ఇవ్వడానికి వీలులేకుండా వున్నది. ఎవరు ఏమిచేస్తారు?"

Q.—SRI G. NAGABHUSHANAM:—"Will the Hon Minister issue instructions to the Collectors, Deputy Collectors and Tahsildars to visit these hostels as often as possible in the interests of efficient administration of the hostels?"

THE HON. SRI D. SANJIVAYYA:—"I have already answered a similar question and said that all the touring officers in the district have been instructed or directed to visit the hostels and check in order to find out if there are any irregularities so that we can take steps to rectify them."

SRI K. VEERANNA PADAL:—"ప్రభుత్వం ఈ హాస్టళ్లలో హరిజన విద్యార్థులకు గవర్నమెంటు G. O. ప్రకారము గ్రాంటుఇస్తున్నారు. కొండ జాతివారికి ఇచ్చే గ్రాంటు ఎంత?"

THE HON. SRI D. SANJIVAYYA:—"కొండ జాతులవారికి గవర్నమెంటే ప్రత్యేకంగా హాస్టల్సు పెట్టుతుంది. అక్కడి ఖర్చు అంతా ప్రభుత్వంవారే భరిస్తున్నారు. హరిజన హాస్టల్సులో ఒక్కొక్కరికి నెలకు 15 రూపాయలు ఇస్తున్నారు."

SRI M. RAJESWARA RAO:—"అధ్యక్షా, 1949 వ సంవత్సరంలో మద్రాసు హరిజన welfare కమిటీవారు, ఈ హాస్టల్సు ప్రయివేటు మానేజిమెంటులో సక్రమంగాజరగటంలేదు కాబట్టి గవర్నమెంటే తీసుకొంటేమంచిదన్నారు. ఆ నిర్ణయం ప్రకారం కొన్ని తీసుకొన్నారు. ఇపుడు కనీసం తాలూకాకు ఒకటైనా తీసుకొని ప్రభుత్వంవారు నడిపిస్తున్నారా?"

THE HON. SRI D. SANJIVAYYA:—"అది బాగానే వుంది. కాని ఒకటిరెండుచిక్కులున్నాయి. ప్రభుత్వమే నడిపిస్తే అంతమందికీసబ్సిడీ ఇవ్వవలెను. ప్రయివేటు మానేజిమెంటు అయితే 50 మందిలో ఇరవై మందికి మాత్రంప్రభుత్వం గ్రాంటు ఇస్తున్నది. గవర్నమెంటే నడిపితే, 15 రూపాయలుచాలదు. ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తుంది."

[24th March 1954

SRI M. BAPAYYA CHOWDARY :—" అధ్యక్షా, మొదట మంత్రిగారు జవాబులో చదివినట్టి హాస్టల్సు లెక్కలు, రెండు హాస్టల్సులో, మానేజిమెంటు రద్దు చేశామనిచెప్పారు. వారిమీద వచ్చిన ఫిర్యాదులుఏమిటి ? డబ్బునుగురించి అయితే వారిదగ్గర నుంచి సర్‌చార్జిచేసి వసూలుచేయడానికి ప్రయత్నం చేశారా ?"

THE HON. SRI D. SANJIVAYYA:—" డబ్బుకు సంబంధించిన విషయాలు కావు. చాలా విషయాలు వున్నాయి. వాండ్లను తీసి వేసి కొత్త వాండ్లను వేశాము."

SRI K. SUBBA REDDI:—"వెనుకబడిన ప్రాంతాలలో హరిజనులకు హాస్టల్సు లేక పోతే కొత్తవి ఏర్పాటు చేసి ప్రభుత్వం వెంటనే సబ్సిడీ ఇస్తారా ?"

THE HON. SRI D. SANJIVAYYA: —" అతిత్వరగా సహాయం చేస్తాం."

SRI R. SIDDANNA GOWD:—" గౌరవనీయులగు మంత్రి గారు కొన్ని ప్రశ్నలకుజవాబుఇస్తూ కలెక్టర్లకు, R. D. O. లకు, తహశీలుదార్లకు తదితర ఆఫీసర్లకు inspection చేయడానికి అధికారం ఇవ్వబడిందని చెప్పారు. Administrative రిపోర్టుల మాదిరిగా మూడు నెలలకు ఒక సారి విధిగ తనిఖీ చేసి రిపోర్టులు పంపించుటకు ఉత్తరువులు ఇస్తారా ? "

THE HON. SRI D. SANJIVAYYA:-"ఎప్పుడైతే జిల్లాలో ఉండే ఉద్యోగులకు తనిఖీ చేయుటకు ఉత్తరువులు ఇచ్చామో, వాండ్లకు తనిఖీ నివేదికను పంపవలసిన ధర్మమువుంది."

SRI R. SIDDANNA GOWD:-"విధిగా, రిపోర్టునుపంపుతారా?"

THE HON. SRI D. SANJIVAYYA:-"విధిగానే పంపుతారనినేను చెప్పినాను."

Erection of 'A' Class and 'B' Class tents at Kurnool.

* 381 Q.—SRI S. VEMAYYA :—"Will the Hon. the Deputy Chief Minister be pleased to state the expenditure incurred to erect 'A' Class tents and 'B' Class tents at Kurnool for the Government Officials?"

THE HON. SRI N. SANJEEVA REDDY:- "The total cost of erection of tents is Rs. 1,40,600."

SRI K. SUBBA REDDI:—

" 'A' class tent కు ఎంత ఖర్చు అయింది ?

'B' class tent కు ఎంత ఖర్చు అయింది ?"

24th March 1954]

THE HON. SRI N. SANJEEVA REDDY :—

" 'A' class tents కు—రూ. 1,10,800.

ఒక్కొక్క tent ఖరీదు—రూ. 232."

'B' class tents ఒక్కొక్క దానికి—RS. 152. ఇవి erection ఖర్చులు మాత్రమే. అన్ని ఖర్చులు కలుపుకొని. ఒక్కొక్క tent ఖరీదు—

'A' class tent ఖరీదు—రూ. 1,200.

'B' class tent ఖరీదు—రూ. 500.

మొత్తం—tents సంఖ్య.

'A' class వి—475.

'B' class వి—200.

Erection కు మొత్తం ఖర్చులు—రూ. 8,10,600."

SRI PRAGADA KOTAIAH:—"Tent ఒక్కొక్క దానికి ఖర్చు నూరు రూపాయీలకు పైనబడింది. సాధారణంగా, కొయ్యలతోను, పెంకులతోను తయారుచేస్తే పర్మనెంట్‌గా, వుండటానికి అవకాశం వుండేది గదా ?"

THE HON. SRI N. SANJEEVA REDDY:—"అంత త్వరలో ఇండ్లు కట్టాలంటే. సాధ్యమయ్యేపనిగాదు. ఆంధ్ర రాష్ట్రమునకు, ఎంత త్వరగా, యీఏర్పాట్లు చేసుకొనవలసివచ్చిందో, మీకుతెలియనిదిగాదు."

SRI Y. V. KRISHNA RAO:—"హాస్టల్సులోగూడ కొన్ని tents వున్నవి. అవి 'A' Class వో, 'B' Class వో, చెప్పతారా ?"

THE HON. SRI N. SANJEEVA REDDY:-"ఆ సంగతి నాకు తెలియదు. ఇప్పుడేపోయి అవి 'A' Class వో, 'B' Class వో, సూపర్‌వైజు చేసి, తెలుసుకుంటాము."

SRI T. LAKSHMINARAYANA REDDY:—"ఈ tents లో, erection ఖర్చులో కంట్రాక్టర్ల లాభము ఎంత ? ప్రభుత్వం, కంట్రాక్టు ఎవరికియిచ్చింది ఇప్పుడు Buildings తయారవుతున్నవి గదా. అవిపూర్తి అయినతరువాత యీ tents ను ఏమిచేస్తారు ? వీటిని బీదవారికి యిస్తారా ?"

THE HON. SRI N. SANJEEVA REDDY:-"కంట్రాక్టరు బుద్ధిమంతుడైనవాడు ఎక్కువ లాభము తీసుకుంటాడు. మనలాంటి వాడైతే తక్కువ లాభం తీసుకుంటాడు. ప్రస్తుతం, 300 ఇండ్లు మాత్రమే కట్టుతున్నాము. అవి అందరికి చాలవు. ఇంకా చాలా మంది వుద్యోగస్తులు, వీధులలోను, వరండాలలోను, వుంటున్నారు. యీ tents వుపయోగం, చాలావున్నది. అందుచేత, యీ tents ను బీదవారికి, యిప్పుడు యివ్వవలసిన అవసరం రాలేదు. ప్రతి దానిని బీదవారికి, ముడిపెట్టవలదని, శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డిగారికి, గుర్తు చేస్తున్నాను."

[24th March 1954

SRI V. CHIDANANDAM:—"మనకు పార్టిషన్ అయినప్పుడు tents transfer చేయబడినవా? అంటే, మనకు మదరాసు రాష్ట్రమునుండి tents ఏమీ రాలేదా? వచ్చివుంటే, tents ఎందుకు కొనవలసివచ్చింది? వీటి వుపయోగం పూర్తి అయిన తరువాత, M. L. A. లకు ఒక్కొక్కటి ఉచితంగా యిస్తారా?"

No. Reply

SRI P.PUNDARIKAKSHACHARYULU:—"ఆంధ్రరాష్ట్ర విభజన సందర్భంలో—ఒక కమిటీని వేశారు. అంతేకాకుండా, ప్రభుత్వం, ఒకస్పెషల్ ఆఫీసర్‌నుగూడవేశారు. ఈ టెంపొరరీ arrangements చెయ్యాలని ఎప్పుడు తీర్మానించారు? ఈ tents వెయ్యాలని ఎప్పుడు జరిగింది? ఎంతకాలం వ్యవధి కోరబడినది?"

THE HON. SRI N. SANJEEVA REDDY:— "ఇక్కడకు, Special Officer వచ్చేదాకా ఏ పనులు కాలేదు. Special Officer త్రివేదీ గారు వచ్చిన తరువాత, 10 రోజులలో, ఈ పని ప్రారంభమైనది. ఆంధ్రరాష్ట్రం విడిపోవటానికి అప్పుడు ఒకటిన్నర నెలల, time మాత్రమేవున్నది. ఒక్క నెల రోజులలో పనులు జరుగవలసివచ్చింది. tents ఎక్కడా దొరకలేదు. [Lucknow] లక్నోకు వ్రాశి తెప్పించాం. మిలిటరీ వారిని "బదులుగా" యీ tents ను యివ్వమని కోరాం. అట్లా వీలులేదు—కొంటేనే యిస్తామన్నారు. శ్రీ పుండరీకాక్షాచార్యులుగారు వీటి తీర్మానం ఎప్పుడైంది, అని అడిగితే అప్పుడు ఇవన్నీ ఆలోచించటానికి వ్యవధిలేదు. పనులు ఎట్లా అవుతాయా అని, వాటిని సర్దుకోవటంతోటే, సరిపోయింది."

SRI VAVILALA GOPALA KRISHNAIAH:—" ఈ కంట్రాక్టర్లలో - చాలా మంది అత్యాశపరులు--చాలా ఖర్చు చేశారని, ఆ రోజున Finance Minister గారు, ఒకప్రకటన చేశారు. ఆ అత్యాశా పరులు, ఎంత ఖర్చు పెట్టారు?"

THE HON. SRI N. SANJEEVA REDDY:— "యీ అత్యాశ అనేది ప్రతి మనిషిలోను 10 పర్సంటో, 15 పర్సంటో — వుండనే వుంటుంది. దీనికి, ఒక కొలత బద్ద, అనేది ఏమీలేదు."

SRI K. MALAKONDAYYA:— " 'A' Class tents లో ఎంత మంది ఉద్యోగస్థులు వున్నారు? 'B' Class tents లో ఎంతమంది వుద్యోగస్థులు వున్నారు. 'B' Class tents లో వున్న వుద్యోగస్థుల వద్ద rent వసూలు చేస్తున్నారా? 'A' Class tents లో వున్న వాళ్లు rent చెల్లిస్తున్నారా? హాస్టల్సులో వున్న tents కు వసూలుచేస్తున్న రెంటుకు సమానంగా వుంటుందా?"

24th March 1954]

THE HON. SRI N. SANJEEVA REDDY:—"Tents లోని వాళ్లు rent చెల్లింపవలసిన అవసరం లేకుండానే—పెట్టాం. ఇప్పటికే, వాళ్లు, కుటుంబ ఖర్చులతో కష్టపడుతున్నారు. అటు వంటప్పుడు Rent వసూలుచేయటం, న్యాయంగాదని అనుకున్నాం. భార్యా, బిడ్డలను తెచ్చుకున్న వాళ్లకు, ప్రత్యేకంగా, ఒక tent యిస్తున్నాం. కుటుంబాలులేనివారు tents లో, ఒకరిద్దరు, కలసి వుంటున్నారు."

SRI C. SUBBARAYUDU:—"ఈ tents ను erect చేయటానికి కంట్రాక్టర్సుకు యిచ్చారు. వీటికి estimated rates చాలా హెచ్చుగా వున్నవి. ఎంత పర్సెంటు చొప్పున యీ కంట్రాక్టర్సుకు యిచ్చారు?"

THE HON. SRI N. SANJEEVA REDDY:—"అప్పటిరోజుల్లో estimates లేవ్వూ, ఏమీ లేవు. ఎవరు చేశారో, ఏమి చేశారో, మాకు తెలియదు. అప్పుడు ఒక ఆఫీసరును ఏర్పాటుచేసి జరిపించటం జరిగింది ఏ విధముగా తొందరలో tents వెయ్యాలి అనేదే ప్రాధాన్యం గాని- డబ్బు సంగతిచూచుకోలేదు. డబ్బు ఖర్చుఅయిందని మాత్రం నేను అంగీకరిస్తాను. ఒక ఆఫీసరు ఇక్కడవుండి కష్టపడ్డారు. కొంత మొత్తంయిచ్చి, పనులు చేయించమన్నాం."

SRI C. SUBBARAYUDU:—"Estimates కు, ఎంత ఖర్చు అయింది, అని నేను అన్నాను."

THE HON. SRI N. SANJEEVA REDDY:—"ఎస్టిమేట్సు లేవని చెప్పాను. September 20 వ తారీకున కల్లా, మాకు tents తయారు కావాలి. ఈ మొత్తం తీసుకొనివెళ్లి, ఆ పనులు చేయమని ఒక ఆఫీసరుకు చెప్పాము. పనులు యేరకంగా తొందరగా జరగాలి, అనేదే అప్పుడు ఆలోచించాము. ఎలెక్ట్రిసిటీవారు వచ్చి, వారి పనులు వారుచేశారు. Water డిపార్టుమెంటువారు వచ్చి, వారిపనులు వారుచేశారు. ఆ విధంగా, అప్పుడు పనులు ఆ విధముగా జరిగాయి."

Assignment of land for house-sites in Bandar Municipal Town.

* 382 Q.—SRI G. ANJANEYULU: Will the Hon. the Minister for Land Revenue be pleased to state:—

(*a*) whether there is any proposal with the Government for the assignment of land for house-sites in R.S. No. 373 or anywhere in Bandar Municipal Town for the Gazetted Officers of the Revenue Department;

(*b*) what is the total extent of the land and how much was proposed for each Gazetted Officer; and

(*c*) whether there are any applications for the same land from non-gazetted officers and inferior servants; and if so, what the Government propose to do in the matter?

THE HON. SRI K. KOTI REDDI:—

" (*a*) Yes. In December 1952, the Government approved the proposals for the assignment of house-sites in R.S. No. 373, etc., in Bandar Municipal town to Gazetted Officers along with non-gazetted Government Officers and also peons.

" (*b*) The total extent of the land proposed for assignment was 16.26 acres. The Gazetted officers were ordered to be assigned house-sites at not more than two grounds each.

" (c) Yes. In order to meet their requirements, orders have already been issued along with those referred to in the answer to column (*a*) above approving the assignment of house-sites from the same extent referred to in the answer to column (*b*) above, on payment of half the market value to non-Gazetted Officers at not more than two grounds each and to peons at not more than one ground each."

SRI G. ANJANEYULU:—"తెలియలేదు. తెలుగులో చెప్పండి."

THE HON. SRI K. KOTI REDDI:—"(a) అవును.

"(b) ఆ భూమియొక్క విస్తీర్ణము 16 ఎకరాలు, 26 సెంట్లు. ఒక్కొక్క Gazetted Officer కు 2 grounds కంటె హెచ్చులేకుండా ఇవ్వదలచుకొన్నాము. Ground అంటె 13 grounds అయితే 1 ఎకరా అనుకొంటాను.

"(c) అవును. తక్కిన Non-Gazetted Officers, Peons కొరకై ఇదివరకే ఉత్తర్వులు పంపించాము. వీరు market value లో 50 పాల్లు ఇవ్వవలసియుంటుంది. ఆ విధంగా సగము market value ఇచ్చేటటువంటి వాళ్ళకు ఇవ్వబడుతుంది. Gazetted officers పూర్తి market value ఇవ్వవలసి యుంటుంది."

SRI PILLALAMARRI VENKATESWARLU:— "Non-Gazetted Officers, Peons అర్ధం market value ఇస్తే చాలనిచెప్పారు కాని Peons కు ఉచితంగాఇవ్వడానికిని Non-Gazetted Officers ఈ అర్థము కూడ వెంటనే చెల్లించుకోలేరు కాబట్టి, కొన్ని instalments తో అనగా, 10. 20 సంవత్సరాలలో చెల్లించే పద్ధతిగాని ప్రభుత్వము ఏమైనా ఆలోచించిందా ?"

24th March 1954]

THE HON. SRI K. KOTI REDDI :—"ఆలోచనచేస్తాము."

SRI PILLALAMARRI VENKATESWARLU:-" ఇది వరకు చేయలేదా ? "

THE HON. SRI K. KOTI REDDI:—"ఇప్పటికి చేయలేదు."

SRI G. ANJANEYULU:—"అధ్యక్షా, ఇప్పుడు ఈస్థళాలు, ఎంత మంది Gazetted officers కు, ఎంతమంది Non-Gazetted Officers కు, ఎంతమంది Peons కు, రివిన్యూ డిపార్టుమెంటు మినహాయించి ఇతర డిపార్టుమెంట్సులో ఎవరెవరికి ఇచ్చినారు?"

THE HON. SRI K. KOTI REDDI:—"దయచేసి ఇంకొకప్రశ్న వేస్తే, ఆ అంకెలన్నీ తెలుపుతాను."

SRI C. SUBBARAYUDU:—"ఈ Non-Gazetted Officers కు, సగము మార్కెట్ value కు ఇస్తున్నామని చెప్పారు. ఇది ఉన్నవాళ్లకు లేనివాళ్లకు అన్వరిస్తుందా, లేక ఆస్థి లేనటువంటి వాళ్లకు మాత్రమే ఈ విధంగా ఇస్తున్నారా?"

THE HON. SRI K. KOTI REDDI—:"ఇక్కడ శక్తిగలవాళ్లు శక్తి లేనివాళ్లు అనే question లేదు. ఇండ్లు ఉన్నవాళ్లు, లేనివాళ్లు అనేదే తీసికోవలసి యుంటుంది. మచిలీపట్నంలో ఇవ్వాళ ఒకపూర్తిఇంటిలో ఉన్నటువంటి వారికిని లేక ఒక portion లో ఉన్నటువంటివారికిని ఇవ్వడంలేదు."

SRI S. NARAYANAPPA:—"ఈ పద్ధతిని రాష్ట్రమంతటా వర్తింపజేసి, ప్రతి జిల్లాలోను, ప్రతి తాలూకాలోను ఈ ఉద్యోగస్తులకు స్థళాలు కేటాయించి, వారికి గృహవసతి కల్గించేదానికి ప్రభుత్వము పూనుకుంటుందా?"

THE HON. SRI K. KOTI REDDI:-"అక్కడ మచిలీపట్నంలో గవర్నమెంటు భూమి ఉన్నది కాబట్టి ఇచ్చారు. ఇంకా కొన్ని కొన్ని towns లో అవిధంగా ఉండవచ్చు. అటువంటిచోట్లకూడా ఇచ్చుటకు ఆలోచన చేయవచ్చు. అయితే గవర్నమెంటు towns లో హెచ్చు ద్రవ్యము పెట్టి స్థళాలుకొని వారికి ఇవ్వాలంటే చాలా ద్రవ్యం కావలసి యుంటుంది. అయినా అదికూడ ఆలోచన చేస్తాము."

Report of the Committee of Enquiry into the Scheme of separation of Judiciary and Executive.

*383 Q.—SRI K. KRISHNA RAO:-"Will the Hon. the Minister for Finance and Law be pleased to state—

[24th March 1954

(*a*) with reference to answer to question (unstarred) No. 178, dated 24th July 1953 of the Madras Legislative Assembly, and the Statement in paragraph 593 of the "Report of the Committee of Enquiry into the working of the scheme of separation of the Judiciary and Executive" published by the Government of Madras, whether it is a fact that police officers simply get arrested persons remanded to custody by Magistrates and then do not make appearance before the Magistrate concerned to file charge-sheet either preliminary or final, on the day fixed for the purpose by the court; and

(*b*) if so, the action taken by the Government to discountenance practices of the kind in clause (*a*) involving detention of persons without charge or trial?

THE HON. SRI T. VISWANATHAM:—

" (*a*) No, Sir.

" (*b*) Does not arise.

" (a) లేదు.

" (b) దీనికి జవాబు అక్కరలేదు.

SRI K. KRISHNA RAO:—"అయ్యా, ఎంతమందికి charge యేమిటో తెలుపకుండా కేవలం వాళ్లను arrest చేయడం, Court లో produce చెయ్యడం, కోర్టులు remand custody అని పంపడం ఆ తరువాత charge sheets దాఖలుచేయడానికి నిర్ణయించిన adjournment date కు కోర్టుకు prosecution తరపున పోలీసువారు రాకుండ ఉండడం జరుగుతున్నది. ఇటువంటి కేసులు చాలవున్నాయి. దానిమీద ప్రభుత్వము యేమయినా చర్య తీసుకొన్నదా ? అంటే, Constitution కు వ్యతిరేకముగా arrest చెయ్యడము, ఈవిషయంలో వారిని జైలులో వుంచటం జరుగుతూంది. Constitution లోని fundamental rights కు effect ఇచ్చుటకు యేమి చేశారు ?"

THE HON. SRI T. VISWANATHAM:—"Constitution కు వ్యతిరేకముగా యేపని జరిగినప్పటికిని writ వెంటనేవేయవచ్చును."

SRI C. V. K. RAO:— "అధ్యక్షా, ఆ paragraphలో ఈ విధముగా వున్నది. 'We regret the necessity to advert to a very distressing feature—the deterioration in the efficiency of the police as far as court work is concerned as it can no longer be ignored.'

24th March 1954]

ఈ విషయముగురించి ప్రభుత్వము యేమైనా చర్య తీసుకొంటుందా? అని అడుగుతున్నాను."

THE HON. SRI T. VISWANATHAM:—" అప్పుడే తీసుకొన బడింది."

SRI C. V. K. RAO:—" యేమి చర్య తీసుకొనిందో చెప్పుతారా?"

THE HON. SRI T. VISWANATHAM:—"దాని ప్రకారము instructions యివ్వడమే చర్య. అంతేకదా మెంబర్సుకు కావల సినది."

SRI PILLALAMARRI VENKATESWARLU:—"మంత్రి గారు సమాధానం చెప్పుచూ యేమైనా వుంటే court కు పోవచ్చును, Writ వేసుకోవడానికని చెప్పారు. ఆ విధంగానే చేస్తారు. ఇది సహజమే. కాని అసలు యిక్కడ charge sheets file చెయ్యకుండా ముందు అరెస్టు చేసి తీసుకు పోవడము remand లో పెట్టడము మాత్రము జరుగు చున్నది. Charge sheets file చేయడము లేదు. కనుక ప్రభుత్వము అలాంటి పద్ధతిని అరికట్టడానికి ప్రత్యేకముగా యేమైన చర్య తీసుకొన్నదా? కోర్టుకు వెళ్లడం writ వేయడము అనేది జరుగుతుంది. కాని ప్రత్యేకముగా ప్రభు త్వము అటువంటి విషయాలలో యేమి చర్య తీసికొన్నదని ప్రత్యేకముగా instructions యేమైన ఇచ్చారా?"

THE HON. SRI T. VISWANATHAM:—"అధ్యక్షా, అసలు ఈ ప్రశ్నలో యేమున్నదంటే 'Whether it is a fact that police officers simply get arrested persons remanded to custody by Magistrates and then do not make appearance before the Magistrate to file charge sheet, either preliminary or final, on the day fixed for the purpose by the court' అని వున్నది. ఇందులో పోలీసులకు మరోవుద్యోగం లేనట్లు ప్రశ్నించారు. అధ్యక్షా, నేనుచెప్పునది యేమి టంటే: Rules కు వ్యతిరేకంగా యేమైన జరిగినట్లైతే దానిపైన action తీసుకోబడుతుంది. ఒకవేళ పొరబాటు చేసినటువంటి officers పైన గవర్నమెంటు దృష్టిలో చర్య అనవసరమనుకొని చర్యతీసుకోకుండావుంటే aggrieved party వెంటనే writ వేయ వచ్చు నని చెప్పాను. అంతేకాని, గవర్నమెంటు action తీసుకోదు అని చెప్పలేదు."

Spraying of D.D.T. in Nellore district.

*384 Q.—SRI S. VEMAYYA:—"Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

" (a) the amount of expenditure incurred during 1951-52, 1952-53 for the spraying of D.D.T. in Nellore district ; and

" (b) the areas covered by this spraying? "

THE HON. SRI D. SANJIVAYYA:—

"(a) and (b)—*A statement is placed on the Table of the House"

SRI S. VEMAYYA:—"రూ. 10,984-1-6 మొత్తం అని ఉన్నది. అక్కడ ఎంతమంది labourers ను employ చేశారు ? వారికి ఏ విధమైనటువంటి pay and allowances ఇస్తున్నారు ?"

THE HON. SRI D. SANJIVAYYA:—"ఆ details కావలసివస్తే ప్రత్యేక ప్రశ్న వేయమని కోరుతున్నాను."

SRI R. SIDDANNA GOWD:—"ఈ మొత్తంలో ఎంతమొత్తం మన ఆంధ్రస్టేటునుంచి ఖర్చు పెడుతున్నారు ? కేంద్ర ప్రభుత్వంవారు ఎంత డబ్బు కేటాయించారు ?"

THE HON. SRI D. SANJIVAYYA:—" ప్రస్తుతము ఖర్చు చేస్తున్నది మన ప్రభుత్వమే ; 1954 వ సం॥ ఏప్రెలు 1 వ తేది నుంచి Anti-Malarial Control అనేది వస్తున్నది. దానికి మాత్రము కేంద్ర ప్రభుత్వమునుంచి కొంత సహాయము వస్తుంది."

Bible classes in A.C. College, Guntur.

*385 Q.—SRI M. NARAYANASWAMY : "Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

" (a) whether it is a fact that religious instructions in Bible are compulsorily given on every Tuesday and Thursday in A.C. College, Guntur; and

" (b) whether it is also a fact that every student has to give a written undertaking at the time of admission that he would regularly attend the religious classes? "

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—

" (a) No. Bible classes are not compulsory to those who do not ask for their enrolment in Bible classes. But moral instruction classes are reported to be arranged for those who do not have Bible classes.

" (b) No."

*Vide Appendix I at pages 296–297 supra.

24th March 1954]

SRI C. V. K. RAO:—"స్కూల్సులో అసలు యీ మతప్రచారాన్ని మాన్పించేటట్లు చేస్తారా?"

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—
"Compulsory గా లేకుండా చేయగలమే కాని ఎవరైనా classes వారికి యిష్టమువచ్చినవారు పెట్టుకుంటె అటకాయించటానికి ప్రభుత్వానికిఅధికారము యేమిఉంది ?"

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—"అయ్యా, రాజ్యాంగ చట్టము ప్రకారము మతప్రచారము చేయకూడదు. కావాలంటె, వాళ్ళు సంతకాలు చేస్తారా అని అడుగుతారు. ఇప్పుడు వచ్చిన సమస్య యిదే. అందువల్ల Compulsory కాదు, Voluntary Compulsory అని రాజాజీగారు చెప్పినట్లు కనబడుతున్నది. అందువల్ల ఆ మాట యిక్కడ వుపయోగించబడుతున్నది. అసలు యీ మతప్రచారము స్కూళ్లలోను, కాలేజీలలోను చెయ్యకూడదు అనే పద్ధతి అమలుజరుపుతారా ? "

THE HON SRI S. B. P. PATTABHIRAMA RAO:—In view of Article 28 (3) of the Constitution of India there is no compulsion. The management of A.C. College, Guntur, is being asked to delete the declaration to attend Bible classes from the application for admission and to ascertain if parents are willing to permit their wards to attend Bible classes only after admissions are made.

SRI M. HANUMANTHA RAO:—"ఈ మత ప్రచారము private institutions లో జరగడమే కాకుండా, మన secular state లో కూడా Constitution క్రింద అదేహక్కు ప్రభుత్వ స్కూళ్లలో వుండాలని చెప్పి Constitutional Amendment మన ఆంధ్ర ప్రభుత్వం సూచించినట్లుగా పత్రికలలో పడింది. అది వాస్తవమేనా ? అయితే దానిని వివరిస్తారా ?"

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—
"దీనికి కొంచెము వ్యవధినిస్తే, కనుక్కొని చెప్పగలను. పత్రికలలో పడ్డదాన్ని నేను బలపరచాలంటే, అటువంటిది నేను యిప్పుడు చెప్పే పరిస్థితిలో లేను."

Representation from the ryots of Amancherla and Dontali.

*386 Q.—SRI K. KRISHNA RAO:—"Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

"(*a*) whether the representations by the ryots of Amancherla and Dontali about the lack of facilities for garden cultivation to the forest authorities were received; and

" (*b*) if so, the steps taken thereon."

[24th March 1954

THE HON. SRI P. THIMMA REDDI:—

" (a) Yes, Sir. A representation from the member that the ryots of Amancherla were not allowed 'kampa' from the Reserved Forest for their garden crops was received by the District Forest Officer, Nellore South.

" (b) With a view to meet the requirements of 'kampa' and other bona fide domestic and agricultural needs of the villagers of Amancherla and Dontali a fuel coupe of 50 acres in Dontali Reserved Forest was sold. This coupe is expected to meet the bonafide requirements of 'kampa' of the villagers.

"South Nellore District Forest Officer కు ఆమంచర్ల గ్రామస్థులు reserved forest నుంచి 'తోటపైర్ల' కోసము కంపతెచ్చుకో నివ్వడము లేదని ఒక గౌరవసభ్యుడు తెలియజేశాడు.

దొంతలి reserve forest లో 50 ఎకరాలు ప్రత్యేకంగా ఒక కూపు యేర్పాటుచేయబడింది. అక్కడనుంచి వారి అవసరాన్ని తీర్చుకోటానికి కంప తెచ్చుకోవచ్చు."

Profession tax on police constables in panchayat areas.

*387 Q.—SRI G. YELLAMANDA REDDI:—"Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

" (a) whether police constables residing in Panchayat areas have to pay profession tax; and

" (b) if so, whether the Government will be pleased to cancel the same."

THE HON. SRI. N. SANJEEVA REDDI:—

" (a) The answer is in the affirmative.

" (b) It will not be possible to cancel the profession tax."

" (a) ఔను. వసూలు చేస్తున్నారు.

" (b) దానిని రద్దుచేయుటకు సాధ్యంకాదు.

Rafters and vasams to poor people.

* 388 Q.—SRI T. LAKSHMINARAYANA REDDI:—"Will the Hon. the Minister for land Revenue be pleased to state whether the poor people are given free permission to take rafters and vasams to construct small houses and sheds?"

24th March 1954]

THE HON. SRI K. KOTI REDDI:—"No free permission has been given to poor people to take rafters and vasams to construct small houses and sheds. But in cases of fire accidents or calamities caused by floods, cyclones, etc., permission is granted to persons affected to remove palmyrah trees and other minor forest produce up to a monetary limit of Rs. 30 in each case in respect of Harijans, and up to a limit of Rs. 20 per family in respect of others."

Co-operative Credit Societies for Harijans in the State.

*389 Q.—SRI G. RAMA RAO:—"Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state the number of Co-operative Credit Societies working exclusively for Harijans in the State at present?

THE HON. SRI D. SANJIVAYYA:—"Five hundred and ninety eight.

SRI D. SITARAMAIAH:—Please allow one supplementary question on each main question.

SRI K. SUBBA REDDI:—"ఈ Co-operative Credit Societies management హరిజనులకు యిస్తారా? లేకపోతే ఆ పాత జిల్లా కోఆపరేటివ్ బ్యాంకువారికే కట్టిపెట్టుతారా ?"

THE HON. SRI D. SANJIVAYYA:—'పాత, కొత్త అనేది యేమీ లేదు. హరిజనులకోసము ఏర్పాటుచేసినవి, హరిజనులే మేనేజ్‌చేస్తారు.'

Cess Fund granted to Andhra Weavers' Co-operative Society.

*390 Q.—SRI G. RAMA RAO:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

" (a) whether any Government officials were appointed to supervise the amount of Cess Fund granted to Andhra Handloom Weavers' Co-operative Society;

" (b) if so, of what grades or ranks and the approximate charge (salaries, travelling allowance, etc.), to be incurred for such staff from the Cess Fund every month; and

" (c) whether the non-officials who are already working in the Society were promoted for the works noted in (a) and (b)?"

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"యింగ్లీషులో answer చదువుతాను. తెలియకపోతే అడగండి.

[24th March 1954

"(*a*) The Registrar of Co-operative Societies administers the Cess Fund allotted to this State, through the Andhra Handloom Weavers' Co-operative Society. The Government have lent the services of four Deputy Registrars of Co-operative Societies and four Co-operative Sub-Registrars to the Andhra Handloom Weavers' Co-operative Society to assist it in implementing some of the schemes. The question of appointing six Senior Inspectors of Co-operative Societies for supervising the Primary Weavers' Co-operative Societies in connection with the admission of more weavers into the co-operative fold is under consideration.

"(*b*) The persons deputed as mentioned in the answer to clause (*a*) are treated as on foreign service and are eligible for their grade, pay plus 25 per cent over grade pay. Their pay including leave salary and pension contribution will be met from the Cess Fund.

"(*c*) No, Sir. As the implementation of the schemes has just begun, it is not possible to say how many of the employees of the Society would get promotions."

Balamuddayyapalle reserve area.

*391 Q.—Sri T. LAKSHMINARAYANA REDDI:—"Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

"(*a*) whether the Government have any proposal to disafforest Balamuddayyapalle reserve area and allow cultivation by landless poor in Penukonda and

"(*b*) whether the Government have any immediate proposal to enhance the salaries of forest guards and watchers?"

The Hon. Sri P. THIMMA REDDI:—

"(*a*) No, Sir.

"(*b*) No, Sir.

"(*a*) ప్రభుత్వానికి ఆ ఆలోచన యిప్పుడు లేదు.

"(*b*) Forest Service లో వుండే గార్డ్సుకు, వాచర్లకు జీతాలు హెచ్చుచేసే ఆలోచన యిప్పుడు లేదు."

24th March 1954]

Minor Irrigation Projects in Madanapalle and Vayalpad taluks.

*392 Q.—Sri D. SEETHARAMIAH :—"Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

" (a) whether any Minor Irrigation Projects in Madanapalle and Vayalpad taluks are brought to the notice of the Government;

"(b) if so, the names of such projects; and

" (c) when the Government are going to investigate them?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

" (a) The answer is in the affirmative.

" (b) 1. Construction of a dam across Bahuda river.

2. Siddulagandi Project.

" (c) Investigation is in progress in respect of construction of a dam across Bahuda River. Investigation has been completed in respect of Siddulagandi Project.

Sri D. SITARAMIAH :—"The answer is not clear Sir. Let the Hon. Minister repeat it, Sir."

The Hon. Sri N. SANJEEVA REDDI:–"బావుడా నదిమీద construction విషయంలో investigation progress అవుతున్నది. సిద్దులగండి విషయములో investigation మాత్రము పూర్తిఅయింది."

Cultivable land silted up with mud and sand by the Godavari floods.

*393 Q.—Sri K. PATTABHIRAMIAH:—" Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

" (a) the extent of the cultivable land that has been rendered unfit for cultivation by silting up with mud and sand by the Godavari floods; and

" (b) the extent of it which has so far been reclaimed with the help of bulldozers or other means; and

" (c) the extent still remains unreclaimed?"

The Hon. Sri K. KOTI REDDI:

" (a) 889.61 acres.

" (b) 26.92 acres.

" (c) 862.69 acres. "

[24th March 1954

Headquarters Hospital at Eluru.

*394 Q.—SRI K. PATTABHIRAMIAH:—"Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

"(*a*) whether the Government received any complaints on the conduct of the authorities of the Headquarters Hospital at Eluru, West Godavari district; and

" (*b*) if so, the action taken in the matter?"

THE HON. SRI D. SANJIVAYYA:—

"(*a*) Yes.

"(*b*) The matter is under investigation."

Establishment of paints and lithophone factory in Rayalaseema.

*395 Q.—SRI N. SIVARAMI REDDY:—"Will the Hon. the Minister for Education and Industries be pleased to state: whether the Government have taken any decision on the recommendation of Sri P. Gopal Rao, who prepared a report in pursuance of G.O. Ms. No. 1858, Development, dated 6th May 1950, regarding the establishment of paints and lithophone factories in Rayalaseema?"

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—

"Yes, Sir. In view of the financial stringency and as finance was required for more urgent and profitable proposals, the Government of the Composite State decided that there was no great necessity to start the proposed industry as a State concern. The matter is now being re-examined by this Government.

" ఔనండి. అప్పుడువున్న ఆర్థిక లోటువల్ల అంతకంటె ముఖ్యమైన పనులకు డబ్బు అవసరముగా కావలసి యున్నందున, ఐక్య మద్రాసు ప్రభుత్వము అప్పుడు వెంటనే ఆపరిశ్రమను ప్రారంభించుటకు అవసరము లేదని, వాయిదా వేయవచ్చుననే అభిప్రాయమును వెలిబుచ్చింది. అయితే ఆంధ్రప్రభుత్వము యీ విషయము గురించి సమగ్రంగా పరిశీలన చేస్తున్నది."

Sri K. SUBBA REDDI:—"కొత్తగా pilot scheme ను ఆంధ్ర ప్రభుత్వం నడిపితే పారిశ్రామికవాదులు కూడా ఆ పరిశ్రమను నడపటానికి కుతూహలముగా వున్నారుకాబట్టి, యీ స్కీమును నడపటానికి ప్రభుత్వము ఆలోచించి ఏమైనా చర్యతీసుకుంటుందా?"

The HON. SRI S. B. P. PATTABHI RAMA RAO:—

" Pilot స్కీము మాత్రమే కాదు. మొత్తము అన్ని స్కీములు ఏ

24th March 1954]

విధంగానడపాలనిగూడా ఆలోచిస్తున్నది. వారికిసహాయము చేయమని కొంతమంది చెప్పారు. సహాయముచేసే పరిస్థితులలో ప్రభుత్వము యిప్పుడులేదు. Technical సలహాలు యివ్వటానికి ఆలోచించవలసి యుంది. ప్రత్యేకంగా ఖర్చుపెట్టటానికి ప్రభుత్వము పరిశీలన చేయ వచ్చు. ప్రభుత్వము తనమీద భారము వహించి వెంటనే నడప టానికి వీలుఅవుతుందా, లేదా, అనే విషయము పరిశీలిస్తున్నది. Poilt scheme, అసలు స్కీము, ఆర్థిక వ్యవహారము లన్నియు తేలిన తరువాతనే ఈవిషయము సమగ్రంగా ప్రభుత్వము పరిశీలించి చేస్తుందని మనవి చేస్తున్నాను."

SRI G. RAMA RAO:—"ఈ పరిశ్రమ స్థాపించటానికి ఎంత ఖర్చు అవుతుంది?"

THE HON. SRI S. B. P. PATTABHI RAMA RAO:—"ఇటీవల మైనర్లతరఫున యీ పరిశ్రమ స్థాపించటానికి సగము shares వాళ్ళు కట్టుతామని ముందుకువచ్చారు. తక్కిన సగము shares కట్టటానికి ప్రభుత్వానికి సాధ్యమయితే, యీ పరిశ్రమను స్థాపించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. పోయిన సారి గూడా మనవిచేశాను. ఈ విషయము మరల అడిగారు. ఈ పరిశ్రమ స్థాపించటానికి 25 లక్షలు కావలసి వుంటుంది. "సగము మేము కట్టుతాము. తక్కిన సగము ప్రభుత్వము కట్టమ"ని అన్నారు. వారుఅన్నప్రకారము 12 లక్షలు ప్రభుత్వము కట్టవలసి యున్నది. అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టి ప్రభుత్వము ఆ ఖర్చు భరించ డానికిఅవకాశములేదు. కాని,దానిలోలాభము ఉన్నదనిఅంటేకొంచెము యోచనచేస్తున్నాము. పోయినసారి నేను ఢిల్లీకి వెళ్ళినప్పుడు కేంద్ర ప్రభుత్వములో వున్న ఆఫీసరును నేను అడిగాను. దానికి zinc అనే material కావలసివస్తుందనిన్నీ, యితర దేశాలనుంచి తెప్పించ వలసి వస్తుందనిన్నీ, చెప్పారు. దాని ఖరీదు కూడా ఎక్కువగా వుంటుందని చెప్పారు. ఈమధ్య గోపాలరావుగారు ఒక వుత్తరము వ్రాశారు. ఆ వుత్తరము నిన్ననేవచ్చింది. ఇది ఒకవిధమైన పెద్ద పరిశ్రమ కాబట్టి, ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. కొన్ని పరిశ్రమలు ప్రభుత్వమే నడపవలెనని ఉద్దేశించుచున్నప్పటికిని, ప్రభుత్వానికి వున్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి ప్రస్తుతము యివి నడపటానికి కష్టముగా వుంటుంది కాబట్టి యీ విషయము గౌ॥ సభ్యులకు మనవి చేస్తున్నాను."

Mr. SPEAKER:—"Questions are over, We shall now proceed to the next item in the agenda."

II. MOTION RE EXPUNGING CERTAIN PORTIONS OF THE PROCEEDINGS OF THE ASSEMBLY.

SRI PILLALAMARRI VENKATESWARLU:—" అధ్యక్షా, నేను emergency grounds క్రింద ఒక మోషన్‌యిచ్చాను. అది take-up చేయాలని కోరుతున్నాను. అది వెంటనే take-up చేయవలసిన అవుసరం వుందని నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అది ముఖ్యంగా మొన్న 22 వ తారీఖున జరిగిన proceedings లో కొంత భాగాన్ని తీసి వేయాలని యిచ్చిన Motion. అది సాధ్యమయినంత వరకు వెంటనే తీసుకురావలసిన అవుసరంవుంది. గతంలో, మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలోవున్న procedure గాని పార్లమెంటరీ practice లో వుండే procedure గానిఅనుసరించి, సాధ్యమైనంత త్వరలో notice కు తీసుక వచ్చినట్లైతే అది సాధ్యపడుతుంది. అందుకు ఆ motion ను తీసుకోమని నేను మిమ్ములను కోరుతున్నాను. ఇప్పుడు కాకపోతే ఆ motion ను మళ్లీ యెప్పుడు తీసుకుంటారో ఎప్పుడు వీలవుతుందో చెప్పితే సరి పోతుందని నేను అనుకొంటున్నాను."

III. ADJOURNMENT MOTION RE. STONING AT PASSENGERS IN RAILWAY TRAIN BETWEEN CUMBUM AND MARKAPUR.

SRI B. KRISHNAMURTHY RAO:—"అధ్యక్షా! నిన్న నేనుఒక adjournment motion ను మీకు యిచ్చివున్నాను. దానిని ఇప్పుడు ప్రవేశపెట్టడానికి అనుమతించాలని నేను కోరుతున్నాను."

MR, SPEAKER:—"శ్రీ వెంకటేశ్వర్లుగారి motion యిప్పుడే నాకు వచ్చింది. దానిని నేను యింకాచూడలేదు. రేపు చూస్తాను. I did not even look into the motion. I must see what it is. I shall consider it tomorrow."

*SRI. B. KRISHNAMURTHY RAO:—"అధ్యక్షా, I wish to move the following motion for adjournment of the House, to discuss a matter of urgent public importance, viz:

'The stoning of passengers in the railway train between Cumbum and Markapur yesterday and day-before, causing injuries to the passengers, damage to the railway communications and failure of the police to afford protection to the passengers and the train, and the grave disorderly situation that has arisen in the State.'

"అధ్యక్షా, నాలుగైదుమాసాలకు మునుపు యీ ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని మనం నెలకొల్పుకున్నాము. అప్పుడు ప్రతిరాజకీయ పక్షంకూడా వారి వారి

అభిప్రాయాలకు తగినట్లుగా, నడిపించుటకు, అందరమూ అనుకొన్న విధంగా ప్రభుత్వం యేర్పడింది. అట్టిపరిస్థితులలో, నిన్నా మొన్నా కంభం మార్కాపురములకు మధ్య నడచే రైళ్లనుఆపివేయటం, రైలుస్లీపర్లను కాల్చివేయటము, రైళ్ళను నడుప వీలులేకుండా రైలు పట్టాలపై రాళ్లు పెట్టడము, రైలుపట్టాలకు అడ్డంగా పడుకోవటము, ఆఖరుకు పెట్టెలలో ప్రయాణము చేయుచున్నవారిపై వుద్రిక్తపూరితులైన ప్రజలు రాళ్లు రువ్వటం, ప్రయాణీకులను గాయపర్చటం ముఖ్యంగా ఈనాడు మన ఆంధ్రరాష్ట్రంలో జరిగింది. ఈ ప్రజలు యెవరి మద్దతు మీద యిట్టి చర్యలు జరుపుతున్నారు? వారి ఈ దుష్టకార్యకలాపాలకు ఇచ్చట శాసనసభలోవున్న శాసనసభ్యులకు గాని బయటవున్న రాజకీయ పక్షాలలోవున్న యేపక్షానికి గాని దీనితో సంబంధము బాధ్యత కలదని నా వుద్దేశ్యము. ఈ బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీలకు గాని, ఆ ప్రజానీకానికి గాని యేమైనా నైతికంగా ఆ బాధ్యతను గుర్తించారా? ఈ ప్రభుత్వానికి ప్రజల ఆస్తులకు ప్రాణరక్షణకు బాధ్యత వున్నదా? అని అడుగుతున్నాను. ఈనాడు ప్రజలలో, అంతర్యంగా చూస్తే, ప్రభుత్వచట్టానికి గాని, శాసనానికి గాని గౌరవం లేదని, యీ నగ్నసత్యాన్ని ప్రభుత్వం పరోక్షంగా వొప్పుకుంటున్నదా? అనే విషయము మాకు గోచరం కావటంలేదు. ప్రజలు యీనాడు స్వేచ్ఛగానూ, నిర్భయంగానూ, ప్రయాణం చెయ్యడానికి భయపడుతున్నారు. ఆ విధంగా భయపడరాదని ప్రజలకు ధైర్యము కలిగించటానికి యే రాజకీయ పార్టీ పూనుకొనలేదు. ప్రజలు చాలా భీతావహులైవున్నారు.

"కొద్ది రోజులకు పూర్వము కర్నూలునకు ఒక రైతు యాత్రజరిగింది. ఆ యాత్రకు వచ్చిన ప్రజలు, రాజకీయ ప్రేరేపణవల్ల వుద్రేకపూరితులై శాసన విరుద్ధంగా, చట్టానికి వ్యతిరేకంగా రైల్వే డిపార్టుమెంటువారి ఆస్తినష్టమునకు, ప్రయాణీకుల ఆస్తి ప్రాణనష్టములకు, హానికరముగా ప్రవర్తించారు వారు రైళ్లను ఆపటం, రైళ్లపై రాళ్ళు రువ్వటము రైళ్లను నిలుపుదలచేసి ప్రయాణాలకు ఆటంకము, ప్రయాణీకులకు అసౌకర్యము కల్గించటం జరిగింది. రైల్వే ఆస్తికి నష్టం కల్గింది. ప్రభుత్వం అనేది వుందా ? లేదా ? ప్రజలకు రక్షణవుందా ? లేదా ? అనిపించింది. ఈపరిస్థితులకు బాధ్యులెవరో తెలిసికొనుటకు దర్యాప్తు చేయించటం అవుసరం.

"ప్రభుత్వం ప్రజల ఆస్తి ప్రాణాలను రక్షిస్తుందా ? రక్షించదా ? అనేది తెలుసుకో గోరుతున్నాను. ప్రజలు తమ కెప్పుడేది జరుగుతుందోనని హడలిపోతున్నారు. ఏరాజకీయ పక్షానికైనా దీనితో సంబంధము వుందేమో ప్రభుత్వం ఆలోచిస్తుందా ? "

SRI PILLALAMARRI VENKATESWARLU :—"Point of order, Sir, అసలు యిప్పుడు Point of order యేమిటంటే, యిప్పుడు ఒక adjournment motion తీసుకవచ్చారు. వారు ఆ adjournment motion ను చదివిన తరువాత, వారు మాట్లాడుటకు మీరు అనుమతి యిచ్చిన తరువాత, వారు యీ దీర్ఘ వుపన్యాసమును ప్రారంభించిన యెడల యిది procedure గా వుండేది. ఆ విధంగా వారు చేసివున్నట్లైతే బాగుండేది. ఈ వుపన్యాసంచేస్తూ వారు, యిందులో రాజకీయ పక్షాలకు ప్రమేయంవుందని, రాజకీయ పక్షాలవారు ప్రజలను రెచ్చగొట్టారని, దానికి అసలు వెనుక కొన్ని కుట్రలు వున్నవని ఆరోపణలు చేశారు. దీనికి ప్రభుత్వము యేమి సమాధానం చెబుతుందో తెలియదు. కాని వారు మాట్లాడుతూ, అసలు Procedure follow కాకుండా, అనవసరంగా చాలా serious allegations చేయుటం, యీ విధంగా జరిగింది. అందువల్ల యీవుపన్యాసాలు వారు చేయక పూర్వము, వారి adjournment motion మీరు అనుమతించిన తరువాత, వారు వారి adjournment motion మీద మాట్లాడాలి. వారావిధంగా చేసివుండలేదు. ఆ వుపన్యాసము వారు తరువాత చేసివుంటే బాగుండేది. అందువల్ల ఆ adjournment motion మీరు admit చేసిన తరువాత, వారు వుపన్యసించి వున్నట్లైతే బాగుండేది. అందువల్ల యిది మీరు నిజంగా admit చేసివున్నట్లైతే, అది సరిగా order లో జరుగలేదని చెపుతున్నాను. అందుచేత సభ్యులు అనేక ఆరోపణలు చేస్తున్నారు. అసలు యీ ప్రతిపాదనను అధ్యక్షులవారు అనుమతించినట్లైనా అని అడుగుతున్నాను. మీనోటినుండి ఆమాట మేమువినలేదు. విన్నతరువాత వస్తేబాగుండేది. అప్పుడు admit చేయాలని మేముకూడా చెప్పిఉండేవాళ్లం. అదేమీలేకుండా ఈ విధంగా ఉపన్యాసం ఇవ్వడంగాని, దీన్ని admit చేస్తే అలా చేయడంగాని సరిగా లేదని చెపుతున్నాను."

THE HON. SRI N. SANJEEVA REDDI :—"ఇది Point of order, యా! ఉపన్యాసమా ? " (నవ్వు)

SRI PILLALAMARRI VENKATESWARLU :—"Point of order యే. దాన్ని మనం సీరియస్‌గా ఆలోచించవలసి వుంటుంది. అడ్మిట్ చేయకపోతే అప్రస్తుతం అవుతుంది."

SRI B. KRISHNAMURTHY RAO :—"అప్రస్తుతంఅని సభ్యులు అంటున్నారు. దాన్ని విరమించుకోవాలని అంటున్నాను. "

MR. SPEAKER :—"When an hon. Member of the House wishes to raise a point of order, the rule is, he must merely state what the point is, and stop with it. On the other hand, you make one speech: Another hon. Member

24th March 1954]

makes another speech. This throws the whole House into confusion. I expect you to be brief. If you do not do that I shall have to stop you. "

Sri K. KRISHNA RAO:—"Adjournment motion అనేది ఎలా ఉండాలంటే matter urgent అనీ అందులో public importance వున్నదనీ చెప్పాలి. ఆ point మీద కాకుండా మెరిట్స్‌మీద పోతూ వుంటే అవి out of order అని చెప్తున్నాను."

Sri B. KRISHNAMURHY RAO:—"అధ్యక్షా! ఇందులో ఏరాజకీయ పార్టీమీదనూ నేను ఆరోపించడంలేదు. ప్రజలు ఈనాడుకూడా రైళ్లలో ప్రయాణం చేయడానికి భీతాహులై ఉన్నారు. "

Mr. SPEAKER:—"Do not discuss the merits of the case. You say only, how the motion comes under "an urgent definite matter of public importa nce."

Sri B. KRISHNAMURTHY RAO:—"ప్రజలు వారివారిఇష్టం వచ్చిన చోటికి ప్రయాణం చేయడానికి వున్నరైళ్లలో ప్రయాణం చేసేప్పుడు ఏ రాజకీయ పక్షంగాని, వాళ్లు ప్రయాణం చేయడానికి వీలుగాని పరిస్థితులను కల్పించిన సందర్భంలో ప్రభుత్వం తప్పకుండా తనకున్న పోలీసు బలాన్ని వుపయోగించి అటువంటి పరిస్థితులు రాకుండా చేయవలసివుంది. కాని అటువంటి పనేమీ జరగడం లేదని చెప్తున్నాను. ఈ నాలుగైదు రోజులుగా బెజవాడ, కర్నూలు మధ్య ప్రయాణం జరగడంలేదు. బెజవాడ నుంచి వచ్చే ప్రజలు రాకుండా వున్నారు. కంభం, మార్కాపురం మధ్య ప్రజలను రాళ్లు విసిరి కొట్టుతున్నారు. దీనిలో ఏమైనా రాజకీయ కుట్ర వుందా ? దీనిమీద చర్చజరిపి పరిశీలించాలని చెప్తున్నాను."

Sri M· HANUMANTHA RAO:—"I wish to submit a word."

Mr. SPEAKER:—"Is the state of affairs referred to in the motion still continuing ? Urgent and public importance కు సంబంధించింది అయితే కాని అది Adjournment motion క్రిందికి రాదు."

Sri M. HANUMANTHA RAO:—"Point of order Sir, ఈ నాడు గౌరవనీయులు కృష్ణమూర్తిరావు గారు తెచ్చిన motion ను మీరు conisder చేయాలని దీనిమీద చర్చ చేయాలని చెప్తున్నాను."

Mr. SPEAKER:—"It is not a point of order. The hon. member will take his seat. Is this the proper way for hon. Members to behave ? I want to hear the mover of the adjournment motion to see whether his motion is admissible. Even before that is done, another hon. Member gets up and makes a speech."

SRI M. HANUMANTHA RAO:—"It is only a submission I make."

MR. SPEAKER:—"There is one submission, there is one revision, there is one review, and there is a point of order. (Laughter)"

SRI G. LATCHANNA:—"ఇప్పుడు విజయవాడ కర్నూలు మధ్య తిరిగే Express బండినిలిపి వేయబడింది కాబట్టి దీనిలో urgent matter వుందని నా మనవి."

SRI B. KRISHNAMURTHY RAO:—"ప్రజలు ఈనాటివరకు కూడా రైళ్లలో ప్రయాణం చేయడానికి భీతాహులై వున్నారని నామనవి.

MR. SPEAKER:—I want to hear the Hon. the Chief Minister."

THE HON. SRI T. PRAKASAM:—"ఈమోషన్ ద్వారా ఈ సభలో వెల్లడి చేసిన సంగతుల ద్వారాకూడా చాలా తీవ్రమైన చర్య జరిపించ వలసిన సంగతులు చెప్పారు. వాటిని గురించి గవర్నమెంట్ ప్రత్యేకంగా ట్రిబ్యునల్‌ను ఏర్పరచి విచారణ చేయవలసి వుంటుందా అనే సంగతి గవర్నమెంటువారు ఆలోచించు కొని పనిచేస్తారు. ఈ మోస్తరుగా, ఇలాగే జరుగుతాయని, ఇకమీదట protection వుండదనే భయం ఎవరూ వుంచకోనక్కరలేదు. అన్ని విషయాలూ పూర్ణంగా కనుగొని ఈ పనులన్నీ ఏ విధంగా జరిగాయో గవర్నమెంట్ వారు తీవ్రమైన విచారణ చేయ బోతున్నారు. కనుక వారు చెప్పింది Adjournment Motion అన్నారు."

MR. SPEAKER:—"I want to know whether the trains are now running?"

THE HON. SRI T. PRAKASAM:— "అందుచేత నేను మనవి చేసేది ఈ Adjournment Motion ను ఇచ్చినటువంటి కృష్ణమూర్తి రావు గారు సంగతులన్నీ చెప్పారు కనుక ఈ Adjournment Motion ప్రెస్ చేయకుండా వారు దాన్ని withdraw చేస్కుంటే గవర్నమెంట్ చేయ వలసిన కార్యక్రమం అంతా వెంటనే చేయడానికి steps తీసుకుంటారని చెపుతున్నాను."

SRI B. KRISHNAMURTHY RAO:-"అధ్యక్షా! ముఖ్యమంత్రి గారు ఈ Adjournment Motion మీద ఇచ్చిన హామీని నేను విశ్వశిస్తూ నా Adjournment Motion ను ఒత్తిడి చేయకుండా విరమించుకుం టున్నాను."

SRI G. LATCHANNA:—"Point of order, Sir, ఇందులో Public Importance ఉందా లేదా అని చర్చించవలసిన అవసరం లేదు Public importance వున్నది. లేనిది, సభ్యుల యొక్క వుపన్యా సాల వల్ల తెలుస్తోంది. కాబట్టి ఇందులో Public Importance వుందా లేదా అనేది తమరే నిర్ణయించాలని కోరుతున్నాను."

24th March 1954]

SRI V. CHIDANANDAM :—" లచ్చన్నగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను ".

THE HON. SRI T. VISWANATHAM :—"Adjournment Motion అనేది Speaker గారి కన్సెంటుతో సంబంధించింది. స్పీకరు గారు తమ consent ఇద్దామాలేదా అనేది ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారు కృష్ణమూర్తి రావుగారు చెప్పిన సంగతులు గమనించి, వెంటనే దీనిమీద ఎంక్వైరీచేయడానికి ట్రిబ్యునల్ వేస్తాం అని చెప్పడంచేత, ఆయన తన adjournment motion ప్రెస్ చేయడం లేదని చెప్పడం జరిగింది. ఆయన ప్రెస్ చేయకపోతే అది అక్కడితోసరి. కాని గవర్నమెంటు వారు చేయవలసిన పనిమాత్రం చేస్తారు ".

SRI PILLALAMARRI VENKATESWARLU:—" కృష్ణ మూర్తి రావుగారు తెచ్చిన ఆడ్జరన్మెంటు మోషన్మీద ప్రకాశం పంతులుగా రొక స్టేటుమెంటు, కృష్ణమూర్తి రావుగారొక స్టేటుమెంటు, లచ్చన్నగారొక స్టేటు మెంటు యిచ్చారు. ఆ మోషన్ను మీరు ఎడ్మిట్ చేశారో లేదో చెప్పకుండానే ఇవన్నీ జరిగాయి. మీరు ఎడ్మిట్ చేసుకున్నారో లేదో చెప్పకుండానే ముఖ్య మంత్రిగారు దానిని withdraw చేసుకోమని కోరారు. ఆయన ఆ విధంగా withdraw చేసుకోడానికి మేము వప్పుకోడానికి సిద్ధంగాలేము. ఇంత ముఖ్య మైన విషయాలు తీసుకు వచ్చి వాటిని చర్చించకుండా విడిచి వెయ్యడం మంచిదికాదు ".

MR. SPEAKER:—"నేను అసలు ఈ motionను admit చెయ్య లేదు. అటువంటప్పుడు దీనిని withdraw చెయ్యడానికి House అనుమ తించడం అనుమతించకపోవడమనే ప్రశ్న ఎక్కడ వుంది ? No member should speak on this motion. I have thrown it out ".

SRI PILLALAMARRI VENKATESWARLU:—" శ్రీ కృష్ణమూర్తిరావుగారి ఉపన్యాసము Proceedings లో నుంచి తీసెయ్యాలి. ఇది out of orderగా decideచేసి తీసివేయ్యవచ్చు. Admit చేస్తే మాకు గూడా అభ్యంతరంలేదు. దీనిమీద చర్చకు మేము సిద్ధంగావున్నాము. కృష్ణమూర్తిరావుగారి స్టేటుమెంటులో రాజకీయ పక్షాలకు అందులో ప్రత్యేకంగా కమ్యూనిస్టుపార్టీకి దీనిలో జోక్యంవుందని చెప్పిన తర్వాత ఆయన statementను Proceedings నుంచి expunge అయినాచెయ్యాలి లేకపోతే ఆయనతెచ్చిన Adjournment motion ను admit అయినా చెయ్యాలి".

THE HON. SRI T. PRAKASAM:—"Expunge చెయ్య నవ సరం లేదు. శ్రీ కృష్ణమూర్తి రావుగారు, చెప్పిన సంగతులపైన ప్రభుత్వం తరపున ఈ విషయంమీద విచారణ చెయ్యబోతున్నామని నేను చెప్పినదానికి అందరితోబాటు మీరుకూడా సంతోషించి వుండవలసినది."

[24th March 1954

SRI PILLALAMARRI VENKATESWARLU:—"కృష్ణమూర్తి రావు గారి వుపన్యాసంలో మానభంగాలు జగిగాయని ఇంకా ఎవేవో జరిగాయి అని అంటున్నారు. అందుచేత expunge చెయ్యాలంటున్నాము."

THE Hon. Sri T. PRAKASAM:—"మీరు వుపన్యాసాలనే కాదు మనుష్యులనుకూడా expunge చెయ్యాలంటారు."

[Several members of the Opposition began to talk simultaneously, sitting, to members of the Government block.]

MR. SPEAKER:-"It is not proper for every member to go on talking across the table when one member is speaking. The Hon. Chief Minister is now speaking. Is it proper that others should disturb him? Can we maintain discipline in this way?"

SRI C. PULLA REDDI:—"I submit, Sir, it is going on both sides."

MR. SPEAKER:—"Why should the hon. Member think it is going on on his side only. Whoever suggested it. It is very bad to say so. I have never said like that. I only said hon. members should not exchange words sitting, across the table. It is very bad for the hon. member to say so."

THE HON. Sri T. PRAKASAM:—"మే మంతా తొందరలో వున్నాములెండి. మీరు ఓపిక పట్టడానికి సాధ్యంకాని స్థితిలోకి వచ్చి అంతా ఒక్కసారి మాట్లాడుతున్నారు. మీరు గనక ఇంకా కొంచెం ఓపిక పట్టి ఇప్పుడు చెప్పినట్లుగానే మిగతా వాళ్లందరిని కూర్చొమని చెపితే ఆర్డరులోకి వస్తుంది. అంతా disorder లోకి వచ్చాము. నిన్న నేను చెప్పకూడని మాటకూడా చెప్పాను. మీరు ఆర్డరును maintain చేస్తున్నారు. ఇక కృష్ణమూర్తి రావుగారు చెప్పిన విషయం expunge చెయ్యాలా అక్కరలేదా అంటే, వారు మన కందరికి, దేశానికి, ప్రపంచానికి కావలసిన విషయాన్ని ఇక్కడ చెప్పారు. కాబట్టి దానిని వుంచండి. ప్రభుత్వమే ఈ విషయంలో ముందుకు వచ్చి దీనిని గురించి తప్పకుండా విచారిస్తామని చెపుతూ వుంటే దీనికి adjournment motion దేనికి ? మేము చెప్పినదానిమీద ఏమిచేస్తామో చూడకుండా అనవసరంగా దానిమీద మాట్లాడడం మంచిది కాదు."

SRI C. PULLA REDDI:—"On a point of order, Sir, ఈ ప్రొసీజరు నాకు బోధపడడం లేదు; ఇక్కడకు ఒక అడ్జరన్‌మెంటు మోషన్ వచ్చింది. వచ్చిన తర్వాత కృష్ణమూర్తిరావుగారు నేను press చెయ్యనని,

24th March 1954]

[SRI C. PULLA REDDY]

withdraw చేసుకుంటానని అంటున్నారు. ఆ మోషన్ మొదట్లోనే withdraw చేసుకుంటానని చెప్పితే పరవాలేదు. అది చదివి explanation యిచ్చిన తరువాత రికార్డులోకి ఎట్లా వెడుతుంది ?"

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—"On a point of order, Sir,"

MR. SPEAKER:—"How can there be another point of order on one point of order. I am afraid this is not the way in which we should transact business. I shall first deal with the point of order raised by Sri Pulla Reddy. Then I will deal with the hcn. member. సామాన్యంగా వచ్చిన adjournment motions లో Prima facie case బొత్తిగా లేనప్పుడు కొన్ని chamber లోనే త్రోసివేస్తున్నాము. Prima facie case వున్నదా లేదా యని అను మానం వచ్చినపుడు member ను వింటున్నాము. విన్న తరువాత దానిని admit చెయ్యడానికి, చెయ్యకపోవడానికి, స్పీకరుకు అధికారం వుంది. నేను దీనిని యడ్మిట్ చేస్తున్నాననిగాని చెయ్యడంలేదనిగాని finding యివ్వక ముందే ఆయన not pressed అని అన్నప్పుడు, దాని విషయమై రెండు పార్టీలు వప్పుకున్నప్పుడు నేను ఈ house time ను waste చెయ్యకుండా వుండడంకోసం disallow చేస్తున్నాను."

SRI G. LATCHANNA:—"మీరిక్కడ రూలింగ్ యివ్వడంలో వారు తెచ్చిన సమస్యకు public importance లేనట్లు అనిపిస్తోంది. దీంట్లో public importance వున్నదని మీరు భావించే పక్షంలో ఈ motion మీద ఈ House యొక్క అంగీకారం తీసుకోవడం సమంజసముగా వుం టుంది. Public importance వుందని ప్రభుత్వపక్షం అంగీకరించినప్పుడు దీనిని పునరాలోచిస్తే బాగుంటుందని నా మనవి."

THE HON. SRI T. PRAKASAM:— "ప్రభుత్వపక్షము వప్పు కొన్నది అన్నది సరియైన మాటకాదు. దీనిని గురించి చెయ్యవలసిన విచారణ ప్రభుత్వం చెయ్యబోతున్నది" అని చెప్పిన తర్వాత public importance వున్నది లేదు అనే ప్రశ్న రానేరాదు. మీ ruling ప్రకారం మేమంతా నడచు కోవలసిన వాళ్లం."

SRI G. LATCHANNA:—"Public importance లేనప్పుడు ప్రభుత్వం చేసే పనేమిటి?"

THE HON. Sri T. PRAKASAM:— "శ్రీ లచ్చన్నగారు కూడా కొంతకాలం ప్రభుత్వంలో వున్నారు. ఇప్పుడు బయట వున్నారు. వారికి కూడా public import nce అంటే ఏమిటో తెలుసు. కృష్ణమూర్తి రావుగారు withdraw చేసుకున్న తర్వాత దీనిమీద discussion అనవసరం."

* SRI VAVILALA GOPALAKRISHNAYYA:— "ఈ proposal ఈ సభముందు వున్నది. దానినిగురించి సభవారి అభిప్రాయం తెలుసుకున్న తర్వాతనే దానిని withdraw చెయ్యడం అవుతుంది."

[MR. SPEAKER:—Intervened and began to speak.]

* SRI VAVILALA GOPALAKRISHNAYYA:—" నా అభిప్రాయం పూర్తిగా చెప్పనివ్వండి. కృష్ణమూర్తిరావుగారు "withdraw చేసుకుంటున్నాను" అని చెప్పారు."

SRI B. KRISHNAMURTHI RAO:— "Withdraw చేసుకుంటానని కాదు: 'press చెయ్యదలచలేదు' అన్నాను."

* SRI VAVILALA GOPALAKRISHNAYYA:—"Withdraw చెయ్యడంకాదు, press చెయ్యనన్నాను అని అంటున్నారు. అసలు ఈ proposal ఈ సభ ముందుకు వచ్చింది. దానిమీద ఆయన మాట్లాడడానికి allow చేశారు. కాని ఇప్పుడు నేను అసలు motion disallow చేశానంటున్నారు. ఆయన withdraw అని అనకుండా వుంటే పరవాలేదు. Proposal వచ్చినతర్వాత houseయొక్క అనుమతిలేకుండా ఆయన దానినిwithdraw చెయ్యకూడదు. Public importance వుందని ప్రభుత్వం వప్పుకున్నతర్వాతనే ఆయన withdraw చేశారు. Public importance వున్నదా లేదా అనిమీరు decide చెయ్యకుండా ఆయన withdraw చేసుకోడానికి అవకాశం లేదు. Public importance వుందా అని మీరు గవర్నమెంటును అడగలేదు."

Hon. MEMBERS:—"అడిగారు."

* SRI VAVILALA GOPALAKRISHNAYYA:—"మీరు ప్రభుత్వాన్ని అడిగి నపుడు ఈ proposition లో prima facie case వుందా లేదా అని చూడలేదు."

MR. SPEAKER:—"ఇప్పుడు దీనికికూడా point of order ఎందుకు? దీనికి కొంత time వృధాగా పోతుంది. అపుడు జరిగిన business stage వేరు. దానిని యిప్పుడు తీసుకురావడమేమిటి ? దీనిని ఆ stage లోనే తీసుకొనివచ్చివుంటే దానిపైన నేనేదో finding చూచేవాడిని."

SRI PILLALAMARRI VENKATESWARLU:—"కృష్ణమూర్తి రావుగారి వుపన్యాసంలో మన House యొక్క మర్యాదకు భంగం కలిగించే మాటలను వుపయోగించారు. అవి House యొక్క మర్యాదకు భంగకరం కాబట్టి, దీనిని Privileges Committee కి refer చేయాలని కోరుతున్నాను ఇలాంటిది మద్రాస్ Assembly లో వచ్చినపుడు మీరుకూడా ఉన్నారు. మీకు కూడా తెలుసుననుకుంటాను."

24th March 1954]

MR. SPEAKER:—"అప్పుడు నేను లేను."

SRI PILLALAMARRI VENKATESWARLU:–"ఇదివరలో మద్రాస్ ఎసెంబ్లీలో ఇలాంటి విషయమే వచ్చినపుడు, ఆ స్పీకరు సభ్యుని explanation అడిగారు ; మీరుకూడా అలాగ చేస్తారా ?"

MR. SPEAKER:—రేపు ఈ ఎసెంబ్లీకి ముందు 8 గంటలకు నా Chamber లోకి వచ్చి నన్ను కలుసుకోండి. అప్పుడు నేను ఈ విషయమై దానిలోఏమైనా సరైన finding ఉందేమో చూస్తాను.

SRI PILLALAMARRI VENKATESWALU:—"ఆయన స్టేటుమెంటు records లో ఉండనక్కరలేదని నేను అంటున్నాను."

SRI M. R. APPA RAO BAHADUR:—"నేను ఒక Adjournment Motion యిచ్చాను. అదేమి చేశారండీ? "

MR. SPEAKER:—"That adjournment motion was given two days back. (Laughter.) I have disallowed it."

SRI M. R. APPA RAO:—"అసలు దానిని పరిశీలించి దానిని ఎందుకు, యే కారణములవల్ల disallow చేయవలసివచ్చిందో కారణములు చెప్పి, disallow చేస్తే బాగుంటుందని నా మనవి."

An HON. Member from the opposition:—"యే మున్నా సంసార పక్షంగా సర్దుకోవాలి."

MR. SPEAKER:—"(కోపంతో) ఆ! సంసార పక్షమేనండీ! సంసార పక్షానికేముంది? సంసారపక్షంగానే ఈ విషయాన్ని గురించి మనం సర్దుబాటు చేసుకోవాలి. అసలు ఈ విషయం రెండుమాటల్లో ½ నిమిష కాలంలో చెప్ప వచ్చును కదా! ½ నిమిష కాలంలో అయ్యేపనికి యింతకాలం వృథాగా, waste అయిపోయింది. మనకు బడ్జెట్ చర్చలకు అవసరమైన కాలం వృథాఅయింది. ఇలాగ నడుచుకోడం మీకు యేమీ బాగాఉండదు."

IV. CONSTITUTION OF PUBLIC ACCOUNTS COMMITTEE

MR. SPEAKER: This is not in keeping with the dignity of the Legislature of this State. If the Hon. Member has not known till now how to behave, let him learn it. There are rules for this. Even after that if he does not conduct himself properly I know how to deal with him.

(Turning to Sri P. Venkateswarlu) you can meet me tomorrow before we assemble. If I feel those proceedings should be expunged I will certainly see to it.

" There is another adjournment motion given notice of by Sri C. V. K. Rao. It will be considered to-morrow.

" Hon. Members are aware that we are to transact in this session Budget business. Strictly speaking we are expected not to do any other business. But I have been showing some latitude and that 'some latitude' is being misused by some of the Hon. Members, and our time is flying like anything; for, it does not wait for anybody; the result is we are now pressed for time. We are still under land revenue demand; there remains two hours for it; where is the time for that. So I request Hon. Members not to get this sort of motions before the House during the time of financial business, unless the Speaker consents to them beforehand. I have been giving some latitude and that some latitude' ultimately is recoiling upon me.

"The House will now proceed to the next item in the agenda."

II. Government Motions.

1. Constitution of the Committee on Public Accounts.

THE HON. SRI T. VISWANATHAM:—Mr. Speaker, Sir, I beg to move: "That with reference to Rule 138 of the Madras Assembly Rules, the Assembly do proceed on a date to be fixed by the Hon. the Speaker to elect, according to the principle of proportional representation by means of the single transferable vote, 15 members to be the members of the Committee. on Public Accounts for the financial year 1954-55."

" 1954-55 వ సంవత్సరం Public Accounts Committee కి elect చేయడానికి నేను Madras Assembly Rules లో 138 వ rule ప్రకారం 15 మంది members ను 1954-55 Financial year కు ఎన్నుకోడానికి నేను ప్రతిపాదిస్తున్నాను. వారి ఎన్నిక General electoral పద్ధతిని జరుగుతుంది."

SRI G. LATCHANNA.—"1954-55 వ సంవత్సరానికి ఈ Public Accounts Committee ని వేస్తున్నారు. ఈ కమిటీ నిజంగా 1954-55 వ

24th March 1954] [SRI G. LATCHANNA]

సంవత్సరం Accounts కు సంబంధించే పని చేస్తారా? అని అడుగు తున్నాను. అసలు 1954-55 accounts 1954 మార్చి తర్వాతనుంచే కదా!"

THE HON. SRI T. VISWANATHAM.—"నిజంగానేనా" అని అంత తీవ్రంగా అడిగినారు, అని నిజంగా యేమైనా జరుగుతుందా? 1954 మార్చి తర్వాతనుంచే!"

SRI G. LATCHANNA.—"ఆ కమిటీని వేయడం నిరుపయోగము అవుతుందని నా మనవి."

THE HON. SRI T. VISWANATHAM.—"1954-55 మార్చికి Public Accounts అంటే, 1954 వ సంవత్సరం మార్చినుంచి 1955 మార్చిలోపల అయ్యే ఖర్చుకు సంబంధించినది అవుతుంది. ఇపుడు చర్చకువచ్చే బడ్జెట్అంతా 1954 మార్చినుంచి 1955 మార్చి వరకు అవుతుంది."

SRI K. KRISHNA RAO:—"SIR, I move for the words 'Financial year 1954-1955', substitute the words 'the financial year 1950-51 of the Composite Madras State and for 1954-55 of the Andhra State.'

"ఇదేమిటంటే ఇపుడు 1950-51 సంవత్సరం accounts కుసంబంధించిన audit reports ను Accountant-General మొన్ననే పంపారు. 1950-51 వ సంవత్సరము accounts కు సంబంధించిన reports 1954వ సంవత్సరంలో వచ్చినపుడు మనకు విశ్వనాథంగారు చెప్పేటటువంటి 1954-55 accounts 1958-59 వ సంవత్సరములో వస్తాయి. కాని 1953-54 accounts, Accountant-General దగ్గర్నుంచి 1955 April లోనో, ఎప్రిల్ తరవాతో వస్తాయని ఆయన చెప్పవచ్చుకాని ఆ accounts లో opening balances వుంటాయి. Andhra State opening balances, treasury లో ఉండే cash balances ప్రత్యేకమైన figures వున్నాయి. ఆ opening balances, పాత accounts, అనగా previous years accounts audit అయితే కాని అవిరావు. అంటే, 1953-54 accounts మనకు 1957-58 లో వస్తాయన్నమాట.

"ఇపుడు 1954-55వ సంవత్సరపు accounts కు సంబంధించిన Accountant General యొక్క audit reports 1958-59 సంవత్సరంలో వస్తాయి. 1950-51, 1951-52, 1952-53 వ సంవత్సరములకు సంబంధించిన public Accounts, Composite State కి వస్తాయి. అపుడు వేరేPublic Account Committees ను appoint చేస్తారు. కాని, 1950-51 వ సంవత్సరం accounts కు సంబంధించిన reports ను గురించి, Public Accounts Committee మద్రాసులో function చేస్తోంది. అది మద్రాసు శాసనసభ యేర్పాటుచేస్తుంది. 1951-52, 1953-54 సంవత్సరములకు సంబంధించిన

24th March 1954] [SRI K. KR'SHNA RAO]

accounts కు సంబంధించిన reports ఇంకా రాలేదు. అవికూడా Composite State కు సంబంధించినవి. వాటిలో మన Andhra State కు గల assets, లావాదేవీలు, అన్నీవుంటాయి—till the formation of the Andhra State ఇపుడు 1951-52, 1952-53 accounts కు సంబంధించిన assets, లావాదేవీలు చూచుటకు ఒక Public Accounts Committee ని వేయాలి. ఆ లెక్కలు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోనివి. తరువాత ఆ లెక్కలలో మన ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన assets, లావాదేవీలుకూడా వుంటాయి. వాటిని పరిశీలించడానికిగాను మన Legislative Assembly తరఫున కొంతమంది representatives అక్కడికివెళ్లి పరిశీలించాలి. తరువాత 1954-55కు సంబంధించిన లెక్కలకు సంబంధించిన report ఇంకా 4 సంవత్సరములు, అనగా 1958-59 సంవత్సరంలో వస్తుంది. అందుచేత ఈ లోపుగా Composite state లో మనకు రావలసిన assets లావాదేవీలుగూర్చి, మనం పరిశీలించడానికి 1951-52, 1952-53 సంవత్సరములకు సంబంధించిన accounts కోసం మన Lagislative Assembly నుంచి కొంతమంది representatives ని మనంకూడా మద్రాసుకు పంపాలి. యిపుడు 1954-55 accounts కు Public Accounts Committee ని వేయటం ఉపయోగకరంకాదు. ఎందుచేతనంటే ఈ 1954-55 సంవత్సరానికి సంబంధించిన repcrts 1958-59 లో వస్తాయి. అపుడు ఈ కమిటీని నియమిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. అందువల్ల 1954-55 accounts కు Public Accounts Committee వేసినాకాని, ఉపయోగించదు అని 1950-51 అకౌంట్సు పరిశీలించడానికి కమిటీ వెయ్యాలని నేను మనవి చేస్తున్నాను. అందువల్లనే నేను ఈ amendment ను ఇచ్చాను."

* SRI VAVILALA GOPALAKRISHNAYYA:—"ఆంధ్ర యాక్టులో కొంతవున్నది అన్నారు. ఇందులో వచ్చింది ఏమిటంటే, 1954-55 వ సంవత్సరానికి కమిటీ అన్నారు. అయితే Composite State లో ఈ సంవత్సరం మొత్తం 6 నెలలకువచ్చింది అని Actలోవున్నది. అక్కడవుండే రిపోరు కూడా వీళ్లముందు పెట్టాలి అనివున్నది కాని యీ Accounts Committee యేమిచేసింది? క్రిందటి Accounts Committee లో వున్నవాళ్లకు ఆంధ్ర రాష్ట్రం యేర్పడినతరువాత అందులో సభ్యత్వం పోయింది. ఆ ఆరునెలలకు మనం యేమిచేయాలి ? రెండు సంవత్సరాల audit reports శాసనసభకు రావలసి వున్నది. పూర్వం వున్న accounts పరిచేయడానికి మనకు అధికారంవున్నది. ఆంధ్రరాష్ట్రం విడిపోడంవల్ల ఆ కమిటీలో వుండేవాళ్లు తమ సభ్యత్వం కోల్పోవడం, అక్కడ వున్నవాళ్లే మన accounts audit చేయడం, జరుగుతోంది. మనం ఇందులో ఎట్లా participate చేస్తాము. దానికి ఆంధ్ర Act లో deficnite గా లేదా. దీనికి సంబంధించిన వివరాలు చెప్పాలని, ఈ కమిటీ ఆ account కూడా తీసుకోవాలి అని కోరుతున్నాము."

[24th March 1954

THE HON SRI T. VISWANATHAM :—" మొదట్లో అడిగితే తీరిపోను. ఈ కమిటీ అన్ని accounts చూస్తుంది. 1954-55 వ సంవత్సరం కమిటీ అంటే పోయిన సంవత్సరం accounts చూడమని యేమీలేదు. Scrutiny చేయని public accounts, audit reports అన్నీ కూడా చూస్తాము. ఇది చాలా simple point.

SRI K. KRISHNA RAO:—1950-51 " accounts ఎట్లా చూస్తాము? ఆ కమిటీలో మనం సభ్యులుగా చేరుతామా? మనకు వారి appropriation account రాదు."

THE HON SRI T. VISWANATHAM :—నేను చెప్పేది కొంచెం సావకాశంగా వినండి. 1950-51 accounts ఆ కమిటీవారు scrutiny చేయడానికి హక్కువుంటే, ఆ హక్కు మనకువున్నది. ఇక్కడనుంచి మన మెంబర్లను పంపించడం అనేది అపూర్వమైన చరిత్ర. అదిజరుగనక్కరలేదు. వారికి మనకు running accounts వున్నాయి. Services లో వున్న వాళ్ళు అక్కడ ఇక్కడ continue అవుతున్నారు. ఆ accounts మనం కూడ చూసుకుంటాము. మనకు తోచింది మనం వ్రాసుకుంటాము. Composite State లో జరిగినవి మనకు నచ్చకపోతే, దానికి తగిన వ్యాఖ్యానం వ్రాసుకుంటాము. ఎవరిమీదనైనా చర్య తీసుకోవలసివుంటే ఆ గవర్నమెంటుకు వ్రాస్తాము. అందులో తప్పులేదు పొరపాటులేదు, undue favour లేదు: disfavour లేదు , వారికి మనకు equal rights వున్నాయి."

SRI VAVILALA GOPALAKRISHNAYYA:–"వారు చెప్పినది అంగీకరిస్తున్నాము. ఆ కమిటీ అక్కడ, యీ కమిటీ ఇక్కడ కూర్చుంటుంది అంటున్నారు Composite State లో మనం కూర్చోడానికి అవకాశం వున్నదా?"

THE HON. SRI T. VISWANATHAM:–"గోపాలకృష్ణయ్యగారికీ, కృష్ణరావుగారికి చాలా బేధం వున్నది. వారు మీరు కలిసి కూర్చోనక్కరలేదు. ఆ మెంబర్లు సంజాయిషీ చెప్పుకోనక్కరలేదు. మన దగ్గర వుండే accounts బట్టి చూస్తాము. Irregularities వుంటే note చేస్తాము. అక్కడవుండే వుద్యోగస్థులమీద చర్యతీసుకోవలసి వుంటే ఆ గవర్నమెంటు వారికి వ్రాస్తాము. మనం వారు కలిసి కూర్చోనక్కరలేదు. పాత accounts బట్టి యిక్కడే చూస్తాము. క్షమించి తీవ్రత వదలి amendments ను withdraw చేసుకోండి. "

SRI K. KRISHNA RAO :—"I beg leave to withdraw my amendment.

"The amendment was, by leave of the house, withdraw."

[24th March 1954

SRI G. LATCHANNA :–"Clarification కావాలి. ఈ Accounts Committee పనిచేయడంలో ఒక సాంప్రదాయంవున్నది, ఏ డిపార్టుమెంటు accounts పరిశీలన చేస్తున్నా, దానికి సంబంధించిన ఆఫీసరును notice చేసి, వారి సమక్షంలో objections వుంటే సంజాయిషీ తీసుకుని పరిశీలన చేసే సాంప్రదాయం వున్నది. యే సంవత్సరం accounts పరిశీలించవలసి వచ్చినా, ఆ సంవత్సరంలో వున్న ఆఫీసర్లను Residuary State నుంచి నోటీసుయిచ్చి తెప్పించి, సంజాయిషీ తీసుకునే అధికారం వుంటుందా ?"

THE HON. SRI T. VISWANATHAM:—"మద్రాసు గవర్నమెంటువారు మన ఆఫీసర్లను తీసుకువెళ్లడానికి హక్కు వుంటే, వాళ్ల ఆఫీసర్లను తీసుకురావడానికి మనకు హక్కు వుంటుంది. అట్లాకాకుండా మనం పాత accounts చూసి వ్యాఖ్యానంచేస్తే అవసరమైనపుడు వారికి వ్రాస్తే సంజాయిషీ యిస్తారు. Partition కావాలి, పాత హక్కులు కావాలంటే చిక్కులు వస్తాయి."

SRI G. LATCHANNA:—"ఇది Public Accounts Committee సాంప్రదాయానికి సంబంధించిన సమస్య. ఈ కమిటి విచారణ చేసేటప్పుడు అక్కడవుండే ఆఫీసర్లను పిలిచి విచారణ చేయడానికి వీలువున్నదా, లేదా ? అలా లేనినాడు కమిటీ విచారణ సంతృప్తికరంగా సమంజసంగా వుండదు. కమిటీ కూర్చుని, విచారణజరిపి, కొన్ని సందేహాలు ఆఫీసర్లమీద తెలియచేస్తే, తిరిగి యిక్కడకు వచ్చినతరువాత పరిశీలించే విధానంవల్ల ఒక పనినే రెండుసార్లు చేయడం జరుగుతుంది. దానికి సంబంధించిన యేర్పాట్లు ఉభయత్రా చేసుకోవడం అవసరం అని అభిప్రాయపడుతున్నాను."

THE HON. SRI T. VISWANATHAM:—"నేను మనవి చేసేది మరొక్కసారి వినండి. వెంకటేశ్వర్లుగారు ఒక ప్రశ్న వేస్తారు, ఎంతమంది సబ్ రిజిష్ట్రార్లు వున్నారు; ఎంతమందిని promote చేసారు. ఇది అంతా పాత రికార్డునుబట్టి చూస్తాముకాని మద్రాసులో వుండగా వున్న మంత్రిగారికి ఎ మాణిక్యవేలు నాయకరుగారికో పంపించాము. ఇపుడు యిక్కడ వున్న మంత్రియే సమాధానం యిస్తారు. పాత వుద్యోగస్థుడు వున్నా లేకపోయినా పాత కాగితాలు వుంటాయి. Conservator of Forests వున్నారనుకుందాం. పాత కాగితాలనుబట్టి సమాధానం యిస్తాడు. ఎమైనా అనుమానం వుంటే, ఎవరి సంజాయిషీఅయినా కావలసివస్తే ఆ గవర్నమెంటు వారికి పంపిస్తాము. ఇదే విధానం మనం అవలంబించాలి. మరొక విధానం order లో వుండదు."

* SRI VAVILALA GOPALAKRISHNAYYA :—"దీంట్లో caused to be placed before the Ligislature అని వున్నది. ఈ Accounts Committee కి ఖర్చులు check చేయవలసిన హక్కు వున్నది కాబట్టి అవకాశాలు అట్లాంటివి యిస్తారా లేదా అని అనుమానం.

24th March 1954]

SRI VAVILALA GOPALAKRISHNAYYA

అంతేగాని ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత Composite province మీద స్వారీ చేయడం వుద్దేశంకాదు, చర్చచేయడానికి అవకాశంవున్నది కనుక యీ విషయం చర్చచేయడానికి ఆ Accounts Committee కి provision వున్నదా ? clarify కావాలని అడుగుతున్నాను. ఆంధ్ర రాష్ట్రం వచ్చిన తరువాత మద్రాసు వారి ధనంపై పెత్తనం వహించాలని లేదు. రెండోవిషయం దీంట్లో వున్నటువంటి provision లోని meaning వివరంగా తెలియ చెప్పి elucidate చేయాలని కోరుతున్నాను."

THE HON. SRI T. VISWANADHAM :—"అనుమానం దేన్ని గురించి అన్నారు?"

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—" అసలు వున్న అనుమానం ఒక్కటే, ఇక్కడ యేమివున్నదంటే The Governors of Andhra and Madras shall cause them to be laid before the Legislature అనివున్నది ఆreports పైన యిక్కడ చర్చచేయడానికి అవకాశం వున్నదా లేదా clear గా చెప్పాలి."

THE HON. SRI T. VISWANADHAM :—"Constitution కొంచెము చూసినట్లయితే ఈ account Legislature ముందు గవర్నరు పెట్టాలి. గవర్నరు ఆ సమయంలో Governor shall cause it to be placed before the Legislature అన్నారు. ఎలాఅయినప్పటికీ చర్చచేయవచ్చు. ఏమీ అనుమానంలేదు."

SRI K. KRISHNA RAO :—"I withdraw my amendment with the permission of the House"

MR SPEAKER:—"I take it that the House unanimously agrees for the resolution."

MR. SPEAKER: The question is :—

"That with reference to Rule 138 of the Madras Assembly Rules, the Assembly do proceed on a date to be fixed by the Hon. the Speaker to elect, according to the principle of proportional representation by means of the single transferable vote, 15 members to be the members of the Committee on Public Accounts for the financial year 1954-55."

The motion was carried unanimously.

MR. SPEAKER :—In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of the single transferable vote. I fix 3 p.m. on Thursday, the 25th March 1954, as the date on or before

[MR. SPEAKER] [24th March 1954

which notice of nominations for election to the Committee on Public Accounts should reach the Secretary. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, fifteen, there will be an election between 10 a.m. and 3 p.m. on Saturday, the 27th March 1954."

MOTION UNDER RULE 22 OF THE MADRAS ASSEMBLY RULES REGARDING THE REVISION IN THE ORDER OF DEMANDS FOR GRANTS. (BUDGET FOR 1954–55)

MR. SPEAKER:—The motion is:

2. *Budget for* 1954-55. *Revision of the order of Demands for Grants.*

Sri T. Prakasam, Leader of the House, will move:—

"That under Rule 22 of the Madras Assembly Rules the Demands for Grants for the year 1954–55 be taken in the following order, viz.,—

1.	Demand No.	I	Land Revenue	2 hours
2.	,,	XXIII	Labour including Factories.	2 hours
3.	,,	XXII	Harijan uplift.	3 hours
4.	,,	IX	Heads of States, Ministers, etc.,	3 hours
5.	,,	II	State Excise Duties.	3 hours
6.	,,	XV	Education.	3 hours
7.	,,	VIII	Irrigation.	3 hours
8.	,,	XIV	Police.	2 hours
9.	,,	XIII	Jails.	1 hour

and the remaining Demands will be taken up for discussion in the order given in the notice of list of Demands, dated 1st March 1954, already circulated, excluding the Demands mentioned above."

The motion was carried unanimously.

MR. SPEAKER:—The House will now resume debate on Land Revenue.

24th March 1954]

Budget for 1954-55 (*contd.*)
Voting on Demands (*contd.*)
Demand I—Land Revenue (*contd.*)

DEBATE ON REVENUE DEMAND.

SRI K. V. RAMESAM :—" అధ్యక్షా. నేను ' కొన్నిసూచనలు ముఖ్యముగా Estates taken over విషయంలో చెయ్య దలచుకున్నాను. ఈ విషయమై యింతకు ముందు కొంతమంది చెప్పివున్నారు. ఇప్పుడు Estates taken over బాబరమ తాలూకాలలో కొన్ని గ్రామాలకు ప్రత్యేకముగా jurisdiction Deputy Tahsildar ను నియమించి ప్రత్యేకంగా మిగతా గ్రామములకు jurisdiction కల్పించి తహశీల్ దార్లను నియమించిరి. ఒకే తాలూకాలో Administration Units పని చేయటం సాగుతోంది. అది ముఖ్యంగా విశాఖపట్నంలో అనేక తాలూకాలలో యీ system సాగుతోంది. దీని వల్ల వచ్చింది యేమిటంటే efficiency తగ్గింది. Delay, duplication మొదలగు చిక్కులు వస్తున్నాయి. త్వరలో వీటిని నిర్మూలించి తాలూకా తహసీల్దారు కిందనే యీ estates taken over గ్రామములను అన్నింటిని కూడా తీసుకువచ్చి administration సౌకర్యాలు కలిగించాలని Revenue మంత్రిగారికి మనవి చేస్తున్నాను. తరువాత minor irrigation cess నిబంధనలు ముఖ్యమైన విషయం Estates taken over క్రింద వచ్చిన భూములకు cess increase చేయడంవల్ల పన్ను భారం హెచ్చయినది. ఇదివరలో ప్రతి wet holding మీద lumpsum rent వుండేది. ప్రత్యేకంగా ఎన్నిపంటలు పండించినప్పటికీ lumpsum rent మాత్రమే వసూలు చేస్తూ వుండేవారు. ప్రస్తుతం యీ పద్ధతినిమార్చి Irrigation Cess Act estate భూములలో అమలు పరుస్తూ assured water-supply లేనప్పటికీ water rent వసూలు చేస్తున్నారు. ఇదిచాలా అక్రమమైన విషయం. Estates abolish అయిన తరువాత ఆ భూములలో రెండో పంటవేసినవాటికి water-supply లేకపోయినా ఆ భూములకు ప్రత్యేకంగా water-tax విధిస్తున్నారు. యిది వరకు lumpsum rent ఎకరమునకు 16 నుంచి 20, 24 వరకు కొన్ని గ్రామాలలోవుండేది. యిప్పుడు ఆ మొత్తంకు మించిపోతున్నది. యీ సందర్భంలో రెండోపంట వేసిన వాటికి నీటీసప్లయిచేయక పోయినా Irrigation Cess Act గుర్తింప చేయుచున్నారు. Waste lands విషయమై సూచన. Waste lands ను గవర్నమెంటువారు పంచుదా మంటున్నారు. జనసమ్మర్థం వున్నస్థలాల్లో యిబ్బంది లేదు, కాని జనసమ్మర్ధం లేని గ్రామాల్లో అడవి, కొండ ప్రాంతాల్లో వున్న waste lands విషయంలో నాసూచన యేమిటంటే ఆ waste lands ను గవర్నమెంటు వారు take up చేసి level చేసి సాగులోనికి తీసుకువచ్చి వాటికి నీటివనరులు ఏర్పరిచి distribute చేయాలిగాని వట్టి భూమినిమాత్రం distribute చేసినలాభంలేదు.

[SRI K. V. RAMESAM] [24th March 1954

"ప్రభుత్వం Waste land distribution విషయం ఆలోచించవలెను. కూలీలు తగిన కాపిటలు పెట్టలేక ఆ స్కీములు నశించిపొయ్యే అవకాశాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో distribution చేసిన లాభం యేమి లేదు. అడవి ప్రాంతాలలో ఉన్నటువంటి భూములపై కొంత capital ప్రభుత్వము invest చేసి ఇరిగేషన్ facilities కలుగజేసి అపుడు బీద ప్రజలకు పంచడం బాగావుంటుంది.

"ఇపుడువున్న ఇనాము Legislation లొ confusion లు ఉన్నవనే సూచనలు వచ్చాయి. వాటిని పూర్తిగా affacе చేసి gradual గ చేయవల సినది యేమిటంటే దర్మిలా యీనాములను Service inams abolish చేసి ఇనాందారులకు compensation ఇప్పించడం. దీనివల్ల రైతుకు security of tenure వుంటుంది. ఇనాందారు సంతోషించుతాడు. ఈ విధముగ గవర్నమెంటుకు విశేషముగ నష్టము ఉండదు. ఇనాందారు సాగుచేసే భూములకు అతనికి పట్టా యివ్వవచ్చును. Holdings ను పరిమితి చేయ-వలసిన విషయము ప్రభుత్వం ఆలోచించుచున్నదని తెలుస్తున్నది. భూమిని పంచిపెట్టవలసివచ్చినపుడు భూస్వాములవల్ల తీసుకున్న extra-area ను ఎవరికి ఇస్తారు. సాగుచేసే రైతుకేయిస్తారా ? మంచి ఆలోచనలను ఉంచుకొని వ్యవహరించవలెనని మనవి చేస్తూ వున్నాను. Land Revenue పద్దులోనే మైనరు యిరిగేషన్‌వర్క్సులు వచ్చును. యీ responsibility కలెక్టర్లకు అప్పగించినారు. P.W.D. డిపార్టుమెంటుకు కొంతపని కేటా యిస్తున్నారు. ఎస్టేటు taken over గ్రామాలలో చాలా irrigation పనులు కుంటుపడిపోయినాయి. అందువల్ల ప్రజలు చాలా యిబ్బందులుపడుతూ వున్నారు. నష్టపోతున్నారు. P.W.D. staff, రివిన్యూ Engineering staff వుండుటవల్ల రెండూ duplicate కావడంవల్ల యిబ్బందులు కలుగు తున్నవి. ఈ రెంటినికలిపి ఒకే Engineering departmentను యేర్పాటు చేసి పనులు చురుకుగా సాగేటట్టుగా చేయవలెను. P.W.D. Branch మైనరు యిరిగేషన్ Branch, రెండు departments వుండ కూడదు. యీ రెంటిని ఒకే డిపార్టుమెంటుగ యేర్పాటుచేసి దానికి సంబం ధించిన అన్ని పనులకు ఒకే యింజనీరింగు authority responsibility వహిస్తే యింత ఆలస్యముకాదు. పనులుజరగడంకూడా సులభంఅవుతుంది. యింతటితో నేను విరమిస్తూ ఉన్నాను."

SRI K. SANTHAPPA:—*అధ్యక్షా, ప్రభుత్వం పెట్టిఉండే రివిన్యూ డిమాండును నేను బలపరుస్తూ గౌరవనీయులగు మంత్రులు సభ్యులు ముఖ్యంగా గమనించవలెనని ప్రార్థిస్తున్నాను. మన ఆంధ్ర దేశములో ఒక రూపాయలో నాలుగు అణాలు భాగము బిక్షగాండ్ల సంఖ్య ఉన్నది. వారి సంఖ్య దినదినము ఎక్కువగ పెరిగిపోతున్నది. బస్సు స్టాండ్లవద్ద రైలు స్టేషన్ల వద్ద రైళ్లలోను గ్రామములలోను, ఎక్కువగ ఉన్నారు. అందులో కుంటి, గుడ్డి, మూగ, చెవిటివాండ్లను విడిచిపెట్టి 30, 40 సంవత్సరముల

24th March 1954] [SRI K. SANTHAPPA]

లోపున వుండేవాండ్లను Project కట్టే చోట్లలో ఉంచి పని కల్పించితే వాండ్ల జీవనోపాధికి అనుకూలముగనుండును. ఇదిగాక దిక్కులేని అనాథ పిల్లలు గ్రామములలో పనులులేక తిరుగుతూఉన్నారు. ప్రభుత్వంవారు అచ్చటచ్చట, బీద పిల్లలకు హాస్టళ్లు యేర్పరచియున్నారు. అటువంటి హాస్టళ్లకు ఈ పిల్లలను పంపి, వారికి విద్య శిక్షణ ఇస్తే బాగుంటుంది. పూర్వము హిందూ రాజులు రాజ్యము చేసినపుడు ఇనాము భూములు 12 ఆయగాండ్లకు పెట్టారు. అటువంటి ఇనాము భూములు కొన్ని మాయమైపోయినవి. దనిక వర్గముల చేతులలో చిక్కుకొనిపోయింది. ప్రభుత్వం ఇనాముల విషయంలో శాసనముచేసి, ఆభూములను వాండ్లకు ఇప్పించవలయునని ప్రార్థిస్తూఉన్నాను:

"ఇదియుగాక నేను కల్యాణదుర్గం తాలూకాను గురించి చెపుతాను. మూడు సంవత్సరములనుండి వర్షాలులేక, పంటలు పండక, ప్రజలు తిండి లేక అల్లాడుతూఉన్నారు. ప్రభుత్వం ఇపుడు తక్కావి ఋణములను, సబ్సిడీలను వసూలు చేస్తున్నారు. వీటిని ఒక సంవత్సరం వరకు పోస్టుపోను చేయవలెనని రివిన్యూ మంత్రిగారికి మెమోరాండం యిచ్చాము. నిన్నకూడా మా వూరినుంచి జాబు వచ్చింది. ప్రభుత్వంవారు బిందెలు, చెంబులు మొదలైన వాటిని, జప్తు చేయుచున్నారని తెలియుచున్నది. మా తాలూకాలో ఎరుకలవాండ్లు, హరిజనులు, లంబాడీలు కొన్ని బంజరు భూములను సాగు చేస్తున్నారు. వాండ్లకు త్వరలో పట్టాలు ఇప్పించవలెనని ప్రార్థిస్తున్నాను. నేను ఎక్కువ యేమిచెప్పతలచుకొనలేదు. అయిదు దినములనుండి మాట్లాడుటకు అవకాశం ఇవ్వవలెనని ప్రార్థించగా మూడు నిమిషములు ఇచ్చారు. ప్రతిపక్ష సభ్యులకు ఇచ్చినట్లు మాకుకూడ అవకాశము ఇవ్వవలెనని ప్రార్థిస్తూ ఉన్నాను."

SRI V. CHIDANANDAM:—"అధ్యక్షా, ఈ Land revenue demand వచ్చినప్పుడు గత Budget లోను, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రములోను, నేను అనేక పర్యాయములు మాట్లాడినాను. చెప్పిన సంగతులన్నీ ప్రభుత్వంవారు వింటూనేవున్నారు. ప్రభుత్వపు పరిస్థితి, యథా తథంగానే వున్నది గాని, ఎలాంటి మార్పులు రాలేదని, మనవిచేస్తున్నాను. ఈ రివిన్యూ ఇన్‌స్పెక్టర్లు, తాహశిల్‌దార్లు, డిప్యూటీ తాహశిల్‌దార్లు, డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టర్లు, వీరందరికి, దైనందికముగా చేయవలసినపనులకంటే, ఇంకా, ఎక్కువ పనులు యివ్వటంవల్ల–వారు క్రమంగా చేయవలసిన పనులు, చేయటానికి వీలులేకుండా పోతున్నది. గ్రామ కరణాలను, అజమాయిషీలో సాగుముంచుకున్నారు రివిన్యూ అధికారులు వస్తూవుంటారు, వీరిని, తహశిల్‌దార్లు బలపరస్తూవుంటారు. దీనివల్ల లంచగొండితనం పెరుగుతున్నదని చెప్పతున్నాను. కాబట్టి అడిషనల్ staff కు, ప్రతిసారి ప్రభుత్వం ధనం, వ్యయం చేసేదానికంటే, తాలూకాలను చిన్నవిగాను, ఫిర్కాలను చిన్నవిగాను చేసి, రివిన్యూ అజమాయిషి–పైరులు తణికీలు–అంటే, " వరి " పండితే, " కొర్ర " పండినదని, వ్రాయకుండా, వుండే, అధికారులను నియమించి, పనులు

[SRI V. CHIDANANDAM] [24th March 1954

సక్రమంగా జరిగే విధానాన్ని మంత్రిగారు చేస్తారని, నేను అనుకుంటున్నాను. Additional staff తో నిమిత్తం లేకుండా, తాలూకాలను, ఫిర్కాలను చిన్నవిగా చేయవలసినదిగా కోరుతున్నాను. 750 భావులకు, ప్రభుత్వం అప్పులు యిచ్చారు. ఇందులో కొన్ని భావులు త్రవ్వినారు. పూర్తికానివి కొన్ని, పూర్తి అవుతున్నవి కొన్ని, ప్రారంభము కానివి కొన్ని వున్నాయి. ప్రారంభము కానటువంటి, భావుల తాలూకు అప్పు మొత్తములను, వసూలు చేయవలసినదిగా వుత్తర్వులు యిచ్చారు. ఆ డబ్బును వారు వుపయోగించు కున్నారు. కాని, ఇటీవల, అనేక ప్రాంతాలలో, కరువు పరిస్థితులు ఎర్పడిన మూలముగా, ఆ డబ్బును, అడిగిన వెంటనే, కట్టలేక పోతున్నారు. కొన్ని వాయిదాలు యిచ్చి, వసూలు చేయవలసినదిగా ఇదివరకే చెప్పాము. ఇప్పుడుగూడ Speaker గారి ద్వారా, రివిన్యూ మంత్రిగారికి మనవిచేస్తు న్నాము. ఇవి వాయిదాల ప్రకారం వసూలు చెయ్యాలని, ఒకేసారి వసూలు చేయవద్దని చెప్పాము.

"రివిన్యూ గ్రామాల విషయంలో గ్రామాధికారులు, ఒక పెద్ద గ్రామానికి ఒకే కరణం, ఒక చిన్న గ్రామానికి ఒకే కరణం వుంటున్నారు. కొన్ని విష యాలలో మా బర్ద్వేలి, శిద్దపట్టం తాలూకాలలో ఓబుళం, ఒంటమెట్ట, శంఖ వరము, మొదలైన పెద్ద గ్రామాలలో, ఒక్కొక్క కరణమె వున్నారు. వీరు ముగ్గురు, నలుగురు మునసబులకు డిమాండ్లు యివ్వవలసి వుంటుంది. దీని వల్ల కరణానికి ప్రత్యేకించి పని జాస్తి అయింది. లెక్కలు వ్రాయటం జాస్తి అయింది. దీనిని విభజించి రెండు గ్రామాలు చేయవలసినదిగా కోరు తున్నాను. చిన్న గ్రామాలు వున్నచోట్ల వాటని కలిపి, గ్రామ వుద్యోగస్థులను తగ్గించవచ్చునని తెలుపుతున్నాను. ఒక్కొక్కచోట, రూ. 150 వసూలయ్యే చోట, ఆ గ్రామానికి ఒక కరణం, ఇద్దరు నౌకర్లు వుంటారు. రూ. 400 వసూలుఅయ్యే గ్రామానికి ఒక కరణం, ఒక మునసబు, నౌకర్లు మామూలుగా వుంటున్నారు. ఇది ప్రభుత్వం, ఆలోచింపవలసిన విషయం.

"తహశీల్దార్లను, ప్రతిదానికి తణికీ పంపుతుంటారా, అని యీ ఉదయం, ప్రశ్నల సమయములో శ్రీ నాగభూషణంగారు, కో ఆపరేటివ్-మంత్రిగారిని అడిగారు. తహశీల్దార్లతో, తణికీ చేయించకుండా వుంటే, అంత మంచిది. వీరు ఇతర పెద్దలతోజేరి, లంచమునకు బాగా తరిఫీదు అయినారు. వీరు ఎంత దూరముగా వుంటే అంత మంచిది. వీరిచేత duties ను సక్రమంగా చేయిస్తే మంచిది. ఎస్టేట్ తహశీల్దార్లను, ఎస్టేట్ మేనేజర్లను, పూర్తిగా తొలగించాలి. ఈనాములలో అనేక విధములైన ఈనాములు వున్నవి. ఒక కుటుంబమునకు ఒక ఈనాం వచ్చినప్పుడు, దానిని ఇతరులకు అమ్మి నప్పుడు, అది ఈనాములుగా వుండవలసిన పనిలేదు. కుమ్మరి, మంగలి, వగైరాలకు, వున్నటువంటి ఈనాములను, ఇతరులకు సంక్రమించటం, తట స్థించినప్పుడు, అవి ఈ నాములుగా, వుండే అవకాశం బొత్తిగాలేదని; మనవి చేస్తున్నాను : ఈ భూముల సంస్కరణ చేయవలసినదిగా చెప్పతున్నాను.

24th March 1954] [SRI V. CHIDANANDAM]

కలెక్టర్లను మంచివారిని నియమించి వారి క్రింది ఉద్యోగస్తులను honesty తో ప్రధానంగావుండే వారినే, నియమించవలసినదిగా కోరుతున్నాను. అట్లా చేస్తే బాగుంటుంది. నీవు ఖద్దరు కట్టుతున్నావు గనుక—సూటు వేసుకొని నావద్దకు రాలేదు గనుక, నీకు ప్రమోషన్ లేదని చెప్పిన కలెక్టర్లు వున్నారు. ఆ విధంగా చెప్పిన, ఆఫీసరునుగురించి రివిన్యూ మంత్రిగారికి చెప్పాను. ఇద్దరు, ముగ్గురకు ప్రమోషనులు రాలేదు. కాబట్టి యీలాంటివి జరుగ కుండా చెయ్యాలని, మనవి చేస్తున్నాను.

" Minor irrigation విషయంలో ఓవర్‌శీర్సు చేసేఘోరం చాలావుంది. రెవిన్యూ మంత్రిగారు, మా జిల్లా వారైనప్పటికీ, మా జిల్లాలో జరిగే సంగతులు వారికి తెలియనట్లుగా నటిస్తున్నారు: M. I. O. S. లు, estimates వేసే టప్పుడు చాలా అన్యాయాలు చేస్తున్నారు. వస్తువులు దొరికే ప్రదేశాలు, ఒక మైలు వుంటే, 4 మైళ్ళు అని, 10 మైళ్ళు వుంటే, 15 మైళ్ళు అని, leads (లీడ్సు) వేశి, కంట్రాక్టర్లకు, సహాయం చేయవలెననే వుద్దేశ్యంతో ఈ ఆపీసర్లు ఏర్పాటుచేసి, ఎక్కువ లాభం, పొందుతున్నారు. ఈ విషయంలో, మంత్రి గారు తగు శ్రద్ధ తీసుకొనవలసినదిగా, సలహా యిస్తున్నాను. ప్రతి జిల్లాలోని ప్రతి గ్రామానికి రాయి, యిసుక, సున్నం, గ్రావల్ ఎప్రాంతాలలో వున్నదని నిర్ణయించి శాశ్వతమైన పట్టీ వేయించవలెను. "

SRI N. V. RAMA RAO.—" అధ్యక్షా, శ్రీ చిదానందంగారు, నూతుల విషయంలో చెప్పారు. ప్రారంభంకాని నూతుల తాలూకు డబ్బు వసూలు చేయబోతున్నారనిగూడ చెప్పారు. కొన్ని తాలూకాలలో త్రవ్విన నూతులకుకూడ తిరిగి వసూలు చేయుటకు, నోటీసులుగూడా తహశీల్‌దార్లు యిచ్చారు. రెండు సంవత్సరాలక్రిందట, రాయలసీమలో లాగానే, సర్కారు జిల్లాలోగూడ, కొన్నిచోట్ల వర్షములేని కారణంగా, కరువు ఏర్పడింది. ఆ time లో కొన్ని నూతులు తణిఖీచేసి దానిలో అడుగున, నీళ్ళులేవని, నోటీ సులు జారీచేశారు.

"ఈ భావుల తాలూకు డబ్బు యింకా వసూలు చేయకపోతే, జప్తులు చేస్తా మని గూడ నోటీసులు పంపిస్తున్నారు. వర్షములేని రోజులలో, నూతులలో, నీళ్ళు ఎలా వుంటవి ? ఇప్పుడు ఆ భావులలో నీళ్ళు వున్నవి. అధికారులు, యీ time లో తణిఖీచేసి, ఇటువంటి నూతుల తాలూకు డబ్బును వసూలు చేయగూడదని రివిన్యూ మంత్రిగారు ఉత్తర్వులు జారీచేయవలసినదిగా, కోరు తున్నాను. గోదావరి వరదలవల్ల మెట్ట వేశిన భూములలో, రివిన్యూ మంత్రిగారు, 26 యకరములవరకే బాగు చేయబడినవని చెప్పారు. ఇది హాస్యాస్పదమైన విషయం.

"ఆ జిల్లాలో ఇప్పుడు 8 bull-dozers ఉన్నాయి. అవి పూర్తిగా ఉప యోగించడం లేదు. వాటియొక్క అవసరం ఎంతో అక్కడ ఉన్నప్పటికినీ, ఆ భూములకు వాటిని పూర్తిగా ఉపయోగించకుండా ఉన్నారు. ఇంకా extra bull-dozers కూడ కావలసి యున్నది. వెనుక ఒక ప్రశ్న సం

దర్భములో extra bull-dozers కావలసియుంటుంది. పంపించవలెనని కోరితే, పంపిస్తామని సమాధన మిచ్చారు. గాని extra bull-dozers ఇది వరకు ఇవ్వలేదు. అంతేకాక, ఉన్నవాటిలో రెంటిని గోదావరి నుంచి బళ్లారికి transfer చేయడం జరిగింది. ఈ విషయం గురించి, తిమ్మా రెడ్డిగారిని, "మీరు శాసన సభ్యులుగా ఉన్నప్పుడు యీ Agriculture department గూర్చి ఇష్టమువచ్చినట్లు విమర్శించేవారు. అటువంటివారు, ఇప్పుడు Agriculture Minister గా ఉండి, ఈ విధంగా చేస్తున్నారు" అని అడిగితే, idle గా ఉన్న bull-dozers మాత్రం పంపమని చెప్పామని చెప్పారు. కాని East Godavari District Agriculture Officer ను అడిగితే, 'without any correspondence' వెంటనే పంపించవలసిం దని అక్కడ వాటిని ఎంత మాత్రం ఉంచడానికి వీలులేదని ఉత్తర్వులు ఇచ్చి నారని చెప్పాడు. రాజమండ్రి తాలూకా దరదప్రాంతములోని భూములకు యీ bull-dozers ఉపయోగించుకో వచ్చునని మొదట ఉత్తరువులు వేసి తదనంతరం వాటిని బళ్లారి ప్రాంతానికి పంపించడం జరిగింది. ఇప్పుడు అధ్యక్ష స్థానంలో కూర్చొన్నటువంటి శ్రీ నాగభూషణంగారి ప్రాంతానికి యీ bull-dozers వచ్చాయని శ్రీ నాగభూషణంగారు చాలా సంతోషపడవచ్చును. ఆ ప్రజలుకూడా చాలా సంతోషపడవచ్చును. కాని ఒక ప్రాంతం ప్రజ లను సంతోష పెట్టే సందర్భములో, మరొక ప్రాంతం ప్రజలను కష్టపెట్ట కూడదని, యీ bull-dozers యొక్క అవసరము నిజంగా ఇక్కడ లేని పక్షమున వేరే ప్రాంతమునకు పంపించవచ్చును. గాని, ఇక్కడ అవసర మున్నప్పుడు యీ గోదావరి ప్రాంతములోని, భూములను బాగుచేయకుండనే అక్కడ ఇంక extra bull-dozers కావలసి ఉన్న సందర్భములో, ఇం కొక చోటికి పంపించడం చాలా అసందర్భముగా ఉన్నది. ఇప్పుడైనా రివిన్యూ మంత్రిగారు దీనిని బాగా ఆలోచించి, ఆ భూములను వెంటనే మరమ్మతుచేయుటకు, ఇంకా extra bull-dozers పంపించ వలసిందని వారికి మనవిచేస్తున్నాను.

"తరువాత ఎక్కువ పన్నులు విధించవలెనని Finance Minister గారు వెల్లడించినట్లు భావింపబడుతున్నది. యీ వాణిజ్య పంటల మీద అనగా పొగాకు మిరపకాయ, పంటల మీద వేయబడుతాయి. ముఖ్యంగా, పొగాకు, మిరపకాయ పండించే రైతుల పరిస్థితి చాలా హీనంగా ఉన్నది. 6 కోట్ల రూపాయలు విలువగల పొగాకు నిల్వ ఉండిపోయింది. ఇదంతా రివిన్యూమంత్రిగారికి తెలిసినటువంటి విషయమే. అటువంటప్పుడు ప్రత్యేకంగా ఎక్కువ పన్నులు వేయడమనేది ఎంత అసం దర్భంగా ఉన్నదో ఆలోచించవలసిందని నేను మనవిచేస్తున్నాను. ఆవిధంగా ఆలోచించకుండా పన్నులు వేసినట్లైతే గవర్నమెంటుకును, రైతులకును చాలా చిక్కు పరిస్థితులు కల్పించిన వారవుతారు. మొన్న 5 వందల రైతులు వచ్చిన సందర్భంలో వారి స్థితిని గమనించి Moratorium ఇస్తా

మని ప్రధానమంత్రిగారు అన్నారు. కనుక, ఇటువంటి సందర్భంలో extra పన్నులు రైతులమీద వేసినట్లైతే, రైతుకు, గవర్నమెంటుకు చాలా చిక్కు పరిస్థితులు కల్పించడ మవుతుందని, కనుక అధిక పన్నులు వేసే ప్రయత్నం మానుకొనవలసిందని ప్రభుత్వమునకు మనవిచేస్తూ విరమించు కొంటున్నాను."

* SRI SRUNGARAM:—"అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రప్రథమంగా మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు నా ధన్య వాదాలు అర్పిస్తున్నాను. ఇప్పుడు ముఖ్యంగా బంజరు భూముల సమస్య గురించి చాలా మంది సభ్యులు విమర్శించారు. ఈ నాడు చిత్తూరు తాలూకాలో 30, 40 సంవత్సరాలుగా హరి జనులే కాక ఇతర పేద రైతులు కూడ సాగు చేసుకొంటున్నటువంటి భూములున్నాయి. వారికి ఆ భూములకు పట్టా లివ్వకుండా వాళ్లమీద అపరాధాలు విధించడం చాలా యిబ్బందులు పెట్టడం జరుగుతున్నది. ఇది చాలా అన్యాయమని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా తలార్లు అక్కడ ఉన్నటువంటి రైతులను కూలీల కంటె హీనంగా ఉప యోగించుకొంటున్నారు. సేద్యానికి రానివాళ్లను suspension లో పెట్టడం లాంటి అన్యాయం చేస్తున్నారు. యిటువంటి అధికారాన్ని ఆ తలార్లకు గవర్నమెంటు విధించిందో, లేక K.M., V.M., వారు విధించారో తెలియదు. ఆ జమీందారీ ప్రాంతాలలో, 7 సంవత్సరముల నుంచి శిస్తులు వసూలుచేయలేదు. ఈనాడు అకస్మాత్తుగా యిప్పుడే ఖచ్చితముగా వాటినన్నిటిని కట్టాలని గ్రామ మునసబులు తొందరచేస్తు న్నారు, కాబట్టి యీ శిస్తులు, ఒకే దఫా కాకుండా, రెండు దఫాలుగా, 2 ఫసలీలలో వసూలుచేయాలని కోరుతున్నాను.

"తరువాత మా తాలూకాలో హరిజనులకు చేదుబావుల విషయంలో estimates కూడ వేసినారు. అవి sanction చేయువలసిందని కలెక్టరును అడిగితే, డబ్బులేదంటారు. కనుక యీ విషయంలో ప్రభుత్వము శ్రద్ధవహించి యీ చేదుబావుల పనిని త్వరలో ప్రారంభించాలని ప్రభుత్వమును కోరుతున్నాను. అంతేకాకుండా మరమ్మతు చేయవలసి నటువంట చెరువులుకూడ ఆ ప్రాంతములో చాలా ఉన్నవి. వాటికికూడ estimates వేశారు. కాని ప్రభుత్వము ఆ పనులు ప్రారంభించ లేదు. ప్రజలు చాలా కష్టపడుతున్నారు. కనుక వీటి విషయంలో కూడ శ్రద్ధవహించి పని ప్రారంభించాలని కోరుతున్నాను. చేదు బావులు లోతుచేయాలని, యిదివరకే చేసినవాటిని జప్తులు చేస్తున్నారు. యీ విషయంలో నాకు letters వచ్చినాయి. వాటిని రివిన్యూ మంత్రిగారికి పంపించాను. చేసిన భావులనే చేయాలని Revenue Inspector లు తాసిల్దార్లు చెప్పుతున్నారు. కనుక యీ విషయాన్ని పరిశీలించవలసిందని ప్రభుత్వమును కోరుతున్నాను.

[SRI SRUNGARAM] [24th March 1954

"తరువాత ఇండ్ల స్థళముల విషయములో మా తాలూకాలో యీనాడు చెర్లోపల్లి, పైమొకము అలాంటి చాలా గ్రామాలలో గవర్నమెంటు స్థళములు sanction చేసింది. అందుకొరకు 11 నెలల జీతాలుకూడ పట్టిపుంచారు. ఒకతను యీ విషయంలో జోక్యం కలిగించుకొంటే ఆ V.M. అతనిమీద, "నా భూమిమీద యితరులకు యేమిహక్కు వున్నది? హరిజనులకు యింతటి అధికారము ఎవరు యిచ్చారు?" అని దౌర్జన్యం చేశాడు. ఆఫీసర్లుకూడ యిందులో జోక్యము కలుగచేసుకోలేదు. యిలాంటి అక్రమాలు, అన్యాయాలు జరుగుతుంటె ప్రతిపక్ష సభ్యులు వీటిని విమర్శిస్తుంటే, వీరు కమ్యూనిస్టులు గనుక విమర్శిస్తున్నారని అనుకోవడం చాలా పొరపాటు అని మనవిచేస్తున్నాను. వాళ్లు నిజంగా ఉన్న పరిస్థితులను ముందు పెడుతున్నారు. నిజంగా, దేశములో యీనాడు అరాచకము, అన్యాయము పెరిగిపోతూయున్నవి. వీటిని అరికట్టడానికి గవర్నమెంటుకు శక్తిలేకుండా యున్నదంటె చాలా శోచనీయంగా వున్నది. లేకపోతే ఎందుకు యీలాంటి అక్రమాలుచేసే ఆఫీసర్లమీద ప్రభుత్వము చర్యతీసుకోకూడదో అర్థంకావడంలేదు. ఒక ఉదాహరణము చెప్పుచున్నాను. మా గ్రామంలో ఒక ధనికుడు, ఒకతను కూలికిరాలేదని, అతనిని కొట్టగా నేను పోలీసు స్టేషనులో ఆ విషయమై రిపోర్టుచేయగా, అక్కడ ఉన్నటువంటి Head Constable, "రిపోర్టు చేయడానికి నీవు ఎవరు" అని అడిగినాడు. అప్పుడు నేను ప్రజా ప్రతినిధిని అని చెప్పుకోడానికి సిగ్గువేసింది. ఇలాంటి అక్రమాలు జరుగుతూఉంటాయి. నేను యిక్కడికి హరిజనుల Candidate గా వచ్చాను, కాని, మేము యిక్కడ చేసేదేమి కన్పడలేదు. ఇక్కడ నెలకు 150 రూపాయలు, దినానికి 12½ రూపాయల బత్తా తీసుకొని హాయిగా వుంటున్నాము. ప్రజలు మమ్ములను "మీరేమి సహాయం చేశారని అడిగితే మేము యేమిచెప్పాలో అర్థంకావడంలేదు. మేము యేవైనా విషయాలు గురించి కలెక్టర్లకు, తాశీల్దార్లుకు చెప్పితే మేము యేమిచేసేది, గవర్నమెంటు యేమైనాచేస్తేకదా మేము చేయటానికి వీలుంటుందని చెప్పుతారు. కనుక యీలాంటి చిక్కులు లేకుండా అన్ని పనులు సక్రమంగా నడిపించవలసిందని ప్రభుత్వమును కోరుతూ విరమిస్తున్నాను."

SRI ALAPATI VENKATARAMAIAH:—"అధ్యక్షా, ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన యీ రివెన్యూ డిమాండును బలపరుస్తూ, నేను కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రభుత్వానికి సూచించదలచుకొన్నాను. అవి యేమిటంటే, ముఖ్యంగా పల్లపుప్రాంతాలలో ప్రభుత్వము రివిన్యూవసూలుచేసే సందర్భములో అది నీరు సప్లయిచేస్తున్నదానిపైన ఆధారపడివున్నదన్న విషయము అందరికీ తెలుసు. మాగాణి పొలములకు అన్నిటికికూడా నీరు సప్లయి చేయడము జరుగుతున్నదే కాని, పచ్చిన నీరును బైటకు పంపటానికి ఏ విధమైన సౌకర్యాలు యింతవరకు ప్రభుత్వము చేయకుండా, యే విధమైన ప్రణాళికలు తయారు చేయకుండా వున్నది. ముఖ్యంగా మా

24th March 1954]

[SRI ALAPATI VENKATARAMAIAH]

గుంటూరు జిల్లాలో ముఖ్యంగా మాగాణివున్న తాలూకాలలో మురుగు drainage schemes మూడు మాత్రము అమలులోకి వచ్చేటట్లుగా ప్రభుత్వము ప్రకటిస్తూ వస్తున్నది. అవి (1) తుంగభద్ర drainage scheme (2) భట్టిప్రోలు drainage scheme (3) రేపల్లె drainage scheme అని వున్నవి. ఈ మూడు స్కీములున్నూ ప్రభుత్వ దృష్టిలో వున్నవని ఎన్నో సంవత్సరాలుగా తెలుస్తున్నది. తుంగభద్ర drainage scheme విషయములో ప్రతి సంవత్సరము సుమారు యిరవై వేల ఎకరాల భూమిలో నుంచి మురుగు నీటిని పంపివేయడానికి పనులు జరిగినను, దానికి గవర్నమెంటు కొంత remission కూడా యివ్వడము జరుగుచున్నది. మురుగు నీరు పొయ్యేదానికి అవకాశము కలిగించినందువల్ల, అధికముగా పంటపెట్టటానికిరైతుకు అవకాశముకలుగు తున్నది. ముఖ్యంగా drainage schemes అన్నీ కూడా ప్రభుత్వము అమలులో పెట్టుతున్నామని చెప్పడమేకాని, ఈ మురుగునీరు బైటకు తీసుకొని పోవటానికి యేవిధమైన ప్రయత్నాలు జరగడములేదు. అందువల్ల ప్రత్యేకంగా మా గుంటూరు జిల్లాలో drainage schemes ను గురించి ప్రభుత్వము తగిన శ్రద్ధ తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

"తరువాత మనము ఉమ్మడి మద్రాసులో వున్నప్పుడు ఒక High level channal scheme ను ప్రభుత్వము తయారు చేస్తున్నట్లు చెబుతూ వచ్చారు. అప్పుడు మద్రాసు బడ్జెటులో కూడా ఈ High level channel scheme ను include చేయవలసిన పరిస్థితులు యేర్పడ్డవి. కాని మద్రాసు ప్రభుత్వం కాని, యిప్పుడు మన ఆంధ్ర ప్రభుత్వము కాని, ఈ High level channel సంగతి యేమి చేశారోగాని, దాని విషయము బొత్తుగా తెలియకుండా వున్నది. మా జిల్లాలో మెట్ట ప్రాంతాలలో ప్రజలకు మాగాణి భూమి లేక పోయినను, వారికి కొంత వరకు కరువులేకుండాచూడటానికి, కనీసము కాలవలు, చెరువులు వగైరాలకు నీరు యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇందుకు తగిన ప్రణాళికలను తయారుచేయించి ప్రభుత్వము వెంటనే అమలులోపెట్టవలసిన అవసరమువున్నది. ఈ channel విషయము ఈ బడ్జెటులో కన్పించలేదు. ఎందువల్ల include చేయలేదో కారణము తెలియలేదు. వేరే యితర కారణములచేత, ఈ సంవత్సరము బడ్జెటులో include చేయక పోయినప్పటికి, వచ్చే సంవత్సరపు బడ్జెటులోనైనను తప్పకుండా include చేసి అమలుకు ప్రభుత్వం తెస్తారని ఆశిస్తున్నాను ఈ తుంగభద్ర డ్రైనేజి స్కీము అమలులోకి వస్తుందని యిప్పటికి రెండు సంవత్సరాలుగా దీనికి సంబంధించిన 6, 7 గ్రామాలవారు ఆశించుకొని యున్నారు. మురుగు నీరు మాగాణిలోనుంచి బైటకు పోవటానికి వీలులేని కారణముచేత పంటపాడై పోతున్నది. రావలసిన ఆదాయము రావటము

[24th March 1954

[SRI ALAPATI VENKATARAMAIAH]

లేదు. రైతులకు పండిన పంట గిట్టుబాటు కానపోవటంచేత, వారు చాలా నష్టపడుతున్నారు. ప్రతి సంవత్సరము ఈ స్కీము అమలులోనికి వస్తుందని రైతులు ఆశించుకొని వుంటున్నారు. యింతవరకు తయారు కాబడిన ఈ స్కీమును యింకను యితర drainage స్కీములు మా జిల్లాలో అమలులోకి వచ్చేటట్లుగా ప్రభుత్వము వెంటనే చర్య తీసుకోవలెనని కోరుతున్నాను.

"మా ప్రాంతాలలో పసుపుపంట మాగాణి ప్రాంతాలలో వేస్తున్నారు. ఇది వాణిజ్యపు పంట. ప్రభుత్వానికి దీనివల్ల ఎంతో ఆదాయము వస్తున్నది. ఈ పంటకుగాను ఆయకట్టు క్రింద నీరు కేటాయించి యిప్పటికి 10, 15 సంవత్సరాలుగా ప్రభుత్వం నీరుసప్లయిచేస్తున్నది. ఈ నీటి సప్లయి విషయములో రైతులకు యేవిధమైన ఆటంకములు కలుగజేయకుండా చూస్తుందని ఆశిస్తూ, అధ్యక్షులవారు ఈ డిమాండును గురించి మాట్లాడటానికి నాకు అవకాశము యిచ్చినందులకు వారికి నా కృతజ్ఞత తెలుపుతూ విరమిస్తున్నాను."

SRI G. LATCHANNA:—"అధ్యక్షా, ఈ రెవిన్యూ డిమాండును గురించి ముఖ్యంగా Estate Inam రైతులకు సంబంధించిన విషయాలు నేను మనవిచేయదలచుకున్నాను. ఈనాము రైతుల విషయములో మేము రక్షణ కలిగించపోతున్నామని పదేపదే మంత్రిగారు ప్రకటిస్తున్నారేకాని, యింతవరకు యీ విషయమునుగూర్చి తలపెట్టినట్లులేదు. ప్రస్తుతము యీ రైతులు చాలా అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వము, వారికి రక్షణ కలిగిస్తామని యిప్పటికి 5, 6 సంవత్సరాలుగా హామీలు యిస్తున్నారు గాని, యింతవరకు యే విధమైన చర్య తీసుకున్నట్లు కనబడదు. ఈ హామీలను నమ్మడము రైతుల బుద్ధిపొరబాటు అని చెప్పి ప్రజలు యీ విషయము తీవ్రంగా ఆలోచించవలసిన పరిస్థితికి యీ ప్రభుత్వం తెచ్చిందని నేను చెప్పవలసి వచ్చినందులకు విచారిస్తున్నాను. మంత్రిగారు యీ రైతుల కష్టాలు గుర్తించాలని కోరుతున్నాను. ఎన్నో తరాలనుంచి యీ పేద యీనాము రైతుల హక్కును తొలగించటానికి సబు కోర్టులోనూ, Tribunals న్నూ, High Court లోనూ వారు యిచ్చేటటువంటి పరస్పర విరుద్ధమైన ఆర్డరును ఆధారముగా తీసుకొని, ప్రభుత్వం చూచీ, చూడకుండా వూరుకుంటూ, తటస్థవైఖరిని అవలంబిస్తూ, యీ రైతులకు యేవిధమైనరక్షణ లేకుండా చేయడము కంచలేని చేను మాదిరిగా, యీ రైతులు అనేక యిబ్బందులు పడుచున్నారు. ఇప్పటికి పది సంవత్సరాలుగా రాజ్యాంగ పరిపాలనలో యీ రైతులకు దిక్కులేని పరిస్థితులు వస్తూంటే యీ ప్రభుత్వం చూస్తూ వూర్కుండడము చాలా విచారకరంగా వున్నది. యీ ఇనాము రైతులను తొలగించటానికి వీలు లేకుండా, ప్రస్తుతము ఒక చట్టముతో అవసరము లేకుండానే వారిని భూములనుండి తొలగించటానికి వీలుకాకుండా వాళ్లకు భూమిమీద హక్కు వుందనే protection ను సూచించే ఆర్డరును అమలుజరపి, వారి సాధక బాధకము

24th March 1954] [SRI G. LATCHANNA]

లను తీర్చమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధికారులొచ్చి శిస్తులు, దస్తులు ఎవరు ఎంత చెల్లించాలనేది నిర్ణయించాలంటే, అవసరమైతే యీ భూములు 10 ఏండ్లపాటు పెట్టుకోటానికి అభ్యంతరములేదు. అంతేగాని, ఈయీనాందార్లు యేనాడో భగవంతుని దయవల్ల పట్టాలతో పుట్టుకొనివచ్చిన రీతిగా, యీ రైతులమీద దౌర్జన్య చర్యలకు పూనుకుంటూంటే, వీరికి యే విధమైన రక్షణలేకుండా వున్నదిగనక, యీ శాసనసభపూర్తిఅయ్యేలోగా యీ రైతులను యీనాందార్లు భూములనుండి తొలగించటానికి వీలులేనట్లు ప్రభుత్వము తగినచర్య తీసుకోకపోతే, యీ రైతులు ప్రభుత్వాన్ని ఎందుకు ధిక్కరించ కూడదు అనే ఆలోచన రైతులలో ప్రబలంగా వుంటున్నదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వము యీ విషయము జాగ్రత్తగా ఆలోచించ వలసిన అవసరమువుందని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాను.

"తరువాత పోడు వ్యవసాయపద్ధతి అరణ్యాలను నాశనముచేస్తున్నదని, అందువల్ల వర్షానికి భంగము కలుగుతున్నదని, దీన్ని నిషేధించాలని ప్రయత్నాలు జరుగుచున్నవి. అయితే తరతరాల నుంచి యితరులు ఎవరూ లేకుండా సాగుచేస్తున్న యీ కొండకోదులకు వేరే జీవనభృతి కలిగించకుండా, యీ భూములనుంచి వీరిని తొలగించాలని ప్రయత్నిస్తూన్నప్పుడు ఎన్నోకేసులు, అరాచకాలు జరుగుచున్నవి. ఇటువంటప్పుడు యీ కొండకోదులు ఎందుకు తిరుగుబాటు కాకూడదు అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రభుత్వము సత్వరమే జాగ్రత్తగా పరిశీలించి, యీకొండజాతులకు వేరే జీవనోపాధికి తగిన రక్షణ కలిగించకపోతే, వీళ్లవద్దనుంచి తిరుగుబాటు వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఈ విషయము ప్రభుత్వము జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరమున్నది.

"Estates స్వాధీనము చేసుకున్న ప్రాంతాలలో నీటి వనరులకు మరమ్మతులు లేవు. 4, 5 సంవత్సరాలనుంచి ప్రభుత్వం Food production అనే సాకుతో యీ minor irrigation works అనేది లేకుండా శిస్తులు చెల్లించాలని యీ యీనాం రైతులను వత్తిడిచేస్తున్నారు. శిస్తులు చెల్లించకపోతే ప్రభుత్వం జబర్దస్తీగా జప్తులు చేయడం ప్రారంభించారు. ప్రభుత్వము యీ రైతులకు యేవిధమైన రక్షణగాని, హక్కుగాని లేకుండాచేసి, నిరాధారులను చేస్తున్నప్పుడు, ప్రభుత్వాన్నికి శిస్తులు అడగటానికి యేమిహక్కు వుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. శిస్తులు వసూలుచేయుటకు హక్కు వుందని ఆలోచన వచ్చినప్పుడు, ప్రభుత్వము నుంచి రైతులు నీటివనరులు బాగుచేయించవలసియున్నదనే హక్కు రైతులు ఎందుకు కోరగూడదు అని అడుగుతున్నాను. మరమ్మతులు చేయకుండా శిస్తులు వసూలుజేసే ప్రభుత్వ విధానమును యీ పేద రైతులు ప్రతిఘటిస్తారని మనవి జేస్తున్నాను. సకాలంలో శీఘ్రంగా యీ యేడాదికి మాత్రం రైతులకు కావలసిన కనీసపుమరమ్మతులు అయినను చేయించకపోతే యిదివరకువున్న పనికిమాలిన జమీందార్లవలెనే, ఈ ప్రభుత్వముకూడా ఆ జమీందార్ల పొట్టలోనుంచి పుట్టుకొని

వచ్చిన రీతిగ నున్నారని రైతులు చెప్పుటకు అవకాశము కలిగించినట్లవుతుంది. నీటి వసరుల కొసము చెరువులు వగైరాలు మరమ్మతులు జేయించకపోతే, శిస్తులు వసూలుజేయటానికి ఈప్రభుత్వానికి హక్కు యేమాత్రము లేదని చెబుతున్నాను.

"తరువాత తర్లా తాలూకాలో ఎస్టేటు స్వాదీనము విషయములో High Court writ వస్తే, రిసీవరును వేయటానికి ఆలోచన చేసిన ఈప్రభుత్వము, జబర్దస్తీగా రైతులనుంచి శిస్తులు వసూలు చేయటానికి ప్రారంభించింది. జమిందార్లు చెల్లించవలసిన శిస్తు, రైతులవద్దనుంచి యే విధంగా వసూలుచేయాలని యీ ప్రభుత్వం తలచిందో ఆలోచించాలి. జమీందార్లు చెల్లించవలసిన శిస్తు, రైతులు ఎట్లా చెల్లిస్తారు ? ప్రభుత్వం యీ విషయము గుర్తించకనే, రైతులవద్దనుంచి దౌర్జన్యంగా శిస్తులు వసూలు చేయటానికి ప్రారంభిస్తే, యింతకంటె దౌర్జన్యము, దుర్మార్గము ఎక్కడనైనా వుంటాయా? ఈనాందార్లకు, రైతులకు మధ్యనున్న భూమిహక్కు తగాదాలు తీర్చకుండా, ప్రభుత్వము జొరబడాలంటే, అది సాధ్యపడదు. రైతులు యీ విధానము ప్రతిఘటిస్తారు. రైతులకు తగిన రక్షణ కలిగించి, శిస్తులు వసూలుచేయటానికి ప్రారంభిస్తే రైతులు చెల్లిస్తారు. పరిస్థితులు పరిస్థితులుగానే వుంచి శిస్తు వసూలుచేయటం, అన్యాయము, అక్రమము అని చెప్పక తప్పదు. కాబట్టి యీ తగాదాలు పరిష్కరించడము ప్రభుత్వము యొక్క బాధ్యత అని గుర్తించాలి. ప్రభుత్వము రైతులకు తగిన రక్షణహక్కు శాసన రూపములో కలిగించినప్పుడే, అది నైతిక ప్రభుత్వము అనిపించుకోగలదని హెచ్చరిస్తున్నాను.

"సిరిపురం ఎస్టేటు స్వాధీనము విషయములో, అక్కడ యీనాము రైతులు టెలిగ్రాములపైన టెలిగ్రాములు యిక్కడికి యిస్తూవుంటే, యిక్కడ ఏవో నాటకాలు, బూటకాలతో కాలము గడపడము అనేది యీ ప్రభుత్వానికి తగదు అని అంటున్నాను. ముఖ్యంగా రెవిన్యూ డిపార్టుమెంటువారు యీ రైతుల కష్టములను గుర్తించాలని మనవిచేస్తున్నాను.

"కాబట్టి యీనాము రైతులకు హక్కు విషయములోనూ, యీనాందార్లనుంచి బాధలు నివృత్తిచేయటానికిని, యింకను నీటి వనర్లను మరమ్మతు చేయటానికిని, యింకను యిదివరకు భూములనుంచి తొలగించ బడ్డ వారికి తిరిగి భూములను స్వాదీనపరచటానికిని యీ శాసనసభ పూర్తిఅయ్యేలోగా శాసనము ప్రభుత్వము చేయిస్తే, యీ పేదరైతులు శాశ్వతముగా దీపముపెట్టుకొని ప్రభుత్వమును ఎల్లప్పుడు తలంచుకుంటూ జీవనము చేస్తారని అంటున్నాను. ఇంతవరకు యీ యీనాందార్లు అనేకమంది రైతులను తొలగించారు. వారందరికీ వేరే జీవనాధారములేదు. అటువంటివారికి తిరిగి జీవనము కలిగించాలి. ఎన్నోతరాలుగా చేస్తున్న భూములను మరల వారి స్వాధీనముచేయాలి. ప్రభుత్వము సత్వరమే ఏవిధమైన చర్యతీసుకోకపోతే, రైతులలో చాలా గందరగోళము ఏర్పడి, ప్రభుత్వాన్ని ప్రతి విషయములోను

ప్రతిఘటిస్తారని హెచ్చరిస్తున్నాను. ఈనాందార్లవద్దనుంచి వచ్చే అరాచక చర్యలు శీఘ్రంగా అరికట్టించాలి. ప్రస్తుతముయీ రైతులమీద పెట్టినకేసులు అన్ని ఉపసంహరించుకునేటట్టు చేయాలి. ఈ విషయములో నేను యిప్పటికి అయిదు సంవత్సరాలుగా ఎన్నోసార్లుగా వుమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడు గూడా యీ సూచనచేస్తూనే వస్తున్నాను. ప్రభుత్వము ఏదో విధంగా కాలయాపన చేయడం జరిగింది. ఈ minor irrigation works అని, food production అనేవి P.W.D. వారికి యివ్వకుండా, శిస్తులు వసూలుచేసే హక్కు రివిన్యూ డిపార్టుమెంటుకు వుందని ప్రభుత్వము ఆలోచిస్తున్నప్పుడు, రైతులకు జవాబుదారీ, బాధ్యత ఈ రివిన్యూ డిపార్టుమెంటుమీద వుందిగనక్క, రివిన్యూడిపార్టుమెంటు ద్వారానే ఈ minor irrigation works వారునీటివనరులు బాగుచేయించవలసి యుంటుంది. రైతులకు రివిన్యూ డిపార్టుమెంటునె పూర్తిగా యే విషయానికైనను జవాబు చెప్పేటట్లుగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నీటివనర్లు P.W.D. వారు చేయించాలని ప్రభుత్వానికి వుద్దేశ్యము వుంటే, డిపార్టుమెంట్సులో ఒకరిమీదఒకరు తప్పునెట్టివేయుటకు వీలుగావుందిగనుక రైతులకు ఏవిధమైన సౌకర్యములేకుండా బాధపడుతున్నారు. కాబట్టి శిస్తు వసూలు చెసే డిపార్టుమెంటు రివిన్యూ డిపార్టుమెంటు కాబట్టి, రైతుకు అన్నివిధాలా జవాబు రివిన్యూ డిపార్టుమెంటు చెప్పుటకు వీలుగల్గించాలని ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.”

SRI M. SUBBA REDDI:—“అధ్యక్షా, నేను యెక్కువ విషయాలు యేమీ చెప్పదలచుకోలేదు. అయినా, పాత విషయాలను ఒకవిధంగా సమగ్రంగా మీకు చెప్పదలచాను. ఆంధ్రదేశ మంతటా ఒక విధమైన uniformity of tenure వుండాలని నా వుద్దేశ్యము. ఈ జమీందారీలలో వున్న యెస్టేట్లలో యే పరిస్థితులు వున్నాయోకాని, రైత్వారీ విధానంలో కొన్ని యిబ్బందులు వున్నాయి. భూములను అన్నిటినీగూడా ఒక రైత్వారీ tenure క్రిందకుగాని మరొక విధానంలోకిగాని తీసుకోండి. అసలు ఒక uniformity of tenure కావాలంటాను. రెండవ విషయం, యీ holdings ను గూడా limit చెయాలి. వెయ్యి, పదిహేనువందల యెకరాలు వున్నవారి భూమిని తగ్గించి, 40, 50, 60 యెకరాల blocks గా చేసి ఒక economic holding నిర్ణయించి, వాటిని ఒక్కొక్కరికి యిచ్చి ఆయా పరిస్థితులను బట్టి ప్రాంతీయంగా ఒక కుటుంబానికి ఒక economic holding ను తీర్మానించాలి. ఈవిధంగా economic holdings అయిన తరువాత, యీ ప్రజలు ప్రభుత్వానికి యెంత పన్ను చెల్లించాలి, యే యే సెస్సులు చెల్లించాలి అనే విషయములు వివరముగా తెలియజేయుటకు Revenue laws ను codify చేయాలి. ఇప్పుడు 20 కి పైగా Revenue లెక్కలువున్నాయి. ఈలెక్కలు land revenue యెంత pay చెయ్యాలి,

[SRI M. SUBBA REDDI] [24th March 1954

irrigation tax యెంత pay చెయ్యాలి, cess యెంత pay చెయ్యాలి అనే విషయములు joint పట్టాలు వున్నవారు యెవరు యేస్థితిలో వున్నారో, వారికి తెలియవు. అందువల్ల వారి వారి holdings clear గా చేసి revenue laws అన్నీ codify చేస్తే సామాన్య ప్రజానీకానికి అన్నివివరాలు తెలియగలవు. మనమిత్రులు యీవిధంగా కొన్నివిషయాలు చెప్పి వున్నారు. ఒక్కొక్కరికి 4 యెకరాలో, 5 యెకరాలో యివ్వండి. శివ యిజమా భూములను, బంజరుభూములను పంచియివ్వాలని. కాని ఇట్లాని చెప్పేది సమంజసముగా వుండదు. ఇప్పుడు ఒకపద్ధతిని మా గ్రామాలలో అవలంభిస్తున్నాము. ఆ కూలి కుటుంబాలు సంవత్సరం పొడుగునా మా యిండ్లలో పనిచేసే యేర్పాట్లుచేస్తున్నాము. మా పంటలు పండినతరువాత, దానిలో 4 వ వంతో, 5 వ వంతో వారికి యిస్తున్నాము. దానినే మా ప్రక్క పాలుయివ్వటం అంటారు. అంటే, అయిదింట ఒకపాలో, నాలింట ఒకపాలో యిస్తాము. అందులో భూస్వాముల కర్తవ్యం యేమిటంటే, farm లో పనిచేయువారికి వ్యవసాయమునకు యెద్దులను అందజేయుటము, తగిన పనిముట్లను యివ్వడము, విత్తనాలు, యెరువులు అందజేయుటము, రైతు, తానూ, తన కుటుంబమూవచ్చి పనిచేయుటయు రైతుకుగాక రోజు పనిచేసినందుకు వాని కుటుంబానికి యితరులు యిచ్చేరీతిగా కూలియివ్వటము జరుగుతున్నది. ఈ విధంగా జేస్తే, ఐకమత్యంతోకూడిన ఒక పరస్పర సంబంధం యేర్పడుతుంది. అధికాహారోత్పత్తిగూడా చేయడానికి వీలవుతుంది. ఈ పంపకంవల్ల మనం బాగుపడుతాము, వారు బాగుపడుతారు. రైతులకు పంచిపెట్టిన ఆ భూములను సాగుచేయుటకు కావలసిన పరికరములకు పెట్టుబడి మొత్తము కూడ ప్రభుత్వమే యివ్వవలసిన పరిస్థితులు యేర్పడును.

"ఇప్పుడు యీనాం lands వున్నవి. అవి, temple inams అని, personal inams అని, service inams అని ఎన్నోవున్నవి. వీటిలో రావలసినఆదాయం, అధికాహారోత్పత్తినిగురించి రాపటంలేదు. పైగా, వాటిమీద పనిచేసే రైతులకు వాటిపై యేమి అపేక్షలేదు. ఏదో రెండు సంవత్సరాలో, మూడు సంవత్సరాలో వాటిమీద పనిచేసి వారు వాటిని విడిచిపెట్టివేస్తూంటారు ఈవిధంగా వుండేదానికంటె, శాశ్వతంగా యీ సమస్యను పరిష్కరిస్తే, ఆహారోత్పత్తి యెక్కువ అవుతుంది. భూములు బాగుపడుతవి. ప్రజలు బాగుపడతారు. మనకు ఆదాయం యెక్కువ వస్తుంది.

"మరొక ముఖ్యవిషయము యేమిటంటే, గ్రామాలు అభివృద్ధి కావాలంటే, పూర్వం హిందూరాజుల కాలంలో వున్న, గుంటలు, చెరువులను మరమ్మతు చెయించాలి. పశువులకు pasture lands ను అక్కడక్కడ యేర్పాటు చేయాలి. పశువులు మధ్యాహ్నంపూట యెండలకు తట్టుకోలేవు, యే చెట్లనీడలోనో వుంటాయి. కనుక, వాటికి తగు వసతులు (topes) ఏర్పాటుచేయాలి. ఈమూడు కల్పించేపక్షంలో గొడ్లుబాగా హెచ్చుఅవుతవి. గొడ్లు బాగుపడతాయి. గ్రామంలో వున్న community

24th March 1954] [SRI M. SUBBA REDDI]

భూములను విచ్చలవిడిగా పంచిపెట్టకవుండవలెను. ఏ సందర్భములోనైన ఒక నాటకంవేయడానికి వకప్పుడు స్థలంవుండదు. ఒకమరుగుదొడ్డి కట్టించ టానికి స్థలంవుండదు. అందువల్ల, ప్రతి గ్రామంలోనూ కొంత common land, common needs కోసం వుండాలి. అలా కేటాయించివుంచే బాధ్యత ప్రభుత్వంపై వున్నది.

"ఇక నీటిసరఫరావిషయంలో, యిప్పుడు ప్రభుత్వం ఒకసిద్ధాంతం అవ లంబించుచున్నది. ప్రతి చెరువుకుగాని, canal కు గాని, reservoir కు గాని కొంత ఆయకట్టు అని యేర్పడివున్నది. అట్టి జలాదారాలక్రింద తప్పనిసరిగా తరిపైర్లువేయవలసివుంటూవున్నది. అందువల భూములమీద చాలాఆదాయం రావటములేదు. కాని మెట్టభూములకు నీటి వసతులు యేర్పాటు చేసిన మిరపకాయలు వేరుశనగకాయలు, ప్రత్తి, వుల్లిగడ్డలు వగైరా పైర్లు రెండు మూడు దఫాలు నీటితడి అంటిన పుష్కలంగా పండుతవి, యెక్కువ ఆదా యం వస్తుంది. రైతులకు తక్కువపని వుంటుంది. ఈ విధంగా dry irrigation క్రింద భూములను మార్చుకోవటంవల్ల రైతుల పని తక్కువ అవుతుంది. యెక్కువ ఆదాయం వస్తుంది. ప్రభుత్వానికి వాటిపై వచ్చే టటువంటి పన్నుహెచ్చుఅవుతుంది. అందువల్ల యెక్కువ మంది ప్రజలు బాగుపడుతారు. యెక్కువ సౌకర్యములు చేసినట్లవును. ఆ భూములపైన తరిభూములవలె ఖచ్చితముగా నీరు సప్లయి చేసినందుకు పన్ను వసూలు చేయాలి. అప్పుడు ప్రభుత్వానికికూడ ఆదాయము హెచ్చగును. ఇంకొక విషయంలో—4 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కడప-కర్నూలు కాలువను ఇంకా కొంచం వెడల్పుచేసి, లోతుచేసి మరొక లక్షఎకరాలకు నీరు ఇచ్చేదాని కంటె, ఇది ఇంతటితోఆపి, సిద్దేశ్వరం ప్రాజెక్టును తీసుకొనివస్తే దానివల్ల వచ్చే ఎలక్ట్రిసిటీ ఈరాయలసీమజిల్లాలలో ఉన్నటువంటి ఖనిజసంపదను ఉపయో గించుకోడానికి వీలౌతుందని, అలా చేస్తే రాయలసీమ ఇండస్ట్రియల్‌గా బాగుపడుతుందని తెలియచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను."

SRI M. KUNE RAO:—"అధ్యక్షా! ఈ రెవిన్యూ పద్దుమీద వచ్చిన కోతతీర్మానాన్ని బలపరుస్తూ, టైం తక్కువఅయినందువల్ల కొన్ని ముఖ్య విష యాలను మాత్రమే ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ప్రధానంగా ఈ రెవిన్యూ డిమాండుమీద మాట్లాడేప్పుడు కౌలుదార్ల రక్షణకు చట్టాలు, వ్యవసాయకూలీ లకు చట్టాలు, ఈనాందారులకుచట్టాలు తీసుకువస్తాంఅని పదేపదే ప్రకటనమీద ప్రకటనచేస్తూ వస్తున్నారు. కాని ఆ చట్టాలేవీ తీసుకురాకపోడంవల్ల ప్రజలకు చాలా అన్యాయం జరుగుతోందని ప్రభుత్వం గ్రహించాలి. ఎంత త్వరగా ఈ సమస్యలనుంచి బైటపడితే అంత ప్రశాంత పరిస్థితులుంటాయని చెపు తున్నాను. మంత్రి మారినప్పుడల్లా ఒక్కొక్క ప్రకటన చేయడం ఆ ప్రకటనావకాశాలను తీసుకొని భూస్వాములు గ్రామాల్లోఉండే కౌలుదారులను భూములనుంచి తొలగించడం జరుగుతోంది. దినకూలీ కూడా దొరకక బ్రతుపుతెరవు లేక ప్రజలు కరువుకాటకాలవల్ల తహతహలాడుతున్నారు. ఈ శాసనసభలో అనేకసార్లు ఈ కౌలుదార్లసమస్య పరిష్కరించాలని కూడా

[SRI M. KUNE RAO] [24th March 1954

చర్చలు జరిగాయి. ఆవిధంగా చర్చలు జరిగినతరవాత మొన్న త్వరలోనే ఒక చట్టం తీనుకువస్తాం అని శ్రీ విశ్వనాదంగారు చెప్పడంజరిగింది. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోమన్న విధంగా జమీందారులకు భూస్వాములకు దీనివల్ల చాలాఅవకాశందొరికి రైతులను భూములనుండి అవతలకు వెళ్ళగొట్టి బాధపెడుతున్నారు. మొన్న రైతుయాత్ర వచ్చిన సందర్భంలో అనేకమంది సంతకాలుచేసిన మహజర్లువచ్చాయి. అవి ఈ రోజునకూడా వస్తున్నాయి. మంత్రిగారికి ఇవన్నీఇస్తాను. ఈ రోజున "మీరు కమిటీవేశాం విచారణ చేస్తున్నాం" అని అనవసరంగా కాలయాపన చెయవద్దు. భూముల నుంచి రైతులను తొలగించకుండా కనీసం ఒక చట్టం తిసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బంజరుల విషయంలో మొన్న యాత్రికులకు సమాధానం చెపుతూ, శ్రీ సంజీవరెడ్డిగారు దీన్నిగురించి మేము ఆలోచిస్తున్నాంకాని కొన్ని చిక్కులుఉన్నాయి అన్నారు. రెవిన్యూ మంత్రిగారికి కూడా కొన్ని మహజరులు ఇచ్చాం. పోతునూరు అనే గ్రామంలో 1922వ సంవత్సరములో హరిజనులకు సాగుచేసుకొనడానికగాను భూములు ఇచ్చారు. నేను అప్పటికి ఇంకా పుట్టలేదనుకుంటాను. ఈ 31 సంవత్సరాలనుంచి అక్కడఉన్నటువంటి మధ్యతరగతి ప్రజలు, పేదవాళ్లు ప్రతి మంత్రి వచ్చినప్పుడూకూడా శ్రీ సంజీవయ్య గారు, శ్రీ కోటిరెడ్డిగారు, శ్రీ ప్రకాశం పంతులుగారు, శ్రీ కళా వెంకట్రావు గారు వచ్చినప్పుడు కూడా చెప్పుకోడం జరిగింది. ఎందరు వచ్చినప్పటికీ అందరూకూడా చూస్తాంచూస్తాం అని చెప్పారు. బ్రిటిష్‌ప్రభుత్వం ఉన్నప్పుడు, కలెక్టర్లు చింతలపూడి తాలూకాలో చాలా గ్రామాల్లో ఉన్న భూముల్లోని చెట్లు కొట్టుకొని సాగుచేసుకోమని ఆ భూములను ఇచ్చారు. అక్కడ ఉన్నటువంటి చెట్లుపెరిగి మునిలివిఅయిపోయి,ఇప్పటికి వాళ్లకుమాత్రం పట్టాలురావడంలేదు. కరణాలు వ్యవసాయకూలీలదగ్గరలంచాలు తిసుకొని, పన్నులు, వసూలుచేసి, పుస్తకాల్లో వాళ్లపేర వసూలుపెట్టకుండా మోసం చేస్తున్నారు. ఈ రకంగా హరిజనులకు గాని వ్యవసాయ కూలీలకుగాని పట్టాలు ఇవ్వటంలేదు. చింతలపూడి తాలూకా రాజకంపాడు గ్రామంలో పెదలైన హరిజనులకు పట్టాలు ఇవ్వకుండా (మిరాస్‌దార్లకు) చెరువుగట్టు స్మశానాలు మొదలైనచోట్ల బనామీ పట్టాలు ఇచ్చారు. ఆ భూములన్నీ ఈ రోజున ఆక్రమించుకోడం జరుగుతున్నది. రైతులకు వ్యతిరేకంగా అడ్డుగా ఉన్నటువంటివాళ్ళకు పట్టాలు ఇవ్వడం జరుగుతున్నది. ఆవిధంగా మునగాలపరగణాలో చేస్తుంటే వాళ్లను ఏమీచేయడంలేదు. ఈ పేదలు "మేము కొన్ని సంవత్సరాలనుంచి సాగుచేసుకుంటున్నాం" అని చెప్పితేకూడా వాళ్ళకు పట్టాలుఇవ్వడంలేదు. తడికలపూడి గ్రామంలో రైతులు చేసుకుంటున్న పంటను పశువులచేత త్రొక్కించడం జరిగింది. ఏలూరు తాలూకా పెదపాడుగ్రామంలో రైతులు చేసుకుంటున్న 30 ఎకరాలను రాజకీయబాధితులకుఇచ్చారు. ఈవిధంగా ప్రభుత్వం కాలం గడుపుతూంటే ప్రజలు ఎంతకాలం వేచిఉంటారు? ప్రభుత్వం చేతకానితనంగా ఊరుకుంటే ప్రజలే పరిష్కారంచేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి."

24th March 1954]

SRI P. GUNNAYYA:—"అధ్యక్షా! ఈ రెవెన్యూ బడ్జెట్టును నేను బలపరుస్తూ ప్రభుత్వంవారికి కొన్ని విషయాలను మనవి చేస్తున్నాను. ఈ రెవిన్యూ డిమాండ్ ప్రభుత్వానికి మూలస్థంభం లాంటిది. ప్రభుత్వానికి రెవిన్యూను వసూలుచేసిఇచ్చేది గ్రామ తలయార్లుమాత్రమే. వీళ్ళకు తిండీ బట్టా లేకపోయినా ప్రభుత్వంవారు వీళ్లకు గ్రామ పోలీసు అనే పెద్దటైటిల్ మాత్రం ఇచ్చారు. ప్రభుత్వంవారు ఇప్పుడు జమీందారీలను రద్దుచేశారు. పూర్వం ఈ తలయార్లు నెలకు ఒకటి రెండుసార్లు తాలూకా ఆఫీసుకు వచ్చేవాళ్లు. ఇప్పుడు ఈ జమీందారీలను రద్దుచేయడంవల్ల నెలకు 15 సార్లైనా వెడుతున్నారు. గ్రామానికి ఒక 65 మైళ్ళదూరంలోనున్న తాలూకాఆఫీసులకు వెళ్తూ ఉన్నారు. వాళ్ళు పగలు. రాత్రి కష్టపడి డబ్బుతెచ్చి ఈ ప్రభుత్వానికి ఇస్తున్నారు. ఇదివరకు రెండుసార్లువెడితే ఇప్పుడు నెలకు 15 సార్లయినా కచేరీలకు వెడుతున్నారు. అలాంటప్పుడుకూడా వాళ్ళకు T. A. లు ఇవ్వటంలేదు. అటువంటివాళ్ళకు కొంతవరకుఅయినా నెల మొత్తంమీద ఒక 30 రూపాయలుఅయినాకిట్టేట్టు కొంత T.A. ఇచ్చి, బట్టలు కొనుక్కోడానికి సంవత్సరానికి కొంత బోనస్సుఇచ్చి వారిమనస్సు తృప్తిచేస్తారని పూజ్యులైన శ్రీ కోటిరెడ్డిగారికి మనవిచేస్తున్నాను. ఆవిదంగాచేయకపోతే వారు ప్రభుత్వంతో ఎంత మాత్రం సహకరించరని నాకు భయమేస్తున్నది. వాళ్ళు ఒక్కొక్కసారి 10, 15 వేల రూపాయలు పట్టుకువెళ్ళి treasury లో కట్టవలసివస్తున్నది. ఎప్పుడైనా వాడుదాన్ని ట్రెజరీలో కట్టకపోతే వాడిని అరెస్టుచేయడం జరుగుతుంది. వాడిదగ్గరనుంచి మరేమీ వసూలు చేయలేరు. అందుచేత వాళ్ళయొక్క మనస్సును సంతోషపెట్టి అటువంటివి యేమీ జరగకుండా చేయాలి.

"వాళ్లకు దినమునకు అధమము ఒకరూపాయైనా కిట్టేటట్లు ఇవ్వాలి. ఇనాందార్లనుగురించి లచ్చన్నగారుచెప్పింది చాలాబాగుంది. ప్రభుత్వం ఈనాం దారీ సమస్యమీద చట్టంతెస్తానని ప్రకటించడంవల్ల కొంతమంది భూస్వాములు రైతులను భూములనుంచి వెళ్ళగొట్టారు. జమీందార్లను ప్రభుత్వం రద్దు చేసినప్పటికి వాళ్ళకంటె పెద్ద భూస్వాములింకా దేశంలో వున్నారు. 4,000, 5,000 యకరాలువున్న భూస్వాములుకూడా వున్నారు. వారికి 4 వేలు, 5 వేల యకరాల భూమి ఎందుకు? ఇదంతా వారు స్వంతంగా సేద్యము చెయ్యగలరా ? వీరిని త్వరగా తగ్గిస్తే ప్రభుత్వానికి మాటదక్కుతుంది. వీరి స్వంత వ్యవసాయంనిమిత్తం 30 యకరాలు వుంచి మిగిలినభూమి 10 సంవత్సరాలు పరిమితిపెట్టి రైతులకు కవులుకివ్వండి. దున్నుకునే రైతుకు భూమిమీద హక్కు వుండేటట్లుచెయ్యాలి.

"ఈనాందారీపద్ధతి రద్దు చెయ్యమన్నారు. ఈనాందార్లలో 1 ఎకరం మొదలు 10 వేల యకరాలవరకు వున్నవారువున్నారు. రాసవలస గ్రామంలో చాలామంది చనిపోయిన ఈనాందార్ల భూములు రైతులుఆక్రమించుకుని వారి కుటుంబాలకేమీ ఇవ్వకపోతే కొందరు రాజుల ఆడవాళ్లు వాళ్ళను చాటలతో కొడితే వారు నాతోచెప్పుకున్నారు. దానిమీద వారితో నేను చెప్పిందేమిటంటే

[SRI P. GUNNAYYA] [24th March 1954

' మీకేమీ భయంలేదు, మీదగ్గర ఒక్క యకరం భూమి తీసుకున్నప్పటికి ప్రభుత్వం తప్పక compensation యిస్తుంది, 10 యకరాల భూమి వుంటే అధమం 2 యకరాలైనా మీరు దున్నుకునేందుకు అవకాశం వుంటుంది. పూజ్యులైన శ్రీప్రకాశం పంతులుగారు, విశ్వనాధంగారు, కోటిరెడ్డిగారు ఈ విషయం ఆలోచిస్తున్నారు. మీకు తగిన రక్షణ వారు యిస్తారని చెప్పాను.

" గ్రామాలలో చెరువుల మరమ్మతుల విషయంలో తగిన శ్రద్ధతీసుకుని రెవెన్యూ వసూలుచేసే అధికార్లకు కొన్ని powers యిచ్చి చెరువులు మరమ్మతు చేయించాలి.

" దేశంలో చేపలు పట్టేవారు కనీసం 10 వేల మందయినా వుంటారు. చేపలు పట్టేవారికి చెరువులు యివ్వకుండా రైతులకు యివ్వడంవల్ల వారు 100 రూపాయలకు తీసుకుని తిరిగి 500 రూపాయలకు చేపలు పట్టుకునేవాళ్ళకు అమ్ముకుంటున్నారు. కాబట్టి చేపలుపట్టేవారికే చెరువులు యిచ్చేటట్లుచూడాలి."

[*At this stage Sri G. Nagabhushanam occupied the chair*]

SRI R. VENKATAJAGGA RAO.—"అధ్యక్షా, ఈ డిమాండు మీద వచ్చిన cut motion ను బలపరుస్తున్నాను. ఈ cut motion మీద ఇటు opposition side నుంచి, ప్రభుత్వం side నుంచి ఇంకా అన్నిపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. "

MR. CHAIRMAN :—" మీరు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడాలి."

SRI R. VENKATAJAGGA RAO :—"ప్రభుత్వము యొక్క పాలసీ సరైనదికాదని ఈ విమర్శలే ఋజువు చేస్తున్నాయి. ప్రభుత్వం యేదైనా మంచిపని చెయ్యదలుచుకుంటే 100 కి 60, 70 మందివున్న పేద రైతాంగము వ్యవసాయ కూలీలకు ఉపయోగకరమైన చట్టాలు తీసుకురావలసిన బాధ్యత ఎంతైనావుంది. ఈ విషయం నేను వెనక రెవెన్యూ బడ్జెట్ మీద మాట్లాడినప్పుడు కూడా మనవిచేశాను. ఇప్పుడుకూడా మనవి చేస్తున్నాను. వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను నిర్ణయించే చట్టాన్ని తీసుకురావలసిన బాధ్యత ఈ ప్రభుత్వాని కెంతైనా వుంది. అయినా నేటి వరకు ప్రభుత్వం ఈ బాధ్యతను గుర్తించకపోవడం చాలా శోచనీయము. గ్రామాలలో నూటికి 50 మందిపైగా వున్న వ్యవసాయ కూలీలు పెద్ద పెద్ద భూస్వాముల క్రింద వెట్టిచాకిరీలు చేస్తూ వాళ్ళు పెట్టే కష్టాలకు ఆహుతి అవుతూవున్నారు. ఆ సంగతి మన రెవెన్యూ మంత్రిగారికి బాగా తెలుసు ననుకుంటున్నాను. అటువంటప్పుడు ఇంతవరకు అటువంటి చట్టాన్ని తీసుకురాకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారో తెలియడంలేదు. మనం

ఎన్నో హెచ్చువోట్లతో నెగ్గి ఇక్కడికివచ్చామంటే 100 కి, 70, 80 మందివుండే పేద ప్రజానికము యొక్క వోట్లతోనె వచ్చాము. ఆ పేద ప్రజానీకాన్ని ప్రభుత్వం మరిచిపోతోంది. నేను కోటిరెడ్డిగారిని కోరేది యేమంటే మనకు ఇక్కడవుండే టైముకూడా చాలా తక్కువగావుంది. ఈలోగానె వ్యవసాయ కూలీల కనీసవేతనపు బిల్లు తీసుకువచ్చి వారి మన్ననలను పొందమని కోరుతున్నాను

"రైతాంగం విషయంలో ముఖ్యంగా మా జమీందారీ గ్రామాలలో నీటి సదుపాయాలు బాగా తక్కువ. పిఠాపురము తాలూకాలోను, తునితాలూకాలోను నీటి సదుపాయాలు బాగాతక్కువ. డెప్యూటీ ముఖ్యమంత్రిగారు అక్కడికి వచ్చినప్పుడు యేలేరుప్రాజెక్టునుగురించి మనవిచెయ్యడము, మెమోరాండం యివ్వడము జరిగింది. కాని యేలేరుప్రాజెక్టునుగురించి ఈ బడ్జెటులో చేర్చకపోవడను చాలా శోచనీయము. మన ప్రభుత్వం ప్రత్యేకంగా రైతులు తమ స్థలాలలో తమ డబ్బుతో నూతులు త్రవ్వకొని, వాటినుంచి తోడుకొని, యే అరటితోటనో, చెరుకుతోటనో పెంచుకుంటే దానిమీదకూడా పన్నులు వేస్తున్నారు. పన్నులేకాదు penalties కూడా వేస్తున్నారు. ప్రభుత్వం ఈ session లోనొ రాబోయే session లోనొ betterment tax వేసే బిల్లును తేబోతున్నట్లు తెలుస్తోంది. ఈ పన్నులు వెయ్యడంలో ముఖ్యంగా ఒక విషయం గమనించాలి. భూమిని పరిమితము చేసి పేద రైతాంగానికి పన్ను బారంపడకుండా చూడాలి. 10 యకరాల లోపుగా భూమిగల వాళ్లను betterment tax నుంచి మినహాయించాలి. ఇందులో మళ్ళీ డెల్టా, వెనకపడ్డ ప్రాంతము, non-delta ప్రాంతమని 3 విధాలుగా విభజించి డెల్టా రైతాంగానికి కొంచెము హెచ్చు పన్నువేసి non-delta ప్రాంతమైన తుని, పిఠాపురం, విశాఖపట్టణంలాంటి ప్రాంతానికి కొంచెము తక్కువ పన్ను వేసి వెనకపడ్డ ప్రాంతమైన రాయలసీమ ప్రాంతానికి బాగా తక్కువ పన్నులు వేసి ఎక్కువ సదుపాయం చూపించాలి.

"ఇక ఈ హెచ్చుపన్నును వసూలు చేయడంలో జమీందారీ ఎస్టేట్లలో ఇంకొక అన్యాయం జరిగిందని నేను మనవి చేస్తున్నాను. ఈ జమీందారీ ఎబాలిషన్ అక్టు వచ్చి, అది అమలు జరిపినతరువాత వెంటనే Rent Reduction Act ను అమలులోపెట్టారు. అయితే Rent Reduction Actవల్ల పన్నుతగ్గింది. అది రైతులకు కొంచెము అనుకూలంగానే ఉన్నది. కాని, తరువాత ఆ జమీందారులు మళ్లా రైతులను నానా యిబ్బందులుపెట్టి హెచ్చు పన్నులు వసూలుచేయడం జరుగుతోంది. దీనివల్ల జమీందారీ రైతులు చాలా యిబ్బందిపడుతున్నారు. Rent Reduction Act ప్రకారం అసలు ఇదివరకున్న పన్ను 250 రూపాయల నుంచి 70 రూపాయలకు తగ్గండంజరిగింది. తరువాత జమీందారులు ఈReutReduction Act ను గురించి ఒక appeal చేశారు. దానికి High Court Decree ఇచ్చారు. High Court Decree యేమనిఅంటే ఆవిదంగా పన్నులు తక్కువచేస్తే అవి చాలవని, అందుచేత పన్నును కొంచెం హెచ్చించ వచ్చునని ; ఆ విధంగా

[SRI R. VENKATAJAGGA RAO] [24th March 1954

Decree ఇచ్చారు. తరువాత జమీందార్లు మా ప్రాంతంలో రైతాంగం ఇవ్వవల సిన బకాయిలను ఇవ్వమని నిర్బంధం చేస్తున్నారు. 7 సంవత్సరాలనుంచి, 5 సంవత్సరాలనుంచి యివ్వవలసిన బకాయీలను యిప్పుడే యేక మొత్తంగా యివ్వ వలయునని పేద రైతాంగాన్ని నిర్బంధించడం జరుగుతోంది. రైతాంగం నానా కష్టముల పాలౌతున్నారు. వారు పాత బకాయిలను ఒకేసారి యివ్వాలంటే రైతాంగానికి చాలాకష్టం. ఆ భూములు 5 సంవత్స రములు పండితే, 5 సంవత్సరములు యెండుతాయి. అందుచేత పంట పండని కాలానికి పన్నులు వసూలుచేయకూడదని మనవిచేస్తున్నాను. వారు యివ్వవలసిన బకాయిల వసూలును యింకా కొంతకాలం వాయిదావేయా లని కోరుతున్నాను. మా ప్రాంతంలో నున్న ఈనాములను కూడా రద్దు చేయాలి. ఈనాంరైతుల రక్షణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పేద రైతాంగానికి కలిగే నష్టాలను, కష్టములను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ వారికి తగు సహాయంచేయాలని, ముఖ్యంగా బకాయి లను వాయిదావేయాలని మనవిచెస్తూ యింతటతో విరమిస్తున్నాను."

* SRI RAJA R. V. KRISHNAM RAJA BAHADUR.—"అధ్యక్షా! ప్రస్తుతం మన ముందున్న Revenue Demand ను బలపరుస్తూ కొన్ని విషయాలను గవర్నమెంట్ దృష్టికి తీసుకువస్తున్నాను. నా ముందు మాట్లాడిన సభ్యులు, ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు అంతా, భూస్వాములను రద్దుచేయాలి, ధనికవర్గం నశించాలి అని పదేపదే చెప్తున్నారు. ఈనాములు రద్దుకావాలని, భూస్వాములనుంచి భూమిని లాక్కోవాలని, దేశంలో అసలు ధనవంతులు ఉండకూడదనే పద్ధతిలో వారు ఉపన్యాసాల ధోరణి వచ్చింది. అయితే వీరిద్దరు ఈదేశానికి శత్రువులని భావించడం విచారకరం. ప్రస్తుతం మనరాష్ట్రంలో, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో మనం ఉండగానే, దేశం అంతటా జమీందారీల రద్దు అనేది అమలుజరిగింది. మొత్తం మన భారత దేశం అంతటా, అన్నిరాష్ట్రాలలోనూ, జమీందారులరద్దు, Estates ను రద్దు చేయడం జరిగింది. General గా అన్నిరాష్ట్రాలలో కూడా ఈ జమీందారీ విధానాన్ని రద్దుచేయడమనేది జరుగుతోంది. ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం ప్రత్యేకమైన కమిటీని, ప్రత్యేకోద్యోగులను నియమించారు. ఈ జమీందారీల రద్దు, ఈనాముల రద్దుచేయటం భూసంస్కరణలు చేయటం అనేవి మన ఒక్క రాష్ట్రంలోనే చేయడంలేదు అని నేను మిత్రులకు తెలియ జేస్తున్నాను ఈ విషయమై Central Goverment వారు సమ న్వయంగా, అన్ని రాష్ట్రాలకు భూమి పంపిణీ వర్తించేటట్లు, అమలు జరపటానికి గాను కుమారప్ప కమిటీని నియమించారు. ఆ కమిటీవారు అన్ని రాష్ట్రాలలోని పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి ఒక సంగ్రహమైన నివేదికను సమర్పించుతారు. అంతేకాని, ఇది మన రాష్ట్రమునకు ఒకదానికే సంబంధించినదికాదు, మొత్తం మనదేశమందలి అన్ని రాష్ట్రాలకు సంబంధించిన భూసంస్కరణలకు సంబంధించిన విష యాలు మాత్రమే. కాబట్టి భూస్వాములను రద్దుచేయాలి: ఈనాం రైతులకు

24th March 1954]

[SRI RAJA R. V. KRISHNAM RAJA BAHADUR]

Protection యివ్వాలి, కౌలుదార్ల సమస్య పరిష్కరించాలి, భూసంస్కరణలు చేయాలి అని మీరు చెప్తూవస్తున్నారు. ఈవిషయాలనుగురించి కేంద్ర ప్రభుత్వమే ఆలోచిస్తున్నది. పేద రైతాంగానికి శాసనముల ద్వారా సహాయం జరుగుతుంది కాని ఈ ధోరణిలో సభ్యులు ఉపన్యాసములు చేయుటవలన సహాయం కలుగదు. కుమారప్ప కమిటీవారు సంగ్రహంగా ఒక నివేదికను సమర్పించినతరువాత ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వంవారు పరిశీలించి, ఒకశాసనమును ప్రవేశపెట్టి అమలుజరుపుతారు. అందుచేత రైతాంగానికి తప్పకుండా protection యివ్వబడుతుంది. ప్రతిపక్షసభ్యులు చాలామంది ఈనాం సమస్యలగురించి మాట్లాడారు. అసలు వారికి ఈనాంలు ఎన్ని రకాలున్నాయో, అసలు ఈనాం సమస్యలు ఎన్ని రకాలుగాఉన్నాయో తెలియకుండా మాట్లాడారాఅని నాకు అనిపిస్తుంది. అసలువిషయం తెలియకుండా, ఇలా ఈనాములు రద్దుకావాలి దేశంలో ధనిక వర్గాలవారు ఉండకూడదు అని విషయములు తెలియకుండా మాట్లాడడం మంచిదికాదని చెప్పుచున్నాను. అందుకు నేను చాలా విచారిస్తున్నాను. అసలు ఈ ఈనాములలో చాలా రకాలున్నాయి. ఈనాములలో ఘటవర్తి శ్రోత్రియం సనదా క్విట్టుసర్వీసు క్రియరాతీ సెటలుమెంటు మిరాశీ 108 హెూలివేజి ఈనాములు ఉన్నాయి. ఎలాంటి ఈనాములో తెలీకుండా General గా అన్ని ఈనాములు అనడం చాలా పొరపాటుఅని చెప్పుచున్నాను. ఈ ఈనాములలో చాలా రకాలున్నాయి, అన్ని యీనాములను రద్దు చేయాలంటె కుదరదు. భూసంస్కరణలు త్వరలో చేయుటం, రైతాంగానికి protection యివ్వడం జరుగుతుంది. రైతులకు వ్యవసాయం సక్రమంగా జరగడానికి సౌకర్యములులేవు, చెరువులమీదే ఆధారపడుతున్నారు. అక్కడ చెరువులకు దాదాపు 10 సంవత్సరములనుంచి మరమ్మతులు లేవు. P.W.D వారు చేయించరు, Revenue Department, Food Production వారు చేయించరు, Minor Irrigation వారుచేయించరు, Major Irrigation వారు చేయించరు. వాటి మరమ్మతులకొరకై ఆ ప్రాంతములలోనివారు అనేక దరఖాస్తులుపెట్టారు. అవన్నీ బుట్టదాఖలా అయ్యాయి. ఉదాహరణకు తుని తాలూకాలో తాండవ నదిద్వారా ప్రవహించే నీరు పారుదల కాలువలు వేటికీ ? 5 సం॥ములు మరమ్మతులు లేవు. తరువాత ఆ చెరువులను ఎవరూ మరమ్మతు చేయడంలేదు. ఎందువలనో తెలియదు. అందువలన ఆ ప్రాంతంలోని ఈనాములలోని చెరువులను మరమ్మతులు చేయించడానికి వెంటనే తగు చర్యలను తీసుకోవాలని రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. అసలు ఈ చెరువుల మరమ్మతుకు 5 సంవత్సరముల క్రితం 1,80,000 రూపాయల అంచనా వేయబడింది. 5 సంవత్సరముల క్రితం అవన్నీ పరిశీలింపబడినవి. కాని యింతవరకు మరమ్మతులు జరగలేదు. ఈ విషయమై రైతాంగం, ఇంకా అనేకమంది కలిసి Memorandum గవర్నమెంటుకు పంపుకొన్నారు.

[24th March 1954

[SRI RAJA R. V. KRISHNAM RAJA BAHADUR]

కాని అదెమైందో తెలీదు. అసలు పని యింతవరకు జరగలేదు. ఇక పన్నులవిషయంచూస్తే. Rent Reduction Act జమీందారీల రద్దు చట్టం వచ్చినతరువాత పన్నులుతగ్గినవి. పన్నులను నూటికి 75 వంతులు తగ్గించమని ఆ Act లో ఉన్నది. పన్నును బాగా తగ్గించితే భూములు కల జమీందారులకు, యీనాందార్లకు చాలాకష్టము కలిగినది. ఈ Act ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో బడ్జెట్‌లో మొదట వచ్చినపుడు, అంతాకలిసి ఒక Memorandum ను గవర్నమెంటుకు యివ్వడమైనది. అపుడు Revenue Department వారు నూటికి 70 వంతులు పన్నును తగ్గించడమైనది. Rent Reduction Act వచ్చిన వెంటనే అచ్చటి రైతాంగంఅంతా, 10 రూపాయలు పన్ను చెల్లించేవారు 5 రూపాయల పన్నును చెల్లించుచున్నారు. అందువల్ల జమీందార్లకు నష్టం వస్తున్నది, Rent Reduction Act వచ్చినతరువాత రైతాంగం ఆ భూమిగలవారిని 5 సంవత్సరములపూర్వంనుంచీ కూడా ఈ Act ప్రకారం రావలసిన మొత్తాన్ని ఒక్కుమ్మడిగా యిమ్మని అడిగారు. అది చాలా కష్టమైన పని. అలా ఒక్కమాటు యివ్వలేరు. అలాగ అడగడంకూడా చాలా అన్యాయం. మొదట పన్నును అంత తక్కువచేయకుండా అంటె 5 రూపాయలు పన్ను కట్టెవారికి 3 రూపాయల పన్ను తగ్గించకుండా, 2 రూపాయలకు తగ్గించి నట్లైతే బాగుండేది. ఇపుడు Rent Reduction Act లో పన్నును కొంచమే తగ్గించడంవల్ల కొంత మొత్తం రైతాంగంవద్దనుంచి జమీందారీలలోనివారికి చాలామొత్తం రావలసిఉంది. అపుడు దానిని తిరిగి వసూలుచేయడం చాలా కష్టం. ఈ విషయాన్ని విశాలహృదయంతో పరిశీలించి రైతులకు సరైన protection ప్రభుత్వంవారు యివ్వవలయునని కోరుతున్నాను. ఇక బంజరుభూములసమస్య యిపుడు పరిష్కరింపబడకుండా ఉన్నది. బంజరు భూములను భూములు లేనివారికి యివ్వవలసిఉంటుంది. ఈ భూములను మొదట హరిజనులకు యివ్వవలయునని అంటున్నారు. ఈ బంజరు భూములను ఒక హరిజనులకే కేటాయించా లంటున్నారు. అలా కాకుండా ఈ బంజరుభూమిఅంతా ఒక్క హరిజనులకేమిటి ? landless poor కి అందరికీ పంచాలి. మనదేశంలో నూటికి 70 మంది భూవసతిలేకుండా ఉన్నారు. వారికి ఈబంజరుభూములను పంచి అందరికీ తలకొక కొన్ని ఎకరములు అని యిచ్చేకంటె వారికి అభూములను Co-opertive పద్ధతిని సాగుచేసుకోడానికి ఇవ్వాలి. ఆవిధంగా ఇస్తే బాగుంటుంది. వారికి Co-opertive basis మిద భూములుయిచ్చి కౌలుదార్లపద్ధతిని సాగు చేసుకోడానికి బంజరుభూములను యిచ్చినట్లైతే బాగుంటుంది. తరువాత కొండ జాతివారికికూడా ఈ భూములను పంచి వారు సాగుచేసుకొనేటట్లు చేయాలి. ఇలా చేసినట్లయితే పేద వ్యవసాయ కూలీలకు రైతులకు ఒకపని కల్పింపబడి, వారు పంటలు పండించుకోడానికి అవకాశం కల్గుతుంది. అందుచేత వారికి బంజరు భూములను Co-operative basisమీద ఇప్పించితే బాగావుంటుంది కనుక

24th March 1954]

[SRI RAJA R. V KRISHNA RAJA BAHADUR]

ఆవిధంగా చేయాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI T. NAGI REDDI:—"అధ్యక్షా, Land Revenue Demand మీద మాట్లాడుతూ చాలాసూచనలు చేసారు."

SRI T. LAKSHMINARAYANA REDDI:—"మా పేర్లు కూడా ఇచ్చాము. మాకు అవకాశంరాలేదు."

MR. SPEAKER:—"ఇదివరకే చెప్పాను. ఈ బాధ చాలారోజులనుంచి పడుతున్నాను. మొదట allot చెసిన time అయిదుసార్లు మార్చినా కుదరడంలేదు. ఈవేళ ఇంకా time ఇవ్వడానికి వీలులేదు."

SRI T. NAGI REDDI ;—"తక్షణం తీసుకురావలసిన వ్యవసాయ సంస్కరణల గురించి కూడా కొంతమంది మాట్లాడారు. ఎన్నిసార్లు చెప్పినా మరిచిపోతోంది ప్రభుత్వం; మరొకసారి చెబుతానన్నారు చిదానందం గారు, రాజుగారు మాట్లాడుతూ, 'భూమి కొంచెం వున్నవాళ్ళకు లేనివాళ్ళకు తగాదాలుపెట్టడానికి ఉపన్యాసాలు జరుగుచున్నాయి ; ఈ land reforms విషయం మనకు సంబంధించినది కాదు; కేంద్ర ప్రభుత్వం ఆలోచించి నిర్ణయంచేసేవరకు మనకు సంబంధించినది కాదు; ఈ land reforms ఇపుడు వద్దు' అన్నారు. కమ్యూనిస్టులు land reforms కావాలంటే 'కమ్యూనిస్టులు షావుకార్లకు పేదవాళ్లకు తగాదా పెట్టడానికి చూస్తున్నారు. వర్గ పోరాటంతప్ప వారికి మరొకటిలేదు. దేశంలోని సమస్యలను పరిష్కారం చేసె ఉద్దేశం వారికిలేదు ' అంటుంటారు. అందుచేత ఒక అమెరికాదేశీయుని అభిప్రాయం చెబుతాను. ఇపుడు ప్రభుత్వదృష్టిలో అమెరికా చాలా ముఖ్యమైన దేశంగా పరిగణింపబడుతోంది. అటువంటి అమెరికాదేశ ప్రభుత్వంలో ముఖ్యస్థానం వహించే ఉద్యోగులు కొంతమంది land reforms సత్వరం జరుపకపోతే వచ్చేప్రమాదంగురించి హెచ్చరించారు.

"If there was one problem that was uppermost in the larger part. of eastern and southern Asia, it was the problem of the peasantry, the great mass of the population. Whether the peasant was a tenant paying a high rent to the landlord, or a small proprietor, he was usually impoverished. The plot of land he cultivated was small, while the burden of usurious interest on his debts was great. Taxes were heavy and the benefits slight. His life was often virtually that of a draft animal, but unlike a beast of burden he could cease to be docile and rise up. This was why policy towards the peasantry was likely to play a major role in determining the success or failure of the new Governments.

"రైతులయొక్క సమస్య గ్రామంలో వుండే ప్రజల జీవిత సమస్య, ప్రధానమైనసమస్య అప్పులు పెరుగుతున్నసమస్య, గుత్తగా కౌలుకుచేసేవారి

[SRI T. NAGI REDDI] [24th March 1954

బాధలు పెరుగుతున్నాయి. ఇస్తున్న పన్నులు భరింపలేనంత ఎక్కువగా వున్నాయి. పశువులుమోయగా విలులేనంత బరువుగా వున్నాయి. అయితే ఆశియా ప్రజానీకం పశువులుకాదుకాబట్టి ఎప్పుడో ఒకసారి లేస్తుంది. లేచినపుడు ఈసమస్యను పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వాల జీవితం దానితో ముడిపడిపోయింది జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాడు. ఈ అమెరికా రచయిత. ఇతడు కమ్యూనిస్టు వ్యతిరేకి. అతడు హిందూదేశం గురించి కూడా వ్రాసాడు.

"Agricultural backwardness, marked by outmoded techniques and systems of land tenure, is the greatest single cause of poverty in India.

"Land tenure లో ఇప్పుడువున్న పద్ధతులను మార్చకపోతే యేమీ అభివృద్ధికాదు. ఇది ప్రధానమైన సమస్య. ఇదె ఈనాడు భారత దేశంలో వుండే దుర్భాగ్యమైన జీవితానికి కారణం.

"The prevailing land system is an obstacle to technical improvement, for it gives the peasant neither the means nor the incentive to change his methods. Rural indebtedness is widespread, and the average peasant proprietor is in no position to raise capital for such projects as new wells or pumping machinery. The landless labourer, of course, has no property to improve; and the tenant has no reason for ambition as long as the landowner takes a large part of the fruits of his labour.

"ఇది దూరదేశంలోవున్న వారి కండ్లకు కనిపిస్తుంటే, దానిని గురించి ఇక్కడ బాధపడుతున్న రైతాంగం, 90% రైతాంగం, బాధపడడం లేదనుకోడం పొరపాటు. బాధపడుతున్న రైతాంగం పెద్ద ఆందోళనచేస్తే కల్పనా కథలు కల్పించి ప్రపంచదృష్టిలో ఈఆందోళనను కించపరచాలిఅని చూడడం, అందుకు ప్రయత్నించడం ఆత్మద్రోహం కాగలదు. దీనిని నమ్మరు.

'India is pre-eminently a landles paradise.'

"ఇది భూస్వాముల స్వర్గంఅన్నాడు. ఎవరు? నాగిరెడ్డి కాదు. అమెరికాలో వుండే ప్రముఖ పరిపాలనావేత్త. ఈ సమస్యను పరిష్కరించితీ రాలిసుమా అని కాంగ్రెసుకు warning ఇచ్చాడు.

"Congress had called for 'Economic equality' which is defined as 'the levelling down of the few rich in whose hands is concentrated the bulk of the nation's wealth on the one hand, and the levelling up of the semi-starved naked millions on the other.

"ఎంతవరకు అమలుజరిగింది అంటే ఒకమాట చెప్పాడు.

24th March 1954] [SRI T. NAGI REDDI]

"'Genuine agrarian tenure changes have not yet taken place in India.'

'దానిమీద ఏమిచెప్పాడు' అంటే—

"In the years ahead the formult just quoted will probably provide the basic test by which the Congress stands or falls.'

"(The State of Asia by Lawrence K. Rosinger and Associates).

ఇది, వున్నటువంటి సంగతి. కాంగ్రెసు పరిపాలనలో వుండడమా, లేకపోవడమా అనేది ఈ సమస్యా పరిష్కారంమీద ఆధారపడివున్నది. నేను ప్రతి platform మీద చెబుతూనే వున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించలేదు; అసంభవం. అందుచేత అది ఉండలేదు ఈ ప్రభుత్వం పరిపాలనచేయడానికి అసమర్థమైనది అని నేనుకాదు అంటున్నది; ఈప్రభుత్వానికి స్నేహితులు, Community projects పేరుతో మన దేశం లోనికి వచ్చిన అమెరికా సాంకేతిక నిపుణులు. మనం experts అని కోరుకుంటుంటామే. ఆ experts చెప్పిన మాటలు ఇవి. కనీసం వారు చెప్పిన మాటలైన నమ్ముతారా? వారు చెప్పినదిఅయినా చేస్తారా? దానిని చేయకపోతే రానున్న ప్రమాదాన్ని గుర్తించికొన్నారా? గుర్తించక ఆందోళన చేస్తున్నారని రైతులమీద నిర్బంధవిధానాన్ని అనుసరించదలచుకొన్నారా? ఆ నిర్బంధ విధానం తిరిగి మిమ్ములనే boomerang మాదిరిగా కొడుతుందని చెబుతున్నాను. అది వచ్చినప్పుడు ఎవరూ రక్షించలేరు. ఇక పోతే పన్నులు. పన్నులువెయాలి—ఎవరిమీద ? సాధారణంగా ఒక అభిప్రాయం వున్నది. యుద్ధకాలంలో రైతులు బాగుపడ్డారు; అందుచెత వీళ్ల పరిస్థితి బాగాయున్నది అని. వీళ్ళు బాగుపడ్డారా, లేదా అనేవిషయంలో ప్రభుత్వంయొక్క రిపోర్టుల నుంచే చెప్పదలచుకున్నారు. కమ్యూనిస్టులు నిజంచెప్పరుగా మరి వాళ్లు అబద్ధమే చెబుతారు. సత్యాహింసలమీద ఆధారపడిన ప్రభుత్వ రిపోర్టుల నుంచే చెబుతాను.

"'Season and Crop Report of the Madras State for 1951-52.'

"The higher prices of farm products helped mainly the larger landholders who had been able to liquidate a part of their debt. The steep rise in the cost of cultivation and maintenance of cattle, short supply of agricultural implements and essential consumer goods mulcted much of the benefit of higher prices that would otherwise have accrued to the small landholders.

"Large landholders, బహుశా నా లాంటివాళ్లు, తునిరాజులాంటి వాళ్లు బాగుపడ్డారు; మిగతావాళ్లుకాదు.

[SRI T. NAGI REDDI] [24th March 1954

"ప్రభుత్వం publish చేసిన report యిది. 1951-52 లో వస్తువుల ధరలు వాస్తవంగా పెరిగినవి. కాని వాటి సత్ఫలితాలు పెద్దపెద్ద భూస్వాములు పొందారేగాని చిన్నవారికి మధ్యతరగతివారు, బీదలు పొందలేదు. ఈవిషయాలు 1951-52 season crop report లో ప్రభుత్వం వ్రాసినదే, నేనుచదివి వినిపిస్తున్నాను. Rural indebtedness గురించి Sri D. V. Narayanaswami గారు చెప్పినది కూడా యిదే 'ధరలు పెరుగుదలను అరికట్టకపోతే లాభంపొందేవారు పెద్ద భూస్వాములేఅనీ, బీదవారికి ప్రమాద కరంగా పరిణమించగలదని' వారుచెప్పారు, అమెరికా మిత్రుడు చెప్పింది కూడా యిదే. వారు వ్రాసిన పుస్తకంపేరు State of Asia. దీంట్లో యీ విషయాన్ని చాల ఖచ్చితంగా చెప్పారు. ఆయన నాగిరెడ్డిగారి స్నేహితుడు కాడు. కమ్యూనిస్టుకూడాకాడు. అయినప్పటికీ వారు చెప్పినది వినవలసిన అవసరంవున్నది. ఇటువంటి పరిస్థితులలో రైతులపై పన్ను వేయడం అసంభవం, అసాధ్యం. ప్రతిపక్షం దీన్ని వ్యతిరేకించడమే కాకుండా దానికి అవసరమైన ప్రజావుద్యమాల్ని నిర్మించడమే ప్రతిపక్షం యొక్క వుద్దేశం. రానురాను అడుగుకుపోతున్న రైతాంగంమీద పన్నులు వేయడం ప్రధాన వుద్దేశం యీ ప్రభుత్వానికి వుంటే దాన్ని పడగొట్టేవరకూ ప్రతిపక్షం కృషి చేస్తుంది, కొనసాగిస్తుంది అనిమాత్రం హెచ్చరిక చేయకతప్పదు. చాలా ప్రమాదకరమైన పద్ధతుల్లో నడుస్తున్నది ప్రభుత్వం. ప్రతిపక్షం తన కర్తవ్యాన్ని తప్పకుండా నెరవేర్చగలదని చెప్పగలను. అంతేకాదు. ధరలు పడిపోతూవుంటే ప్రత్తి, వేరుశనగమీద పన్నువేశారు. వేరుశెనగ పండించు కొన్నవారికేకదా మిగతవారికి యేమినష్టం అన్నారు. పండిస్తున్నది యెవరు? భూస్వాములుమాత్రమేనా? కాదు. ఒకటిరెండు యెకరాలున్నవారుకూడా పండి స్తున్నారు. పాగాకుకూడా ఒకటి రెండు ఎకరాలున్నవారుకూడ పండిస్తున్నారు. వీరిమీద ప్రభుత్వం వరసగా యీవిధమైన చట్టం తీసుకువచ్చింది. అంతటితో వదులుకోలేదు. నీటితీరువ పెంచారు. Betterment కు భూమిమీద యేమీ ఖర్చులుపెట్టకుండా పన్నువసూలుచేయ చూస్తున్నారు. చాల ప్రమాదకరమైన చర్యలు తీసుకుందామనుకుంటున్నారు. మారటోరియం declare చేస్తారా అని అడిగితే లేదన్నారు కోటిరెడ్డిగారు. ప్రకాశం పంతులుగారు మారటోరి కాకుండా ఎక్కువ సహాయం చేయడానికి credit facilities ఏర్పాటు చేస్తాంఅన్నారు. అలా చేస్తారనే ఆశిస్తాం. మారటోరియం లేకపోతే ఈ కరువుకాటకాలకు గురియైన బీద ప్రజానీకానికి చాల కష్టంగా వుంటుంది. మంత్రివర్గం యీ పుస్తకం చదవాలని కొరుతున్నాను. Lawrence, K. ఈయన ప్రభుత్వంలో చాల ప్రధానమైనపాత్ర వహించారు. State of Asia అన్నపుస్తకం వ్రాశారు. దీంట్లో money-lenders వడ్డీవ్యాపారస్థులు గ్రామజీవితంలో జలగలవలె పీడిస్తున్నారని చెప్పేటటువంటి విషయాలు దానిలోవున్నాయి. శాంతప్పగారు చెప్పినట్టు ప్రభుత్వమే తమ పన్ను వసూలుకు యీ కార్యక్రమం అవలంబిస్తె వడ్డీవ్యాపారస్తులు గ్రామాలను పీడించ డంలో ఆశ్చర్యంయేమున్నది? tenancy గురించి report లు వచ్చినవి

24th March 1954] [SRI T. NAGI REDDI]

అనేకసార్లు ఆలోచించాలని చెప్పాముగాని ప్రభుత్వం 7 సంవత్సరాల రాజ్య పరిపాలనలోను యీ tenancy విషయమై యేమి ఆలోచించింది ? భూమి సంస్కరణలు తెస్తామన్నారుకదా యీలోగా భూములనుండి రైతులను తొల గించకుండా చట్టం చేయడానికి ప్రభుత్వానికి యేమి కష్టం. ఇది చేస్తే భూస్వాములకు కోపంవస్తుందని మీ భయమని నాకు తెలుసు. ప్రభుత్వం అంగీకరించదని కూడ నాకు తెలుసు. ప్రకాశం పంతులుగారి రిపోర్టు వున్నది. అది మూలకి పోయిందని ప్రజానీకానికి తెలుసు. జమీందారీ విధానం రద్దుచేస్తూ వారికి immense compensation యివ్వడంవల్ల land reforms ఏవి ప్రవేశపెట్టినా లాభంలేదని State of Asia లో అమెరికామిత్రుడు వ్రాశాడు. తరువాత బంజరుభూముల విషయం మాట్లా డ్డానికి నాకు విసుగావున్నది. ప్రకాశం పంతులుగారు నవ్వుతున్నారు. వారికి కూడా విసుగుగా వున్నట్లుంది. బంజరుభూములు యిస్తాం అన్నారు. సంతో షించాం. కొంతకాలంపడుతుందన్నారు. సరే అదికూడా అర్థం చేసుకో వచ్చు. కాని పెనాల్టీలు రద్దుచేయకుండా యింకా వేస్తూంటే యీ వాగ్దానా లను ఎట్లా విశ్వసించను? నాకు వరుసగా తంతులు వస్తున్నాయి. బంజరు భూములుపంచిపెడతాం అని వాగ్దానంచేసిన ప్రభుత్వం penalty లు రద్దుచేయడానికి యేమికష్టం ? ఎన్నికోట్లు ఖర్చు కావుకదా, కాకపోతే కొన్ని లక్షలు ఖర్చవుతాయి. పెనాల్టీలు రద్దుచేసి బంజరు భూముల విషయంలో నమ్మకం కలిగించాలని లేకపోతే చాల ప్రమాదకరమైన పరిస్థితులు వస్తా యని నాకు భయముగావున్నది.

"మేము ప్రభుత్వాన్ని కోరేవిషయం చిన్నది, తిరిగి రాజకీయ బాధితు లని పేరుపెట్టి కొంతమందికి భూమిఇచ్చి భూమినుండి రైతాంగాన్ని తొలగించ వలెనని ప్రయత్నంచేస్తే మేము దానిని సహించము. బీదరైతాంగం వ్యవ సాయకూలీలు సాగుచేస్తూ ఈనాటికి వాండ్ల స్వాధీనంలో ఉండే దానిని ఆక్ర మించడం అనేది మేము జరుగనివ్వము. దీనిని నేను మంత్రివర్గానికి తెలియ చేస్తున్నాను.

"న్యాయంగా ఈప్రభుత్వం నిలబడదలచుకుంటే భూములనుండి ఎవరిని తొలగించకూడదు మీరు land reforms చేయలేరు. భూస్వాముల భూము లను మీరు తీసుకొనలేరు. మీరు చేయ చేయబోయే land reforms ఏమిటో చెపుతారా? ఉన్నవానికే ఇచ్చేమాట చెల్లదు. అందులోనే ప్రభుత్వానికి ప్రతిపక్షానికి వుండే తేడా. ఈ మాటలలో మార్పురావలెను. అపుడు ప్రతి పక్షంవారు అడ్డుపడరు. మద్రాసులో C. రాజగోపాలాచారిగారు మారుటోరి యం ప్రకటించారు. దానిని ప్రతిపక్షం బలపఱచింది. ఈ దినం బంజరు భూములమీద వేసిన పెనాల్టీలను రద్దుచేస్తామని చెప్పండి. ప్రతిపక్షం బల పరుస్తుంది. కాని వట్టివట్టి మాటలకు ప్రభుత్వాన్ని బలపరుస్తుందన్నమాట వాస్తవముకాదు. మద్రాసు ఎస్టేటు లాండ్సు యాక్టును సవరించవలెను ఇనాందారులను రద్దుచేయడానికి తక్షణంచట్టంతీసుకొనిరావలెను. Tenancy Act ను, మారుటోరియంను తక్షణం తీసుకొనిరావలెను. ఈ డిమాండుపై cut motion ను బలపరుస్తూ విరమించుకొంటూ ఉన్నాను."

[24th March 1954

MR. SPEAKER:—"The House will now adjourn for lunch and meet again at 3 p.m."

(The House then adjourned for lunch.)

(After lunch, 3 p.m.)

The HON. SRI K. KOTI REDDI :—"అధ్యక్షా, ఈ డిమాండు పై చాలాచర్చ జరిగింది. చాలామంది మాట్లాడినారు. అన్ని విషయాలకు వుండే స్వల్పకాలంలో సమాధానం ఇద్దామని అనుకొన్నాను. అందరు చెప్పిన విషయాలను సుదీర్ఘంగా పరిశీలించి వ్యక్తిపరంగా ఏమైనా విషయాలు చేయవలసిన వస్తే అది చేస్తాను. ఇపుడు general గ చర్చించవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. వాటినిగురించి చెప్పి టైము ఉంటే తక్కిన విషయాలను గురించి చెప్తాను. మొట్టమొదట, ఒక విషయం, మఱచిపోతాను, దానిని మీ నోటీసుకు తీసుకొని రావలెను. వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు తన speech లో నన్నుగురించి ఒక విషయం చెప్పినారు. ఇచ్చట ఒక జాగా ఉన్నది. ఆ జాగాను నేను ఇచ్చినానని, ఆ జాగాను ఇవ్వడం సరికాదనో, లేక ప్రభుత్వానికి అధికారం లేదనో వారు చెప్పినటుల తెలుస్తుంది. అయినప్పటికి ఆ ధోరణి బట్టి చూస్తే అధికారం ఉన్నా చాలా తప్పు కార్యము చేసినాను అని వారు భావించి చెప్పినట్లు నాకు తోస్తుంది. అట్టి తప్పుడు కార్యం ఏమీ నేను చేయలేదు, అని మీ యెదుట నేను చెప్తున్నాను. కాస్త జాగా ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉన్నది. ఆ జాగాను, కొన్ని పరిస్థితులలో ఒక సంవత్సరానికి తక్కువైన కాలానికి లీజుకు చంద్రశేఖర రెడ్డిగారికి ఇవ్వవలసివచ్చింది. Legislators' Hostel లో ఒక హొటల్ ఉండినట్లు, అదిచాలా అసంతృప్తికరముగ ఉండినట్లు నా నోటీసుకు వచ్చింది. హాస్టలులోని మెంబర్లు అంతా చేరి ఈ హొటలు చాలాబాగాలేదు అని చెప్పారు అయితే చంద్రశేఖర రెడ్డిగారు ఒక అప్లికేషన్ గవర్నమెంటుకు పెట్టారు. భూమిని పట్టాకు ఇస్తే Legislators' Hostel జరుపుతానని హామీ ఇచ్చారు. ఇదె చంద్రశేఖరరెడ్డిగారు B Camp లో హస్టలు జరిపినట్లు, అదిబాగా ఉండినట్లును నాకు సంగతి తెలిసింది. అట్టి సమయంలో మామూలుగా పంపే పద్ధతులలో గవర్నమెంటుకు పంపాను. రెండుమూడు నెలలవరకు నాకు వారి అభిప్రాయం తెలుపలేదు, అట్టి పరిస్థితులలో 22 వ తేది మనకు మీటింగు ఉంటుంది. అందరికి సౌకర్యములు చేయవలెనను ఉద్దేశంతో చేశాను. శాశ్వతంగ యిచ్చుటకు వీలులేదని, మెంబర్లు 22 వ తేదికి వస్తారని temporaryగా సంవత్సరానికి తక్కువగ లీజుకుఇస్తామని చెప్పాను. ఇచ్చింది వాస్తవమే. తరువాత ఈ చంద్రశేఖర రెడ్డిగారు ఈ హొటలును నా nephew కు ఇచ్చినట్లు తెలిసింది. దీనిని గురించి కమ్యూనిష్టులు, ప్రశ్నలు వేయించినారు. ఇది తప్పుకార్యమని అన్నారు. ఎన్నో అనానిమస్ పెటిషన్లు వచ్చాయి. Threatening question లుకూడా చంద్ర శేఖరరెడ్డికి వచ్చినాయి. చంద్రశేఖర రెడ్డిగారు నామేనమామ కాదు. వావిలాల గోపాలక్రిష్ణ

య్యకు బ్రాహ్మణులందరు ఏన్లా బంధువులు అవుతారో అలాగే వారుకూడ నా బంధువులు.

"శాశ్వతమైన చెడుపు చెయ్యాలనె వుద్దేశ్యముతో యిచ్చినానని అనటం, పొరపాటు. చంద్రశేఖర రెడ్డి నాకు చుట్టంగాదు, బంధువుగాదు. గోపాల కృష్ణయ్యగారికి బ్రాహ్మణులంతా ఏన్లా బంధువులో యీయనగూడ, నాకు అట్లాంటి బంధువే. గోపాలకృష్ణయ్యగారు ఇంతవరకు జాగ్రతగల మనిషి అని అనుకున్నాను. ఏ సంగతైనా వింటె—అదివాస్తవమా? కాదా? అని తెలుసుకోవాలి. కమ్యూనిస్టులు చెప్పింది ఆధారముగా చేసుకొని గోపాల కృష్ణయ్యగారు, వెళ్లటం, అంతనాకు మంచిగా కనిపించలేదు. నిజమెంత ? అబద్ధమెంత? అని, నన్ను అడుగకుండానే, బజారు రూమర్సు (rumours) విని, మాట్లాడటం న్యాయంగాదు, సబబూగాదు. ఇకముందుగూడ ఇలా చేయగూడదని నా నమ్మకము. ఎవరో ప్రశ్నలు వెయమని మీకు చెప్పుతారు. ప్రశ్నలు వేయటమే ప్రధానంగా పెట్టుకోకుండా, ఇందులో సత్యం ఎంతవున్నదని, ప్రశ్నవేసుకొని—ఆ తరువాత ప్రశ్న వేస్తె బాగుంటుంది. ప్రశ్న వేయటమే వుద్దేశ్యంగా పెట్టుకొని ప్రఖ్యాతి పహించాలని గోపాలకృష్ణయ్యగారు ముఖ్యంగా మాట్లాడినట్లుగా వుంది. మిగతావారిని నేను చెప్పలేదు. ఇకముందు మీరు వేశే ప్రశ్నలు, న్యాయంగా వుంటే మేము జవాబు చెప్పుతాము. Minister ను ఇక్కడ వున్నప్పుడు నాదగ్గరకు వచ్చి నన్ను అడిగి తెలుసుకొన వచ్చునుగదా?"

SRI C. V. K. RAO.—"కర్నూలు మ్యునిసిపాలిటి వారు యీ విషయంలో, ఒక తీర్మానము చేసిన సంగతి-మంత్రిగారి దృష్టికి వచ్చిందా?"

THE HON. SRI K. KOTI REDDI:—"వచ్చింది. చంద్రశేఖర రెడ్డి ఇక్కడ hotel పెట్టుతున్నాడు. మ్యునిసిపాలిటీ పర్మిషన్ లేకుండా లైసెన్సు లేకుండా, కట్టుతున్నాడని గూడ, నాకు వచ్చింది.

"మ్యునిసిపాలిటి లైసెన్సు యిస్తేనె నేను పర్మిషన్ యివ్వాలని, రూల్సులో ఎక్కడా లేదు. అది తప్పుకాదు. వెంటనే మ్యునిసిపాలిటీకి ఒక అర్జీపెట్టుకోమని, నేనే అతనికి చెప్పాను. దానిమీద వారు లైసెన్సు యిచ్చారో లేదో, నాకు తెలియదు. నాకు వుండే అధికారం ప్రకారం నేను యిచ్చాను. మ్యునిసిపాలిటవారు యిస్తేనే నేను పర్మిషన్ యివ్వవలెననే అభిప్రాయం, ఎక్కడాలేదు. అది వేరేవిషయం. నాకు ఏమిజ్ఞాపకము వస్తుందంటె శుమతీ శతకం వ్రాసిన పెద్దలు చెప్పారు 'వినదగు, నెవ్వరు చెప్పిన, వినినంతనే, వేగపడక, వివరింపవలెన్,— కని, కల్ల, నిజము, తెలిసిన మనుజుడె పో, నీతిపరుడు మహిలో సుమతీ— కనుక, కొంచెము ఆలోచించుకొని ఇది నిజమా ? అబద్ధమా ? సరియైనదా ? కాదా ? అని తెలుసుకోవటం, మనకు క్షేమం. దేశానికి క్షేమం' అని గోపాలకృష్ణయ్యగారికి చెబుతున్నాను.

[The HON. SRI K. KOTI REDDI] [24th March 1954

"ఇదివరలో నేను ఈ demand ను move చేస్తున్నప్పుడు, Land Legislation గురించి చెప్పాను. రివిన్యూ Board ను గురించి గూడ (11) demand వచ్చినప్పుడు, ఇదివరకే move చేసినప్పుడు చెప్పాను. చర్చచేసిన అంశములు cut motions లో move చేశారు, వాటిని తిరిగి చెప్పవలసిన అవసరం వున్నది. బంజరు భూముల గురించి అంతా చెప్ప లేదు. మొట్టమొదట దీనిని గురించి చెబుతున్నాను. ఈ బంజరు భూముల విషయంలో, ప్రభుత్వం పరిశీలన చేస్తూనే వున్నది. అనేక సారులు ఇదివరలో చెప్పాను. బంజరుభూములను గురించి, గంట, గంటకు, నిమిష, నిమిషానికి ప్రశ్నించటం ఎందుకో నాకు తెలియటంలేదు.

"నేటికిగూడ. ఆక్షేపణలు లేనటువంటి బంజరు భూములను కలెక్టరు గారు యిచ్చుటకు అధికారంవుంది. వెనుకటి ప్రభుత్వంవారుగాని, యిప్పటి ప్రభుత్వంవారుగాని, యివ్వగూడదని చెప్పలేదు. పొలిటికల్ sufferers విషయంలో మాత్రం కొంతవరకు అమలు పెట్టిరేగాని సామాన్యమైన బంజరు భూములను, భూములు లేనివారికి, పేదవారికి యిప్పటికీ గూడ యిచ్చే అధికారం కలెక్టర్లకువుంది. అల్లా యిస్తూవుండీ నాకు వచ్చే, అర్జీలనుగూడ disposal కు గాను కలెక్టర్లకు పంపుతున్నాను మార్కెట్ వాల్యూగల భూములను గురించి కొంత ఆలోచించాలి. వెలగల భూము లను market value కు తీసుకోవలసివుంది. వీట్ల విషయములో కలెక్ట ర్లకు అధికారంలేదు. ఇటువంటి వాటిని గురించి కొంచెం ఆలోచించాలి. ఆక్షేపణ లేనటువంటి బంజరు భూములను యివ్వడానికి, అభ్యంతరంలేదు. కలెక్టర్లు యిస్తూనేవున్నారు, ఇంకా హెచ్చుగా యిచ్చే మార్గాలుగూడ మేము ప్రయత్నిస్తున్నాం. ఇదివరలో వుండే G.O. ప్రకారం ప్రొడక్షన్ lands పై కలెక్టర్లకు అధికారంలేదు. ఒక G.O. వుంది. పెద్ద పెద్ద బంజరులను బాగా సాగుచేయాలని, కో-ఆపరేటివ్ సొసైటీస్ ఏర్పాటుచేసి అల్లా చేసినట్ల యితే, భూమి సాగులోకి వస్తుందని అందువల్ల కలెక్టర్లు యివ్వగూడదని చెప్పి ఒక రూలు వున్నది. బంజరు భూములను యిదివరకే కొందరు సాగు చేసుకుంటున్నారు, యుద్ధం నుండి తిరిగి వచ్చిన సైనికులకు భూములు యివ్వవలసివున్నదని, దానికిగాను భూములను ఎవ్వరికీ యివ్వగూడదని ఒక ఆంక్ష పెట్టాము. ఆ ఆంక్ష కొన్ని సంవత్సరాల వరకు జరుగుతూవచ్చింది. పెనాలిటీలను గురించి విశేషంగా చెప్పారు. పెనాలి టీలు ఎప్పుడు వేస్తారు? బంజరు భూములను, పోరంబోకులను స్వాధీనం చేసుకుంటే—పెనాలిటీలు వేయాలని మాత్రం ఎక్కడాలేదు. దానిలో assessment వుంటే కొద్దిగా వుంటుంది అంతకంటే హెచ్చులేదు. పెనాలి టీలు ఎప్పుడు వేస్తారంటే, అక్షేపణకరమైన భూమిలో సాగుచేస్తున్నప్పుడు తాహశీల్దారు, కలెక్టరు నోటీసులు యిచ్చినప్పటికీ (ఒకటి, రెండుసార్లు నోటీసులు యిచ్చిన తరువాత) గూడ వదలకుండా వుంటే, పెనాలిటీలు వేస్తారు. అదైనా కొంచమే వేస్తారు. బొత్తిగా, వదలకుండా వుంటేనే యీ

24th March 1954] [SRI K. KOTI REDDI]

పెనాలిటీలు వేస్తారుగాని, ప్రతిదానిపైనా వేయరు. దీనిని గురించి పెద్ద agitation చేయటం ఏమి బాగుండలేదు"

"ఈవిధంగా నా నోటీసుకు ఏవైనా specific intances చాలాఅన్యాయము జరిగినటువంటివి, చాలాహెచ్చుగా penalties వేసినటువంటివి వస్తే, అటువంటి విషయాలనుకూడ ఆలోచనచేసి హెచ్చుగా penalties వేయకూడదని, తగ్గించవలసిందని నేను Collectors కు ఉత్తరువులు పంపించాను. కాబట్టి దీని విషయమై మరీ హెచ్చుగా చెప్పడం న్యాయంగా ఉండదని అనుకొంటాను."

SRI P. KOTAIAH:—"రొంపేరు భూముల విషయమై ఏమిచేశారు?"

[3-20 p.m. At this Stage Sri G. Nagabhushanam (Chairman) occupied the Chair.]

THE HON. SRI K. KOTI REDDI:—"దీన్ని గురించి special Collector ను నియమించారు. వారు ఒక రిపోర్టుకూడ తయారుచేశారు. ఆ రిపోర్టులో కొన్ని సూచనలు చేశారు. ఇందులో కొంత political sufferers కు ఇవ్వాలని యున్నది. ఆ విధంగా ఈ భూములు ఇచ్చే విషయంలో, కొంతమందికి 5 ఎకరాలకంటె పైన తరిభూమి, 2 ఎకరాల కుష్కి ఉండే సందర్భాలుకూడ ఉన్నాయి. ఇంతకు general గా చూస్తే, ఈ విషయములో గవర్నమెంటు కొంత ద్రవ్యము ఖర్చుపెట్టింది. కనుక వీటికి market value తీసుకోవలసిందని ఆ రిపోర్టులో సూచించారు. అయితే ఈ market value ఎంత ఉండాలి అని, extent of land ఎంత వుండాలి అనే విషయాలు ఆలోచించవలసి యున్నది. కొన్నిచోట్ల మొట్ట మొదట కొంతమంది భూమిలేనటువంటి వాళ్లు ఆక్రమించుకొనిఉంటే, వారిని తరిమివేసి ఇతరులెవరో ఆక్రమించుకొనినటువంటి ఉదాహరణలుకూడ ఉన్నాయి. కనుక ఈ బంజరు భూముల విషయంలో extent, market value అనేవి త్వరగా తీర్మానం చేయవలసియుంటుంది. ఈ విషయంలో కొంత ఆలస్యం జరిగింది. అయినా త్వరగా పరిష్కారం చేస్తామని కోటయ్యగారికి, తదితరులకును assurance ఇస్తున్నాను. రిపోర్టు అంతా కూడ తయారైంది. ఏప్రిల్ మొదటి వారమో, రెండో వారమో మేమంతా కూర్చొని ఈ బంజరు భూముల విషయంలో ముఖ్యమైన, వివాదాస్పదమైన విషయాలేమున్నాయో వాటి నన్నిటిని గురించి ఆలోచించి, అందరికిని క్షేమకరమైన ఏర్పాట్లుచేసి, ఒక గవర్నమెంటు ఆర్డరో లేక instructions గాని ఇస్తాము. రొంపేరు భూములను assign చేయడానికి కూడ ఏలాంటి ఆక్షేపణ ఉండదు."

SRI PRAGADA KOTAIAH :—"అధ్యక్షా, ఇదివరకు మంత్రిగారు జవాబుచెప్తూ, ఇప్పటికికూడ కలెక్టర్లు lands assign చేస్తున్నారు అని చెప్పారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని రాబడిందా? "

[24th March 1954

THE HON. SRI T. PRAKASAM:—"ఈ రెండెవ విషయమై ప్రత్యేకంగా ఒక స్కీము ఏర్పరచవలెనని ఆలోచన చేస్తున్నాము. కొద్దికాలములో, ఆ స్కీమంతాకూడ తయారైన తరువాత ఏ విధముగా అక్కడవచ్చినటువంటి కష్టపరిస్థితులన్నింటినీకూడ solve చేయడానికి వీలవుతుందో ఆ విధంగా చేయవలెనని తలుస్తూయున్నాము. కనుక దానితో తృప్తిపొంది ఉండవలసిందని కోరుతున్నాను."

SRI R. SIDDANNA GOWD:—"Contiguous గా 40, 50 ఎకరాలకుపైన విస్తీర్ణం గల జమీనులను కలెక్టర్లు పట్టాకు ఇవ్వకూడదని తీర్మానం చేశారా?"

THE HON. SRI K. KOTI REDDI:—"ఆ విధంగా blocks of land ఇచ్చే అధికారము కలెక్టర్లకు లేదు. గవర్నమెంటుకు ఆ అధికారం ఉన్నది. అందువల్ల అదికూడ ఆలోచించవలసి యున్నదని చెప్పాను.

"రెండవది Estate lands విషయములో కొన్ని సూచనలు సభ్యులు తీసుకొని వచ్చారు. మొట్టమొదట ఈ Estates అన్నిటినీగూడ స్వాధీనం చేసుకోవడం, స్వాధీనం కావడంతో urgent గా చేయవలసిన పనులు జరుగకుండా ఉన్నవి. ముఖ్యంగా survey and settlement ఇప్పుడున్నటువంటి staff తో హెచ్చుగా జరగడంలేదు. ఈ staff ను increase చేయాలని నేను చెప్పాను. Retired వాళ్లను పెట్టుకోవలసిందనికూడ instruction ఇచ్చాను. కాని ఈ staff ను train up చేసే సిబ్బంది కూడ లేదని తెలుస్తున్నది. కనుక ఈ staff ను ఎక్కువచేసే విషయంలో ఉత్తర్వులు పంపించాను. ఈ survey త్వరగా కావాలనే నా ఉద్దేశ్యంకూడాను. లేకపోతే చాలా చిక్కులు వస్తాయి. దీన్ని గురించి ఎంత ద్రవ్యముపెట్టందుకు గూడ ప్రభుత్వము సిద్ధముగా ఉన్నది.

"రెండవది కొన్ని కొన్ని Estates లో రైతులదగ్గర వసూలుచేసి, జమీందారుల దగ్గరకూడ వసూలుచేస్తున్నారని చెప్పారు. అది వాస్తవమే కొన్ని చోట్ల జరిగింది ఆ జమీందారీ, ఇనాందారి Legislation చాలా hasty గా జరిగిందని నా నమ్మకము. అందులో చాలా loop holes ఉన్నాయి. దాని ఫలితంగా ఇది జరిగింది. కొంత మంది High Court లో writs వేయడం, ఈ మధ్యకాలంలో జమీందార్లు వసూలు చేసుకోవడం, తిరిగి గవర్నమెంటుకు స్వాధీనం అయినతరువాత వారు వసూలు చేసుకోవడం జరిగింది. కొన్ని specific instances నా నోటీసుకు వచ్చినప్పుడు రెండు సార్లు వసూలుచేయవద్దు, ఏదైనా వీలుంటె జమిందార్లవద్ద వసూలు చేయండి; లేకపోతే వారికిచ్చే compensation లో పట్టుకొందాము. కాబట్టి రైతులవద్ద వసూలుచేయ వద్దని instructions ఇచ్చాము. ఇటువంటి కేసులు ఎక్కువగా ఉన్నటువంటి చోట general orders కూడ పంపించాము.

24th March 1954] [SRI K. KOTI REDDI]

"నాలుగు, ఐదు సంవత్సరాలుది వసూలుచేయడానికి ప్రయత్నాలు చేశారనితెలిసింది. అదికూడ నానోటీసుకు వచ్చింది. నాలుగు,ఐదు సంవత్సరాలది వసూలు చేయవద్దని, రెండు పసలీలకంటె ఎక్కువ వసూలు చేయవద్దని specific instructions పంపించాను. ఇదివరకు ఆవిధంగా జరిగి ఉంటె, దాన్ని ఆపుదలచేయాలని చెప్పాము. హెచ్చు కేసులు ఇటువంటివి వచ్చినచోట. General orders issue చేశాము. కనుక ఆ విషయములో రైతులకు ఇబ్బంది ఉండదనుకొంటాను.

" తరువాత కౌలుదార్లకు రక్షణ కల్పించవలసిందని ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వ సభ్యులు అందరు చెప్పారు. నేను మొట్టమొదట యీ విషయం గురించి ఆలోచించినప్పుడు, దానికి సంబంధించిన file తెప్పించాను. మా గవర్నమెంటు ఉద్యోగస్తుల అభిప్రాయం ప్రకారం యీ ఆంధ్రదేశములో అటువంటి చిక్కులు యేమిలేవు. Land lords, tenants చాలా సఖ్యతగా ఉన్నారు evictions కూడా లేవు. కనుక గవర్నమెంటు దాంట్లొ జొక్యము చేసుకొనే దానికంటె, ఇప్పుడుండే పరిస్థితులు అట్లనే పెడితే బాగుంటుందనే అభిప్రాయ మిచ్చారు. కనుక, ఇదంతా బాగా ఆలోచించవలసియున్నది. ఇది చాలా ముఖ్యమైనటువంటి విషయము. తరువాత property rights విషయంకూడ ఆలోచించవలసియున్నది.

"అందువల్ల యీ కౌలుదారీచట్టము ఎంతవరకు అవసరమో అనే విషయాన్ని పరిశీలించడానికి అవసరమైన వివరాలన్ని సేకరించాము. ఎంతమంది యింతవరకు eviction కాబడ్డారు; ఆ వివరాలు అన్ని తెప్పించటానికి కొంత ఆలస్యం జరిగింది. ఉద్యోగస్తులవల్ల, రెవెన్యూ బోర్డు నుంచి యీ సమాచారముఅంతా తెప్పించాము. అందులో విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో చాలామటుకు యీ విధంగా evictions జరుగుచున్నవని complaints రావడముతో యీనాందార్ల విషయములో, rent reduction విషయములో, యింకా అనేక విషయాలు నేనుకూడా తెలుసుకోటానికి కొంత ఆలస్యము జరిగింది. నాకు కొన్ని విజ్ఞప్తులుగూడా వచ్చినవి. అందులో యీ యీనాందార్లు రైతులను evict చేయకుండా ఏవిధమైన రక్షణయిస్తే వుభయులకు ఏది మంచిదో ప్రభుత్వం ఆలోచించుచున్నది. ఈనాందార్లు కూడా విజ్ఞప్తులు పంపారు. దానిలో వారికిగూడా కొంత relief అవసరమని తేలింది. కాని వారు యీనాం ఎస్టేట్లు అనిచెప్పి యింతవరకు Estate గ్రామాలు అని అనుకొన్న గ్రామాలు Estates Land Act క్రింద చేరకుండా వుండడముతో, Rent Reduction Act ఆ గ్రామాలకు వర్తించకపోవడముతో, కొన్ని కొన్నిచోట్ల evictions జరిగినట్లు తెలిసింది. 1909 Act వీటికి apply కాదు, కోర్టులకు వెళ్లినప్పుడు యీ గ్రామాలు Inam Estates కావని అన్నారు. అప్పుడు యీ Rent Reduction Act గూడా apply కావడములేదు. ఈ విషయం అంతా విచారించి Rent Reduction Act క్రిందకు యీ గ్రామాలు వచ్చేటట్లుగా చేస్తే, ఏ విధమైన relief యివ్వవలసి వుంటుందో కొంతవరకు ఆలోచన చేయవలసివుంటుంది. కొన్ని కొన్నిచోట్ల

24th March 1954] [SRI K. KOTI REDDI]

పెద్దపెద్ద యీనాందార్లువుంటే, వుండవచ్చునుగాని, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో చాలామంది చిన్నచిన్న యీనాందార్లు 2 ఎకరాలు, 3 ఎకరాలు, 5 ఎకరాలు యీమాదిరిగావుండి స్వల్పాదాయము వచ్చేవాళ్లు చాలమంది వున్నారు. అంటే ఎకరానికి 4 బస్తాలు, 3 బస్తాలు వచ్చే యీనాందార్లు వున్నప్పుడు వాళ్లకు జీవనోపాధి జరగకుండా అవస్థలుపడుతూ వున్నవాళ్లు గూడా చాలామంది వున్నారని నాకు తెలుసును. కాబట్టి యీ చిన్నచిన్న యీనాందార్లకు యీ యీనాంలు అన్ని తీసికొని రైతులకు యిచ్చివేస్తే, వీరికి మరల జీవనోపాధి ఎట్లా అనేది ఆలోచనకువస్తుంది. అందువల్ల వాళ్లకు గూడా నొప్పితగలకుండా ఆలోచన చేయాల్సివుంటుంది. వాళ్లకు నొప్పి కలిగించే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు. కాబట్టి యీ యీనాందార్లకు కూడా సహాయము అవసరమని నేను భావిస్తున్నాను. యీనాందార్లు చెల్లించే శిస్తు తగ్గించాలనే సూచన వచ్చినప్పుడు ప్రభుత్వం వారికి ఎంత పరిహారము యివ్వాలి అనే విషయముకూడా ప్రభుత్వము పరిశీలన చేస్తున్నది."

SRI G. LATCHANNA :—"చిన్న యీనాందార్లకు యీ Rent Reduction Act వర్తించకూడదు అనే పరిస్థితులలో మంత్రిగారి ధోరణి అర్థమవుతున్నది."

SRI K. GOVINDA RAO:—"కొన్ని ప్రాంతాలలో యీ శిస్తు తగ్గింపు చట్టము అమలులో వున్నది. దాన్ని రద్దుచేయాలని ప్రభుత్వం అనుకుంటున్నదా ?"

THE HON. SRI K. KOTI REDDI :—"ప్రభుత్వం ఆ విధంగా అనుకోవడంలేదు. అన్ని విషయాలు బాగా ఆలోచించి చేద్దామనివున్నది. ఇంతవరకు జరిగిపోయిందేమో జరిగిపోనివ్వండి. ఇకమీదటయినా ప్రభుత్వము ఏ మార్పులు చేయడానికైనా పూనుకొని చేయవచ్చు. సభ్యులుఅంతా సహాముచేస్తే, తగిన మార్పులు చేయవచ్చును. ఇప్పుడు ఈ Rent Reduction Act apply కాదు."

A HON. MEMBER—1908 Act ప్రకారము abolition అయిన ఈనాములు సుమారు మూడువేలవరకు వున్నవి. వాటిలో Rent Reduction Act apply కానివి వుంటే, యికముందు వేరేచట్టము తీసుకొని రాదలచారా ?"

THE HON. SRI K. KOTI REDDI:—మీరు యిప్పుడు చెప్పింది సరికాదు. ప్రభుత్వముయొక్క అభిప్రాయము మీరు అనుకొనేటట్లుగా లేదు. చిన్న యీనాములుగూడ వున్నవి. 1908 Act లో చేరని Estates విషయములో యీ Inams Act విషయము తీసికొనివచ్చినందువల్ల మీరు లేని విజ్ఞాపకముచేస్తున్నట్లు కన్పిస్తున్నది. Rent Reduction Actవాటికి apply కాదు. చిన్న యీనాందార్లు కాబట్టి యీ యాక్టు apply చేస్తే వారికి చాలా కష్టముగా వుంటుంది. వారికి apply చేసి 1908 Act లో చేర్చవలసిందిగా agitation జరుగుచున్నది. అటువంటివి వుంటున్నాకూడా వారికి నొప్పి కలిగించకుండా ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. అయితే యీ Estate

[SRI K. KOTI REDDI] [24th March 1954

Land Act లో కొన్ని లోపాలు వుండడమువల్ల evictions జరుగుతున్నవి కాబట్టి రాబోయే General Legislation లో చిన్న చిన్న యీనా.దార్లకు యివ్వవలసిన relief, evictions జరుగకుండా యేమిచేయాలనో అంతా ప్రభుత్వము ఆలోచిస్తున్నది. సభ్యులు చెప్పేదాన్నిబట్టి అలా చెయ్యడం అవసరము కావచ్చుననుకొంటున్నాము. యేమైనా రైతులు తాము సాగు చేస్తున్న భూములనుంచి వెళ్లగొట్టబడే పద్ధతిని అరికట్టడానికి వీలుగా ప్రభుత్వము ఒక శాసనం ప్రవేశపెడుతుంది. ఈ విషయము ఇదివరకే చెప్పాను

"ఇంకొక విషయము చెబుతున్నాను. రైతువారీ ప్రాంతాలలో బావుల క్రింద water rate వసూలు చేస్తున్నారని సభ్యులు ఒకరిద్దరు చెప్పారు. ఈ రైత్వారి యేరియాలో చెరువులక్రింద బావులక్రింద నీటి తీరువలు ఇప్పుడు వసూలు చేయడంలేదు. రైతు బావి త్రవ్వకుంటే, దాని నీళ్లు అతను పొలానికి వుపయోగించుకుంటే, అటువంటిచోట్ల నీటి తీరువలు వసూలుచెయడం లేదు. రైత్వారీ యీనాము యెస్టేట్సులో యిటువంటి పరిస్థితులు ఎక్కడైనా వుంటే, అప్పుడు అది గవర్నమెంటు తీసుకున్నప్పుడుకూడా, అది వర్తిస్తుందేమో కాని, అది యిప్పుడు నానోటీసుకువచ్చింది, కాబట్టి, దానివిషయములో ఆలోచించి చేస్తాము. ఎందుకంటే, రైతులే స్వయముగా నిర్మించుకున్న కాలవక్రింద సాగయ్యే భూములమీద నీటి తీరువ వసూలు చేయరాదని ప్రభుత్వము నిర్ణయించింది. ఇంకను Survey and Settlement కాలేదు. అది అయినప్పుడు తగినవాటికి యిప్పటి పద్ధతిని వర్తింపచేయాలిగాని, రైత్వారీ బావులక్రింద పండించే భూములకు separate గా పన్నులేదు. ఇంకను కాలువలు, రివర్సునుంచి సామాన్య channels ద్వారాకూడా రైతులు నీరు తీసుకునే సమయంలోకూడా, వాటికి ఎకరానికి పది, పన్నెండు రూపాయల పన్ను వేస్తున్నాము. ఈ water rates వసూలు విషయములో పైన చెప్పినచోట్ల వసూలు చేయకూడదు అని మేము Cabinet లో నిర్ణయించుకున్నాము. అటువంటివి యేమైనా వసూలుచేసియున్నట్లయితే, మా నోటీసుకు తీసుకొని వస్తే, ప్రభుత్వము తప్పకుండా ఆలోచిస్తుంది ; తీసివేస్తామనికూడా హామీ యిస్తున్నాను.

"ఇకపోతే జమీందార్లకు Compensation యిచ్చే విషయములో శ్రీ నాగిరెడ్డిగారు వారు చెప్పింది సరియైనదికాదు అని నా అభిప్రాయము. ఇప్పుడు ప్రభుత్వము అవలంభించే పద్ధతి యేమిటంటే, ఎ ఆస్తినైనా ప్రభుత్వము తీసుకుంటే, దానికి పరిహారము చెల్లించాలి అని. అందువల్ల యీ జమీందార్ల వద్దనుంచి వారి ఎస్టేట్లు తీసుకున్నప్పుడు, ప్రభుత్వము వారికి Compensation యిచ్చితీరాలి. అయితే అది చెల్లించే విషయములో యేవిధంగా చెల్లించాలి అనే విషయము ఆలోచించవచ్చు. ఇరవై సంవత్సరాలవరకు ఎందుకు నిలుపుదల చేయకూడదు అని కమ్యూనిస్టు సభ్యులు అడుగుతున్నారు. కాని అంతకాలము యీ Compensation యివ్వకుండా వుంటే న్యాయముకాదు. వాళ్లకుమటుకు ఖర్చులు వుండవా? జమీందార్లలో పెద్ద పెద్ద జమీందార్లు వున్నారు. యేమీలేకుండా అప్పులపాలై చెడిపోయిన

[SRI K. KOTI REDDI] [24th March 1954

వారు వున్నారు. అందరికి ఒకేమాదిరి policy adopt చేయడము మంచిది కాదు. ఈ tenants కంటె అన్యాయముగా వుండే జమీదార్లుగూడా వున్నారు. కాబట్టి వాళ్లకు Compensation పది సంవత్సరాలవరకు యివ్వకూడదని చెప్పడము న్యాయముకాదు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి జమీందార్లకు నష్టపరిహారము చెల్లించవలసియున్నది. కనుక మనము ఎప్పుడైననుసరె, చెల్లించితీరాలి. అదికాకుండ జమీందార్లే ముందుకువచ్చి, మన ప్రభుత్వమునకు ఆర్థిక పరిస్థితి బాగాలేదు, కొంతకాలమువరకు మేము అగుతాము, బాండ్లు యివ్వండి అని వారంతటవారే ప్రభుత్వానికి సహాయపడితే mutual consent మీద, ఆ విదంగా 10 యేండ్లు కాదు, 20 యేండ్లవరకుగూడా అపవచ్చు. కాని ప్రస్తుతము అర్ధబాగము యిచ్చి, తక్కినది యిన్ని instalments అని నిర్ణయిస్తే బాగుంటుందేమో ఆలోచించాలి. కాబట్టి సభ్యులు ఆ విధంగా చెప్పడము న్యాయముకాదు. ఇంకను అనేకమంది సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు జమీందార్లు home farm lands బినామీగా భార్య పెర, తమ్ముళ్ల పేర, బంధువుల పేర, పెట్టి అనుభవిస్తున్నారని చెప్పారు. ఇది నిజమైతేకావచ్చు. చల్లపల్లి జమీందారు ఆ విధంగా చేసున్నారని ప్రభుత్వానికి ఎన్నో పిటిషనులు వచ్చినవి. యింకా కొంతమంది అదే విధంగా చేస్తూవుండవచ్చు. అయితే యీ బినామీ పటాలను రద్దు చేసే అధికారము యాక్టులోనే వున్నది. యిటువంటివి యేమైనా వున్నవా అని రిపోర్టుగూడా Call for చేశాము. ఆ రిపోర్టు వచ్చినతరువాత, అవన్ని బినామి అని రుజువుఅయితే, ప్రభుత్వము ఆలోచించి అవన్ని eancel చేస్తుంది. ప్రభుత్వానికి యిప్పటికిగూడ ఆ విధంగా cancel చేయటానికి హక్కువుంది. యింకా మీ నోటీసులో ఏమైనావుంటే, అవన్ని మీరు ప్రభుత్వ దృష్టికితెచ్చి, రుజువు చెయ్యండి, cancel చేస్తాము. మీరు కూడా సహాయ పడండి. రుజువు, భారములేకుండా cancel చేయమంటే, అది సాధ్యము కాదు. వూరికనే బినామిపట్టా అని చెప్పడము న్యాయముకాదు. రుజువు చేయటానికి తగిన రికార్డు చూపించండి, ప్రభుత్వము cancel చేస్తుంది. పరిశీలించకుండా ప్రభుత్వము యే పనికూడా చేయదు.

"తరువాత జమీందార్ల buildings కొన్ని గవర్నమెంటుస్వాధీనము చేసు కోలేదని చంద్రా రామలింగయ్యగారో, యింకా ఎవరో సభ్యులు చెప్పారు. నాకు జ్ఞాపకము రావడములేదు, చెప్పారు. అవి యింకావుంటే వుండవచ్చు. అసలు యీ Estate abolition కు సంబంధించిన legislation లోనే కొంత పొరపాటు జరిగింది, అని అనుకుంటున్నాము. దాని ఫలితము యిప్పుడు అనుభవిస్తున్నాము. అనుకుంటున్నాను. అదేమిటంటే, యీ జమీందార్ల భవనాల విషయము.

"జమీందారుల దగ్గరవుండే భవనాలు కొన్ని office purposes కు గవర్నమెంటు స్వాధీనముచేసుకోవాలని శ్రీ చంద్రా రామలింగయ్యగారు చెప్పారు. అయితే Rule, 'It should not be used for other purposes' అని వుంది. 'for any other purpose' అని వుండకూడదు.

24th March 1954] [SRI K. KOTI REDDI]

Special Officer దానిక్రింద తీసుకొం వుంటె, వుండవచ్చు. కాని అటువంటి specific instances నా notice కు యేమీరాలేదు. జమిందారీ Buildings ను office purposes కు తీసుకొవచ్చు. Those buildings for any other purposes కు use చేయకూడదు, అని చెప్పటం ఎంతో, మరి యితర పనులకు Special Officers దాని క్రింద చేసివుండవచ్చు. అటువంటి specific instances యేమైనా యిస్తే, వాటిని గురించి విచారణ చేస్తాను. ఒక పెద్ద building వుంటే, అందులో ఒక room వంట చెసుకొనడానికి వినియోగించు కొనుటకు for other purposes కు అని న్యాయంగా తీసుకుంటే, It does not carry out the spirit of the Act కాబట్టి, అటువంటి వాటి విషయం ఆలోచిస్తాము. office నుండి కూడా specific instances యేమీ నా నొటీసుకు రాలేదు, ఇప్పుడు ముఖ్యంగా మీరే చెబుతున్నారు.

"ఒక తాలూకా రెట్లె యీ భూములన్నిటికీ వర్తింపచేయరాదా అని అన్నారు. తాలూకాకు ఇటు ప్రక్కల అటుప్రక్కల వుండే భూముల direct rate వాటికి వర్తింపచేయాలని కొంతమంది సభ్యులు చెప్పారు. తాలూకా రేట్లే కాకుండా, district లో పెద్ద రేటు వుంటే, ఆ రేటు పరిష్కారం చేయవలసి వుంది. అది గవర్నమెంటు స్వాధీనం చేసుకొన్న తరువాత ఆ ప్రకారము పోవలసిన అవసరంలేదని legal opinion యివ్వటం వల్ల అటువంటిది అందుకు చేయలేదు. ఆ term యేర్పడి servey కావాలి. settlement కావాలి, అటు పిమ్మట యీ settlement rate యేర్పడుతుంది. ఇంత, ఒక తాలూకాలో చేసి హెచ్చు రేటు వేస్తున్నాము. అది servey చేసి settlement అయితే, తిరిగి ప్రత్యేకంగా చేస్తామంటే అందులో ఇబ్బంది వుంది. ఆ ప్రకారము స్థలం యేర్పాటు చేయడానికి సాధ్యం అవుతుంది.

"తరువాత గౌరవసభ్యుడు, శ్రీ రామారావుగారు యీ భూమిశిస్తువిధానం గురించి తక్కిన వాటి కన్నింటికీ కూడా వర్తించేటట్లుగా ఒక law (శాసనము) చేయాలన్నారు. ఇది చాల దినాలనుంచిప్రభుత్వ పరిశీలనలో వుంది. ఇంత వరకు బ్రిటిషు ప్రభుత్వము వారున్నప్పుడు కూడా, మన దేశంలో యీ Land Revenue System వచ్చింది. దీనికి ఒక Legislation Act Constitute చెయ్యవలసినఅవసరంవుందని అన్నారు. అదిచాలాదినాలనుంచీ వుంది. దీనిని గురించి యేప్రభుత్వములోనూ, యే province లోనూ కూడా, Land Law చేయలేదు. అది కూడా చేస్తే మంచిదే. ఒక వేళ Statutory Rules యేర్పాటు చేయకపోయినా. దానివల్ల గొప్పగా హెచ్చుగా వచ్చేయిబ్బంది యేమీలేదు. ముప్పది సంవత్సరాలకొకసారి, ఈ Rulesను అన్నిటినీగూడా మారుస్తూ Resettlement అంతా చేస్తే, అది కొంచెము ప్రజలకు ప్రయోజనకరంగా వుంటుంది. ఈ Legislation చాలా మంది

[SRI K. KOTI REDDI] [24th March 1954

ప్రజలయొక్క, ప్రతినిధులు వచ్చి చెప్పటం అది, 30 సంత్సరాలకు ఒక్క సారి ఆ rules మారున్న, ఒకసారి Resettlement చేయటం మంచిదే. కాని ఒక Statutory రూపంలో Land Law వుండటం మంచిదని, దాని విషయం ఆలోచిస్తామని చెపుతున్నారు."

[MR. Speaker resumed the Chair.]

Political sufferers ను గురించి, ప్రతి పక్షంవారికి చాలా బాధగా వుండవచ్చు. వారిలో కూడా చాలామంది పాపం jail కు వచ్చారు, కాబట్టి వారికి గూడా కొంచెము భూములు యిస్తే బాగుంటుందని నేను అనుకొంటు న్నాను. బహుశః వారికి అవుసరంలేదనుకుంటాను. ఇది voluntary Act గనుక, అందువల్ల కాంగ్రెసు వారిలోగూడాతీసుకొన్న వారువున్నారు, తీసు కొనని వారున్నారు. మన దేశంకోసం పాటుపడి వుండి, ఆస్తిపాస్తులను అం దులో పోగొట్టుకున్నవారున్నారు. వారికి భూములు వుండినావుండవచ్చు, లేక పోయినా లేకపోవచ్చు. ఈ political sufferers కు మనం సహాయం చేయ వలసి వచ్చినపుడు, ఒకపేదలకే సహాయంచేయాలని ఇతరులు దేశం కొరకు యెంతగా పాటుపడినవారైనా, వారికికావాలంటే తీసుకోవచ్చు. గవర్నమెంటు స్వాధీనంలో వుండే భూములు వారు (ప్రతిపక్షంవారులో) కూడా కావాలంటే తీసుకోవచ్చు, తీసుకోండి. ఈ విధంగా గవర్నమెంటు భూములను తీసు కొనమన్నప్పుడు, కొంతమంది తీసుకొన్నారు, కొంతమంది తీసుకోలేదు. ముఖ్యంగా వాటిని గురించి ప్రతి పక్షం వారు చెడుగా ప్రచారం చేయ టం వలన, Composite Madras State లో వున్నప్పుడు అవన్నీ నిలుపు దల చేయబడినవి. అందువలన Composite State లో చాల మంది భూములను political sufferers యొక్క భూములను తీసుకోవడం, హఠాత్తుగా నిలుపుదల చేయటం జరిగింది. ఇప్పుడు ఆ G. O. ను కొంత relax చేసి, తిరిగి political sufferers కు ఆ భూములను యిచ్చే విష యము ఆలోచన చేస్తున్నాము. ఈ Assignment of Land విషయం వచ్చినప్పుడు అవి Politcal Sufferers కు యేదైనా కొంత Special consideration చూపెడదామనే గాని, Land less poor people గా వుంటే, వారికే యిందులో కొంత వస్తుంది. అలా కాకుండా పోతే, బీదవారి విషయంలో తగు సహాయం చేయడానికి ఆలోచన చెయ్యాలని నా వుద్దేశ్యం. పోతే, వారు 300 యెకరాలు political sufferers కాబట్టి, ఒక్కొక్కరు పది యెకరాలు తీసుకోవటంలో యిబ్బందియేమిటి? దీనిని వారు పెద్దయిదిగా చేసి చెబుతున్నారు. కొంతమంది political sufferers భూములు తీసు కొంటారు. కొంతమందికి యింతకుపూర్వము భూములు వుండవచ్చు. అటు వంటిది, . మనచేతుల్లోవుంటే బహుమానం యివ్వలేమా ? హిందూరాజుల కాలంలో అవిధంగా బహుమానాలు యివ్వలేదా? ముస్లిము రాజుల పరిపాల నలో యివ్వలేదా? మహారాష్ట్రుల పరిపాలనాకాలంలో యివ్వలేదా? మొన్న మొన్నటివరకు మనప్రక్కనవున్న హైదరాబాదుప్రభుత్వం దేశానికి సహాయం

24th March 1954] [SRI K. KOTI REDDI]

చేసినవారికి జాగీర్లరూపంలో యిచ్చారే. అదేరీతిగా, యీ గవర్నమెంటు ఒక్కొక్కరికి అయిదో, నాలో యెకరాలు యివ్వదలస్తూంటె, దాన్ని వారు (ప్రతిపక్షంవారు) పెద్దదిగా గోరంతలు కొండంతలుగా జేసి విమర్శించటం కాదు. వారు యిదివరలో దేశసేవచేసినారు కాబట్టి, వారికి యేదోవిధంగా సహాయము చేయాలి. నా చేతుల్లో వున్నంతమటుకు వారికి special consideration చూపిస్తాను.”

“మరి Revenue Department గురించి. ఈ విధానం అంతా old పద్ధతులో జరుగుతోంది. ఇదంతా మూడు, నాలుగు రోజులలో మారా లని చెప్పి కొంతమంది అన్నారు. ఈ Revenue Department 100, 150 సంవత్సరాలకు పూర్వమే పుట్టింది. అప్పటినుండి పనిచేస్తున్న ది. అవసరాలనుబట్టి తాత్కాలికమార్పులు చేస్తూనేవున్నారు. అట్లా పని జరుగు టూనే వస్తోంది. ఈ Revenue Department అసలు ఒక పెద్ద డిపార్టు మెంటు, ఇందులో చాలమంది train up అవుతారు. అప్పుడప్పుడు చాల మార్పులు జరుగుతున్న department. కాని కావలసిన మార్పులన్ని ఒకే రోజులో రావాలంటే చాలకష్టం. కనుక, వాటి నన్నిటిని గురించి దీర్ఘంగా ఆలోచించాలి. ఎద్దైనా hasty గా చేయకూడదు. కొంచెం దీర్ఘంగా ఆలో చించి చేయాలి. అందు revenue department చాలా సంవత్సరాల నుండి work చేస్తూ చాలా హెచ్చుబారం వహిస్తున్నది. ఇందులో లోపాలు వుండవచ్చు. వాటిని సవరించటానికి, ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొం టుంది. మనం ప్రత్యేకంగా, అటువంటి changes చేయడానికి ప్రభుత్వం promise చేస్తున్నది.”

“కొంతమంది సభ్యులు పట్టాలను గురించి కొన్నిసూచనలు సూచించారు. Joint పట్టాల విషయంలో, land విషయమై చాలా అక్రమాలు జరుగు తున్నాయన్నారు. అందులో నిజం లేకపోలేదు. అందరి సమ్మతి కావాలని కొంతమటుకు, అటువంటి పద్ధతులు తెలుసుకోవలసివుంది. ఇప్పుడు యీ joint pattas యివ్వటంలో కొన్ని పొరపాట్లువున్నవి. ఇవన్ని ఒక్క దినం సవరించలేము. నా అనుభవమునుబట్టి, యీ land revenue system లో కొన్ని చిన్నచిన్న సవరణలు వున్నవి. వాటిని కావలసివచ్చినప్పుడు సుదీ ర్ఘంగా ఆలోచించి చేస్తాముకాని, వారు వెన్వెంటనే చేయమంటే చాల కష్టం. Land revenue విషయంలో amendments తీసుకొనివచ్చుటకు, దినదినం G.O.s చేయవలసి వస్తోంది. అబ్జక్షనబుల్ లాండ్స్‌కు వేస్తారుగాని సామా న్యంగా ఉండేవాటికి వేయరు. బాగా ఎక్కువగా ఉంటే దాని విషయం చూస్తాం.”

“ B. S. O. ప్రింట్‌చేసి ఇమ్మని కొంతమంది సభ్యులు అడిగారు. నాదగ్గర పుస్తకాలేమీ లేవు. నాకే అవి కావలసివచ్చి అడిగితే కంపోజిట్ గవర్నమెంట్ Print చేశారని అంటున్నారు. ఈ B. S. O. ను మార్చ వలసివస్తుందని అనుకొంటాను. మార్చవలసివస్తే మార్చి ప్రింట్‌చేసియిస్తాం.

[SRI K. KOTI REDDI] [24th March 1954

" ఇర్రిగేషన్ విషయం చెప్పారు. ఎస్టేట్ భూములగురించి నాకుకూడా తెలుసు. ఈ అయిదారు సంవత్సరాలుగా జమీందారీ ప్రాంతంలో ఉన్నటువంటి చెరువులు మరమ్మత్తు చేయలేదని మైనరు ఇర్రిగేషన్‌కు కావలసిన పనులు చేయడంలేదని చెప్పారు. అసలే జమీందారీలు పోతున్నాయనే ఉద్దేశంతో వాళ్ళు ఈ మైనర్ ఇర్రిగేషన్ పనులు చేయలేదు. మైనర్ ఇర్రిగేషన్ పనుల విషయంలో కొంచం Neglect అయింది. అందులోనూ ఈ ఎస్టేట్స్‌లో బొత్తిగా Neglect అయింది. అసలు బ్రిటిష్ గవర్నమెంట్ కాలంలోనే అశ్రద్ధజరిగింది. మన చేతికి ఇవన్నీవచ్చి ఎక్కువకాలం కాలేదు. ఈ మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులన్నీ మరమ్మత్తుచేసి అభివృద్ధి చేయడానికి సాధ్యమైనంతవరకు హెచ్చు ద్రవ్యం వినియోగిస్తాం. ఈ ఆర్థిక విషయాల్లో మనం ఎక్కువ ఖర్చుపెట్టడానికి వీలులేదు. అందులోనూ ఎక్కువ పన్నులు వేస్తాం అంటే మీరు వీలులేదంటారు. ఒక్క అణా పన్ను ఎక్కువచేయకూడదు. ఆస్పత్రులు కావాలి. సిమ్మెంటు రోడ్లు కావాలంటే ఎలా వస్తాయి ? పన్నులు ఎక్కువ చేయక్కరలేకుండా రాబడి ఎక్కువ వచ్చే సూచనలు చేస్తే మేము తప్పకుండా కావలసినవన్నీ చేస్తాం. పన్నులు వేసే అధికారం మా చేతుల్లోలేదు. బహుశా మీరు ఇక్కడ ఉంటారని తెలిసే మాకు ఆ అధికారం ఇవ్వలేదేమో ! (Interuptions)."

(MR. SPEAKER: Is it proper that every sentence in the speech of the Minister should be criticised).

THE HON. SRI K. KOTI REDDI:—" పన్నులు వేయకూడదు ఇవన్నీ కావాలంటే ఎలాగ ? మీరు పన్నులు వేయడానికి సిద్ధంగాఉంటే, మనకు కావలసిన పనులు అన్నీ చేసుకోవచ్చు. "

"మన దేశంలో 100 కి 90 మంది భూస్వాములే అని అన్నారు. ఎవరెవరు భూస్వాములు ? 10 ఎకరాల లగాయతు, 100 ఎకరాలు, 1000 ఎకరాలు ఉన్న వాళ్ళందరూ భూస్వాములా ? లేక రైతువర్గం వాళ్లంతా భూస్వాములా ? లేకLand holders అంతా భూ స్వాములా ? భూ స్వాములు, భూ స్వాములు అంటే ఎవరు ? నా దగ్గరఉన్న లెక్కల ప్రకారం 100 కి 80 పట్టాలు 30 రూపాయలకంటె తక్కువగానే పన్నులు చెల్లిస్తున్నారు. భూ స్వాములు అనేవాళ్ళు ఎవరో చెప్పకుండా ఊరకే భూ స్వాములు, భూ స్వాములు అంటే ఏమి ప్రయోజనం ? 50 ఎకరాలు ఉంటే 50 ఎకరాల లోపుగా ఉన్న వాళ్లకు పన్నులు తగ్గించమని చెప్పడం, 100 ఎకరాలు ఉంటే ఆ పై వాళ్లకు మాత్రమే పన్నులు వేయమని అంటారు. తక్కువ ఉన్న వాళ్లకు పన్నులు తగ్గించమని అంటే మీ నిర్వచనం నాకు తెలియలేదు. 50 రూపాయలు ఇచ్చుకోకలిగిన వాళ్ళుకూడా భూస్వాములు అంటారు కొందరు. అందుచేత ఈవిషయంలో ఒక లెజిస్లేషన్ తీసుకువచ్చి దాన్ని ఎంతవరకు పరిమితం చేయవలసిఉంటుందో అనేది మేము ఆలోచిస్తున్నాం ? శ్రీ నాగిరెడ్డిగారు కష్టపడి పుస్తకాలన్నీ చదివారనిచెప్పారు.

24th March 1954] [SRI K. KOTI REDDI]

మీరంతకూడా చదవనటువంటి రోజుల్లో ఈ పుస్తకాలన్నీ నేను చదివినవే. వాటిని చదివిన తరువాత మీకంటేకూడా ఎక్కువగా నేను అనుకుంటూండే వాణ్ణి. మన దేశంలోకూడా ఆడవాళ్ళూ మొగవాళ్ళూ కలిసి ఒకే పనిచేస్తే బాగుంటుందని, అందరూ కలిసి ఒకే లైబ్రరీలో కూర్చొని చదువుకుంటే బాగుంటుందని అనుకుంటుండే వాడిని ఏమి అనుకుంటే ఏమి లాభం ? ఇప్పుడు తేలిందేమంటే, రష్యా దేశంలో ఈ నాడు జరిగేది చూస్తే అక్కడ మాదిరి ఇక్కడ మన దేశంలోకూడా భూస్వాములెవరూలేరు. ఇది నాగి రెడ్డిగారికి తెలియని విషయంకాదు. ఇప్పుడు మన రాయలసీమనే తీసుకుంటే ఇక్కడ స్వతహాగా సేద్యం చేయకలిగిన వారు 100 కి 10 మందికూడాలేరు. నాకు 4 గురు కొడుకులుంటే వాళ్ళంతా చదువుకుంటున్నారు. ఈ గరిష్ట పరిమితి నిర్ణయించడం జరిగితే వాళ్ళు గూడా సేద్యం చేయడానికి సిద్ధంగాఉన్నారు. చదువుకొంటే యేదో నెలకు ఇంత అని ఖచ్చితంగా ఒక 50 రూపాయలు చేతికివస్తాయి అనే ఉద్దేశంతో భూములున్నప్పటికి చదువుతూంటారు. స్వతహాగా సేద్యం చేయలేని కుటుంబాలు చాలా ఉన్నాయి. నిజంగా ఈ ఆంధ్ర దేశంలో హెచ్చుగా భూ స్వాములు ఎవరూ లేరు. స్వతహాగా సేద్యం చేయకలిగినవారు చాలా అరుదుగా ఉన్నారు. నేనుకూడా ఒక కాడి ఎద్దులతో 70 ఎకరాలుకూడా చేశాను."

SRI T. NAGI REDDI :—"భూస్వామ్య విధానాన్ని ఎందుకు రద్దు చేయలేదు ? కాంగ్రెస్ వాళ్ల manifesto లు కాంగ్రెస్ వాళ్లకే తెలియదా అన్నాను."

The HON. SRI K. KOTI REDDY :—" వాళ్లు, భూస్వామ్య విధానం అంటే మన రాయలసీమలో స్వతహాగా సేద్యం చేసేవాళ్లు భూస్వాములు ఎలా అవుతారు ? Northern India లో ఉన్నటువంటి పెజంట్స్ వేలకొద్ది ఉండే భూములను అన్నిటినీ రైతులకు ఇచ్చి వాళ్లచేత చేయించే వాళ్లు. అదిభూస్వామ్య విధానాం."

SRI T. NAGI REDDI:—"On a point of order, sir. Landlordisam అంటే రాయలసీమలో ఉండే స్వతహాగా సేద్యం చేసుకునే వాళ్లు కూడా landlords అని శ్రీకోటిరెడ్డిగారికి నేను చెప్పినట్లు నాకు తెలియదు. కొన్ని వేల ఎకరాలు కలిగి ఉండి సంపాదిస్తున్న వాళ్లను landlords అంటాం. స్వతహాగా సేద్యంచేయని వాళ్లను landless landlords అన్నారు. అది నెహ్రూగారుకూడా వాడారు. అది Land Reforms Committee లో కూడా వాడారు. సుబ్రహ్మణ్యం కమిటీలో కూడా వాడారు. దాన్నే భూస్వామ్య విధానం అని నేనుకూడా చెప్పాను. అంతేకాని 4, 5 ఎకరాలు, ఒక కాడిఎద్దులతో చేసుకుంటున్న వాళ్ల సంగతి కాదు. మూడువేల ఎకరాలు కలిగిన భూస్వాముల విషయం నేనుచెప్పాను. కావలసివస్తే అటువంటివారి పేర్లుకూడా చెప్తాను."

[24th March 1954

The HON. SRI K. KOTI REDDI:—" అంత భూమికలిగి అంతశిస్తు చెల్లించే వాళ్లు యే బళ్లారిలోనో ఉన్నారేమో ఇక్కడెక్కడాలేరు. భూస్వాములు అనే దానికి కొంచెం నిర్వచనం చేస్తే ఎప్పటికైనా ఉపయోగపడుతుంది. వచ్చే land reforms లో ఉపయోగించు కోడానికి వీలుగా ఉంటుంది. భూస్వామ్య విధానంతో ఇదంతా చేరిపోతున్న దని మీరు అనుకొనక్కరలేదు. మనదేశంలో బ్రాహ్మణ కుటుంబాలు కూడా సేద్యం చేస్తున్నారు. మనంవరకూ ఈ విషయాలన్ని తెలుసు. మనకు తెలియని వెవో అమెరికన్స్‌కు తెలుస్తుందా ? మనదేశపరిస్థితులు వాళ్ల కంటె మనకు హెచ్చుగా తెలుసు. మనదెశం గురించి మనకు తెలియనిది అమరికన్స్‌కు తెలుస్తుందని అనుకోవడంచాలా పొరపాటు. అయినప్పటికి ఎంతవరకు వీలుంటుందో ఆలోచించి చేస్తాం అని చెప్పాం. Maximum and Minimum అనిపెట్టి, ఎవరెవరికెంత ఉండాలి, రెంట్‌కి ఇస్తే ఎన్ని సంవత్సరాలకు ఇవ్వడానికి వీలుంటుంది అని ఆలోచించి దాని విషయంలో legislation తీసుకు వస్తాం అనిచెప్పాను."

"లంచగొండి తనంగురించి ఆఫీసర్లకు చేసే సప్లైలను గురించి చెప్పారు. సప్లయిల విషయంచాలా వరకు తగ్గిందను కుంటాను. గ్రామోద్యోగులు పై ఉద్యోగస్థులకు ఎటువంటి సప్లయిలు చేయకూడదని బోర్డు స్టాండింగ్ ఆర్డర్లలో కూడావుంది. అయినప్పటికి ఎక్కడైనా గ్రామోద్యోగులు చేస్తూవుంటే అటువంటి వాటిని గురించి నాదృష్టికి తీసుకు వస్తే తగిన చర్యతీసుకుంటాను. ఇప్పటికే చాలాకాలాతీతమయింది. ఈ డిమాండు మీద చాలామంది సభ్యులు మాట్లాడారు. Specific గా కొన్ని instances చెప్పారు వాటిని గురించి తప్పక ఆలోచించి ప్రభుత్వం చెయ్యవలసిన సహాయమంతా చేస్తారు. ఈ డిమాండును grant చెయ్యమని మిమ్ములను కోరుతున్నాను."

Mr. SPEAKER:—"ఈ డిమాండు మీద చర్యముగిసింది. ఈ cut motion ను సభవారి వోటుకు పెట్టబోతున్నాను:"

"The question is that the amount of Rs. 57,81,800 asked by the Government under Demand No. I Land Revenue be reduced by Rs. 100."

SRI T. NAGI REDDI :—"మేము కూడా ఒక cut motion యిచ్చాము. ఇంకా కొంతమంది యిచ్చారు. మీరిప్పుడు వోటుకు పెట్టిన cut motion ఎవరిదో చెపితే మేము యేది ప్రెస్ చెయ్యవచ్చు, యేది ప్రెస్ చెయ్యకూడదో ఆలోచిస్తాము. వూరికే be reduced it by Rs. 100 అంటే యెట్లా ?"

MR. SPEAKER :—If the Hon. Leader of the Opposition wants a particular motion to be put......

SRI T. NAGI REDDI :—"ఫలానానంబరు కలిగిన cut motion వోటుకు పెడుతున్నానంటె దానిని ప్రెస్‌చెయ్యాడానికి గాని చెయ్యకపోవడానికి గాని వీలుంటుంది."

24th March 1954]

SRI K. VARADACHARI :—"On a point of order, Sir. When there are several cut motions, it is better to ask the Opposition which of them they want to press"

MR. SPEAKER :—"నేను రెండు cut motionsను ముందు పిలిచాను. ఈ రెండు cut motions మీద discussion జరుగుతుందని చెప్పాము. తర్వాత జరిగిన సంగతులు రెండు నిమిషాలు చెప్తాను. 4, 5, పర్యాయముల నుండి నన్ను కట్‌మోషన్లు move చెయ్యనివ్వడం లేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడిగారు. దానిమీద నేను వారితో గవర్నమెంటు డిమాండ్లలో యేదో ఒక దానిమీద cut motion ను move చెయ్యడానికి అంగీకరిస్తానని చెప్పాను. ఈ position ను గురించి కొంతమందికి చెప్పాను. వారుదానికి మొదట అంగీకరించారు. తీరా ఇప్పుడు motion ను move చెయ్యడానికి వచ్చినప్పుడు మా కమ్యూనిస్టు పార్టీ పంపించిన cut motion మాత్రమే తీసుకురావాలి, వావిలాల గోపాల కృష్ణయ్యగారు తెచ్చింది వీలులేదు అంటున్నారు. నేను రెండు cut motions ను admit చేస్తున్నానంటే రెండింటి మీద వోటింగు జరగవలసిందె అంటున్నారు. కాని ఒక్క cut motion మాత్రమే వోటింగుకు పెట్టడానికి వీలుంది. If the Opposition thinks that the cut motion of Sri Vavilala Gopalakrishnaiah should not be taken and that their cut motion should be taken, I have no objection."

SRI T. NAGI REDDI:—"ఇక్కడ పూర్తి point యేమిటంటే మేము cut motion ను కొన్ని definite points మీద అదే పనిగా యిచ్చాము. అందువల్ల general గా కాకుండా Land reforms అని, యింకొకటని యిచ్చి దానిమీద ప్రభుత్వం యేమి చెయ్యదలచిందో తెలుసుకొనిదానిని division కు పెట్టాలనుకొని యిచ్చాము. అట్లాకాకపోతే general గా lot వేసుకుని తీసుకునే వాళ్ళము."

SRI M. HANUMANTHA RAO:—"అధ్యక్షా, ఇప్పుడు మీరు చెప్పిన విషయాన్ని బట్టి వావిలాల గోపాల కృష్ణయ్యగారి cut motion ను move చెయ్యకూడదని మేము అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది. నేను విన్నవించుకొనే దేమంటే మాకటువంటి ఉద్దేశ్యంలేదు. శ్రీగోపాల కృష్ణయ్యగారి cut motion సమగ్రంగా లేదు. మరొక cut motion సమగ్రంగా వుంది. వోటింగ్ కు ఆ cut motion ను press చెయ్య దలచాము."

SRI VAVILALA GOPALAKRISHNAIAH :—"Press చేసేటప్పుడు అన్ని cut motions, కూడా press చెయ్యవచ్చునను కుంటున్నాను. అందువల్ల నా cut motion ను నేను press చేస్తున్నాను."

Mr. SPEAKER :—I " want some elucidation on this from the Hon. Minister for Law, as to whether when the motions are similar, more than one motion can be put to the vote."

[24th March 1954

THE HON. SRI T. VISWANATHAM:—"As I understand the rule, if one is carried, then the other cannot be put. But if one is lost, the next month can be put."

MR. SPEAKER:—"I will first put the cut motion No. 134 of Sri Vavilala Gopalakrishnaiah. Then if necessary, I will put cut motion No. 148 to the vote of the House.

I will now put cut-motion of Sri Vavilala Gopalakrishnaiah. The question is that the allotment of Rs. 57,81,800 under Demand I—Land Revenue—be reduced by Rs. 100—

The motion was declared lost. A poll was demanded and the House divided thus.

Ayes.

1 Sri T. Nagi Reddi.
2 Sri Pillalamarri Venkateswarlu.
3 Sri M. Hanumantha Rao.
4 Sri K. Venkiah.
5 Sri C. Pulla Reddi.
6 Sri G. Bapanayya.
7 Sri C. V. K. Rao.
8. Sri K. Rajagopala Rao.
9 Sri K. Krishna Rao.
10 Sri Vavilala Gopalakrishniah.
11 Sri G. Latchanna.
12 Sri P. V. R. Gajapathy Raju.
13. Sri M. Venkata Subba Reddi.
14 Sri M. Veerabhadram.
15 Sri G. Satyanarayana.
16 Sri K. Govinda Rao.
17 Sri G. Yellamanda Reddi.
18. Sri D. Seetharamaiah.
19 Sri T. Potha Raju.
20. Sri P. Venkatasiviah.
21 Sri Saka Venkata Rao.
22 Sri T. Lakshminarayana Reddi.
23 Sri G. C. Kondayya.
24 Sri N. V. Rama Rao.
25 Sri K. V. S. Padmanabha Raju.
26 Sri R. Siddanna Gowd.
27 Sri K. Venkatakurmi Naidu.

24th March 1954]

28 Sri V. Sri Krishna.
29 Sri Chandra Ramalingaiah.
30 Sri N. Sivarami Reddi.
31 Sri B. Sankarayya.
32 Sri G. Rama Rao.
33 Sri P. S. Ramachandra Rao.
34 Sri K. Subba Reddi.
35 Sri M. Bapaiah Chowdary.
36 Sri B. Gangayya Naidu.
37 Sri P. Pundarikakshacharyulu.
38 Sri K. Appala Naidu.
39 Sri S. Vemiah.
40 Sri A. Venkataramaraju.
41 Sri V. Rama Rao.
42 Sri B. Lakshminarasa Raju.
43 Sri P. Rama Rao.
44 Sri G. Anjaneyulu.
45 Sri G. Joseph.
46 Sri M. Narayanaswamy.
47. Sri K. Malakondaiah.
48 Sri K. Pattabhi Ramaiah.
49 Sri P. Bapu Naidu.
50 Sri G. Suryanarayana.
51 Sri S. Kasireddy.
52. Sri D. Lakshmaiah.
53 Sri K. Ranga Rao.
54 Sri P. Syamasundara Rao.
55 Sri C. Prabhakara Choudary.
56 Sri G. Nageshwara Rao.
57 Sri P. Narasimha Reddi.
58 Sri R. Venkatajagga Rao.
59 Sri M. Kune Rao.
60 Sri Kavali Narayana.
61 Sri M. Pentanna Naidu.

Noes.

1 Sri R. B. V. Sudarsana Varma.
2 Sri M. Doraikannu.
3 Sri P. Gunnayya.
4. Sri P. Venkatasubbaiah.
5 Sri Thota Ramaswamy.
6 Sri G. Sivasankara Reddi.
7 Sri S. Narayanappa.
8 Sri K. Santhappa.

[24th March 1954

9 Sri Ch. Indrayya.
10 Sri K. Venkatanarayana.
11 Sri K. Srinivasulu.
12 Sri K. Ramaiah Chowdary.
13 Sri K. Adikesavalu Naidu.
14 Sri D. Ramabrahmam.
15 Sri H. Satyanarayana Dora.
16 Sri T. C. Atchanaidu.
17 Sri K. Shanmugam.
18 Sri D. Narayana Raju.
19 Sri P. Gopalakrishna Reddi.
20 Sri K. Chenchurama Naidu.
21 Sri D. Dasaratharamaiah.
22 Sri D. Basivi Reddi.
23 Sri K. Ramamurthy.
24 Sri B. Ramakrishna Reddi.
25 Sri Srimathi Thamma Kotamma Reddi.
26 Sri Krishnam Raja Bhadur Raju, V. V.
27 Sri P. Sangamnaidu.
28 Sri H. Ramalinga Reddi.
29 Sri P. Satyanarayana Reddi.
30 Sri G. Nagabhushanam.
31 Sri P. Venkataswami Reddi.
32 Sri T. Mallayya.
33 Sri M. Rajeswara Rao.
34 Sri Y. V. Krishna Rao.
35 Sri Raja Sagi Suryanarayana Raju.
36 Sri K. Ramaiah.
37 Sri Asi Nelladrirao Reddi.
38 Sri P. Ranga Reddi.
39 Sri T. N. Venkatasubba Reddi.
40 Sri L. Lakshmana Das.
41 Sri K. V. Vema Reddi.
42 Sri B. Krishnamurthy Rao.
43 Sri K. Varadachari.
44 Sri K. Balanarayana Reddi.
45 Sri A. Venkatramiah.
46 Sri Ch. S. R. V. P. Murthy Raju.
47 Sri Srungaram.
48 Sri K. Veeranna Padal.
49 Sri C. Subbarayudu.
50 Sri Pragada Kotaiah.
51 Sri T. Prakasam.
52 Sri N. Sanjeeva Reddi.
53 Sri K. Koti Reddi.

24th March 1954]

54 Sri T. Viswanatham.
55 Sri D. Sanjivayya.
56 Sri S. B. P. Pattabhirama Rao.
57 Sri P. Thimma Reddi.
58 Sri N. Sankara Reddi.
59 Sri Raja M. R. Appa Rao.
60 Sri N. Ramabhadra Raju.
61 Sri R. Lakshminarasimham Dora.
62 Sri Y. Audinarayana Reddi.
63 Sri K. V. Ramesam.
64 Sri P. Chinnamma Reddy.
65 Sri M. Subba Reddy.
66 Sri K. Venkata Shetty.
67 Sri Bojja Appalaswamy.
68 Sri K. Suryanarayana.

Ayes. 61: Noes: 68.

The motion was lost.

MR. SPEAKER:—"I will now put the cut motion of Sri C. Ramalingaiah to the vote of theHouse."

"The question is:—

'That the allotment of Rs. 57,81,800 under Demand I—Land Revenue, be reduced by Rs. 100.'

The motion was declared lost. A poll was demanded and the House divided thus:—

Ayes.

1 Sri T. Nagi Reddi.
2 Sri Pillalamarri Venkateswarlu.
3 Sri M. Hanumantha Rao.
4 Sri K. Venkaiah.
5 Sri C. Pulla Reddi.
6 Sri G. Bapanayya.
7 Sri C. V. K. Rao.
8 Sri K. Rajagopala Rao.
9 Sri K. Krishna Rao.
10 Sri Vavilala Gopalakrishnaiah.
11 Sri G. Latchanna.
12 Sri P. V. R. Gajapathy Raju.
13 Sri M. Venkata Subba Reddi.
14 Sri M. Veerabhadram.
15 Sri G. Satyanarayana.
16 Sri K. Govinda Rao.
17 Sri G. Yellamanda Reddi.

A-12

[24th March 1954

18 Sri D. Seetharamiah.
19 Sri T. Potha Raju.
20 Sri P. Venkatasiviah.
21 Sri Saka Venkata Rao.
22 Sri T. Lakshminarayana Reddi.
23 Sri G. C. Kondayya.
24 Sri N. V. Rama Rao.
25 Sri K. V. S. Padmanabha Raju.
26 Sri R. Siddanna Goud.
27 Sri K. Venkatakurmi Naidu.
28 Sri V. Sri Krishna.
29 Sri Chandra Ramalingaiah.
30 Sri N. Sivarami Reddi.
31 Sri B. Sankarayya.
32 Sri G. Rama Rao.
33 Sri P. S. Ramachandra Rao.
34 Sri K. Subba Reddi.
35 Sri M. Bapaiah Chowdary.
36 Sri B. Gangayya Naidu.
37 Sri P. Pundarikakshacharyulu.
38 Sri K. Appala Naidu.
39 Sri S. Vemiah.
40 Sri A. Venkataramaraju.
41 Sri V. Rama Rao.
42 Sri B. Lakshminarasa Raju.
43 Sri P. Rama Rao.
44 Sri G. Anjaneyulu.
45 Sri G. Joseph.
46 Sri M. Narayanaswamy.
47. Sri K. Malakondaiah.
48 Sri K. Pattabhi Ramaiah.
49 Sri P. Bapu Naidu.
50 Sri G. Suryanarayana.
51 Sri S. Kasi Reddy.
52 Sri D. Lakshmayya.
53 Sri K. Ranga Rao.
54 Sri P. Syamasundara Rao.
55 Sri C. Prabakara Chowdary.
56 Sri G. Nageshwara Rao.
57 Sri P. Narasimha Reddi.
58 Sri R. Venkatajagga Rao.
59 Sri M. Kune Rao.
60 Sri Kavali Narayana.
61 Sri M. Pentanna Naidu.

24th March 1954]

Noes.

1 Sri R. B. V. Sudarsana Varma.
2 Sri M. Doraikannu.
3 Sri P. Gunnayya.
4 Sri P. Venkatasubbayya.
5 Sri Thota Ramaswamy.
6 Sri G. Sivasankara Reddi.
7 Sri S. Narayanappa.
8 Sri K. Santhappa.
9 Sri Ch. Indrayya.
10. Sri K. Venkatanarayana Dora.
11 Sri K. Srinivasulu.
12 Sri K. Ramaiah Chowdary.
13 Sri K. Adikesavalu Naidu.
14 Sri D. Ramabrahmam.
15 Sri H. Satyanarayana Dora.
16 Sri T. C. Atchanaidu.
17 Sri K. Shanmugam.
18 Sri D. Narayana Raju.
19 Sri P. Gopalakrishna Reddi.
20 Sri K. Chenchurama Naidu.
21 Sri D. Dasaratharamaiah.
22 Sri D. Basivi Reddi.
23 Sri K. Ramamurthy.
24 Sri B. Ramakrishna Reddi.
25 Srimathi Thamma Kotamma Reddi.
26 Sri Krishnam Raja Bahadur Raju, V. V.
27 Sri P. Sengamnaidu.
28 Sri H. Ramalinga Reddi.
29 Sri P. Satyanarayana Reddi.
30 Sri G. Nagabhushanam.
31 Sri P. Venkataswami Reddi.
32 Sri T. Mallayya.
33 Sri M. Rajeswara Rao.
34 Sri Y. V. Krishna Rao.
35 Sri Raja Sagi Suryanarayana Raju.
36 Sri K. Ramaiah.
37 Sri Asi Nelladrirao Reddi.
38 Sri P. Ranga Reddi.
39 Sri T. N. Venkatasubba Reddi.
40 Sri L. Lakshmana Das.
41 Sri K. V. Vema Reddi.
42 Sri B. Krishnamurthy Rao.

[24th March 1954

43 Sri K. Varadachari.
44 Sri K. Balanarayana Reddi.
45 Sri A. Venkatramaiah.
46 Sri Ch. S. R. V. P. Murthy Raju.
47 Sri Srungaram.
48 Sri K. Veeranna Padal.
49 Sri C. Subbarayudu.
50 Sri Pragada Kotaiah.
51 Sri T. Prakasam.
52 Sri N. Sanjeeva Reddi.
53 Sri K. Koti Reddi.
54 Sri T. Viswanatham.
55 Sri D. Sanjivayya.
56 Sri S. B. P. Pattabhirama Rao.
57 Sri P. Thimma Reddi.
58 Sri N. Sankara Reddi.
59. Sri Raja M. R. Appa Rao.
60 Sri N. Ramabhadra Raju.
61. Sri R. Lakshminarasimham Dora.
62 Sri Y. Audinarayana Reddi.
63 Sri K. V. Ramesam.
64 Sri P. Chinnamma Reddy.
65 Sri M. Subba Reddy.
66 Sri K. Venkata Shetty.
67 Sri Bojja Appalaswamy.
68 Sri K. Suryanarayana.

Ayes 61: Noes 68.

The motion was lost.

MR. SPEAKER:—I will now put the main demand to the vote of the House.

The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 57,81,800 under Demand I—Land Revenue"

The motion was carried and the grant was made.

24th March 1954]

Demand XXIII—Labour including Factories.

THE HON. SRI D. SANJIVAYYA:—Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move that Government be granted a sum not exceeding Rs. 6,49,000 under Demand XXIII—Labour including Factories.

ఈనాడు ఈ సమావేశంలో కార్మికశాఖ ఖర్చుకుగాను 23 వ Demand క్రింద 6,49,000 రూపాయలు యివ్వాలని ఈ శాసనసభవారిని కోరుతున్నాను. ఈ Demand క్రింద ఖర్చు 6,49,000 రూపాయలు ఈ విధంగా అవుతుంది. Head-quarters లో ఉన్న Labour ఆఫీసర్ల యొక్క జీతాలు, ఎలవెన్సులు కలిపి, 1,99,200 రూపాయలు. అంటె Commissioner of Labour మొదలైనవారు. తరువాత జిల్లాలో ఉన్న ఆఫీసర్లుయొక్క జీతాలు, ఎలవెన్సులు మొదలైనవి, అన్ని కలిపి 40,400 రూపాయలు. తరువాత Industrial Tribunal అంటె industries కు సంబంధించిన తగాదాలను తీర్చే Tribunal కు సంబంధించిన ఖర్చులు 16 వేల రూపాయలు, ఇక Factories శాఖక్రింద Districts లోని Factories Inspectors, Head-quarters లో Factories Inspectors జీతాలు, ఎలవెన్సులు కలిపి 1,31,400 రూపాయలు, తరువాత Assistant Inspectors of Labourకు జీతాలు, అలవెన్సులు కలిపి 2,62,000 రూపాయలు. మొత్తం ఈ Labour, Factories Department క్రింద అయ్యే ఖర్చు 6,40,000 రూపాయలు. Labour Department లో ముఖ్యంగా ఒక Commissioner, ఒక Assistant Commissioner, ఆయనక్రింద 45 Labour Officers తరువాత Industrial Tribunal అని ఉంటున్నారు. Labour Department కి ఒక Commissioner, Factories కు ఒక Inspector of Factories అని వుంటారు. Inspector of Factories క్రింద 5 మంది Regional Inspectors of Factories అని వుంటారు. 57 మంది Inspectors of Labour ఉంటున్నారు. ఈ Labour Section, కార్మికుల సౌకర్యముల గురించి, కార్మికులకు, యజమానులకు మధ్యను ఉండే తగాదాలను పరిష్కరించడం మొదలైన పనులు చూస్తుంది. తరువాత Factories Section, Factories నిర్వహణకు సంబంధించిన విషయాలను, అనగా వారికి licence లు యివ్వడం Factories Act లోని rules ను Factories నిర్వహణలో అమలుపర్చడం మొదలైన విషయాలను చూస్తూ ఉంటుంది. ఇలాగే Factories కు సంబంధించిన, Labour Department పని ముఖ్యంగా యేమిటంటే కార్మికులకు సౌకర్యములనుకల్గించడం, వారికి అన్యాయం జరగకుండా చూడడం, కార్మికులకు సంబంధించిన Act లను సక్రమంగా కర్మాగారాలలోను. Industrial Centres లోను సక్రమంగా అమలుపరచడం. ఇటువంటి కార్మికులకు సంబంధించిన కార్యక్రమాలు కొన్నికొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఈ Labour Department Indian Trade Union Act ను అమలుజరుపవలసి యుంటుంది

[SRI D. SANJIVAYYA] [24th March 1954

Indian Trade Union Act క్రింద ఒక్కొక్క రాష్ట్రంలో కొన్ని Trade Unions, కార్మికులవి ఉంటాయి. ఈ Act క్రింద మన రాష్ట్రంలో 151 Unions register అయిఉన్నాయి. కాని వీటిలో చాల యూనియన్లు అంత శ్రద్ధగా పనిచేయడంలేదు. ఆ యూనియన్లనుంచి యేమైనా representation కనుక వచ్చినట్లైతే ఆవిషయాన్ని సమగ్రంగా పరిశీలించి వారికి సౌకర్యములు అన్నియేర్పాటుచేయడం, ఈ యూనియన్లు representation చేసిన తగవుల పరిష్కారానికి ఈ Labour Officers కల్పించుకొని వాటిని పరిష్కరించాలి. వారు కనుక successful గా చేయలేకపోతే, Industrial Tribunal విచారణకు ఆ కేసు పంపబడుతుంది. అప్పుడు ఆ కేసును పరిశీలించి వారు ఆ కేసుకు award యిస్తారు. Tribunal యిచ్చిన తీర్పును, implement చేసే బాధ్యత owners మీద వుంది. తరువాత Factories Act ఉంది. ఈ Act క్రింద 10 లేక 10 కి పైగా కార్మికులు గాని, ఉద్యోగస్థులనుగాని ఉంచుకుని పనిచేస్తుంటే ఈ Act వారికి అనువర్తిస్తుంది, 500 లకుపైబడి కార్మికులుంటే వారి కొక Welfare Officer ను appoint చేయవలసిన బాధ్యత factory యజమానులపై ఉంటుంది. రోజుకు 8 గంటల చొప్పున వారిచేత పనిచేయించుకోవాలి. 8 గంటలకన్న ఎక్కువ పనిచేయించుకుంటే, మిగతా ఎక్కువగా పనిచేయించుకొన్న కాలానికి కొంచెం ఎక్కువగా జీతం యివ్వవలసియుంటుంది. 8 గంటలకు పైబడి ఎంతకాలం పనిచేసినాసరే ఒకరోజు జీతం పూర్తిగ యివ్వవలసి యుంటుంది. ఇక శెలవలుమాత్రం పూర్తిగా యివ్వాలి. వారమునకు ఒకరోజు మాత్రం తప్పని సరిగా శెలవు యివ్వాలి. Madras Minimum Wages Act అని ఉంది. పరిశ్రమల కేటగిరీని బట్టి ఆయా పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు Minimum Wages ను నిర్ణయించారు. ఆ కనీస జీతాలు 13, 11, 12 ఆయా పరిశ్రమలను బట్టి ఉండాలని ప్రభుత్వం నియమించారు. ఈ Minimum Wages Act ను వ్యవసాయకూలీలకు కూడా అనువర్తింపజేయాలని ఇండియాప్రభుత్వం ఆదేశించింది. 1953 వ సం॥ డిశంబరు 31 వ తేది నుంచె ఈ Minimum Wages Act ను అమలుజరపాలని ఇండియా ప్రభుత్వం అన్ని రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశించింది. ఆవిధంగా 1953 వ సం॥ డిసంబరు 31 వ తేదిన కొన్ని కారణములవల్ల వ్యవసాయ కూలీలకు ఈ Act ను అమలుపరచలేదు. 1954 వ సం॥ డిశంబరు 31 వ తేదినాటికి అమలు పరుస్తాము. ఈ కార్మికులకు సహాయంచేయడం నిమిత్తం Employers' and Employees' Unions ను ఏర్పాటు చేయడమైనది. State Insurance Act అని కార్మికులకు Insurance చెయుటకు ఉద్దేశింపబడింది. ఈ Act క్రింద అదిప్పుడు ఢిల్లీలోను, కాన్పూరులోను అమలు జరపడ మైనది. తరువాత కోయంబత్తూరులో దీనిని అమలుజరుపనున్నారు. దీనిని మన రాష్ట్రములో అమలు జరుపుటకు పరిస్థితులను సమగ్రంగా ఆలోచించి ఏ విధంగా అమలుజరిపిన బాగుండునో ఆలోచనలు జరుగుచున్నవి. కాన్పూరులోను, ఢిల్లీలోను యేవిధంగా దీనిని అమలుజరుపుతున్నారో అన్నీ

పరిశీలించి మనరాష్ట్రంలో ఏ విధంగా అమలుజరిపితే బాగుంటుందొ ఆలోచిస్తాము. ఇపుడు మనరాష్ట్రంలో రైస్‌మిల్లులు, Groundnut కు సంబంధించిన మిల్లులు ఎక్కువ ఉన్నాయి. ఇపుడు మన రాష్ట్రంలో మొత్తం 3 వేలకుపైబడి ఉన్నాయి. వీటిలో పనిచెసే కార్మికులు చాలమంది ఉన్నారు. వీరికి సౌకర్యములు కల్పించడం నిమిత్తమై యేర్పాట్లు చేయనున్నాము. ఇపుడు చాలామంది కార్మికులు ఉద్యోగం లెకుండా ఉన్నారు. వారికి జీవితం గడవడమే చాలా కష్టంగాఉంది. అలాంటివారికి జీవనొపాధిని కల్పించడానికి ప్రయత్నిస్తున్నాము. ఇందుకుగాను పరిశ్రమలను అభివృద్ధి చేయవలసి ఉంటుంది. Employers తరపున Employees తరఫున కొంతమందిని, Government Officers ను కొంత మందిని సంప్రదించి, Labour Commissioner తో నేను మాట్లాడాను, Employers ని, Employees ని, అందరినీ చేర్చి ఒక సంఘంగా తయారుచేసి వి ఏ terms తో Committee ని యేర్పాటుచేస్తే బాగుంటుందనె విషయమై నేను ఆలోచిస్తున్నాను. ఆవిధంగా ఒక కమిటీని యేర్పాటుచేస్తాము. ఎర్పాటుచేసి కార్మికుల యిబ్బందులను తొలగించడానికి సాయశక్తులాపనిచెస్తాము. తరువాత Motor కార్మికుల తగాదాకూడా సమంజసంగానె పరిష్కార మగుటకు యేర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను. ఇక ఈ Demand పై చర్చ ప్రారంభించాలని కోరుతున్నాను. సభ్యులు చేసిన సూచనలకు, ఆఖరున నాకు తోచిన సమాధానం చెప్తాను. ”

MR. SPEAKER :—“I want to know from the Opposition which cut motion they want me to take up. I want that to emanate from the Opposition, as I do not want to take it up myself.”

SRI M. VEERABHADRAM :—“Cut motion No. 166 may be taken up.”

MR. SPEAKER :—“Alright, it may be moved.”

SRI M. VEERABHADRAM :—“Sir, I move, ‘That the allotment of Rs. 6,49,000 under Demand XXIII Labour including Factories, be reduced by Rs. 100.”

MR. SPEAKER : “I take it that the other motions are formally moved. All the cut motions including the cut motion now moved are now before the House for discussion, as also the main motion.

“Hon. Members who want to speak may send in their names. The Communist Party has already sent in their list of names. Members belonging to other parties may send in their names, if they want to speak. The

[24th March 1954

time allotted for this Demand is Two Hours. We started this Demand at 4-30 p.m.

[At 4–45 p.m. Sri G. Nagabhushanam occupied the Chair.]

SRI C. V. K. RAO:—"అధ్యక్షా, ఈ డిమాండుపై తెచ్చిన కోత తీర్మానాన్ని నేను బలపరుస్తూ మాట్లాడుతున్నాను. మంత్రిగారు యీ డిమాండుపై మాట్లాడుతూ labour గురించి చెప్పినది అంతా ఒక కేటలాగు మాదిరిగా వున్నది. అదికూడా ఒక చిన్న కేటలాగు మాదిరిగావున్నది. లేబరు చాలా ప్రధానమైనటువంటిది. ఆంధ్రదేశంలో లేబరు పరిస్థితి ఎట్లాగు వున్నది అన్న విషయాన్ని చర్చకు తెచ్చినపుడు మంత్రిగారు ముఖ్యంగా దరిదాపు 7 లక్షలు యీ పద్దుపై ఖర్చుపెట్టినపుడు వివిధ డిపార్టుమెంటులక్రింద ఎంత డబ్బు వినియోగపడుతోందో చెబుతూ వచ్చారు. నిజంగా కావలసింది లేబరు అభివృద్ధి గురించి, లేబరు సమస్యల పరిష్కారానికి ఏమేమి చేస్తున్నారు అనేది. దీనిని ఏమాత్రంకూడా వివరించలేదు. బహుశః ఇందులోనే సమాధానం వున్నదనుకుంటాను. ఏమీచేయులేదు, కనుక దానిని గురించి మీరు చెప్ప నవసరం లేకుండా వుండివుండాలి. పెద్ద Acts, rules, నియమాలు వున్నాయి అని చెబుతున్నారు. Factory Act నుంచి Maternity Benefit Act వరకు వున్నవి. ఇవి చాలా భాగం dead letter గా వున్న Acts గా వున్నాయి. లేబరుకు బాధ్యులుగా వున్న మంత్రిగారు దీనిలోవున్న లోపాలను సరిదిద్దడానికి స్పష్టంగా ఒక సూచనచేసి వుండాలి. అట్లా ఏమీ జరుగలేదు. ఇక పోతే ఉన్నటువంటి factories సంఖ్య 3,000 వరకు వున్నాయి అని చెప్పారు. ఇవి అన్నీ seasonal factories. వీటిలో కొన్ని లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు. కొన్ని లక్షలమంది పనిచేస్తున్నపుడు సంవత్సరానికి కొద్ది నెలలు మాత్రమే పని చేస్తున్నారు. మిగతా కాలంవారు పనిలేకుండావున్నారు. వారి విషయంలో మిగతా కాలంవారికి పని చూపించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఏ programme ప్రభుత్వానికి లేదు అన్నమాట, ఈ ఒక్క కారణం చేతనె ప్రభుత్వం నిందకు గురిఅవుతోంది ఇక unions చాలా చోట్ల వున్నాయి. ఇవి నామమాత్రంగా వున్నాయి. కార్మికులు కష్టంమీద ఒక సంఘాన్ని పెట్టుకొన్నపుడు ఆ సంఘానికి వ్యతిరేకత యజమానుల దగ్గరనుంచే కాకుండా ప్రభుత్వం దగ్గరనుంచి కూడా వస్తోంది, అని చెబుతున్నాను. అందుచేతనే యీ unions నామమాత్రం చేయడానికి ప్రభుత్వం కారణమైనది. అసలు నేరం ప్రభుత్వం క్రిందవున్నది. ఈ యూనియన్లు నామమాత్రంగా వుండడానికి, యూనియను కార్మికుల హక్కులు గుర్తింపబడకుండా వుండడానికి డిపార్టుమెంటు కారణమని చెబుతున్నాను. ఆంధ్రలో లేబరు పరిస్థితి ఎట్లా వున్నదీ తెలుసుకోవాలంటే, రెండు విషయాలు మచ్చుకు తీసుకోండి తెలుస్తుంది. మన కార్మికులలో ప్రధానమైన రవాణా సంస్థకు చెందిన మోటారు కార్మికులు తీసుకోండి. పశ్చిమ గోదా

24th March 1954] [Sri C. V. K. Rao]

వరి జిల్లాలో, నరసాపురంలో కార్మికులు తమ బళ్ళపై overload చేయకుండా పని సాగించాలి అని తీర్మానం పెడితే యజమానులు వ్యతిరేకించారు. ప్రభుత్వం మోటారు కార్మికులను, బస్సుడ్రైవర్లను, కండక్టర్లను, cleanersను అందరినీ జెయిలులో పెట్టింది. ఇది ప్రభుత్వం యొక్క పాలసి ఇటువంటి చోట యూనియన్ వుంటే నామమాత్రమే అవుతుంది అన్న మాట. ప్రభుత్వం అనుకున్నంత మాత్రాన యూనియన్ ప్రెసిడెంటు, సెక్రటరీ, వర్కింగు కమిటీ సభ్యులును జైలులో నిర్బంధించబడుతారు. ఇక కార్మికులు, కార్మికుల యొక్క కోరికలుగురించి ప్రభుత్వ దృక్పథంలో లేబరు కమిషనరు Factory Inspectors, Conciliation Officers వున్నారు. వారందరికీ 7 లక్షలు ఖర్చు పెడుతున్నాం అన్నారు. ఈ రోము నగరంలో ఏమిచేయవలసింది లేదనడానికి వీలులేదు. ఇంత ఖర్చు పెట్టికూడా ఎక్కువమంది కార్మికుల సమస్య వచ్చినప్పుడు, వారందరిని జైలులో నిర్బంధించడం, వారి నాయకులను, కపర్దీవంటి నాయకుణ్ణి కూడా జైలులో నిర్బంధించింది. ఇదే నా ప్రభుత్వంయొక్క కార్మిక పాలసీ ? చిల్లర కార్మికులు ఉద్యోగుల దగ్గరకు వచ్చినప్పుడు సానుభూతితో వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. దీని లోపం అంతాకూడా పాలసీలోనె వున్నదని నేను చెబుతున్నాను. ఒక లేబరు డిపార్టుమెంటును చూస్తే చాలావున్నాయి. లేబరు ఫ్యాక్టరీ చట్టాలు, census, Industrial లెక్కలు తగాదాల పరిష్కారం, లేబరుయొక్క క్షేమం అంటూ చాలా వున్నాయి. యేమాత్రం మీరు అమలుపరుస్తున్నారు అని అడుగుతున్నాను. షెడ్యూల్డు తరగతులకు సంబంధించి, notified criminal tribes గురించి యీ లేబరు డిపార్టుమెంటు క్రిందనే వున్నాయి అనుకుంటాను, యీ లేబరు డిపార్టుమెంటు క్రిందనే కమ్యూనిటీ డెవలప్‌మెంటు కూడా వస్తుంది. దీనిక్రింద హరిజనులకు ఉపయోగాలు జరుగుతాయి అంటారు. మొత్తంమీద చూస్తే, ప్రజలు ఇచ్చేటటువంటి కొంత పన్నులు ఆధారంగా చేసుకుని పనిచేస్తున్న డిపార్టుమెంటులావున్నది. కాని యీ డిపార్టుమెంటులో ఎక్కడా human touch లేదు. ప్రజల చేత ఎన్నుకొనబడిన సంజీవయ్యగారు మంత్రిగావుంటూ, లేబరుయొక్క విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేదంటే విచారకరమైన విషయం. ఆయన సరిగ్గా అర్థంచేసుకోలేదు, ప్రభుత్వం లేబరు పాలసీ పూర్తిగా మారాలి అని ఒత్తిడి చేస్తున్నాం.

"Tribunals, Conciliation Tribunals పెట్టాం అని చెబుతూ వున్నారు. ఇది ఎట్లాగవున్నదంటే కర్రతో దెబ్బకొట్టి మందువేసే పద్ధతిక్రింద యిది వున్నది. ఉదాహరణకు కన్యకాపరమేశ్వర మిల్లులో 52 మంది కార్మికులను arrest చేసి హక్కులను చెప్పుకోకూడదని నిర్బంధ శాసనం పెట్టి 52 మంది కార్మికులను arrest చేసి తరువాత పరిష్కారానికి ప్రత్యేక వుద్యోగిని పెట్టాం అంటూవున్నారు. అదేరీతిగా కొన్నిచోట్ల యజమానులు నిర్బంధ విధానం అమలుపెట్టి అనేకమంది కార్మికులను పనిలోనుండి తొలగించిన తరువాత అప్పుడు Conciliation Tribunal పరిష్కారానికి పెడుతున్నాం

[SRI C. V. K. RAO] [24th March 1954

అంటూవున్నారు. కనుక కర్రతో దెబ్బకొట్టి మందు వేస్తాం అని చెబుతున్నారు. పోనీ మందన్నా వేస్తారాఅంటె అది సరైనటువంటి మందు వేయడంలేదు అని చెబుతున్నాను. వచ్చిన తీర్పులో రిటైర్డు జడ్జి నియమించడంవల్ల ఆయన తీర్పు వుంటుంది. సర్వసాధారణంగా labour సమస్యలు వారిని విచారణ చేసి పరిష్కరించబడతవి. కాని యజమానుల ఒత్తిడివల్ల labour కు సరైన న్యాయం సక్రమంగా జరగడంలేదు. తెల్లవాళ్ళు పరిపాలించే రోజుల్లో కూడా ఒక చిన్న సూత్రాన్ని ఆ సూత్రం అమలుజరిపినా జరుపకపోయినా— చిన్న సూత్రాన్ని అమలు పెడుతున్నాం అంటారు. అది యేమిటంటే Conciliation officer, Tribunal లో వున్న అతడు మొట్టమొదట ఆలోచించవలసిన విషయం యేమిటంటె యిప్పుడువున్న లేబరు పరిస్థితి బాగు పరచాలి ; Statusquo వుంచకూడదు ; అబివృద్ధికరంగా చేయాలనీ చెప్పారు. కాని ఇప్పుడు ఎర్పడుతున్నటువంటి Tribunals, Conciliation Department చూచినట్లయితే వున్న పరిస్థితి బాగుచేయడం సంగతి అట్లా వుంచండి వున్న పరిస్థితిని యింకా అధ్వాన్న పరిస్థితిగా తీసుకుపోతున్నది. ఒక మాటలో చార్జిచేయాలంటె యిప్పుడున్న లేబరుపరిస్థితి యింకా అధ్వాన్నం పరిస్థితికి తీసుకుపోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూవున్నది. పెద్ద పరిశ్రమలు లేవు. చిన్న పరిశ్రమలలోకూడా యూనియన్లు లేవుఅన్నారు. సమస్య చాల చిన్నదయినప్పుడే ప్రభుత్వం తగినటువంటి శ్రద్ధ తీసుకొని కార్మికుల పరిస్థితి బాగుపరచడానికి ఎందుకు పూనుకోవడంలేదు? Shops and Establishments Act అమలుపరచడం విషయంలో 8 గంటలు పని, శలవురోజులు అమలు పెడతాం అని చెప్పారు. కాని గెజెటులో Government Notification చూచినట్లయితే కొందరికి వారి అనుచరులను బట్టి కొన్ని shops మినహాయిస్తూవున్నారు. ఈ చట్టంక్రింద మినహాయించిన instances చాల వున్నాయి. బుద్ధిపూర్వకంగాకూడా యీ చట్టం అమలు పెట్టకుండా వున్నారు. Workmen's compensation విషయం చెబుతున్నాను. Workmen's compensation ప్రశ్న వచ్చినపుడు కొన్ని case లు విచారణజరగకుండా ఎందుచేత వున్నాయి. ఒక వ్యక్తిగాని, M. L. A. గాని ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ యీ cases విచారణ జరగడంలేదు. Factory Inspector, Labour Inspector వూరుకుంటె కార్మికులగతి యేమి అవుతుంది? వ్యవసాయ కూలిగాని కార్మిక కూలీలు గాని నష్టం పడ్డట్టయితే తక్షణం ప్రభుత్వం పూనుకుని నష్టపరిహారం యిప్పించవలెను. కాని అట్లా చేయుఉంలేదు. Conciliation Officer లు తగాదా వచ్చినపుడు ఆ ప్రాంతానికి వెళ్లడానికి పూనుకోరు. వాళ్లకు Travellers Bungalow సదుపాయాలు ఎక్కడవుంటాయో అక్కడ వారు డేరా వేస్తారు. స్థానిక M. L. A. దృష్టికి తీసుకు రావడానికి వ్యవధివుండదు. కార్మికులు యీ Conciliation officer లకు చెప్పుకోవాలంటే వ్యయ ప్రయాసలకు భయపడి వెళ్ళలేరు. యజమానులు సుళువుగా వెళ్ళగలరు. ఈ విధంగా రెండు చట్టాలు వున్నవి. ఒక చట్టం వున్నవాళ్ళకి ఇంకోటి లేనటువంటి

వాళ్ళకి. పైగా పేరులు చెప్పినచోట్ల అమలులోలేకుండా వున్నాయి. అందు చేతనే లేబరుపైన ఒక సవతితల్లి ప్రేమక్రింద మంత్రిగారు అవలంబించారని చెప్పవలసివుంటుంది. ముఖ్యంగా మన ఆంధ్రలో చాలచోట్ల పెద్దపెద్ద యూనియలుకూడా వున్నాయి. వాటన్నిటినిగురించి చర్చించదలచుకోలేదు. చిట్టి వలస Labour Union, విశాఖపట్నంలో వున్నటువంటి Harbour Workers Union Hindustan Steam Ship Company Union, యింకా చీరాల పొగాకు కార్మికుల యూనియనుల విషయంలో తగాదాలు వచ్చినప్పుడు తగినటువంటి పరిష్కారవిదానం, లేబరుకు అనుకూలమైనదొరణి అవలంబించడంలేదు. Retired Judge ని కాకుండా లేబరుప్రతినిధికి స్థానం Tribunal లో యివ్వాలి అటువంటి Tribunal మాత్రమే కార్మికసమస్యలను క్రమంగా పరిష్కరించగలదు. అంతేకాకుండా యూనియను వ్యక్తి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పుడు తక్షణం విచారణ జరపాలి. ఆ ట్రిబ్యునలు తీర్పు తక్షణం అమలుజరపాలి. ప్రభుత్వ వుద్యోగస్తులు యజమానులు వారి యేజెంట్లుచెప్పిన మాటలకు ప్రాదాన్యత యివ్వకుండా Labour కు న్యాయం చేయాలి. Labour సమస్యలు సరైనవిధంగా పరిష్కారం జరగడంలేదని నేను చెబుతున్నాను. ఒక వుదాహరణ చెబుతాను. అది గుంటూరులో మ్యునిసిపల్ కార్మికుల తగవు. దరిదాపు 7 వందలమంది కార్మికులు సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చియున్నారు. ఒక నెలరోజులనుంచి అక్కడ 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న 11 మంది కార్మికులను తీసివేస్తే ప్రభుత్వం జోక్యం కలిగించుకోలేదు. లేబరు డిపార్టుమెంటు యే భీష్మ నిద్రపోతున్నదో అదేవిధంగా మినిష్టరుగారు లేబరు విషయంలో పరిస్థితులు గమనించకుండా నిద్రపోతూవున్నారు. కార్మికుల విషయం శ్రద్ధవహించ కుండా 144 వ సెక్షనువిధించి నిర్బంధవిధానం అమలుపరిస్తే పరిస్థితి విషమి స్తుందని మంత్రిగారికి warning యిస్తున్నాను. అనేకమంది సంఖ్యగల కార్మికులు హక్కులకోసము చేస్తున్న ఆందోళన సరైనదా లేక minorty గా వున్న యజమానుల స్వార్థంకోసం చేస్తున్న చర్యలు సరైనవా ఆలోచించండని అడుగుతున్నాను.

"ఇక్కడ అసెంబ్లి మెజారిటీ యిష్టంప్రకారం ఎట్లా పనులు జరుగు తవో లేబరు తగాదాలలోకూడా మెజారిటీ అయిన labour కు అను కూలంగా వాతావరణం యేర్పరచాలని ఆశిస్తున్నాను. కార్మికులపై నిర్బంధ విధానం అనుసరిస్తూవుంటె అది సంజీవరెడ్డిగారి శాఖఅని వుపేక్షవహించకుండా లేబరు మంత్రిగారు కార్మికుల విషయం బాధ్యత వహించాలని మనవి చేస్తు న్నాను. కాకినాడలో వరసగా చాలాకాలంబట్టి ఒక మిల్లు యజమాని factory lockout చేసిన సందర్భంలో Labour Department యేమీ శ్రద్ధ వహించలేదు. మల్లేశ్వరం Textile మిల్లు సంగతి చెబుతున్నాను. అది యిప్పటివరకు పరిష్కారంకాలేదు. కార్మికులు యూనియను స్థాపించు కుంటే కక్షవహించి కార్మికులకు తిండిలేకుండా చేస్తున్నారు.

"కార్మికులను యజమానులు తీసివేసి అందరిని బయటకు కొట్టి తిండి లేకుండ చేస్తున్నారు. ఇది చాల అవమానకరమైన విషయం. ప్రభుత్వం సిగ్గుపడవలసిన విషయం. ప్రభుత్వ దృష్టిలోకివచ్చిన విషయమే. ప్రజలకు ఆరు కోట్ల ఆరు లక్షల రూపాయలు ఖర్చుపెట్టవలెను. అదేరీతిగా కాకినాడ పట్టణంలో వేలకొలది స్త్రీలను, పురుషులను రాళ్ళ ఎగుమతికి ఉపయోగించు చున్నారు. వాండ్లు పని చేసేచోట వాండ్లకు ఎట్టి సదుపాయములుకూడలేవు. పసిబిడ్డలతోసహా కార్మికులు ఇండ్లులేక, త్రాగడానికి నీళ్ళులేక దుర్భరపరిస్థితు లలో ఉన్నారు. యజమానులు వాండ్లకు చాలతక్కువ వేతనములు ఇచ్చు చున్నారు. ఒక పెద్ద ఆసామిఉన్నాడు. అతడు ప్రభుత్వానికి దగ్గరివాడు గనుక అతనికి ప్రభుత్వం అభిమానం చూపుచున్నది. ఎక్కడెక్కడ కార్మికులున్నారో, ఎక్కడెక్కడవాండ్ల హక్కులకు భంగము కలుగుతున్నదో ఈ లేబరు ఆఫీసర్లు వారి సైన్యం అంతకూడ తక్షణం జోక్యంకలిగించుకొని కార్మికుల హక్కులను సంరక్షించవలెననికోరుతూ ఇంతటితోనేను నాఉపన్యాసమును ముగిస్తున్నాను."

SRI M. RAJESWARA RAO:—"అధ్యక్షా! ఈ డిమాండును బలపరస్తూ ఉన్నాను. ప్రభుత్వంవారికి ఒకటి రెండు సూచనలు చేయ తలచుకొన్నాను. తోళ్ల కార్మికులను గురించి చెప్పదలచుకున్నాను. వాండ్లు అనేక కష్టాలను అనుభవిస్తున్నారు. వాండ్లకు తగిన ప్రణాళికను తయారుచేసినట్లు కనపడదు. ప్రభుత్వం యేచర్యకూడా తీసికొన్నట్లులెదు. ప్రభుత్వం ఈ తోళ్ల కార్మికులలో శ్రద్ధవహించి, వాండ్లకు నికరమైన జీవన ఆదాయమును కలిగేటట్లు కృషి చేస్తారని చెప్పతున్నాను. వీరికి ఫాక్టరీ ఆక్టు apply చేయడంలేదు. Minimum Wages Act ప్రకారం జీతములు అమలుపరచినట్లు చెప్పారు. దాని ప్రకారం వాండ్లకు wages ఇవ్వవలెనంటే, మానెజిమెంటువారు, పనివాండ్లను పనిలోనుండి తొలగించు చున్నారు. ఇందువల్ల unemployment అధికమవుతుంది. ఇది ఒక paradox వలె కనబడుతుంది. అలాంటపుడు ప్రభుత్వంచే నియమించ బడే లేబరు ఆఫీసరు ఫాక్టరీలో ఎంతమంది పనిచేసే అవకాశం ఉందో నిర్ణయించితే అప్పుడు Minimum Wages Act అమలుకు తెచ్చుటకు అవ కాశం ఉంటుంది. కొన్నిచోట్ల ఎక్కువగ wages అడిగినపుడు, లాభములు ఎక్కువగ రావడంలేదు అనిన్నీ, ఫాక్టరీలను మూసివేస్తామని యజమానులు చెబుతూవచ్చారు. కార్మికులు చేసిన సమ్మెను పురస్కరించుకొని, ప్రభుత్వం కొన్నిటిని వశపఱచుకొన్నది. వాటిని తాత్కాలికముగ అయినా వశము చేసుకొని నడిపించవలెనని నేను మనవిచేస్తూఉన్నాను. వాండ్ల గృహవసతిని గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావలెనని అనుకున్నాను. ప్రభుత్వం వారు అందుచేత ప్రస్తుతం ఉన్న provisions ను సడలించుకొని ప్రభుత్వం వారు ఉచితంగా ఇండ్ల స్థళాలు ఇప్పించవలెనని కోరుతూ ఉన్నాను. ఈ విషయంలో proprietors మీద ఒత్తిడి తీసుకొని రావలెను అని మనవి చేస్తూ ఉన్నాను. 1954 వ సం॥ డిసెంబరునాటికి, Minimum Wages Act Agricultural Labour Act వచ్చేటట్లు చూస్తామన్నారు.

24th March 1954] [SRI M. RAJESWARA RAO]

"Workmen's Compensation Act ప్రకారం award లు పాసు అయిన తరువాత 2, 3 సంవత్సరములకు కూడా, కార్మికులకు డబ్బు అందడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం కలుగచేసుకోవలసి యున్నది.

"Shops and Establishments Act విషయంలో ఒక మనవిచేయ దలచుకున్నాను. దానిప్రకారం తీసుకొనరావలసిన సమస్యలు కొన్ని ఉన్నవి. ప్రవేటు డిస్పెన్సరీలలో పని చేసే compounders ward boys, nurses and midwives, వీండ్లను ఇష్టము వచ్చినట్లు పంపించివేయడం జరుగుచున్నది. వాండ్లకు ఇచ్చే జీతముకూడ చాల కొద్ది. ఈ Shops and Establishments Act, Minimum Wages Act కూడ వీండ్లకు వర్తించేటట్లు ప్రభుత్వం ప్రయత్నం చేయవలెనని మనవి చేస్తున్నాను. Assistant లేబరు ఆఫీసర్లుచేసేపని చాల సంతృప్తికరముగలేదు. ఈపోస్టులు అనవసరమని తోచుచున్నది. ఈ పనిని డిస్ట్రిక్టు వెల్ఫేరు ఆఫీసరుకే ఒప్ప గించితే డబ్బుకూడ తగ్గుతుంది.

"ఈ appointment విషయంలోకూడ ఒక మనవి చేస్తున్నాను. దీనికి సాధారణంగా డిప్యూటి తహశీలుదారు cadre లోని వారిని వేస్తూఉన్నారు. పబ్లికు సర్వీసు కమిషన్‌వారే మెరిట్‌మీద తీసుకుంటే బాగావుంటుంది అని అనుకుంటాను. ఈ ఉద్యోగాలు హరిజనులకు ఎక్కువగ ఇస్తే బాగా ఉండునని నేను అభిప్రాయపడుతూ ఉన్నాను. ప్రభుత్వంవారు ఈ విషయం జాగ్రత్తగ ఆలోచించి Shops and Establishments Act ప్రవేటు concerns లో అమలు జరుపనట్టి చోటకూడ అమలు జరిపింపుతారని నా ఉద్దేశం."

SRI P. KOTAIAH :—"అధ్యక్షా ! ముఖ్యంగా రెండు విషయాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. Commissioner of Labour వీరి క్రిందఉన్న ఉద్యోగస్థులు కార్మికప్రతినిధులుగా వుంటూ యజమానులనుంచి సాధ్యమైనంత వరకు హెచ్చు ప్రయోజనాలు యేర్పడటానికి ప్రయత్నం చేయాలి. కాని దురదృష్టవశాత్తు యీ Labour Commissioner ఆయన క్రింద వుద్యోగస్థులు, వీరంతా కార్మిక ప్రతినిధులుగా గాక, యజమానుల ప్రతినిధులే అనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించివుంది. యీ అభి ప్రాయమును మార్చుటానికి యేర్పాట్లు చెస్తే కొంత ప్రయోజనం వుంటుంది. యజమానులకు, కార్మికులకు తగాదాలు వచ్చినప్పుడు— అధికారులు Station లో దిగగానే—యజమానుల తాలూకు ప్రతినిధులు, సరాసరి వారిని receive చేసి—వారి బంగళాకు తీసుకొనిపోయి వారితో తిండి తింటారు. ఆ తరువాత బహిరంగముగా మొసలి కన్నీళ్లు కారుస్తారు. అధికారుల దృక్పథములో మార్పు రానంతవరకు—శాసనాలు వున్నంత మాత్రమున, ప్రయోజనం లేదు. ఉదాహరణకు చెబుతాను. 1952 లో

కొంతమంది ప్రేరేపణవల్ల చీరాల I.L.T.D. కంపెనీలో బైటాయింపు సమ్మె జరిగింది. అది అక్రమ సమ్మె అని నిర్ధారణచేసి ప్రకటించటం జరిగింది. అంతవరకు నాకు తెలియదు. ఆ తరువాత, నేను జోక్యం తీసుకొని పరిష్కారమునకు ప్రయత్నము చేద్దామని, ప్రయత్నించాను. విక్టిమైజేషన్ లేక పాతే పనిలో జేరతామని కార్మికులు చెప్పారు. నేను డెవలప్‌మెంటు శెక్రటరీ శ్రీ లోబోగారికి ఒక తంతి యిచ్చాను. Labour Commissioner గారిని చీరాల పంపారు. యీ వ్యవహారం పరిష్కారం చేయవలసినదిగా నేనుగూడ మాట్లాడినాను. సమ్మెలో పాల్గొన్న యే కార్మికుని వుద్యోగము నుండి దొలగించమని చెప్పారు. దురదృష్టవశాత్తు—వారు యేమిచేశారంటే కార్మికులు ఉపన్యాశాలు జేశారని రాళ్లు రువ్వారని, ఇలాంటివి చిన్న చిన్న అరోపణలుచేసి, శిక్షించుటకు పూనుకొని ఆరుగురి అభాగ్య కార్మికులను, వుద్యోగం నుండి తొలగించుటం జరిగింది. దీనిని గురించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంతవరకు యేమీ పలితం జరుగలేదు. నేనుగూడ జోక్యం కలిగించుకున్నాను. సమ్మెలో పాల్గొన్నారనే కారణంచేత వారిని తొలగించారని, సర్వత్ర తెలుసును. ప్రభుత్వం, దీనిని సర్దుబాటు జేయటానికి ప్రయత్నించటంలేదు. ప్రజా సామాన్యం యీ వుద్యోగస్తులకు ఆదరణ యిస్తారనే అభిప్రాయం, యేర్పడటానికి అవకాశం లేకుండావున్నది. I.L.T.D. లో వుద్యోగస్తులకు యిచ్చే జీతాలకంటే, మన Labour Co nmissioner కు యిచ్చే జీతం చాలా తక్కువ. అందువల్ల వీరు కార్మిక ప్రతినిధులుగా మాట్లాడ లేకపోతున్నారు. యీ వుద్యోగస్తులు అంతా కార్మిక ప్రతినిధులనే అభిప్రాయం సరాసరి కలిగించటానికి యేలాంటి మార్పులు తీసుకొని రావాలో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరంవుంది. చీరాల I.L.T.D. కి సంబంధించిన యీ ఆరుగురి కార్మికుల విషయంలో, ప్రభుత్వం సానుభూతితో పునరాలోచించి—ప్రత్యేకంగా కృషిచేసి. సహాయం చేయాలి. Shop Employers Act ఒకటి వుంది. యీ విషయం, ఎవ్వరికీ అర్థముగాదు. Labour Commissioner కు గూడ అర్థముగాదు ఒక చేనేత కుటుంబములో సాధారణంగా ముగ్గురు, నల్గురు వుంటారు. 4 రాటాలు పెట్టుకొని పనిచేస్తూవుంటారు. ఒకే కుటుంబము (ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు) వాళ్లు కలిసి పనిజేసుకుంటే—"10 మంది కనిపిస్తున్నారు 8 గంటలకంటె ఎక్కువ పనిచేయటానికి వీలులేదు.'' అని ఆ ఆఫీసరు చెప్పుతాడు. కుటీర పరిశ్రమలకు, యీ Shop Act ను తొలగించాలి. ఉదహరణకు —యేలూరులోను అనంతపురంలోను. యిట్లా Orders జారీ చేశారు. యీలాంటి చిన్న చిన్న విషయాలుమీద కాగితాలు వస్తే వెంటనే వుత్తరువులు జారీచేయుటకు పూనుకోవాలి. చిత్తూరుజిల్లా, పుత్తూరులో చేనేత పారిశ్రామికులు బజారులో ఎవ్వరికీ అడ్డమురాని విధంగా పడుగులు కట్టుకుంటారు. యీ విధంగా ప్రతిచోట చేస్తూనేవుంటారు. కాని పుత్తూరు పంచాయతీ బోర్డువారు.—వీరిమీద కేసులు పెట్టారు. యీ విషయం శ్రీ తిమ్మారెడ్డి మంత్రిగారికి చెప్పాము. పడుగు అంటే ఇక్కడ డిపార్టుమెంటు

24th March 1954] [SRI P. KOTAIAH]

వారికి ఎవ్వరికీ అర్థమైవుండదు. ఇది గ్రామాలలోవారికి వున్న హక్కు. మదరాసు చాకలిపేటలో చూస్తే యీ పడుగులు బజారులో కనిపిస్తవి. యీ పుత్తూరు విషయంలో సాధ్యమైనంత త్వరగా, నిర్ణయం చెయాలని కోరుతున్నాను. డబ్బు విషయమైతే — ఆలోచిస్తామని చెప్పవచ్చునుగాని యీలాంటి చిన్న చిన్న విషయాలు చేయడానికి అభ్యంతరం యేమివున్నది ? ప్రజలలో మంచి ఆదరణ పెరగటానికి ప్రభుత్వం ప్రయత్నం చెయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI G. LATCHANNA:—"అధ్యక్షా! Labour డిపార్టుమెంటు సనాతనమునుండి యే పద్ధతులలో నడుస్తున్నదో ఆపద్ధతులే సాగుతున్నాయిగాని, ఇంత వరకు తగురీతిగా సంస్కరింప బడలేదనే సంగతి మంత్రిగారికి గూడ తెలుసును. దీనికి కారణం ఎవరైనా చెప్పవచ్చును. కేంద్ర ప్రభుత్వం కాంప్రహెన్సివ్‌గా ఒక శాసనము తయారుచేస్తారు. వాటిని అమలులో పెట్టడానికి చూస్తారు. ఈ కేంద్ర ప్రభుత్వం 1946 నుండి ఇదేపాట ప్రతి సంవత్సరం పాడుతూవస్తున్నది. ఇది తగిన రీతిగా సంస్కరింపబడలేదు. ఈ Labour department ఒక Post office పద్ధతిలో వున్నది. దీనికి సంబంధించిన అధికారులను గురించి శ్రీ కోటయ్యగారు చెప్పారు ఈ వుద్యోగస్తులు యధాతథంగా ఆ orders ను అమలుజరపకపోతే వారిపై Labour commissioners చర్యతీసుకోవలసిన అధికారం వుంది. అట్లాకాకుండా ఒక కార్మికుడుగా మహజరు పెట్టుకొన వలసిన దౌర్భాగ్యస్థితి వారికి యేర్పడింది.

"ఇక రెండవది Factories Act ప్రకారము Labour Welfare Officers ను నియమింప వలసియున్నది. ఆ Factory అధికారి కార్మికులకు చట్టబద్ధంగా సరియైన సౌకర్యాలుచేస్తున్నారా లేదా అని కార్మికుల పరిస్థితులు విచారించి, Factory యజమానులు చట్టబద్ధంగా సరిగా వ్యవహరించ డానికిగాను, ఒక Labour Welfare Officer నియామకమున్నది. గాని, ఈ ఆఫీసరును నియమించే విషయంలో ఆ Factory అధికారే నియమించు కోవలసిందిగా ఉన్నది. ఈ Factory అధికారి ఒక Labour Welfare Officer అనే పేరుతో ఒకతనిని నియమించి అతనిని తన ఆధీనంలో ఉంచుకొనడం జరుగుతున్నది. ఈ విధంగా నియమింప బడిన Labour Welfare Officer తన Factory అధికారిని రక్షించడానికే తోడ్పడతాడుగాని కార్మికుల స్థితిగతులను పరీక్షించి వారిని రక్షించుటకు గాదు. ఈ విధముగా నియమింపబడిన Labour Welfare Officer లేబరు యొక్క కష్టసుఖాలను యే మాత్రము గమనింప జాలడు. కనుక ప్రభుత్వము వెంటనే కనీసము ఈ Labour Welfare Officer ను నియమించే అధికారము Labour Department కే ఇచ్చివేసి ఆ Labour Department కు చెందినటువంటి ఉద్యోగులనే నియమింప చేయవలసియుంటుంది. ఆ ఆఫీసర్ల బదిలీవగైరా Labour Department చేయవలసియుంటుంది. వారిజీతాలు వగైరా వారు యే Factory లో ఎన్నాళ్ళు పని

[SRI G. LATCHANNA] [24th March 1954

చేస్తారో దానిబట్టి ఆ Factory నుండి Labour Department వసూలు చేసి చెల్లించేటటువంటివిధానాన్ని అమలుజరిపితేనే, ఈ Labour welfare Officer Factory లో కార్మికులకు తగినటువంటు సౌకర్యాలు గాని, రక్షణ గాని జరగడానికి అవకాశముంటుంది.

"ఇకపోతే, ఈ Labour Inspector గురించి మనవారందరు చెప్పారు. నిజంగా ఈ కార్మికులకు కనీస వేతనాలు అనేది ఎక్కడ ఎంతవరకు సక్ర మంగా అమలులో ఉన్నదంటే అవి కాస్తచెప్పదగిన పరిశ్రమలలో మాత్ర మె అది అమలులో ఉన్నది. గాని తక్కిన చోట్ల బస్సు ప్రొప్రయటర్ల విషయంలోను మరియితర పరిశ్రమలలోను చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కార్మికులకు సరిగా వేతనాలు ఇవ్వడంలేదు. ఆయజమాన్లు వారిచిట్టాలు, మొదలగు Accounts books లో మాత్రము, ఆ కార్మికుల వేళ్ళముద్ర మాత్రము కన్పిస్తుందిగాని, యథార్థంగా ఈ కనీసపు వేతనాలు కార్మికులకు దక్కడం లేదని లోకానికంతటికి తెలిసిన బహిరంగ రహస్యమని చెప్పు తున్నారు. ఈ బహిరంగ రహస్యాన్ని తగిన విధంగా సంస్కరించడానికి ఆలోచన చేయాలని ప్రభుత్వానికి గత 5, 6 ఏళ్ళనుంచి విజ్ఞప్తిచేస్తున్నప్పటికి, కేంద్ర ప్రభుత్వము ఏదోచెప్పుతుందనే ఆలోచనతో కాలయాపన చేస్తున్నది. సక్రమంగా వారికి వేతనాలు ఇచ్చేటటువంటి చర్యకు పూనుకోవడం దానిని వెంటనే పూనుకోవలసిన అవసరమున్నది. అన్నిటికంటె ముఖ్యమైన విష యము, ఈ ప్రభుత్వం ఈ Labour Department Policy లో రెండు పరస్పర విరుద్ధమైన ద్వంద్వవిధానాలను అవలంభిస్తున్నది. Private Factories లో పనిచేస్తున్న కార్మికులు తాము ఒక Labour Union ను యేర్పరచుకొని ఒ విధంగా తమకష్ట సుఖాలను విన్నవించు కొనుటకు స్వేచ్ఛ ఉన్నది. కొన్ని మునిసిపాలిటీలలో గాని, పంచాయితీ బోర్డులలో గాని, గవర్నమెంటు Factories లో గాని లేక పోతే Central గవర్న మెంటువారు ఎక్కువ shares తీసుకొన్న పరిశ్రమలలో గాని, ఈ స్వేచ్ఛలేదు. గవర్నమెంటుకు సంబంధించి నంతవరకు ఒక Labour Commissioner ఉంటున్నాడు. అతను ఈ కార్మికులకు, Labours సంబంధించిన వ్యవహారము చూసుకొవలసి యుంటుంది. ప్రభుత్వ శాఖలో అక్రమంగా ఒక కార్మికుడు ప్రవర్తించినపుడు, అతనిని శిక్షించడానికి తగి నటువంటి శాసనాధికారాన్ని అమలు జరపడానికి ప్రభుత్వాధికారులు ఉం టున్నారు. మునిసిపాలిటీలలోను పంచాయితీ బోర్డులలోను మొదలగు స్థానిక సంస్థలలోను ఉన్నకార్మికులును, ప్రభుత్వ కార్మికులును. తమ యొక్క కార్మికసంస్థల ద్వారా తమ కష్టసుఖాలను నివేదన చేసుకోడానికి వారికి తగిన స్వేచ్ఛ ఇవ్వక నూటికి 99 మంది Victimization క్రింద వస్తున్నారు. కనుక ఈ చట్టాన్ని సవరించక పోయినట్లైతే ఈ Labour Department యొక్క విధానమంతా నిరుపయోగ మవుతుంది. ఈ 6 లక్షల ప్రజలడబ్బుకూడ ప్రజలకు నిరుపయోగ మవుతుంది. కనుక దీనిని పరిశీలించవలసిందని కోరుతూ విరమిస్తున్నాను."

24th March 1954]

*SRI G. NAGESHWARA RAO:—"అధ్యక్షా, ఈకోతతీర్మానాన్ని
బలపరుస్తూ మాట్లాడుచున్నాను. ఈరోజున factory కార్మికులకు యితర
కార్మికులకు చాల స్వల్పమైన సౌకర్యాలు చేయడానికి ఆలోచిస్తుంది.
బడ్జెట్టులో వీరికొరకు కొంతడబ్బు కేటాయించింది. కాని, అసలు వ్యవసాయ
కూలీల విషయంలో ఏలాంటి సౌకర్యాలు లేవు. వారి స్థితిగతులు, వారి కష్ట
సుఖాలు Labour Department కు ప్రభుత్వానికి పట్టినట్లులేదు. నేడు
వ్యవసాయ కూలీల సంఖ్య రాష్ట్రంలో నూటికి 35% మొదలు 55% వరకు
ఉన్నది. వారిసంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉన్నది. ఈ భూస్వామిక
దోపిడీ విధానమువల్ల రోజురోజుకు రైతులు పేదరైతులుగాను, పేదరైతులు
వ్యవసాయ కూలీలగాను మారిపోవడం జరుగుతూవుంది. అందువల్ల వీరి
సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. వ్యవసాయకూలీలకు ప్రభుత్వం ఏమైన
రక్షణ కలుగజేస్తున్నదా అంటే ఏమిలేదు. అసలు రాష్ట్రములో రాష్ట్ర
వ్యవసాయ కూలీల సంఘమనేది 7, 8 సంవత్సరములనుండి, 1 లక్ష సభ్య
త్వము కలిగి ఎంతో ఆందోళన చేస్తున్నప్పటికి, ప్రభుత్వము వారివిషయంలో
యేమాత్రము శ్రద్ధతీసుకోలేదు. అదేవిధంగా ప్రతి జిల్లా సంఘం
ద్వారాను ప్రతి తాలూకా సంఘము ద్వారాను తమ కోర్కెలను విన్న
వించుకొంటూ యున్నారు. కాని ప్రభుత్వము వారి విషయమై పట్టిం
చుకోవడం లేదు. తరువాత వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు విష
యంలో చాలా అన్యాయం జరుగుతున్నది. మా తూర్పు గోదావరి జిల్లాలో
కొత్తపేటతాలూకాలో పులిదిండి అనే గ్రామమున్నది. ఆ గ్రామంలో, రోజుకు
10-11గంటలు వీరిచేత పనిచేయించుకొంటూ 0-4-0 కూలియిస్తున్నారు అనేది
ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తున్నాను. చిత్తూరు జిల్లాలో యిప్పటికి 0-3-0
కూలి యిచ్చే గ్రామాలు కూడా ఉన్నాయి. ఈ వ్యవసాయ కూలీల
కుటుంబాలలో 5, 6 మంది ఉంటే, ఒకడు మాత్రము పనిచేసి సంపాదించి
తక్కినవారందరిని పోషించవలసియుంటుంది. ఈవిధంగాఉంటే వారి కిచ్చే
టటువంటి యింత తక్కువ కూలీతో ఏ విధంగా వారి కుటుంబాలు
జీవించగలవో వారు ఎంత బాధపడుతున్నారో కొంత ఆలోచించవలసిందని
కోరుతున్నాను. నెలకు 10 రోజులు పస్తుండేటటువంటి కుటుంబాలు కూడా
వున్నాయి. భూస్వాములు వారి పొలములలో పనిచేసేటటువంటి వ్యవసాయ
కూలీలను చాలా అధ్వాన్నంగా చూస్తున్నారు. కూలీలు, తమను యిళ్లస్థలము
నుండి లేపివేస్తారేమోనని అప్పులు యివ్వరేమోనని భయపడి, ఈ దోపిడీవిధా
నానికి గురిఅవుతున్నారు. వారికి యేలాంటి రక్షణ లేకుండాయున్నది. కరువు
రోజులలో కూలీలకు అప్పులుయిచ్చే దాతలులేరు వీరికి భూములు లేవని
అప్పులు యివ్వడంలేదు. బేంకులలోగాని, Co-operative Societies లో
గాని ఈ credit సహకార సంఘములలోగాని. వీరికేలాటి సహాయం జరగడం
లేదు. వారికి భూములు లేవనిచెప్పి వారికెవరు అప్పులు యివ్వడంలేదు. ఈ
విధంగా వీరు నానాబాధలు, యిబ్బందులు పడుతున్నారు. ఈనాడు వ్యవ
సాయ కూలీల వర్గమనేది దిక్కులేకుండా, ప్రభుత్వదృష్టికి రాకుండా ఉన్నా
రనే విషయం మీ యందరి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ వ్యవసాయ

కూలీల గురించి వారికి రక్షణ కలిగించేచట్టం ఏమీలేదు. అందుచేతనే ఈ రోజున కేంద్రప్రభుత్వం కనీస వేతనాల చట్టాన్ని వ్యవసాయ కూలీలకు కూడా అనువర్తింపచేసి మన రాష్ట్రములో కనీస వేతనాలను నిర్ణయించాలని కోరుతున్నది. కనుక ఈ కనిస వేతనాలను నిర్ణయించి, యితర కార్మికవర్గానికి ఎటువంటి రక్షణ యివ్వబడినదో వీరికికూడ అటువంటి రక్షణలు యిస్తూ కనీసవేతనాల చట్టాన్ని వెంటనే చేయాలి. తరువాత వీరికి అప్పుల విషయంలో ఈ Credit Societies సహాయము చేయునట్లు ఆ చట్టములో ఒక రక్షణ కలుగజేయాలి. కొన్నిచోట్ల పల్లెటూళ్లలో—పాలెళ్ళు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు. కాని వీళ్ళకు జీతాలు చాలాతక్కువ. సంవత్సరానికి 15 రోజులైనా సెలవులేదు. కనుక పాలేళ్ళ కనీస జీతాలనుకూడా నిర్ణయించి దానిని యీ గ్రామాలలో అన్నిచోట్లకూడా అమలు జరిపించాలి. పనిగంటలుకూడా నిర్ణయించాలని కోరుచున్నాను. వ్యవసాయ కూలీలు యీనాడు దిక్కులేకుండాఉన్నారు, కనుక వారిని రక్షించడానికిగాను, ప్రభుత్వము శ్రద్ధతీసుకొని వెంటనే ఈ విషయమంతా పరిశీలించి enquire చేసి, వీరికి కనీసవేతనాలనే ఒక రక్షణను ఆ చట్టములో పొందువరచాలని కోరుతూ విరమిస్తున్నాను."

SRI S. NARAYANAPPA:—"అధ్యక్షా, ఈ కార్మికవర్గ శాఖకు సంబంధించిన డిమాండులో చూపించబడిన మొత్తము ఆరులక్షలు అయినను, యిది చాలా స్వల్ప మొత్తమని సభ్యులు భావించుచున్నారు. అయితే యీ మొత్తము స్వల్పమయినప్పటికిని, యీశాఖ చాల అతి ముఖ్యమయినదని వ్యక్తమవుతున్నది. కారణమేమిటంటే యీ శాఖ దేశములోని పారిశ్రామిక వర్గానికి సంబంధించినదిన్నీ, వారి జీవనభృతిని, యితర సౌకర్యములు కలుగజేసేశాఖ అయినందువల్ల, యిది చాలా ప్రధానమైన శాఖ అని చెబుతున్నాను. రాష్ట్రములొ పరిశ్రమలు రెండు విధములు. పెద్ద యంత్రాగారముల పరిశ్రమలు, రెండవది గృహపరిశ్రమలు. పారిశ్రామికవర్గానికి చెందినవారు, పై రెండు తరగతులుగా వున్నారు. చేనేత, రంగువేయుట, చాపలల్లుట, బుట్టలు తయారుచేయుట, తోళ్ళ పరిశ్రమ మొదలగువాటిలో పనిచేయు పారిశ్రామికులు, గృహపరిశ్రమలలో పనిచేసేవారు, నూలు, బట్టలమిల్లులు, యినుము, ఉక్కు పెద్దపెద్ద ఫ్యాక్టరీలలో శ్రామికులు పనిచేయుచున్నారు. ముఖ్యంగా రైతులు తరువాత యీ కార్మికవర్గము ప్రధానమైనది. ముడి పరుకులను వస్తురూపమున తయారుచేసి ప్రజలకు అందించువారు శ్రామికులు. రాష్ట్రములో యే పని తలపెట్టినను, కార్మికవర్గములేనిది, పనిజరగదు కాబట్టి, ప్రభుత్వము యీ కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారి యిబ్బందులు తీర్చుటానికి ప్రభుత్వము కృషిచేయాలని మనవి చేస్తున్నాను. ఈసభలో చాలామంది సభ్యులు యీ డిమాండుపైన ఉపన్యశించారు. ఈ ఉపన్యాసాలనుబట్టిచూడ పరిశ్రమల యజమానులకున్నూ అందులో పని చేయు కార్మికులకున్నూ తీవ్రంగా తగాదాలు, పోరాటాలు, విభేదాలు కలిగినవని వ్యక్తమగుచున్నది. అందులో పనిచేయు ఏ కొందరు ఉద్యోగులయొక్క లోపాలవల్ల ఇటువంటి తగాదాలకు కారణమవుతున్నదని స్పష్టమగుచున్నది.

24th March 1954] [SRI S. NARAYANAPPA]

ఇంతవరకు వచ్చిన తగాదాలు, పోరాటాలు ప్రభుత్వదృష్టికి ఎప్పటికప్పుడు తేబడుతున్నవి. ఈ తగాదాలకు ముఖ్యకారణము పరిశ్రమల యజమానులు స్వార్థపద్ధతి నవలంభించుటవలనేనని ఋజువగుచున్నది. ఈ తగాదాలను రూపుమాపటానికి ప్రభుత్వము సక్రమమైన చట్టాలను నిర్మాణముచేసి, యజమానులకు కార్మికులకు మధ్య తగాదాలకు దోవతీయకుండా, యీ పరిశ్రమలు సక్రమ పద్ధతులలో నడిపించటానికి చట్టరూపములో ఏర్పాటుచేయటానికి ప్రభుత్వము తగు శ్రద్ధవహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"అంతేకాకుండా Factories Act అని ఒకటి ప్రభుత్వము అమలు పరచు చున్నది. Factories Inspectors, Boiler Inspectors అని వున్నారు. వీరు సంవత్సరంలో ప్రతిజిల్లాలోవున్న Factories ను Boilers ను inspection కొరకు వెళ్ళుతూవుంటారు. వీరు ఎప్పుడో ఒక పర్యాయము అకస్మాత్తుగా అక్కడ క్యాంపుచేసి ఆ factory ని తనిఖీచేసే పద్ధతికూడా వున్నది. Factories యజమానుల నుండి ప్రతి సంవత్సరము యీ Inspectors మామూళ్ళు అని సంవత్సరానికి యింత అని తీసికుంటారు. అందువల్ల అక్కడ Factories లో వున్న తగాదాలు బైటకురాకుండా అట్టే నట్టిపెట్టుటకున్న యీ యజమానుల అక్రమ పద్ధతిని సమర్థిస్తూ వుంటారు. ఈవిషయము బహుశ సభ్యులలో చాలమందికి తెలుసును, అనుకుంటాను. ఈ యజమానులు యీ సొమ్ము ఎక్కడమంచి యీ Inspectors కు మామూళ్ళరూపములో యిస్తున్నారో గ్రహించాలి. కార్మికుల నోళ్ళుకొట్టి, వేతనాలు వృద్ధిచేయకుండా యీ యజమానులు స్వార్థబుద్ధితో అక్రమ లాభాలను గణించివేసుకుంటున్నారు. Factory Inspectors వచ్చినప్పుడు ఆయా పరిశ్రమలకు సంబంధించిన వాటిలో పనులు సక్రమంగా నడచుచున్నదని certify చేయించు కొంటున్నారు. తనిఖీ ఆఫీసర్లుగా వున్న యీ Inspectors మామూళ్ళు పుచ్చుకొని, కార్మికులు తమకష్టాలు చెప్పుకోటానికి కూడ ముందుకురావడానికి అవకాశాలులేకుండా చేసే యీ అక్రమపద్ధతిని ప్రభుత్వము అరికట్టి యీ పద్ధతులను రూపుమాపాలని మనవి చేస్తున్నాను.

"తరువాత Shops Act అని ఒకటి వున్నది. అందులో Labour Inspectors అని ఉద్యోగులు పనిచేస్తూ వున్నారు. గృహపరిశ్రమ క్రింద లెక్కబడిన చేనేతపరిశ్రమ ఒకటివున్నది. చేనేతపరిశ్రమలో యింటిలోవున్న కుటుంబములోని పిల్లలతోసహా పనిచేయిస్తూ వుంటారు. ఈ గృహపరిశ్రమ విషయములో చిన్నపిల్లలు, బాలురు బాలికలతోసహా తోడుట, చుట్టుట, అంటు పోయుట యీ పనులుచేస్తువుంటున్నారు. ఇవికాక సైజింగు యంత్రాలలో పిల్లలు పనిచేస్తూవున్నారు. కుటుంబములోని పిన్నలు, పెద్దలు అందరుచేరి పనిచేస్తేగాని, ఆ కుటుంబానికి జీవనము గడువదు. ఈ స్థితిలో Shops Act యీ చేనేతపరిశ్రమమీద పనిచేసేవారికిగాని, నూలును డోరీ చేయించు పరిశ్రమమీద పనిచేసేవారికిగాని వర్తించకుండాను, వీరికి సదుపాయము

కలుగజేయవలయునని విజ్ఞప్తిచేస్తున్నాను. చేనేతవారు చేనేతకు సంబంధించిన యితర పనులమీద పనిచేయువారికి యీ చట్టపు ప్రస్తుతపు నిర్బంధములు నాకుబాగా తెలిసినందున యీ విషయము ప్రభుత్వ దృష్టికి తెచ్చినాను. ఈ చేనేతపరిశ్రమకు అనంతపురముజిల్లాలో ఉరవకొండ కేంద్రము. ఈ Shops Act అన్వయమునుండి చేనేతపనివారిని తొలగించమని కోరుతున్నాను. భారతదేశ దక్షిణాపథమున యీ చిన్న పరిశ్రమలు ఎక్కువగా వుంటున్నవి. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో మనమున్నప్పుడు, నేను శాసన సభలో యీ విషయము అనేకసార్లు చెబుతూ వచ్చాను. ఆంధ్రదేశములో కన్న ఎక్కువ Factories దక్షిణ దేశములో వున్నవి. ఆంధ్ర దేశములో Factories తక్కువ. ఎక్కువమంది కార్మికులు పనిచేయడంలేదు. ఇతర పరిశ్రమల యజమానులుగాని, యీ Factory యజమానులుగాని, అయా పరిశ్రమలలో పనిచేయు యీ కార్మికులను ఎందుకు పనికిరానివాళ్ళని, వీరి యందు చాల నిర్దాక్షిణ్యాభావము చూపించు చున్నారు. ఈ కార్మికవర్గానికి గృహవసతి గాని, భూవసతిగాని, వైద్య, విద్యా వసతులు ఏ విధంగాను లేవు. పనిచెస్తేనేగాని జీవనముసాగదు. దేశములో ప్రధానమైన యీ కార్మికవర్గమును ప్రభుత్వమువారు నిర్లక్ష్యముచేయక గుర్తించి, యజమానులవల్ల యీ కార్మికులకు, భూవసతి, గృహవసతి, ఆరోగ్య వసతులు కల్గించి వారికి సర్వీసు conditions యేర్పాటుచేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందుకు ఇక్కడ ఒక ముఖ్యవిషయమును మనవిచేస్తున్నాను. కార్మికుడు ఏ రోజున పనికి పోకపోతే, అతనికి ఆ రోజున జీతముకాని, కూలిగాని వుండదు. ఏ రోజుకు ఆ రోజు తెచ్చుకునే వేతనముమీద ఆధారపడేవారికి, జబ్బుచేసిన, వీరి కుటుంబ పోషణ ఏ విధంగా జరుగుతుందో ప్రభుత్వము గుర్తించి యీ విషయము అతి జాగ్రతతో పరిశీలించి యీ కార్మికులకు తగు సహాయము చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే Shops Act సక్రమ పద్ధతిలో అక్రమాలు జరగకుండా అమలుజరిగేటట్లు చేయాలంటున్నాను. గృహపరిశ్రమయని పేరుపొందిన చేనేత పారిశ్రామికుల విషయములో పై చట్టము వీరికి వర్తించకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ చేనేత పారిశ్రామికులకు యీ చట్ట అన్వయములో వున్న కష్టాలను తొలగించటానికి తక్షణ చర్య తీసుకావాలని ప్రభుత్వాన్ని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

SRI V. SRI KRISHNA:—"అధ్యక్షా! నాకు యిచ్చిన వ్యవధి అయిదు నిమిషాలే అయినందువల్ల నేను ఒక్క విషయము మాత్రమే మాట్లాడదలచాను. రాష్ట్రములో పనిచేస్తున్న Labour Conciliation Machinery, అందులో వున్నలోపాలు, వాటిని సవరించ వలసిన అవసరం మాత్రమే చెప్పదలచుకున్నా. లేబరు కమీషనరు, లేబరు కన్సిలియేషను ఆఫీసర్లు, ఫ్యాక్టరీ ఇనస్పెక్టరు, వారు స్వతంత్రముగా వ్యవహరించే అధికారాలు లేవు. వారికి యిచ్చిన అధికారము స్వల్పమే అవటం

వల్లనూ, యజమానులకు ప్రభుత్వంలో పలుకుబడి హెచ్చు కావడము వల్లనూ, కన్సిలియేషను జరిపి పరిష్కరించడములో అధికజాగు మూలము గానూ వివాదాలు హెచ్చడం, అనివార్యంగా సమ్మెలకు దారి తీయటం జరుగుతోంది. ఈ కార్మికులకు యజమానులకు వుండేటటువంటి తగాదాలు త్వరలో న్యాయంగా పరిష్కరించటానికి ప్రభుత్వం పూనుకుంటే అది చాలా వరకు ఇదివరకే పరిష్కారము అయివుండేవని నా అభిప్రాయము. సమ్మెలకు అవసరము వుండేది కాదు.

"ఉదాహరణకు మా గుంటూరులో టౌను మునిసిపల్ కార్మికులు 500 మంది సమ్మె చేస్తున్నారు. ఇంటి దగ్గర వెట్టిచాకిరీ చేయలేదనే కక్షతో ఇంజనీరు పదకొండు మంది గ్యాంగు కూలీలను పనినుండి తొలగించి, వారి స్థానే యితరులను నియమించటం జరిగింది. మునిసిపల్ హెల్తాఫీసరు, హెల్తు డిపార్టుమెంటు కార్మికులను పెంచాలని కోరితే కౌన్సిలు మలేరియా నివారణ కార్మికులను 17 మందిని ఏప్రిల్ 1 వ తేది నుండి తొలగించ తీర్మానించింది. మునిసిపల్ కమీషనరు, రాష్ట్ర అధికారులు, కలెక్టరు అందరు ఈ చర్య అక్రమమని అంటున్నా, ఒక్క యింజనీరు పెత్తనం వల్ల ఆ కార్మికులకు పనిపోయింది. యితర సభ్యులు చెప్పినట్లు ప్రభుత్వ సిబ్బంది విషయంలో స్థానిక సంస్థల సిబ్బంది విషయములో లేబరు డిపార్టుమెంటు జోక్యం చేసుకోరాదనే సూత్రం వల్ల, లేబరు కమీషనరు సైతం న్యాయం అనుకున్నరీతిగా పరిష్కరించే అవకాశం లేకపోయింది. లేబరు కమీషనరు పరిష్కరించుకోవలసిందిగా అధికార్లకు తెలియజేసి అందునిమిత్తము సమ్మెను 23వ తేదీవరకు వాయిదావేయవలసిందిగా యూనియనును కోరడం జరిగింది. కార్మికులు దాని కంగీకరించి వాయిదా వేశారు. మంత్రిగారికి చెబితే మరొక మాసం గడువు అడుగుతున్నారు. ఈ విధంగా కాలయాపన చేయాలనేదిగా కనబడుతున్నది. చివరకు ఈ మునిసిపల్ కార్మికులను తొలగించడం అన్యాయం, అక్రమమని లేబరు కమీషనరు, కమీషనరు ఇంకా యితర లేబరు ఆఫీసర్లు అభిప్రాయమిచ్చారు. నేటి వరకు వారి అభిప్రాయాన్ని మునిసిపల్ ఇంజనీరు కాతరు చేయలేదు. కార్మికులను జేర్చుకోలేదు. ఎన్నిసార్లు వెళ్లి represent చెసినను యింతవరకు చేర్చుకొన నందున, వారు సమ్మె చెయ్యటం జరిగింది. ఈ తగాదా పరిష్కారం గాకుండా కాలయాపనమాత్రం చెయ్యడం జరుగుచున్నది.

"తరువాత హేమలత టెక్స్‌టైలుమిల్సు విషయములో ఒకసంగతి చెబుతున్నాను. దీనిలో రిట్రెంచిమెంటు ప్రారంభించారు. నూటయిరవైమంది workers ను తీసివేయాలని తమ హెడ్డాఫీసు నుండి ఉత్తరువులున్నట్లు సెక్రెటరీ వర్క్సు కమిటీ ముందు చెప్పాడు. పైనుంచి ఆర్డర్లువస్తే సూటిగా అదే చెప్పి తీసివేయటానికి పూనుకోక, వక్రమార్గము లవలంబిస్తున్నాడు. పర్మనెంటు పనివారిని తొలగించి టెంపరరీగా వేయటం, తరువాత కొంత కాలానికి అసలు తీసివేయటం జరుగుతోంది. చీటికి మాటికి అనవసర

[SRI V. SRI KRISHANA] [24th March 1954

వార్నింగులు, Show Cause నోటీసులు జారీచేస్తున్నారు. ఈ విధంగా మిల్లు మేనేజిమెంటువారు యీ కార్మికులయెడ చేస్తున్న అక్రమాలు యిక్కడ మీకందరకూ తెలుపుతున్నాను. దినమునకు 5, 6, 8 మందిని తీసివేస్తున్నారు. పై అధికారులకు తెలియజేస్తే, ఏ విధమైన చర్య తీసికోలేదు. ఇప్పటికి రెండు సార్లు లేబరు కమీషనరుకు ఫిర్యాదు చెయ్యడం జరిగింది. చాలా సార్లు స్థానిక అధికార్లను నేను స్వయముగా కూడా కలుసుకున్నాను. కాని ఆ తగాదా ఏ విధంగానూ పరిష్కారము కాలేదు. కార్మికులను పనిలో చెర్చుకోలేదు. ఈ తగాదా పరిష్కారము ఎట్లు చెయ్యవలసినదిన్నీ వారికేఅర్థము కాలేదు. యూనియన్ తరపున వెళ్లి అడిగితే individual cases గా యూనియన్ సమస్యగా తీసుకోమని సలహా యిచ్చారు. వారి అసహాయ స్థితి వెల్లడయింది. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పదలచాను. కార్మికులమీద యజమానులకు ఏ చర్య తీసుకోటానికైనా అధికారం వుంది. కాని ఒడంబడికలు తిరస్కరించిన యజమానిని కూడా యేమీ చెయ్యజాలని అసమర్థత ప్రభుత్వానికి పట్టింది. ఒక ఉదాహరణ మీ దృష్టికి తేవడం అవుసరం. ఈ సమయములో ప్రగడ కోటయ్య గారు ఇక్కడ హాజరుగాలేరు. వారు వుంటే బాగుండును. అసలు చీరాలలో జరిగిన సందర్భములు, వివరాలు లేబరు కమీషనరు గూడా విచారించటానికి స్వయంగా వచ్చారు. ఈ విషయంలో యూనియన్ అధ్యక్షుడు శివయ్య గారు, యింకా యితర కార్మిక ప్రతినిధులు ప్రగడ కోటయ్యగారితో సహా కమీషనరు పరిష్కరించే సందర్భంలో వున్నారు. కార్మికులను తొలగించరాదనే షరతుపై పరిష్కారం విరమించబడింది.

"అసలు చీరాల I. L. T. D. కంపెనీ కార్మికుల సమ్మె ఎందువల్ల జరిగిందో ఆలోచిద్దాం. I. L. T. D. మేనేజరు వద్దకు కార్మికులు తమ demands ను గురించి విన్నవించు కొనేందుకు వెళ్లగా 'Get out' అని అన్నాడట. వాళ్ళు అప్పటికప్పుడు Spontaneousగా బైతాయింపు సమ్మె చేశారు. కార్మికులను సమ్మెకు ఎవరు ప్రోత్సహించారనే నింద ఆనాడే కొందరు వేశారు. ప్రచారం చేశారు. వారెవరంటే మిల్లు యజమానులైన తెల్లదొరలూ, వారి అనుయాయులుగా వుండే కొందరు దొరల bootlickers. అలాంటి నిందల్నే కార్మికులపైనవేస్తూ ఆ కాటగరిస్‌లో జేరకుండా జాగ్రత వహించ వలసిందిగా కోటయ్య గారికి నామనవి. కమీషనరు సైతము యజమాని ప్రవర్తనను ఖండించాడనే విషయం గుర్తుకు తెస్తున్నాను."

SRI PRAGADA KOTAIAH:— "శ్రీ కృష్ణగారు అనుసరించే వ్యవహారాలలో వారు కొంచెము తొందర పడుచున్నారనుకుంటున్నాను. స్వయముగా వారడగటం జరిగింది. కార్మికులను సమ్మె చేయండని ప్రోత్సహించినవారు ఎవరో నేను చెప్పనవుసరంలేదు. ఎవరైనా సరే కార్మికుల సమ్మె చేయకుండా ప్రయత్నించడం అవుసరమంటున్నాను."

24th March 1954]

SRI V. SRI KRISHNA:—"తరువాత కార్మికుల యూనియన్ అధ్యక్షులు, లేబరు కమీషనరు వెళ్లి యీ కార్మికులను చేర్చుకుంటాము యిక మీద తీసివేయము అను హామీ ఆ మేనేజిమెంటు వారి వద్ద నుంచి హామీ పుచ్చుకొన్న తరువాత సమ్మె విరమించటం జరిగింది. అప్పటినుంచి ఆరుగురు కార్మికులను తొలగించటం జరిగింది. ఇదివరకు వుమ్మడి మద్రాసురాష్ట్రంలో వున్నప్పుడు నేను లేబరు కమీషనరుకు రెండు సార్లు represent చెయ్యటం జరిగింది. తరువాత అప్పటి Industries Minster కృష్ణరావు గారితో కూడా ఈ విషయాలను చెప్పాము. తిరిగి ప్రస్తుత ఆంధ్ర మంత్రి ఆ ప్రాంతాలకువచ్చినప్పుడు ఇటీవల మెమొరాండం యివ్వడం జరిగింది. కార్మికులకు యీనాటివరకు ఏ విధమైన Protection లేదు. ఈ స్థితిలో వారి సంగతి పట్టించుకోలేదని అవాకులు చవాకులు కోటయ్యగారు విరమించుకోటం యుక్తము. ఈ తగాదాలు శీఘ్రంగా పరిష్కారం కావాలంటే Conciliation Machinery ప్రభుత్వయంత్రాంగము సక్రమ పద్ధతులలో నిర్వహించాలి. ఈ మధ్యవర్తి యంత్రాంగాన్ని సంస్కరించాలి. అప్పుడే యీ కార్మికుల తగాదా పరిష్కారము కావడానికి వీలు వుంటుందని చెబుతూ, విరమిస్తున్నాను."

SRI P. PUNDARIKAKSHA CHARYULU:—"అధ్యక్షా, నేను ప్రత్యేకంగా Rural అనగా గ్రామీణ నియోజకవర్గం నుండి వచ్చిన వాడిని. అందుచేత, నేను non-factory labour ను గురించి మాట్లాడ దలచుకొన్నాను. చాలమంది నోటివెంట human labour కంటె Capital లేదు, man-power కంటె power లేదు అని వింటూవుంటాము. కాని గ్రామాభివృద్ధి అందరూ కోరుతున్నామని చెబుతూవుంటాము. గ్రామాల్లో కాయకష్టాలుపడి పనిచేసేవారినిగురించి ప్రభుత్వం యెంతవరకు ఆలోచిస్తోందని మనం ఆలోచించాలి. శ్రీ ప్రకాశంపంతులుగారు గ్రామోద్ధరణ అనిచెప్పి (Firka Development scheme అనికూడా) గ్రామాభివృద్ధికోసం పూనుకొన్నందులకు వారిని నేను అభినందిస్తున్నాను. కాని ముఖ్యంగా ఈ గ్రామాలలోవుండే agricultural labourers, వారు నూటికి ముప్పదిమంది వుంటారు. వారినిగురించి తలచినవారే లేరు. ఎన్నో వుపన్యాసాలు యివ్వటమే కాని యిరతవరకు ప్రభుత్వము యేమిచేసింది అని ఆలోచించలేదు. వీళ్ళు కాకుండా, 'గ్రామానికి ముఖ్యావసరమైన artisan labourers, skilled labourers వున్నారు. దానిలో వేలాదివేల ప్రజలువున్నారు. ఇంతకు ముందు, Industries Demand మీద సభ్యులు మాట్లాడుతూ, యింకా ఎంతోమంది పనివారు వున్నారని చెప్పారు. వారు యెవరంటే, వడ్రంగులు, కమ్మరులు, కుమ్మరులు, కంసాలులు, తాపీ పనివారు మొదలగువారు. వీరికి వచ్చే ఆదాయం చాలా తక్కువ. వీరు ప్రతిదినమూ కాయకష్టములు పడి, దినమూ యే నాల్గణాలో, ఆరణాలో, ఎనిమిదణాలో కూలి సంపాదిస్తూంటే, వారు వకపూటకూడ తిండితినడానికి అవకాశంలేకుండాపోతున్నది. ఆ విధంగా

[24th March 1954

[SRI P. PUNDARIKAKSHA CHARYULU]

వారు కాయకష్టాలుపడి చేసినఫలితంకూడా అనుభవించడానికి అవకాశము లేకుండా పోతున్నదని ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

"ఆస్తికలవారికే కాని, లేనివారికి, Rural credit Societies గాని, మరే సొసైటీలుగాని, వుంటే అవన్నిటిలోనూ వీరికి అప్పులు యిచ్చేవారు లేరు. దినదినం యే ఆరుఅణాలో, యెనిమిదిఅణాలో సంపాదించే వీరు నూటికి, 25 వంతులకు పైగా వడ్డీ చెలిస్తూ సంవత్సరం పొడుగునా రు 10 లకు రు 10 లు వడ్డీయిచ్చిన వారువున్నారు. వారిని వుద్ధరించడానికి ప్రభుత్వము Enquiry Committee వేస్తుందో Prohibition Enquiry Committee లాంటి మరి యేయితర పెద్దమనుష్యుల Committee వేస్తుందో కాని, ప్రభుత్వం వారిని వుద్ధరించడానికి, పూనుకొంటుందని ఆశిస్తున్నాను.

"గ్రామాలలో చిన్న చిన్నమర మిల్లులు Jute Factories Rice Mills, Oil Mills మా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వున్నాయి. వాటిలో కార్మికులు పని చేస్తున్నారు. వారినిగురించికూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని నేను మనవిచేస్తున్నాను.

"తరువాత మా శ్రీకాకుళం జిల్లాలలో కొన్నిచోట్ల మాంగనీసు (manganese mines) గనులు వున్నాయి. ప్రభుత్వందగ్గర Contract తీసుకొని, వాటిపైన యజమానులు పని చేస్తున్నారు. వీరిక్రింద వేలాది వేలకార్మికులు వాటిలో పని చేస్తున్నారు. వీరిగతి చాలా అధోగతిలోవుందని మనవి చేస్తున్నాను.

"మా జిల్లాలో బొబ్బిలిలోనూ, సీతా నగరంలోనూ రెండు Sugar Mills వున్నవి. వాటిలోవుండే కార్మికుల స్థితి, చాలా అధోగతిలోవుంది. ఈ మధ్య Tribunal ఒక award యిచ్చింది. వారు దానిని అమలుచేయడానికి, అక్కడవున్న మిల్లు యజమానులు చాలా వ్యతిరేకంగా వున్నారు. కాని, కనీసము ఆ award లోని విషయాలను అమలు చేయాలని నేను మనవి చేస్తున్నాను.

"ఇక, Motor workers, వారి యజమానుల దయమీద ఆధారపడి వుంటారు. ఏ రోజున ఆ యజమానులు పొమ్మంటే, ఆ రోజున వారు వెళ్లి పోవాలి. ఈనాడు elementary school teachers కు managers 3 months' notice కావాలని 'on either side' ప్రాతిపదికవుందో, అదే విధంగా యీ Motor (పరిశ్రమ) unions లో పనిచేసే conductors, drivers, cleaners కు at least three months' notice వుండాలి. వారికి 3 months pay యిచ్చి, పొమ్మనమనాలి గాని, వెన్వెంటనే వారిని పొమ్మన మంటే అది చాలా అన్యాయమని నేనుమనవిచేస్తున్నాను. అందుచేత, వారికి తగు రక్షణ కలిగించాలని కోరుతూ, యింతటితో నేను విరమిస్తున్నాను."

24th March 1954]

*SRI G. YELLAMANDA REDDI.— " అధ్యక్షా! యీ Cut motion ను బలపరుస్తూ, నేను రెండు మూడు ముఖ్యవిషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచాను.

" ఈనాడు యజమానులు కార్మికులు మధ్య వచ్చిన తగాదాలు విషయంలో ప్రభుత్వం యజమానుల వైపున నిలబడుతోందని అనేకనిదర్శనలు వున్నవి. నెల్లూరు జిల్లాలో ఒక బస్సుల యజమానికి 70 బస్సులు వున్నవి. ఆ సంస్థపేరు నజారియా మోటారు సర్వీసు. అక్కడ పనిచేస్తున్న కార్మికులు యజమానుల మధ్య అనేక తగాదాలు వస్తున్నవి. యీ రోజున కార్మికుల కోర్కెలకు యేలాంటి జవాబు చెప్పకుండావుంటూన్నారు. నెలూరు జిల్లా కలెక్టరుగా అప్పుడున్న శ్రీరామకృష్ణగారి సమక్షంలో ఒక ఒడంబడిక కూడా చేసుకొని దానిమీద సంతకాలు చేసిన తరువాత ఆ ఒడంబడికను సుమారు రెండు సంవత్సరాలయినా యజమానులు అమలు జరపలేదు. యీ విషయాన్ని ట్రిబ్యునల్‌కు పంపించాలని అనేక సమయాల్లో లేబరు యూనియన్‌వారు మెమోరాండాలు పంపించారు. కాని దానిమీద ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారు. Composite State లో ఉన్నప్పుడు రెండు మూడు ధఫాలు Labour Commissioner కు వాళ్ళు చెప్పుకొన్నారు. ఆంధ్ర రాష్ట్రం యేర్పడిన తరవాతకూడ నెల్లూరు నుంచి మోటారు బస్ యూనియన్‌వారు కార్మిక మంత్రిగారికి చెప్పుకొన్నారు. గవర్నరుగారు మొన్న నెల్లూరు వచ్చినప్పుడుకూడా ఈ విషయాన్ని ట్రిబ్యునల్‌కు పంపించాలని కార్మికులు మెమోరాండము యిచ్చారు. కాని యింతవరకు యీ విషయములో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేదు. సమ్మె జరిగిన సందర్భంలో యజమానుల ప్రక్కనున్న కొద్ది కార్మికులచేత ట్రిబ్యునల్‌కు పంప నవసరము లేదని వ్రాయించుకున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడైనా సరే ప్రభుత్వం ఈ విషయంలో ఒడంబడికను అమలు జరిపించడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. అనేక విధాలుగా వారు విజ్ఞప్తులు పంపుకొని విధిలేక వారు సమ్మెచేస్తే మాత్రం యజమానుల తరఫున ప్రభుత్వం ఉండి కార్మికులను అరెస్టు చేయడం జరుగుతున్నది. అసలు సంఘాలు అనేవి కార్మికుల యొక్క రక్షణ కోసం యేర్పడినవి. కార్మికులను రక్షించడానికి ప్రభుత్వం వారు 100 కి 5 పాళ్ళయినా ప్రయత్నించకపోతే కార్మికులు ప్రభుత్వానికి సహాయం ఇవ్వడం జరగదు. ఇప్పుడైనా ప్రభుత్వం దాన్ని ట్రిబ్యునల్‌కు పంపిస్తారని ఆశిస్తున్నాను. బుచ్చిరెడ్డిపాలెంలో బస్సు యజమానులు నోటీసు లేకుండా కార్మికులను తీసివేస్తే లేబర్ ఆఫీసరు కలగ చేసుకోలేదు. కార్మికులకు యజమానులకు వచ్చిన తగాయిదాలలో కనీసం 100 కి 10 వంతులు అయినాసరే, ప్రభుత్వంవారు, కార్మికుల పక్షం పనిచేసి వాళ్లకు తోడ్పడాలని చెప్పుతున్నాను. ఈ Labour Officer లు యజమానులయొక్క మాటలకు లొంగిపోయి కార్మికులయొక్క విన్నపాలను వినేస్థితిలో లేరు. అదే రకంగా బీడి వర్కర్ల విషయం చాలా దారుణంగా ఉన్నది. వేల కొద్ది కార్మికులు పనిచేస్తున్నారు. మార్కండేయ

A-15

[*SRI G. YELLAMANDA REDDI] [24th March 1954

అవార్డు ప్రకారం జాడీ బీడి సాదాకు 14 అణాల మొదలు రూ. 1-2-0 లు వంతున ఇవ్వమని చెప్పారు. ఫ్యాక్టరీ ఓనర్సు వాళ్ళు యేజంట్ల ద్వారా కొత్త ఫ్యాక్టరీలను స్థాపించి యీ కార్మికులలో కార్మికులకు పోటీ తీసుకు వచ్చి, కార్మికులను తక్కువ జీతాలకు వినియోగించుకొని యీ award ను అమల్లో పెట్టకుండా చేశారు. యీ విషయంలో ఆ award ను అమల్లో పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇక మునిసిపల్ ఉద్యోగులకు పంచాయతీ ఉద్యోగులకు house rent allowance ఇవ్వ డం విషయంలో పంచాయతీ Act అడ్డువస్తున్నది. కాబట్టి యీ మునిసి పల్ ఉద్యోగులకు పంచాయతీ ఉద్యోగులకు house rent allowance లబించే విధంగా సహాయం చేయాలని కోరుతున్నాను."

SRI S. VEMAYYA:—"అధ్యక్షా! అనేక మంది సభ్యులు చాల విషయాలు చెప్పారు. ఇప్పుడు ముఖ్యంగా యీ బడ్జెట్‌లో మినహా యించబడిన పద్దు క్రింద చాలా అల్పమైన మొత్తం మినహాయించ బడింది. ఈ మొత్తంవల్ల కార్మికులకుగాని, కర్షకులకుగాని ఎలాటి లాభదాయకంగాను ఉండేట్టు నాకు కనిపించటం లేదు. అందువల్ల యీ అగ్రికల్చరల్ లేబరు గురించి వాళ్లు ఎలాటి శ్రద్ధ తీస్కొన్నట్టు కన్పించదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు పంపినా రాష్ట్ర ప్రభుత్వం అలస్యం చేయడంవల్ల వాళ్లు చాలా బాధపడుతున్నారు అనేక విషయాల్లో దుబారా జరుగుతున్నది. రాష్ట్రంయొక్క మూలధనం అనేది మనం సరిగా ఉప యోగించుకొనక పోవడంచేత అలా జరుగుతున్నది. మన House లో కూడా జనాభా పెరిగి పోతోందని, దాన్ని తగ్గించాలని చెపుతు న్నారు. Increased population by way of increased labour force is an additional wealth of the country. ఎంత మంది labour ఉన్నప్పటికి దాన్ని సక్రమంగా ఉపయోగించుకోకుంటే it is a sheer waste of energy. ఈ లేబరు నంతా కూడా దుర్వినియోగ పరచి దుబారా చేస్తున్నాం. ఈ లేబరుకు ఎటువంటి ప్రావిజన్సుకూడా పెట్టబడలేదు. లేబరును ఉపయోగించేట్టుచేసి, ఉద్యోగస్తులను తగ్గించా లని కోరుతున్నాను. సిరివాడ అనేది మా నెల్లూరు జిల్లాలో ఉంది. అటువంటి ప్రదేశంలో కొంతమంది లేబరును ప్రభుత్వం పోషిస్తు న్నది. వాళ్లకుఇచ్చే వేతనాలు చూస్తే రోజుకు అరణాలు ఇస్తున్నారు. వాళ్ళకు కనీసవేతనంకూడా గిట్టటంలేదు. అందుచేత కనీస వేతనాల చట్టాన్ని అమలులోకి తీసుకవచ్చి ఈ అగ్రికల్చర్ లేబరుకు కూడా అది వర్తించేట్టు త్వరగా ఆ Act ను అమలుపరచడానికి ప్రయత్నం చేయాలని అభ్యర్థిస్తున్నాను. వాళ్లే కాకుండా మామూలు లేబరు కూడా చాలా బాధ పడుతున్నారు. నెల్లూరులో నేను లెక్కలను సేకరిస్తే 250 మందికి పైగా అటువంటివారు ఉన్నారు. మాకు కనీసం తిండికి లేదనికూడా వాళ్లు చెపు తున్నారు. ఇటువంటి లేబరు నంతను సక్రమంగా ఉపయోగించుకో డానికి ఇక ముందయినా ప్రయత్నం కృషి చేస్తారని ఆశిస్తున్నాను."

24th March 1954]

*SRI M. VEERABHADRAM:—" అధ్యక్షా ! మంత్రిగారు ఈ డిమాండును ప్రారంభిస్తూ జేసిన ఉపన్యాసం, స్కూల్లో పిల్లవాడు రాత్రి పాఠాలను కంఠతాపట్టి మర్నాడు స్కూల్లో పంతులుగారి ఎదుట అప్పచెప్పి నట్లు వున్నది. కారణం లేకపోలేదు, మంత్రి గారికి ఈ డిపార్టు మెంటు క్రొత్త కనుక డిపార్టుమెంటు వ్రాసిఇచ్చిన నోటును కంఠతాపట్టినట్లు ఉంది. అయితే మంత్రిగారు చెప్పినదానిలో ట్రేడ్‌యూనియన్‌లు ఉన్నాయి. కాని అవి పేరుకు మాత్రమే ఉన్నాయి. Boards వున్నాయి, letter heads వున్నాయి, కాని అవి మాత్రం పనిజేయడంలేదని చెప్పారు. "

THE HON. SRI D. SANJIVAYYA;—"అది మాత్రం డిపార్టు మెంటు వ్రాయలేదు. " (నవ్వు).

SRI M. VEERABHADRAM:—"అయితే ఆయూనియను ఎటు వంటిదో చెపుతాను. యజమానుల ప్రయోజనాల కొరకు పనిచేస్తూ కార్మికుల అభిమానాన్ని పోగొట్టుకున్న I.N.T.U.C. నాయకుల చేత నిర్మింపబడిన సంఘాల స్థితి మంత్రిగారు చెప్పిన విధంగానేవుంది. మిగతా సంఘాలు కాస్తో కూస్తో మెంబర్ షిప్పుకలిగి సజీవంగా వున్నాయి. వారికి కావలసిన సౌకర్యాల కోసం, వారి హక్కులను కాపాడు కోవడం కోసం మంత్రుల దగ్గ రకు, లేబర్ కమీషనరు దగ్గరకు, చివరకు కోర్టుల వరకూ పోయి పనిచేస్తున్నాయి. యూనియన్లు క్రొత్తగా రావడానికి కొన్ని ఆటంకా లున్నాయి. రెజిస్ట్రేషన్ చేయించు కోవాలంటే Registrar of Trade Unions కు అప్లికేషన్ పెడితే అది concerned Labour Officer కు పంపబడుతుంది. ఆ లేబర్ ఆఫీసరు ఆ గ్రామానికి ప్రోగ్రాము వేసుకుని ఎంక్వైరీ చేసి 7 గురు సంతకాలు పెట్టారా లేదా అనిచూచి ఆ కాగితాలు మీద రికమండ్ చేసి పైకిపంపించి రిజిస్ట్రేషన్ పూర్తయే సరికి 3, 4, నెలలు పడుతుంది. ఈ అడ్డంకులను అధిగమించడానికి ఒక సులువైన పద్ధతి వుంది. రిజస్ట్రారుకు, లేబరు ఆఫీసరుకు ఒకే సారి అప్లికేషన్స్ పంపితే రిజస్ట్రారు దగ్గరనుండి తాఖీదు అవసరం లేకుండానే లేబరు ఆఫీసరు ఎంక్వాయిరీచేసి పంపితే ఒక నెలలో రెజిస్ట్రేషన్ పూర్తిచేయవచ్చు. రెండవ ఆటంకం యేమిటంటే ఎవరైనా కార్మికులు సంఘం పెట్టుకుంటే ఉద్యోగ ములోంచి తీసివేసే ప్రమాదం జరుగుతోంది. ఉ॥ ఏలూరులో తివాసీ పని వాళ్ళు సంఘంపెట్టుకున్నారు. సంఘం పెట్టుకోవడము Collective bargaining కోసము జరుగుతుంది. సంఘం పెట్టుకున్నతర్వాత సెలవులు కొంచెం ఎక్కువ యివ్వాలని, జీతం హెచ్చు చెయ్యాలని అడుగుతారు. అందు కని సంఘమే లేకుండా చేయడానికి వుద్యోగంనుండి తీసేస్తున్నారు. బందరు ఓడరేవులో పనిచేసే కార్మికులకు సెలవులుగాని ఇతర సౌకర్యాలుగాని యేమీలేవు. వారిని సంఘం పెట్టుకో నివ్వడంలేదు. కాబట్టి ఈ అడ్డంకులు అధిగ మించడానికి ప్రభుత్వం ఎటువంటి అవకాశాలు కలుగజెయ్యడంలేదు. Security లేని పరిస్థితులో సంఘాలు అసలు రానేరావు. ఒకవేళ

[SRI M. VEERABHADRAM] [24th March 1954

పచ్చినప్పటికి ప్రభుత్వ మద్దతుతో పోటీ సంఘాలు వచ్చి వాటికి కావలసిన సౌకర్యాలన్నీ ప్రభుత్వం కలుగజేస్తూవుంటే, యీసంఘాలు పడిపోతున్నాయి.

"కార్మికులు ప్రధానంగా 3 రకాలుగావున్నారు. Factory Act క్రింద వచ్చే వాళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసేవాళ్లు, వ్యవసాయకార్మికులు. Factories లో పనిచేసే కార్మికుల తగాదాలు Industrial Tribunal కు పంపించడం విషయంలో చాలా మంది సభ్యులు చెప్పారు. నేను ఒకటి రెండు విషయాలు మాత్రం చెపుతాను. ఒక విషయం Industrial Tribunal కు పంపించాలంటే పెద్దాపురం చేదతాడంత తంతు జరగాలి. ఏదైనా తగాదావస్తే Labour Conciliation Officer కు చెప్పుకుంటే ఆయన Conciliation జరపాలి. ఆయన దానినిజరిపి Labour Commissioner కు పంపిస్తే ఆయన తన recommendation తో Development Department కు పంపిస్తారు. అక్కడవారుకాచి, వడబోసి మంత్రి గారికి పంపుతారు. ఇదంతా జరగడానికి 6 నెలలు పడుతుంది. Industrial Disputes Act ప్రకారంగా విచారణ ప్రారంభించిన 15 రోజుల లోపుగా Conciliation జరగాలి. అసలు విచారణ ఎప్పుడు ప్రారంభమవుతుంది అంటే అది దేవుడికే తెలియాలి. ఈ లోపుగా మేనేజరును, లేబరును, రమ్మంటాడు. అప్పుడు ముగ్గురు కూర్చుని Conciliation ప్రారంభం చేస్తే అదిపూర్తయేసరికి 3, 4 నెలలు పడుతుంది. ఇంతంత ఆలశ్యం జరగకుండా తగిన కట్టు దిట్టాలు చెయ్యాలి. రిపోర్టు లేబర్ కమీషనరుకు, అక్కడినుంచి Development Department కు, అక్కడినుంచి మంత్రి గారి వద్దకు పోవడం జరుగుతుంది. ఇన్నిజరిగినా ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా చేస్తున్నదనడానికి తార్కాణాలున్నాయి.

" బందరులో Andhra Scientific Company లో క్రిందటి సంవత్సరంలో 213 మంది కార్మికులను తీసివేసారు. ఇది న్యాయంగా జరగలేదు. ఒకవేళ తీసివెయ్యవలసివస్తే ఆఖరునవచ్చినవాళ్లను ముందుగా తీసివేయాలి. Last comes first goes పద్ధతి వల్ల వాళ్లకు తగిన పరిహారం యివ్వాలా లేదా? అనే విషయాలున్నాయి. Labour Commissioner, Factory యజమానులు, కార్మికుల ప్రతి నిధులు ముగ్గురు కూర్చుని చర్చించాక 30,000/ రూపాయిలు యజమానులు కార్మికులకు యివ్వాలని Labour Commissioner చెప్పారు. దానికియజమానులు మాకుటైముకావాలి, మమ్మల్ని ఆలోచించు కోనివ్వండి అన్నారు. సరే నన్నారు. ఈ లోపుగా Development Department నుంచి 'ఈ విషయాన్ని Labour Tribunal కు పంపించవలసిన అగత్యం లేదని ఒక తాకీదువచ్చింది. అల్లా ఎందుకు రావలసి వచ్చింది? Labour Commissioner రిపోర్టు యేమయింది? ఈ లోపుగా జరిగిన కుంభకోణం యేమిటి? అందరి ఎదురుగా జరిగిన లేబరు కమిషనరు సిఫార్సు యేమయింది? ఈ విషయం చూస్తే పైనుంచి క్రింది వరకు అంతా మనవాళ్లేనని మంత్రిగారు చెప్పిన సంగతి జ్ఞాపకము వస్తోంది. ఈ తగాదాలను Tribunal కు పం

పించడం విషయంలో 1 నెల లోపుగా పంపించడానికి అనుమతించాలి. ఒక వేళ ప్రభుత్వం తగాదాను Tribunal కు పంపించ నిరాకరించ డానికి నిర్ణయించే ముందు ఆ యూనియన్ తన కేసును వాదించుకోడానికి వీలులేకుండా Exparte decree యివ్వడము జరుగుతోంది. అధమము దానికి సంబంధించిన లేబరు యూనియన్‌కైనా తగాదాను గురించి చెప్పుకో డానికి అవకాశం యివ్వాలి. ప్రభుత్వం యజమానుల పక్షంగా ప్రవర్తిస్తోం దని చెప్పడానికి నెల్లూరులో నజీరియా బస్ సర్వీసు విషయంలో యల్లమం దారెడ్డిగారు చెప్పారు. జిల్లాకలెక్టరు లేబరు కన్సిలియేషన్ ఆఫీసరు, సమక్షం లో జరిగిన అగ్రిమెంటును మేనేజర్లు అమలుజరపలేదని చెప్పారు. అది డెవలెప్ మెంటు డిపార్టుమెంటుకు పోయింది. ఎన్నిసార్లు అడిగినా డెవలెప్ మెంటు డిపార్టుమెంటు ఆ తగాదా విషయం యేమయిందో చెప్పడం లేదు. దానికి కారణం మా జీ మంత్రిగారైన గోపాలరెడ్డి గారు నజీరియా బస్ సర్వీసు తగాదా విషయంలో కలుగజేసుకుని మంత్రులతో చెప్పడంవల్ల దీని కిప్పుడు ఈ దుర్గతిపట్టింది. ఒక పలుకుబడిగల పెద్ద వ్యక్తివచ్చి చెప్పినంత మాత్రాన ఇట్లా చెయ్యడం అక్రమము అన్యాయము అని మనవి చేస్తున్నాను. అట్లాగే విశాఖపట్టణం కోఆపరేటివ్ సొసైటీ సందర్భంలో కూడా జరిగినట్లు నాకు ఉత్తరం వచ్చింది. వారి తగాదా విషయంలో లేబర్ కమీషనరు దర్యాప్తు యింకా జరుగుతున్నసందర్భంలోనే డెవలెప్‌మెంటు డిపార్టుమెంటు నుంచి ఒక ఆర్డరు వచ్చింది. దానిని tribunal కు పంపించనక్కరలేదని వ్రాశారు. ఇది ఎట్లా జరిగిందో తెలియదు. లేబర్ కమీషనరు ఇంకా దర్యాప్తు పూర్తిచెయ్యలేదు. ఆయన రిపోర్టు పంపించలేదు. ఈలోగా ఈవిధంగా ఆర్డరు ఎందుకు వచ్చిందో తెలియదు.

"ప్రభుత్వం ఛత్రిక్రింద పనిచేసే P.W.D., Electricity, Hospitals, Agricultural Farms లో పనిచెసే కార్మికులకుగాని మాచ్‌ఖండ్‌లో పని చెసే తోటీల (sweepers) కు గాని ప్రభుత్వ చట్టాలు అమలుజరపడానికి సావకాశం యివ్వడంలేదు. వాళ్ళకు కనీస సౌకర్యాలుకూడా కలుగజెయ్య నందువల్ల రోజురోజూ యేవో తగాదాలు వస్తూనేవున్నాయి. వీటిని పరిష్క రించడానికి యేవిధమైన machinery లేదు. వాళ్ళకు రక్షణ కల్పించడం అవసరము. వాళ్ళుకూడా యూనియన్లు పెట్టుకోడానికి అవకాశం యిచ్చి ఆ యూనియన్లను కూడా గుర్తించాలి. Departmental level లో కమిటీ లను వేసి Provident Fund Act, Payments of Wages Act, యితర Acts వాళ్ళకు వర్తింప జెయ్యాలి. Motor Vehicles Act క్రింద మోటారుకార్మికులు రోజుకు 9 గంటలకంటె ఎక్కువ పనిచెయ్యకూడ దని వుంది. ఈ Act సరిగా అమలుజరుగుతోందా అని చూచేనాధుడులేడు. వాళ్ళకు చట్టంలోవున్న సౌకర్యాలుఅన్నీ కలుగజెయ్యడంవిషయంలో Motor Vehicles Inspectors కు అధికారంయిచ్చి అజమాయిషీ చేయించాలి. లారీడ్రైవర్లుకూడా రోజుకు 9 గంటల కంటె ఎక్కువ పనిచేస్తున్నారు.

[SRI M. VEERABHADRAM] [24th March 1954

"ఇకపోతే Minimum Wages Act అన్నారు. ఉపన్యాసం చూస్తే మాత్రం చాలా బాగానేఉన్నట్టు కన్పిస్తుంది. కాని ఈ Minimum Wages Act లో, కార్మికులకు minimum wages యిచ్చే విషయంలో, 2 విషయాల ప్రకారం minimum wages నిర్ణయించబడ్డాయి. మునిసిపాలటీల్లో వున్న ప్రాంతములలో వలెనే పనిచేసేవారికి సలహా సంఘంవారు రూ 40/- యివ్వాలని సిఫార్సుచేస్తే ప్రభుత్వం తర్జన బర్జనచేసి ఆఖరికి 25 రూపాయలు కనీస వేతనంగా (all inclusive) నిర్ణయింపబడింది. ఈ Minimum Wages Act ను ముఖ్యంగా వ్యవసాయ కూలీలకుకూడా అనువర్తించేటట్లు చూడవలసిన అవసరం ఉన్నది. వ్యవసాయ కూలీలకు Minimum Wages Act ప్రకారం కనీస వేతనాలను నిర్ణయించటానికి Act ను 1953 వ సంవత్సరం డిశంబరు 31 వ తేదినుంచి అమలు జరపటానికి వీలులేకపోయింది; 1954 వ సంవత్సరం డిశంబరు 31 వ తేది నుంచి అమలు జరుపుతామని అన్నారు. అపుడె ఒక సంవత్సరానికి జరిపి వేయడం జరిగింది. తరువాత Act ను amend చేయాల్సిన అవసరముంది. మద్రాస్‌లో చాలారోజులక్రితం దీనిపై సమాచారం సేకరించడం జరిగింది. కాబట్టి దానిని ఆధారంగాచేసుకొని ఇక్కడకూడా దీనిని వీలైనంత త్వరలో అమలుపరచి, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను వీలైనంత త్వరలో నిర్ణయించవలసిన అవసరం ఎంతైనాఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే Factories Act 79 (1) వ rule ప్రకారం పని చేసిన ప్రతి 20 రోజులకు ఒక రోజు జీతంపై శెలవుయివ్వాలని వుంది. 12 నెలల సర్వీస్ చేసిన ప్రతివారికి యిది వర్తిస్తుంది. కాని సర్వీసు break అయిందనే సాకుతో వీరికి శెలవును యివ్వడం లేదు. క్రిందటి సంIIరం షిప్‌యార్డులో సమ్మె జరిగింది. చట్టంప్రకారం అది అక్రమసమ్మె, కాని ఆరోజున ఆ సమ్మెను బలపరుస్తూ ఈ ఆర్థికశాఖా మంత్రిగారు చెప్పినది ఏమిటంటే న్యాయం వేరు, చట్టం వేరు అన్నారు. ఆ కార్మికులది న్యాయం అన్నారు. అయినప్పటికి illegal సమ్మె అనే దానిని అవకాశంతీసుకొని Hindustan Ship-yard యజమానులు సెలవులు యివ్వడంలేదు. కాబట్టి కార్మికులకు సెలవులు యిచ్చేటట్లు చూడాలి. అవసరమైతే చట్టాన్ని మార్పించడానికి పూనుకోవాలి. రెండవది 59 Clause-overtime కు సంబంధించినది, రోజుకు 8 గంటలకు ఎక్కువ పని చేయించుకుంటే, ఎక్కువ చేయించుకున్న ప్రతి గంటకు 2 గంటలజీతం యివ్వాలి. Over time కు అసలుజీతం యివ్వకుండానే time off యిస్తున్నారు. అంటే ఒక రోజున ఎన్ని గంటలు over time చేస్తే మర్నాడు అన్ని గంటలు, వారికి శెలవిస్తున్నారు. కాని 59 వ rule ప్రకారం, ఎన్ని గంటలు over time పని చేస్తే గంటకు రెండు గంటల జీతం యివ్వడం లేదు. అసలు చట్టాన్నే అమలు జరపటమనేది లేదు. ఇలాంటివి చాలా జరుగుతున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కావాలంటే యివి నేను రుజువుచేయగలను. తరువాత Payment of Wages Act క్రింద local గా adjudi-

24th March 1954] [SRI M. VEERABHADRAM]

cation అక్రమంగా కార్మికుల జీతాలనుండి కోతలుకోయడం జరుగుతోంది. ఈ విషయమై కోర్టులో కార్మికులు పెట్టుకున్న petition లు ఇంతవరకు Dispose కాలేదు. దాదాపు సంవత్సరం పూర్తి కావస్తోంది. ఈ Factories Act ను ఎవరూ సక్రమంగా అమలుజరుపుటలేదు. తరువాత Factories Act ననుసరించి శెలవురోజుల్లో Factories Inspector permission లేకుండా అసలు పని చేయించకూడదు. కాని Factories Act లోని rules ను సాధారణంగా యే మిల్లు యజమాని అమలుజరుపుట లేదు. ఉ॥గుడ్లవల్లేరులో (ఆదివారం) శెలవురోజున Factories Inspectors తెలియకుండా పనిచేయిస్తుండగా, పొగ చిమ్నీ దురదృష్ట వశాత్తూ విరిగి ఒక కార్మికునికి సరిగా టోపీలాగా నెత్తిమీద పడింది, అసలు శెలవు రోజున పనిచేయిస్తే ఆ రోజున రెండు రోజుల జీతం యివ్వ వలసి వుంది. అలా కాకుండా శెలవు రోజున పనిచేయించి వారికి మరునాడు working day శెలవు యిస్తున్నారు. దీని విషయమై ప్రభుత్వం వెంటనే దర్యాప్తుచేసి, Act సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. తరువాత Industrial Employment Standing Orders Act ననుసరించి కొన్ని Factories లో Standing orders అమల్లో వున్నాయి. వాటిలో "Conduct in private life prejudicial to the reputation of the Company is misconduct" అనివుంది. యీ క్లాజును అనేక సందర్భాల్లో దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఆ క్లాజును అవకాశంగా తీసుకొని అనేకమంది కార్మికులుసస్పెండు చేయబడుతున్నారు. ఉ॥ Shipyard లోని ఒక కార్మికుడు బయట ఏదో దొంగతనం చేశాడనే నెపంతో పోలీసు అరెస్టు చేసి కేసు నడుపుతున్నారు. ఇదవకాశంగా తీసుకొని కంపెనీ అతన్ని సస్పెండు చేసింది. కాబట్టి అటువంటి Standing Orders ను రద్దు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఇంక పోతే కార్మికులకు సంబంధించిన విషయంలో పోలీసు డిపార్టుమెంటు జోక్యంమరీ ఎక్కువగావుంది. పైన చెప్పిన Ship yard కార్మికుని అరెసు చేసిన తరువాత అతనిని అరెస్టు చేసినట్లు అతనిని సస్పెండుచేయాల్సిందిగా పోలీసు Shipyard యజమానులకు వుత్తరం వ్రాశారు. ఈ విషయంలో నేను షిప్‌యార్డు యజమానులకు వ్రాసిన వుత్తరంలో యీ విధంగావుంది. "The Police have specifically recommended suspension in this case" దీనినిబట్టి చూస్తే షిప్‌యార్డును పరిపాలించేది యజమానులా లేక పోలీసు డిపారుమెంటా అనే సందేహం కలుగుతోంది. "ఈ విధంగా Police Department జోక్యం కల్గించుకోకుండా చేయాలి.

"రెండవది కార్మికులకు, యజమానులకు మధ్య వచ్చిన తగాదాల్లోకూడ వీరి జోక్యం ఎక్కువగావుంది. నర్సాపురం బస్ యజమానులు, జిల్లా కలెక్టరు, యజమానుల ప్రతి నిధులు, కార్మిక ప్రతినిధులు కలసి చేసుకున్న ఒడంబడికకు భిన్నంగా ప్రవర్తించుతున్నారు. కాని పోలీసు డిపార్టు

[SRI M. VEERABHADRAM] [24th March 1954

మెంటు యజమానుల పక్షం వహించి కార్మికులను అరస్టు చేయడమే కాక వారి అధ్యక్షుడైన M. V. N. కపర్దినికూడ అరస్టుచేశారు. ఎప్పుడీ అరస్టు జరిగింది? ఆ తగాదాను ప్రభుత్వం ట్రిబ్యునల్ కు పంపింది. Tribunal ముందు వాదించాల్సిన సమయంలో ఈ అరస్టు జరిగింది. కపర్దిగారు, కేసుకు సంబంధించిన రికార్డును చూచుకొని, కేసును తయారుచేయటానికి, కోర్టుకు హాజరై వాదించడానికి కూడ అవకాశంలేకుండా నిర్బంధించారు. ఇది అన్యాయం. అందువల్ల నరసాపురంలో అరెస్టు చేయబడి, జైలులో ఉన్న బస్వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ను వెంటనే వదలిపెట్టి ఆ కార్మికుల తరఫున వాదించడానికి తగు అవకాశం కల్పించాలని నేను మనవిచేస్తున్నాను. అతనిని ఏమీ కారణంలేకుండా అరెస్టుచేయడంజరిగింది. అతనిని వదలిపెట్టమని యూనియన్‌వారు అడిగినా అందుకు అయనను విడుదలచేయడానికి అచ్చటి అధికారులు అంగీకరించలేదు. అయనను సాధ్యమైనంత త్వరలో విడుదలచేయటానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాను. ఇకపోతే social security కొరకై Employers' State Insurance Act ను వెంటనే అమలుపరచాలి. Rajahmundry లోని Andhra Paper Mill లో కార్మికుల వద్దనుంచి కొంత డబ్బును వసూలు చేస్తున్నా. మన రాష్ట్రంలో ఇంతవరకు ఎచటాకూడ అమలు జరపలేదు. కాబట్టి ఈ చట్టాన్ని మన రాష్ట్రంలోకూడ అమలు జరపడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఈ State Insurance Act వర్తించని మిగతా వాళ్లందరికి, అన్ని మిల్లులలోని కార్మికులకుProvident Fund Act ననుసరించి Provident Fund ను కట్టే ఏర్పాట్లుచేసి ఆ Act ను వెంటనే అమలు జరుపవలసిన అవసరం ఉందని విజ్ఞప్తిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను."

SRI K. KRISHNA RAO :—Does the Shop Assistants Act apply to the Legislative Assembly sittings also?

SRI G. NAGABHUSHANAM:—(Chairman) It does not apply.

THE HON. SRI D. SANJIVAYYA:—"అధ్యక్షా, ఈడిమాండు మీద దాదాపు 11 మంది సభ్యులు పాల్గొన్నారు. గౌరవ నీయులైన సభ్యులు అంతా కూడా సవ్యంగా మంచి సలహాలు ఇస్తూ, సూచనలు చేస్తూ మాట్లాడారు. అన్నింటితోను ఏకీభవించినా, ఏకీభవించకపోయినా, చాలా విషయాలలో నేను ఏకీభవిస్తున్నాను. ఒక మాట చెప్పగలను. లేబరు డిపార్టుమెంటులో పని చేస్తున్న ఉద్యోగులు మద్రాసు నుంచి మరొక ఊరునుంచి రావడం, తక్షణం ప్లాటుఫారం మీద ఆ ఉద్యోగస్థులకు మానేజిమెంటువారు వచ్చి Garland వేయడం, ఖ్యాంకు కార్ల మీద తీసుకు పోవడం—ఇట్లా జరగడం At once it should be stopped అని అనుకొనే వాళ్లలో నేను ఒకణ్ణి. Management కు Labour కు మధ్య తటస్థంగా వుండి వివాదాలు పరిష్కారం చేయవలసిన

ఉద్యోగులు అటువంటిది జరిపితే, సభ్యులు నాకు తెలియజెస్తే ఆ ఉద్యోగుల Conduct గురించి తీవ్రమైన చర్య Disciplinary action కూడా తీసుకుంటాము. నిష్పాక్షికంగా కార్మికులకు Management కు మధ్యవర్తిగా వుండి కార్మికులయొక్క కష్ట సుఖాలను చూడడానికి ఏర్పాటు చేయబడిన లేబరు డిపార్టుమెంటు ఆ విధంగా పనిచేస్తే సక్రమంగా పని చేయడం లేదనే చెప్పాలి. ఈ డిపార్టుమెంటుయొక్క ముఖ్య ఉద్దేశం కొన్ని చట్టాలు వున్నాయి ; వాటిని అమలు పరచడమె. అమలు పరచడంలో కొన్ని చట్టాలు సరిగ్గా అమలు చేయడంలేదని సూచనలు చేస్తున్నారు. ఎక్కడె ఒకచోట అమలు చేయడంలేదని చెబితెకాదు. ఫలానా కార్మికుని విషయంలో అన్యాయం జరిగింది అని చెప్పేదానికన్న ఏ ఏ సందర్భంలో జరిగిందో Specific instances నాకు తెలియజేస్తే తప్పకుండానేను చర్య తీసుకుంటాను. Conciliation proceedings లో చాలా ఆలస్యం అవుతోంది అని చెబుతున్నారు. ఏదైన Conciliation Proceedings fail అయితే, లేబరు కమీషనరు గవర్నమెంటుకు నివేదిక పంపడం, డిపార్టుమెంటునుంచి మంత్రిగారికి file వస్తే Yes, No అని ఆర్డరు వేయడం— దీనిలో చాలా ఆలస్యం అవుతోంది అన్నారు. Adjudication కన్న Conciliation మిద నాకు Belief వున్నది. లేబరు ఆపీసరు, management కలసి కూర్చుని ఒక Agreement కు వస్తె కేవలం కోరికలు సాధించడమె కాకుండా పరస్పర సహకారంతో పని చేయడానికి అవకాశం వున్నది. ఆ విధంగా పని చేసిననాడే పరిశ్రమ, దేశంకూడా అబివృద్ధి చెందగలదు. అందువల్ల ఈ Labour తగాదాలలో Conciliation కు ప్రయత్నం చేయవలెనని కోరుతున్నాను. నెల్లూరులో నజరియా మోటారు వర్క్సు విషయాలలో యజమానులు తరువాత అమలు జరుపలేదని అంటున్నారు. నాకు వచ్చిన బోగట్టాబట్టి చూస్తే, అక్కడ రెండు యూనియన్లు వున్నాయని, ఒక యూనియన్ Management వారిది అని, మరొకటి కార్మికులది అని, Management వారి యూనియన్‌లో ఎక్కువమంది మోటారు కార్మికులు వున్నారని, రెండవ దానిలో తక్కువమంది వున్నారని ఈ అధిక సంఖ్యాకులు agreementను implement చేయవలసిన అవసరంలేదని చెబుతున్నారని నాకు తెలిసింది. ఇది 1952 వ సంవత్సరంలో జరిగింది. మద్రాసురాష్ట్రంలో వుండగానే కమీషనరు విచారించితగాదాలేదని, కార్మికులు Implement చేయమని కోరడంలేదని చెప్పి case close చేసారు."

SRI PILLALAMARRI VENKATESWARLU:—"కార్మికుల యూనియనును కూడా విచారించే చేసినారా ? లేక ఒక పక్షంవారి view నే తీసుకున్నారా ?"

THE HON. SRI D. SANJIVAYYA:—"ఒక పక్షంవారి view తీసుకుని అది రిపోర్టులో పంపకుండా వుండడానికి వీలులేదు."

SRI M. VEERABHADRAM:—" అల్లా జరిగింది అనె Labour union అంటొంది. "

THE HON. SRI D. SANJIVAYYA:— " అంటున్నారు. నేను గుంటూరు, నెల్లూరు వెళ్లినపుడు మిత్రులు కొన్ని కాగితాలు ఇచ్చారు. వాటిని Examine చేయమని చెప్పాను. పరిశీలిస్తున్నాము. అవకాశం వుంటె చూస్తాము."

SRI PILLALAMARRI VENKATESWARLU:— "Agreement implement చేయడంవల్ల Labour కు లాభకరమే అయినప్పుడు ఎందువల్ల Implement చెయనక్కరలేదని Labour అంటారు. ఈ Labour Commissioner report ను నమ్మటానికి మంత్రిగారికి అవకాశం వున్నదా ? "

THE HON. SRI D. SANJIVAYYA:—"Agreementలో వున్న షరతులను అమలు పరచ అవసరంలేదని ఎందుకుకోరుతారు అంటున్నారు నా ఊహ అంతవరకు పారడంలేదు. ఊహకు కూడా మితివున్నది. ప్రతిదానికి హద్దు మితి వున్నది. కాగితాలు వచ్చిన తరువాత పరిశీలించి తగిన చర్య తీసుకుంటాను అని హామీ ఇస్తున్నాను. Agricultural labour గురించి మిత్రులందరు Minimum Wages Act ను వెంటనే అమలు పరిస్తే బాగుంటుంది అని అంటున్నారు. ఆ విషయం డిమాండు ప్రారంభించినప్పుడే చెప్పాను. కొన్ని విషయాలు ఉమ్మడి రాష్ట్రంలో, సేకరించారు. తరువాత అది చాలినంత Information కాదని ఇంకా పరిశీలించి చాలినంత Information తీసుకుని Minimum Wages Actవ్యవసాయ కూలీలకు అనువర్తింపచేయాలి అని అనుకొంటున్నాము. దినికి డిసెంబరు వరకు వ్యవధి కావాలి. ఈ లోగా కార్యక్రమం అంతా కొనసాగిస్తాము అని హమీ ఇస్తున్నాను. దీనిని Tanneriesలో వుండే Workers కు అమలు జరుపడంలేదని అంటున్నారు. వారికికూడా Minimum wages fix చేస్తారు. ఇస్తున్నారు. ప్రతిచోట ఇస్తున్నారా అంటె నేను ఎలా చెప్పగలను. ఎవరైనా ఇవ్వకపోతే Complaint చేస్తే దానికి సంబంధించిన చర్య తీసుకుంటాము."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—" Factories Act, Minimum Wages Act Journalists కు apply చేసే ఆలోచన వున్నదా ? అలా చేస్తామని గిరిగారు చెప్పారు."

THE Hon. Sri D. SANJIVAYYA:—" మా Consideration కు రాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన శాసనాలే మేము చాలావరకు అమలుపరుస్తున్నాము. ఈ విషయంకూడా కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయిస్తే అమలుపరుస్తాము. C. V. K. Rao గారు నరసాపురంలో ఆలస్యం జరుగుతోంది అంటున్నారు. ఆ విషయం adjudication లో

24th March 1954] [SRI D. SANJIVAYYA]

వున్నది. కార్మిక మంత్రి బాధ్యత కార్మికులకు కార్మిక వుద్యమానికి బలము చేకూర్చడమే కాకుండా Indian Penal Code కు వ్యతిరేకంగా నేరాలు చేసి శిక్షింపబడిన వారిని విడిపించటంకూడానా అని అడుగుతున్నాను. ఇది Labour కు సంబంధించిన విషయంకాదు."

SRI C. V. K. RAO:—"Labour కు బాధ్యత వహించె Labour నాయకులు జైళ్లలో వుంటే చూసి పూరుకొవడమేనా?"

THE HON. SRI D. SANJIVAYYA:—"లేబరు చట్టం కార్మిక క్షేమానికే కాని ఇతర చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు పోలీసులు ప్రవేసిస్తారు. చర్య తీసుకుంటారు. ఏమైనా ఆలస్యమైనంత మాత్రాన violence గా ప్రవర్తించ కూడదు. కార్మికుల నుద్దేశించె మాట్లాడు తున్నాను. You should not take law into your hands. అందువల్ల ఆలస్యం తగ్గించడానికి అన్నివిధాల యీ చట్టాలు అమలు జరపటానికి ప్రభుత్వం ప్రయత్నం చెస్తున్నది. సాధారణంగా మంత్రివర్గం సంయుక్త బాధ్యతపైన పనిచెస్తున్నది. పని సౌకర్యం కోసం Division of labour కోసం శాఖలు విభజించబడ్డాయి. Labour Acts అమలు పరచడానికి తగిన శ్రద్ధ తీసుకుంటూనె వున్నాము. Labour గురించి యీ డబ్బు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. కాబట్టి యీ పద్దు క్రింద డిమాండును ఆమోదించి దీనిమీద ప్రతిపాదించిన Cut motion withdraw చేయమని opposition వారిని కోరుతున్నాను."

SRI PILLALAMARRI VENKATESWARLU:—"గుంటూరు మ్యునిసిపలు వర్కర్సు సమ్మె విషయం పరిష్కారం చేయ డానికి మంత్రి గారికి బాధ్యత వున్నదా? వుంటె యేమి చేశారు?"

THE HON. SRI D. SANJIVAYYA:—"Labour Commissioner ను పంపించాము. వారు పరిశీలించి solution చెబుతారు. అక్కడ దురదృష్టవశాత్తు పురపాలకసంఘ అధ్యక్షులు లేకుండా పోయారు. ఒక ఉపాధ్యక్షురాలు మాత్రం నిస్సహాయ స్థితిలో వున్నారు. సమ్మె విషయంలో Labour commissioner's report వచ్చిన తరువాత త్వరగా orders pass చేస్తాము"

SRI PILLALAMARRI VENKATESWARLU:—"లేబరు రిపోర్టును పూర్తిగా అమలు పరుస్తారని హామీయిస్తారా?"

THE HON. SRI D. SANJIVAYYA:—"అమలు పరచుట యెక్కడ వున్నది? సరైనటువంటి విషయాలు చర్చ చేస్తాం. రిపోర్టు సరిగా వుంటె అమలు పరుస్తారు. డిపార్టుమెంటు హెడ్లు వున్నారు. Co-operative Registrar మరిన్ని Local Administration లో Inspector of Local Boards వీరంతా రిపోర్టులు పంపిస్తారు. ఇవన్ని అమలు పరచగలమని హామీ యివ్వలేము.

[24th March 1954

SRI S. NARAYANAPPA:—"ఈ మునిసిపలు కార్మికుల కోర్కెలు తీర్చే విషయంలో మంత్రిగారు ఆలోచించి తగిన చర్యలు తీసుకుంటారని మనవి చేస్తున్నాను."

THE HON. SRI D. SANJIVAYYA;—"ఆలోచించి చర్యలు తీసుకుంటాము. కార్మికుల విషయంలో Labour శాఖ తప్పకుండా శ్రద్ధ తీసుకుంటుందని హామీ యిస్తున్నాను."

SRI PILLALAMARRI VENKATESWARLU:—"overtime పనిచేస్తే double wages యివ్వాలని వున్నది. ఇక్కడపని చెస్తున్న Peons కి, Staff కి overtime పని చేయడం వల్ల double wages యిస్తారా ?"

THE HON. Sri D. SANJIVAYYA:—"వారంతా Factories Act క్రిందికి వస్తారా లేక Shops Establishment Act క్రిందకి వస్తారా ఏ చట్టంక్రిందకి వస్తారో చెప్పగోరుతున్నాను."

SRI D. SEETHARAMAIAH:—"ఆంధ్ర దేశంలో యీ Shops Establishment Act బీడీ వర్కర్లకు వర్తిస్తుందా అని అడుగుతున్నాను."

THE HON. SRI D. SANJIVAYYA.—"ప్రతి చట్టం ఒక్కొక్క సంస్థకు వర్తిస్తుందో లేదో వ్యాఖ్యానించి అమలుపరుస్తారు. Labour కష్టాలు ప్రభుత్వ దృష్టికి తిసుకువస్తె ఆయా సందర్భాల్లో అవసరమైన చర్చలు తీనుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"గుంటూరులో Chairman లేక యిబ్బంది పడుతున్నారు అన్నారు. వచ్చిన యిబ్బంది అక్కడి యింజనీరుతోనే వచ్చింది. కమీషనరు వప్పుకున్నాడు. కలెక్టరు వప్పుకున్నాడు, కాని యింజనీరుతో పేచీ వచ్చింది. ఆయన వప్పుకోలేదు."

THE HON. SRI D. SANJIVAYYA:—"ఇంజనీర్లను ఎలా మరమ్మత్తు జేయాలో నాకు తెలియదు."

TEMPORARY CHAIRMAN (SRI G. NAGABHUSHANAM):— "The Qustion is that the the allotment of Rs. 6,49,000 under Demand No. XXIII—Labour including Factories be reduced by Rs. 100."

The motion was lost.

CHAIRMAN;—The question is:

That the Government be granted a sum not exceeding Rs, 6,49,000 under Demand No. XXIII—Labour including Factories.

The motion was carried and the grant was made.

24th March 1954]

DEMAND No. XXII—HARIJAN UPLIFT.

THE HON. SRI D. SANJIVAYYA:—Sir. On the recommendation of the Governor, I move:

"That the Government be granted a sum not exceeding Rs. 56, 21,000 under Demand XXII—Harijan Uplift."

"అధ్యక్షా, గవర్నరుగారి సిఫార్సుమీద హరిజనాభ్యుదయశాఖకు Demand నంబరు 22 క్రింద 56,21,000 రూపాయలు మంజూరుచేయమని శాసనసభ వారిని కోరుతున్నాను. హరిజనాభ్యుదయశాఖ ఎప్పటినుంచి పనిచేస్తున్నది దేనికోసము పనిచేస్తున్నది అన్నిసంగతులు శాసనసభ్యులందరికి తెలిసినటు వంటివే విశేషంగా చెప్పనవసరములేదు. ముఖ్యంగా యిది 1949 వ సం॥ ఏప్రిల్ 1 వ తేదిన పుట్టింది. అంతకుముందు హరిజనాభ్యుదయం సంక్షేమం వివిధ విషయాలు Labour Department చూస్తూ వున్నది. ముఖ్యమైన పనుల్లు హరిజనులకు యిండ్ల స్థలాలుపంచడం, తరువాత విద్యా విషయంలో ప్రత్యేకంగా వారికి పాఠశాలలు స్థాపించి అక్కడ విద్యాభ్యాసనకు తగు ఏర్పాటులు చెయడం, వారికి నీటిబావులు నిర్మించడం, sanitary amenities యివన్నీకూడా హరిజన అభ్యుదయమునకు సంబంధించిన విషయాలే. హరిజనుల పిల్లలకు చదువునిమిత్తం వసతిగృహాలు యేర్పాటు చేయబడినవి. ధనసహాయం చెయబడుతుంది. ఈవిధంగా యీ డిపార్టుమెంటు సరిగా పని చెస్తున్నది.

"1953-54 సంవత్సరంలో Scholarships కు గాని లేకపోతే ఇండ్ల స్థలాలకుగాని యే విధంగా పాటుపడ్డామో అన్న విషయాన్ని క్లుప్తంగా కొన్ని లెక్కలవల్ల తెలియ జేస్తున్నాను. ఒక్కొక్క జిల్లాలో షెడ్యూల్డు తరగతుల వారికి Subsidised hostels ఎన్ని వున్నాయి, గ్రాంటులు ఎన్నివున్నాయి, అన్నసంగతి తెలియజేస్తున్నాను.

జిల్లా పేరు.	హాస్టల్సు.	గ్రాంట్సు.	ఖర్చు.
అనంతపురం	21	497	74,550
కడప	14	256	38,400
చిత్తూరు	11	210	31,500
తూర్పుగోదావరి	43	181	1,59,150
పశ్చిమగోదావరి	56	1,229	1,84,350

[SRI SANJIVAYYA] [24th March 1954

జిల్లా పేరు.	హాస్టల్సు.	గ్రాంట్సు.	ఖర్చు.
గుంటూరు	79	1,800	2,70,000
కృష్ణ	42	1,144	1,71,600
కర్నూలు	22	54	87,600
నెల్లూరు	35	1,364	2,04,600
శ్రీకాకుళం	7	132	2,000
విశాఖపట్నం	6	123	18,450

"ఇంకా ఇదిగాక high schools లో వుండేవారికి scholarships ఇవ్వబడినాయి. హరిజనులకే కాకుండా హరిజన క్రైస్తవులకు, వెనుకబడిన జాతులవారికికూడ ఇవి యివ్వబడినవి. ఈవిధముగ విద్యకోసం అనేకవిధములుగ పనిచేస్తూ ఉన్నాము. 483 ఎలిమెంటరీ పాఠశాలలు ఉన్నాయి. మచిలీపట్టణంలో హైస్కూలు ఉన్నది. 883 ఉపధ్యాయులు పనిచెస్తున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తూ ఉన్న హాస్టల్సు 11 పనిచెస్తున్నవి.

ఇక వచ్చే సంవత్సరంలో ఏ విధముగ పని చెయవలెనన్న సంగతి ఆలోచించినట్లైతే 10 లక్షల నిధిని ఏర్పాటుచెశాము. నిధిని ఏర్పాటు చెయాలన్న సదుద్దేశమును మనము హర్షించాలి. 1949 సంవత్సరంలో శ్రీ ప్రకాశం గారు మద్రాసులో ఉన్నప్పుడు ఒక కోటిరూపాయల నిధిని ఏర్పాటుచెయడం దానిని వాండ్లకోసం వినియోగించడం మీకుతెలుసును. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత హరిజనులకు ఒకనిధిని ఏర్పాటుచెయడం మంచిది అని, పదిలక్షల రూపాయలు అయినా ఏర్పాటుచెస్తామని ఏర్పాటుచెశారు. దీనిని ఏ విధముగ ఖర్చుపెట్టవలెనో కొన్ని పథకములు తయారుఅవుతవి. హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేవిషయంలో ఆలస్యం జరుగుతుంది. దీనిని గురించి జవాబు చెప్పాము. Land Acquisition Act సందర్భంలో 100, 200 గ్రామాలు అర్జీలు పెట్టుకొనడం తటస్థించింది. డబ్బులేని కారణంచేత ఇండ్ల స్థలాలను స్వాధీనంచెసుకొను అవకాశంలేకుండా పోయింది. వారికి అన్ని విధముల సౌకర్యములు తప్పకుండా కలుగుతవి. అని నేనుఆశిస్తున్నాను. నేను విడిచిపెట్టిన పాయింట్లువుంటే మెంబర్లు చూపితే నేను చెప్పుతాను."

SRI R. SIDDANNA GOWD:—"Government sanitation నీటి సరఫరా విషయాలలో ఎంత ఖర్చు పెట్టినారో మంత్రిగారు సెలవిచ్చెదరా?"

24th March 1954]

THE HON. SRI D. SANJIVAYYA:—"I will give that in my reply."

SRI G. BAPANAYYA:—"Sir, I move:

"That the allotment of Rs. 56,21,000 under Demand XXII Harjan Uplift, be reduced by Rs. 100."

SRI M. HANUMANTHA RAO:—Sir' "I second the cut motion."

TEMPORARY CHAIRMAN (SRI G. Nagabhushanam):—"Now both the main motion and the cut motion are before the House. I now adjourn the House till 9 A. M. tomorrow."

The Assembly then adjourned.

APPENDI XI

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

*[Vide answer to starred question No. 384 put by Sri S. Vemayya at the meeting of the Assembly held on 24th March 1954.]

Answers to clauses (a) and (b)

Clause (a):—The amount of Expenditure incurred during 1951—52 and 1952—53 towards the cost of spraying of DDT in Nellore district for Anti-Malaria control, is furnished below:—

Cost of DDT Spraying operations.	**1950-51.**	**1951-52.**	1952-53.	**1953-54** *upto December* **1953**.
	Rs. A. P.	Rs A. P.	Rs. A. P.	Rs. A. P.
Towards the cost of DDT Aromax, soap equipment, pay and dearness allowance of labour and contingencies — (Exclusive of cost of supervisory staff).	12,938—6—3	25,661—0—0	18,118—0—6	10,984—1—6

Clause (b):—The areas covered by DDT spraying, are as follows:—

Name of scheme.	*No. of taluks covered by the scheme.*	*Area of the scheme in square miles.*	*No of villages and miles sprayed.*	*No. of structures sprayed for each round.*
(1)	(2)	(3)	(4)	(5)
1. Coastal Scheme ..	Six ..	200 sq.m. ..	189 villages and 2 miles.	13,415
2. Mica Mines area ..	Two ..	50 sq.m. ..	25 villages and 100 miles.	5,872
3. Sriharikota area ..	One ..	50 sq.m. ..	36 villages	1,729
Total for the entire district.	Nine ..	300 sq m. ..	250 villages and 102 miles.	21,066

* Approximate surface area sprayed for each round :—

Sea Coastal Zone	95,00,000 sq. ft.
Mica Mines Zone	49,81,000 sq. ft.
Sriharikota Island	10,34,587 sq. ft.
Total ..	155,15,587 sq. ft.

* Vide answer to qestion No. 384 at page Nos 185-186 infra.